APPROVED BY THE A V TEXT BOOK COMMITTEE.


AGADATANTRAM.



(A TEXT BOOK OF THE AYURVEDIC TOXICALOGY.)

BY

V. KOTEASWARA SASTRY, A. V



1ST EDITION 1000 COPIES.



LALITA PRINTING WORKS; TENALI.

1932.


Price 2-0-0

పీఠిక

అగదతంత్రమన నేమియో దానివివరణము తయు శ్రీ కృష్ణమాచార్యులుగారు తమపీఠికయందు వివరించియున్నారు. ప్రాచీనతాంత్రికకర్తలు యీయొకవిషయమునే విషభేదము ననుసరించి యనేకాధ్యాయములుగ వివరించియున్నను ఇచ్చట స్థావరజంగమ భేదములచే ప్రకరణద్వయముగనే విభజింపబడినది. మరియు గ్రంథరచన సంవత్సరమునకు పూర్వమే జరిగి యపుడే ముద్రణకివ్వబడినను ముద్రాపకుల జాగువలన ఇంత కాలమాలస్యమగుటయేగాక స్థావరవిషప్రకరణమందలి కొన్ని కాగితములు వారు పడవైచుటచే పూర్తిగవానిని వదలి వైచుటకిష్టములేక జంగమవిషప్రకరణము చివరవానినిచేర్ప వలసివచ్చినది. ప్రాచీనతంత్రములయందు వస్తి మూడువిధములుగ జెప్పబడియున్నను భక్షితవిషప్రభావములచే మూర్ఛితులైయున్నవాని యుదరమునుండి విషమును వెలికితీయుటకై అనువస్తి, యూర్ధ్వవస్తి యను పేర్లతో ఆమాశయమును కడుగుపద్ధతి యొకటి క్రొత్తగా నిందు చూపింపబడినది. ఇది నిజము మించుగా యోగసాధనమందలి ధౌతికర్మకు, పూర్తిగా ఆంగ్లేయపద్ధతియందలి ఆమాశయశోధన పద్ధతికిని సరిపోయినందున యీకర్మ గురువులనుండి చక్కగా నభ్యసించిచేయవలసినదై యున్నది. మరియు నిది సర్వాంగసుందరముగ నుండుటకై జలమగ్నాదిచికిత్సలుగూడ చెప్పబడినవి. ఈతంత్రమున టీకలయందు వ్రాయబడిన అల్లోపతిక్ చికిత్సలుపయోగించునపుడు ఆవైద్యమునందారితేరిన నిపుణులనుండి వాటిని గ్రహించి యుప

వా రింపఁబడియున్నవి. ఇది యనేక తాత్పర్యములుగలుగుటచే ఇం దలి యాథార్థ్యము పాఠకులకు దెలియఁగలదు. మూలమునందును టీకయందును పలుమారు వచ్చుపొరపాటులును ముఖ్య ముగనాటకే ప్రకటనఁ జేసిన వాటిని దిద్దుకొనుట పాఠ కులకు ప్రార్థనజేయుచున్నాము. ఈగ్రంథమునకు టీక వ్రాసి యిచ్చిన శ్రీమాన్ పండిత భయంకర కృష్ణమాచార్యులు గారికిని, తమకు టీకలకు సాహాయ్యార్థముగ నిర్ణయించిన ఆం ధ్రాయుర్వేద విద్యాపీఠ కర్తృత్వాధ్యక్షనిర్ణయము మాయెడలి కృతజ్ఞతానమస్కారముల నర్పించుచున్నాము.

ఇట్లు ప్రకాశకుఁడు,



అప్పుతప్పుల పట్టిక.

పే.	పంక్తి	తప్పు	ఒప్పు
4	4	నష్టాయోగనిమిత్తకే	నగాభ్యాశమూర్ధదయేత్
224	18	[illegible]	నదిగనేరాక "నిర్ధారిష్టా నక్రోధతః" యనిగూడ చెప్ప బడియున్నందున హేతు వుచుట్టిగూడ నిర్ధారణ చే యనలసినదిగా వాగ్భటు
241	22	ముద్రణము	కాలుద్రణము
252	9	నాకు	నాకు పాలెపురుగవలె చూడిక యునకరెక్కెు

పీఠిక.

అగదతంత్రము ఆయుర్వేదాంగము లెనిమిదింటిలో నొకటి, శల్యతంత్రము శాలాక్యతంత్రము, కాయచికిత్స, భూతవిద్య కౌమారభృత్యము అగదతంత్రము రసాయనతంత్రము వాజీకరణతంత్రము అను నీయెనిమిదియు ఆయుర్వేదాంగములు. ఈయెనిమిదింటిలో అగదతంత్రమనునది నానావిధములగు స్థావరజంగమాత్మకములగు విషములు శరీరమున ప్రవేశించి నానావిధములగు బాధలు శరీరమున నేర్పడినపుడు అట్టిబాధల నుపశమింపచేసి మరణము కలుగకుండ కాపాడుటకు నిర్దేశింపబడినది.

విషనాశనములగు గొప్ప ఔషధయోగములకు ఆయుర్వేదతంత్రకర్తలు "అగదము"లని పేరు పెట్టియున్నారు. మహాగదము అజితాగదము తార్క్ష్యాగదము ఋషభాగదము సంజీవనాగదము సర్వకామాగదము అను నీపేర్లు విషహారములగు సౌషధయోగములకు సంబంధించినవి. ఇట్టిఅగదములకు సంబంధించిన తంత్రమగుటచే దీనికి అగదతంత్రమని పేరుపెట్టబడినది. దీనినిబట్టి అగదతంత్రమనగ విషవైద్యమునకు సంబంధించిన భాగమును వివరించు చికిత్సాభాగమని తెలియదగియున్నది.

ఆయుర్వేదాంగమగు అగదతంత్రమున నానావిధములగు స్థావరములు జంగమములు ననగు విషములకు సంబంధించిన పరిశీలనములొనర్చి వానికి చికిత్సలు నిర్ణయించినట్లు కానవచ్చెడిని. నానాజాతుల పాములు, తేళ్ళు, ఎలుకలు,

పిచ్చికుక్కలు, సాలీళ్ళు, దోమలు మొదలగు జంతువులు విష జంతువులనియు, ఈజంతువుల నానాభాగములు అనగా శుక్రము చొంగ మొదలగుభాగములుకూడ విషములనియు, వానియందు తీవ్రములగు వ్యాధులను కలుగజేయగల ప్రభావము కలదనియు మనపూర్వులు కనుగొనియుండుట మనగ్రంథ భాగముల పరిశీలనమువలన తెలియగలదు. మరియు మన గ్రంథభాగముల పరిశీలనమువలన మనదేశమున సాంక్రామికములుగ వ్యాపించి జనపదోద్ధ్వంసన మొనర్చుచుండు ప్లేగు కలరా మొదలగు కొన్నివ్యాధులకు మూలకారణములు ఈజంతువులయందు కలవనియు, వానిమూత్రశుక్రార్తవ లాలాదిసంపర్కమువలన తీవ్రసాంక్రమిక వ్యాధులు కొన్ని కలుగదగియుండుననియు మనము తెలుసుకొనుట కవకాశములుకలవు.

ఈవిషజంతువుల ఉత్పత్తులు, జాతిభేదములు, స్వభావములు మొదలగు వానిని కనిపెట్టి నాశికకలిగియుండు విషకర్తృత్వమును నిర్ణయించి అందలి ప్రతిక్రియలను నిరూపించి విధానము నేర్పాటుచేయుటకై మనపూర్వులొనర్చినప్రయోగపరిశీలనాప్రయాసము కొనియాడదగినదికాగలదు. దోమలు, ఈగలు, తేళ్ళు, పాములు, నక్కలు, కుక్కలు మొదలగు జంతుల ఉత్పత్తులు వానిస్వభావములు దోషతత్వములు విషతత్వములు మొదలగువానిని నిర్ణయించుటకు ఎంతటి ప్రయోగపరిశీలనా ప్రయాసమావశ్యకమగునో ఊహించిన తెలియగలదు.

మరియు విషజంతువులు గ్రామములనుండి తొలగిపోవుటకై పటహాదులు నిర్మించి వానివాద్యములవలనను ధ్వజములవలనను ఔషధులవలనను తన్నివారణ మొనర్చు నుపాయములనేకములు వారు కనుగొని యున్నారు. నగారాలకును ధ్వజములకును ఓషధీరసములు పూసి ఉపయోగించినచో వాని సంబంధమునుండు నంతమేర ఎలుకలు మొదలగు విషజంతువులుండక పారిపోవునని వారు కనిపెట్టియున్నారు. గ్రామములో వాయింపబడు రుంజలు జమీందారులు ప్రతిదినము తమదివాణములో వాయింపించు నగారాలు మొదలగువాని ప్రయోజనము దీనివలన తెలియగలవు. విషహరణ ప్రభావముగల ఔషధులవలన విషములను విషసంకలితములగు వాయువులను తొలగించునుపాయములు కల్పింపబడినవి. మరియు మణిమంత్రాదులుకూడ విషహరత్వమున కార్యకారులుగ నిర్ణయించి వానికి సంబంధించిన పరిశీలనములుకూడ జరుపబడినవి. మహాగారుడమంత్రము మహానాగమంత్రము అష్టమంగళవిద్య మొదలగునవి ఇచ్చట పరామర్శనీయములు కాగలవు. పాములసందర్భమున మంత్రముల శక్తి అందరెరింగినదియేకదా? ఇట్లు ఆయుర్వేద తంత్రకర్తలు విషములనుగురించి చేసినపరిశీలనావిశేషములు అమేయములుగ కనుపడగలవు.

ప్రాచీనాయుర్వేద తంత్రకర్తలు విషజాతులనుగురించి సల్పిన పరిశీలనావిశేషములిట్లుండ ఆంధ్రదేశపు వైద్యపుంగవులు పాములనుగురించియు వానివిషములను గురించియును

చేసిన పరిశ్రమకు ఫలితముగా కనబట్టు చున్నది. వానిని బట్టి చూచి భారతదేశమునందలి ఇతర ప్రాంతములయందలి వైద్యుల వద్ద సర్పవిషవిశేషము లెట్లున్నవో తెలిసికొనుటకు సాధ్యములు కలుగ లేదు కాని ఆంధ్రులు ప్రత్యేకముగా పాములజాతులను కనుగొని వానివిశేషములను విషములను పరిశీలించి వానికి చికిత్సలనుకూడ బాగుగా కనిపెట్టియుండుట ఈసందర్భమున ఆంధ్రదేశమున నేర్పడి యుండు వైద్యవారసత్వముల వలన తెలియదగి యున్నది. పాముల విషములకు పాముల కాటునుచిచ్చాటనము చేయు మంత్రములను ప్రయోగించుకొనుటలు ఆంధ్రదేశమున ప్రసిద్ధమైనవే.

పాముల జాతులనుగూర్చి సుశ్రుతాది తంత్రకర్తలు దర్వీకర మండలి రాజీమంత నిర్విషవ్యంతరములని ఐదువిధములుగ వివరించియుండ ఆంధ్రదేశసంప్రదాయమున నివి దర్వీకరమండలి రాజీమంత ఉపజాతులని ఐదువిధముల విభజింపబడియున్నవి. అందు దర్వీకరములకు తాచులనియు మండలి సర్పములకు పింజెరలనియు, రాజీమంతములకు కట్లపాములనియు పేర్లుపెట్టి వ్యవహరింపబడియున్నది. నిర్విషవ్యంతరజాతులు ఉపజాతులను పేరున వర్ణితములై యున్నవి. వీనిని తుట్టెపాములందురు. సుశ్రుతాదులు దివ్యములను ప్రత్యేకజాతిగ పేర్కొనకున్నను ఇదియొక ప్రత్యేకజాతిగ నెంచి పరిగణించియున్నారు.

మరియు సుశ్రుతాది తంత్రకర్తలు సైతము జాతులలో ఎనుబదివిధములగు అంతర్భేదములు వర్ణించియుండ ఆంధ్రసంప్రదాయమున కూడ నివి డెబ్బది భేదములవరకు వర్ణింపబడియున్నవి. ఆంధ్రదేశమున వానికి ప్రత్యేకనామములుకూడ సుప్రసిద్ధములై వ్యవహారముకలిగియుండుచున్నవి అందు త్రాచుజాతులు తెల్లత్రాచు నల్లత్రాచు సెనగపూవువన్నెత్రాచు గోధుమవన్నెత్రాచు మొగలిపూవుత్రాచు గిరినాగుకోడిత్రాచు ఇత్యాది నామముల ప్రసిద్ధములైయున్నవి. పెంజెరజాతులు రక్తపెంజెర, కాటుకపొడపెంజెర, పొట్లపెంజెర, తేనెపొడపెంజెర, గవ్వపొడపెంజెర, సువ్వపొడపెంజెర, రెండుతలలపెంజెర, పసుపుపొడపెంజెర, ననునిట్టినామముల ప్రసిద్ధి చెందియున్నవి. కట్లజాతులు పెద్దకట్లపాము, నూనెకట్లపాము, ఒత్తకట్లపాము, నాగవలగుడుపాము, చిత్రగురుతుపాము, తాటిచెట్టుపాము, గోపారిజముపాము ఇత్యాది నామముల వివరింపబడినవి. ఇట్లే యింకను నిట్టిజాతులనేకములు ఆంధ్రదేశ సంప్రదాయమున ప్రసిద్ధినందియున్నవి.

ఈజాతులనన్నిటిని ప్రత్యేకలక్షణములతో వర్ణించి ఆంధ్రదేశపు పెద్దలు గ్రంథములుగూడ రచించియున్నారు. పాములవిషమునకు మణిమంత్రౌషధాదులచే చేయబడు చికిత్సావిశేషములుకూడ ఆంధ్రసంప్రదాయమున సుప్రసిద్ధములైయున్నవి. సుశ్రుతాది తంత్రములయందు వర్ణితములైన సర్పజాతులనామము సంప్రదాయవిచ్ఛేదమువలనను సంస్కృ-

కలిగియుండెను. కాని ప్రభువులు గ్రంథములకు ఎట్టి ప్రోత్సాహమును కలుగజేయుటలేదు. గ్రంథములను ముద్రింపుటకు సగము సొమ్మిచ్చుకొని యధికముగనే వి.పి.లు త్రిప్పివేయుచుందురు. ప్రభుత్వ ప్రోత్సాహకరమగు స్థితియందు గ్రంథరచనగాని, గ్రంథప్రచురణముగాని దుస్సాధ్యములౌట తథ్యము. కావున మహాశ్రమమును వహించి వైద్యులు వైద్యాభిమానులును సమాదరించి ప్రోత్సాహపరచుట ధర్మమైయున్నది.

శ్రీమాన్ కవిరాజ

ప్రతివాదిభయంకర కృష్ణమాచార్యులు,

ఆ. ప్రాయుర్వేద విద్యాపీఠము ప్రి.



అగదతంత్రము

శ్లో॥ ధన్వంతరిం నీలకంఠం సూర్యనారాయణంగురుం
నత్వాతేనోదితాసూక్తీ రవలంబ్య విశేషతః
సిద్ధానితంత్రాణ్యన్యాని పూర్వాచార్యోదితానిచ
దృష్ట్వాసారం సమాకృష్య సంస్కృత్యచ యధామతి
రచయామి సువైద్యేభ్యస్తంత్ర మాగద సంజ్ఞకం

టీ॥ ధన్వంతరిని, శివుని, గురువగు సూర్యనారాయణుని నమస్కరించి వారిచే జెప్పబడిన సూత్రముల నాధారము జేసికొని మరియు సిద్ధములును పూర్వవైద్యులచే జెప్పబడినవియునగు తంత్రములనుజూచి వాటి నుండి సారమునుగ్రహించి బుద్ధ్యనుసారముగా సంస్కరించి వైద్యుల కొరకై అగదతంత్రమును వ్రాయుచున్నాను.

—విషోత్పత్తి.—

శ్లో॥ మధ్యమానే క్షీరనిధావమృతార్థం సురాసురైః
జాతం ప్రాగమృతోత్పత్తేః వస్తునీలం మహాప్రభం.

ఆచ్ఛాద్య లోకం నాశాయ వ్యాక్రియంతం ప్రతిక్షణం
జగద్విషణ్ణం తద్దృష్ట్వా తేన తద్విషసంజ్ఞితం
హుంకృతం నీలకంఠేన తతఃస్థావరజంగమె
అధ్యతిష్ఠన్నిజం రూప ముజ్ఝిత్వావంచ నాత్మకం.

టీ॥ దేవదానవులు అమృతముకొరకు పాలసముద్రమును తరచునపుడు అమృతముకంటె ముందు విశేష కాంతిగలిగి నీలవర్ణమైన వస్తువొకటిబుట్టి లోకమును నశింపజేయుటకు క్షణ క్షణమును వ్యాపించుచుండగా దానినిజూచి జగత్తు విషాదమునుబొందెను. అందువలన దానికి విషమను పేరుగలిగెను. అప్పుడు ఈశ్వరునిచే ఎదుర్కొనబడినదై యావిషము స్వకీయరూపమునువీడి కృత్రిమరూపమును ధరించి స్థావర జంగమముల యందు ప్రవేశించెను.

— విష భేదములు. —

శ్లో॥ స్థావరం జంగమంచైవ విషంప్రోక్తమ కృత్రిమం
దశాధిష్ఠానమాద్యంతు ద్వితీయం షోడశాశ్రయం
కృత్రిమంద్వివిధం ప్రోక్తం సవిషం సవిషావిషం
దూషీవిషంతు సవిషం ద్వితీయం గరఉచ్యతే.

టీ॥ స్థావరమనియు, జంగమమనియు, విషము రెండువిధములు, ఇవి అకృత్రిమములు. అందు స్థావరమునకు 10 జంగమమునకు 16 ద్రవ్యములు ఆశ్రయములు కృత్రిమవిషము సవిషమనియు సవిషావిషమనియు రెండు విధములు. అందు సవిషము దూషీవిషమనియు సవిషావిషము గరమనియు చెప్పబడును. (సవిషావిషమనగా విషములు విషములు కానివియునగు వస్తు సమ్మేళనము వలన చేయబడినది, దీనినే పెట్టుమందు అందురు.

స్థావరవిషవిజ్ఞానము.

—। స్థావరజంగమ విషస్వరూపము.

శ్లో॥ స్థావరం వ్యుల్బణాప్యేర్యే ధాతుకం దాశ్రయంపరం
సర్పలూతాది దంష్ట్రాసు దారుణాం జంగమంవిషం.

టీ॥ రసాది ధాతువులయందును ముస్తకాది కందలయందును ఆశ్రయించి యుండునదియును పాము, లూత మొదలగు వాని కోరల నాశ్రయించి యుండునదియును క్రమముగా స్థావర జంగమవిషము లనబడును. ఇవి విషము లన్నిటిలోను తీక్ష్ణమయినవి.

—। విషరస నిరూపణము. ।—

శ్లో॥ యథావ్యక్తరసంతోయ మంతరీక్షా న్మహీంగతం
తేషు తేషు ప్రదేశేషు రసంతంతం నియచ్ఛతి
ఏవమేవ విషం యద్యద్ద్రవ్యం వ్యాప్యావతిష్ఠతే
స్వభావా దేవతత్తస్య రసంసమనువర్తతే.

టీ॥ అవ్యక్తరసమైన యాంతరిక్షోదకము ఆకాశాది గుణభూయిష్ఠములైన ఆయా ప్రదేశములందుబడి ఆయా భూరసముల నెట్లు పొందుచున్నదో అట్లే అవ్యక్తరసమైన విషము ఏయేద్రవ్యముల నాశ్రయించియుండునో ఆయాద్రవ్యముల రసమునే స్వభావముగ గలిగియుండును.

—• విష లక్షణ గుణములు. •—

శ్లో॥ రూక్షోష్ణతీక్ష్ణవిశదం వ్యవాయ్యాశుకరంలఘు
వికాశిసూక్ష్మమవ్యక్త రసం విషమపాకిచ
తద్రౌక్ష్యాత్కోపయేద్వాయుం ఔష్ణ్యాత్పిత్తం సశోణితం
మానసం మోహయేత్తైక్ష్ణ్యాత్ మర్మబంధాన్ఛినత్త్యపి
వైశద్యాదతిరిచ్యేతవ్యవాయాత్ ప్రకృతిం భజేత్.

ఆశుత్వాదాశుతద్గాతి దుశ్చికిత్స్యంచ లాఘవాత్
క్షపయేచ్చవికాశిత్వాత్ దోషాన్ ధాతూన్ మలానపి
శరీరావయవాన్ సౌక్ష్మ్యాత్ ప్రవిశేద్వికరోతిచ
తథావ్యక్తరసత్వాచ్చనజ్ఞాయేత విషంత్వితి
దుర్హరంచావిపాకిత్వాత్ తస్మాత్ క్లేశయతెచిరం.

టీ[redacted]ములన్నియు రూక్షము (ఆర్పుట) ఉష్ణము (వేడిని కలిగించును) తీక్ష్ణము (మిర్యాలవలె ఘాటును గలిగియుండుట) విశదము (చిక్కదనములేకుండుట) వ్యవాయి (ముందు సర్వశరీరమందువ్యాపించి తర్వాత జీర్ణమగుట) ఆశుకరము (శీఘ్రముగా చంపుట) లఘువు (తేలికగనుండుట) వికాశి (శరీరమంత వ్యాపించుచు వదలిపోవుచునుగూడ సంధిబంధములను శిథిలముగాజేయుట) సూక్ష్మము (సూక్ష్మస్రోతస్సులయందు ప్రవేశించుట) అవ్యక్తరసము (రసమువలన ఇదివిషమని తెలియకుండుట) అపాకి (జాఠరాగ్నివలన జీర్ణముగాకుండుట) అను నీలక్షణములు గలిగియుండును: విషము రూక్షగుణమువలన వాతమును, ఉష్ణగుణమువలన రక్తపిత్తములను, ప్రకోపింపజేయును. తీక్ష్ణగుణమువలన మనస్సును మోహింపజేసి మర్మబంధనములను ఛేదించును. వైశద్యము వలన ఒకచోట నిలుకడయుండదు. వ్యవాయత్వమువలన సర్వదేహమును వ్యాపించును. ఆశుత్వమువలన శీఘ్రమేచంపును. లఘుత్వమువలన ఒకగంతులో మనస్సునందువ్యాపించి స్థిరముగ నచ్చటనుండక పోవుట వలన చికిత్స కసాధ్యమును తీసివేయుట కసాధ్యమును అగును. వికాశిత్వమువలన దోషధాతుమలములను క్షీణింపజేయును. సూక్ష్మత్వము వలన శరీరావయవములను ప్రవేశించి వికారములు గలిగించును. అవ్యక్త

ఁసత్వమువలన విషము నిష్క్రియను, అవిపాకిత్వమువలన జీర్ణముగాక తీసివేయుటకు వీలుగాక చాలకాలము బాధపెట్టును.

—విష ప్రభావాదులు.—

శ్లో॥ విషేయస్మాద్గుణాస్సర్వే తీక్ష్ణాః ప్రాయేణసంతహి
విషం సర్వమతోజ్ఞేయం సర్వదోషప్రకోపనం
తేతువృత్తిం ప్రకుపితాజహతిస్వాం విషార్దితాః
నోపయాతివిషంపాక మతఃప్రాణాన్రుణద్ధిచ
శ్లేష్మణావృత మార్గత్వా దుచ్ఛ్వాసోస్యనిరుధ్యతే
విసంజ్ఞ స్సతిజీవేపి తస్మాత్తిష్ఠతి మానవః.

టీ॥ విషమునందుండు గుణములన్నియు తీక్ష్ణములైనవి గనుక నవి త్రిదోషములను ప్రకోపింపజేయును. అట్లు విషముచే పీడింపబడి ప్రకోపమును జెందిన దోషములు తమ తమ కర్మలను (వాతము చలనాదికమును, పిత్తము పచనాదికమును శ్లేష్మము సంధి సంశ్లేషణాదికమును) చేయలేకపోవును. అందువలన విషము పిత్తమువలన జీర్ణముగాక ప్రాణములను బంధించును. విషముతోగూడిన శ్లేష్మముచే స్రోతోమార్గము నిరోధింపబడుటచే ఉచ్ఛ్వాసము బంధింపబడును. అందుచే ప్రాణమున్నను లేనివానివలె సంజ్ఞారహితుడై పడియుండును.

—విషము ప్రాణమును హరించుటకు హేతువు.—

శ్లో॥ ఓజసోవిపరీతంత ద్రూక్షాద్యైరన్వితం గుణైః
వాతపిత్తోత్తరం నౄణాం సద్యోహరతిజీవితం.

టీ॥ విషము వాతపిత్తాదిక లక్షణములయిన రూక్షాది గుణములచే సోమాత్మకమైన ఓజస్సునకు విపరీత మయినదగుటచే ఓజస్సును హరించి ప్రాణ

ములను శీఘ్రము చేయును. ఓజోలక్షణము శ్లో॥ ఓజస్తు తేజో ధాతూనాం శుక్రాం తానాం పరంస్మృతం హృదయస్థమపి వ్యాపి దేహస్థితినిబంధనం। శుద్ధంసో మాత్మకం స్నిగ్ధ మీషల్లోహితపీతకం యన్నాశేనియతంనాశో యస్మిన్ తిష్ఠతి తిష్ఠతి। నిష్పద్యన్తే యతోభావా వివిధా దేహసంశ్రయాః॥ అని చెప్ప బడుటచే విషము రూక్షాదిగుణములచే పూర్వోక్తలక్షణములు గల ఓజస్సునకు విపరీతమైనదై దానిని హరించును.

—: విషముయొక్క ప్రాణహరణపద్ధతి :—

శ్లో॥ విషంహి దేహం సంప్రాప్య ప్రాగ్దూషయతి శోణితం
కఫపిత్తానిలాంశ్చాను సమం దోషాన్ సహాశయాన్
తతో హృదయమాస్థాయ ప్రాణోచ్ఛేదాయ కల్పతే.

టీ॥ విషము శరీరమున ప్రవేశించి మొదట రక్తమును తర్వాత కఫమును, పిత్తమును, వాతమును, వాటిఆశయములను క్రమముగా దూషింపజేసి హృదయమున ప్రవేశించి ప్రాణములను హరించును.

—: స్థావరవిషదశాధిష్ఠానములు :—

శ్లో॥ మూలం పత్రం ఫలం పుష్పం త్వక్ క్షీరం సారఏవచ
నిర్యాసోధాతవఃకందో హ్యధిష్ఠానాని వైదశ.

టీ॥ వేరు, ఆకు, పండు, పుష్ప, పట్ట, పాలు, చేవ, బంక, ధాతువులు, దుంప, అను నీపదిస్థావర విషాధిష్ఠానములు, ఈవిషయమున సుశ్రుత మునందు తత్ర, క్లీతక, అశ్వమార, గుంజా, సుగంధ, గర్గరక, కరఘాట విద్యుచ్ఛిఖా, విజయానిత్యుష్టా, మూలవిషాణి, నల్లయష్టిమధుకము, గన్నేరు గురివెంద, ఈశ్వరి, గర్గరకము, మంగ, పొత్తిదుంప, గంజాయి అను ఏ 8 వేళ్లు విషముగాగలవి, విషపత్రికా, లంబా, వరదారుక

కరంభ, మహాకరంభా నీతి పంచపత్రవిషాణి. నేపాళప్రదేశ, మధ్యసుండు సన్ననియాకు, చేదుఆకు, పాలఆకు ప్రేంకణము. అందుగ అను నీ ఐ ఆకులు విషముగాగలవి. కుముద్వతీ, వేణుకా, కరంభ, మహాకరంభ, కర్కోటక, రేణుక, ఖద్యోతక, చర్మరీ, ఇభగంధ, సర్పఘాతి, నందనసారపాకానీతిద్వాదశ ఫలవిషాణి కట్ఫలము కణుపు, ప్రేంకణము అందుగ చేదుకాంర, రేణుకలు, విషఫలము, తెల్లమంగ కొండగురుజి, విషఫలము, వరళదేవదారు, కామనివృత్తము, ఇవి కాయలు విషముగాగలవి. వేత్ర, కాదంబ, వల్లిజ, కరంభ, మహాకరంభాణి పంచపుష్పవిషాణి, వేము, అడివికడిమి, వాయువిడంగాలు, ప్రేంకణము అందుగ, ఇవి పుష్పము విషముగాగలవి. అన్త్రపాచక కర్తరీ సౌరీయక కరఘాట కరంభ నందన వరాటకానీతి సప్తత్వక్సారనిర్యాసవిషాణి అన్త్రపాచకము వావిలి సౌరీయకము మంగ ప్రేంకణము సరళదేవదారు వరాటకము అను నీ 7 ను పట్ట చేవ జిగురు విషముగాగలవి. కుముదఘ్నీ స్నుహీ జాలక్షీరిణి త్రీణిక్షీరవిషాణి కుముదఘ్నియనునోషధి, జెముడు, జాలక్షీరియను నీమూడు పాలు విషముగాగలవి, ఫేనాశ్మహరితాలంచద్వేధాతువిషే. పాషాణము, తాళకము అను నీరెండు ధాతువిషములు, కాలకూట, వత్సనాభ, సర్షప, పాలక, కర్దమక, వైరాటక, ముస్తక, శృంగివిష, ప్రపుండరీక, మూలక, హాలాహల, మహావిష, కర్కటకానీతి త్రయోదశకందవిషాణి, నీ పదమూడును కందవిషముగాగలవి, ఇత్యేవంపంచపంచాశత్ స్థావరవిషాణి భవంతి, ఇట్లు స్థావరవిషములు ఏబది యైదువిధములుగా చెప్పబడినవి, మరియు “చత్వారివత్సనాభాని ముస్తకేద్వే ప్రకీర్తితే షట్చైవ సర్షపాణ్యా

హాః శేషాస్త్వేకకమేవహు. వత్సనాభము 4 విధములు, ముస్తకము 2 విధములు, సర్షపము 6 విధములు మిగిలినవి ఒక్కొకటిగను చెప్పబడి నవి.

—• ఖ నిజ వి ష ము లు. •—

శ్లో॥ రసాలతామ్రయసద నాగవంగాంజనానిచ
శిలాఫేనాశ్మమణయో దశధాతువిషాస్మృతాః

టీ॥ (రసము, తాళకము, తామ్రము, సత్తు, సీసము, తగరము, అంజనములు మణిశిల, పాషాణములు, మణులు, ఇవి ధాతువిషములు.)

—• కం ద వి ష ము లు. •—

శ్లో॥ సక్తుకోముస్తకః కూర్మో దార్వీకస్సర్షపస్తథా
సైకతో వత్సనాభశ్చ శ్వేతశృంగీతథైవచ
కాలకూటస్తథా మేష శృంగీదర్దురకస్తథా
హాలాహలశ్చకర్కాటో గ్రంథిర్హారిద్రకస్తథా
రక్తశృంగీ కేసరశ్చ యమదంష్ట్రా చసుందరి
ఏతాన్యష్టా దశాన్యాహుః కందజాని విషాణివై.

టీ॥ సక్తుకము, ముస్తకము, కూర్మము, దార్వీకము, సర్షపము, సైకతము, వత్సనాభము శ్వేతశృంగి కాలకూటము, మేషశృంగి, దర్దురకము హాలాహలము, కర్కాటము గ్రంథి, హారిద్రకము, రక్తశృంగి, కేసరము, యమదంష్ట్రి అను నీ 18 కందవిషములు.

—• కందవిష లక్షణములు. •—

శ్లో॥ ప్రోక్తముత్పలకందాభం సుపేష్యం సక్తువద్భవేత్
సక్తుకంత ద్విజానీయాత్ దీర్ఘవేగం మహోత్కటం
హ్రస్వవేగంచ రోగఘ్నం ముస్తకం ముస్తాకృతి

[illegible]

[illegible] ౧
జ్వ[illegible]
[illegible]
జ్వరాది[illegible]గస్తు: కందస్త్రయోదశ ఉచ్యతే
సి[illegible] పార్శ్వేతరుమ్మాది వివర్జితః
[illegible] స్తద్వయో[illegible]
[illegible]తు [illegible] శర[illegible] గుహోన్మితః
[illegible]కాం గులాత్సార్ధ్వ్యంగుల ప్రమితస్తథా
అమ[illegible] కాలశ్చపాండురప్రభః
గోస్తనాకారవాన్ కందః వత్సనాభ ఇతిస్మృతః
గా[illegible]పాలేచ కాశ్మీరే నేపాలావాచజాయతే
దీర్ఘ=మూలం స్థూలకందం వత్సనాభ విషస్సుతం .
ఉత్పాట్యశీతసమయే వసంతే వా సమాహరేత్
ఆసుకాకోలకః కృష్ణః కపి[illegible]ఫల త్రిధా
గోశృంగవద్ద్విధా శృంగీ శ్వేత[illegible] దృష్టాంతరే
దేవాసుర రణేదేవైర్హతస్య పృథుమాలినః
దైత్యస్య రుధిరాజ్జాతః తరురశ్వత్థసన్నిభః
నిర్యాసః కాలకూటోఽస్య మునిభిః పరికీర్తితః
సోహిచ్ఛత్రే శృంగబేరే కోంకణే మలయేభవేత్
మేషశృంగాకృతిః కందః మేషశృంగీతికీర్తితః
మండూకాకృతి కందస్తు దర్దురాఖ్యః ప్రకీర్తితః
గోస్తనాభ ఫలోగుచ్ఛః తాలపత్రచ్ఛదస్తథా

అంతర్నీలో బహిశ్శ్వేతః తీక్ష్ణాగ్నిసమవిక్రమః
తేజసాయస్యదహ్యంతే సమీపస్థామహీధరాః
అసౌహాలాహలో జ్ఞేయః కిష్కింధాయాం హిమాలయే
దక్షిణాబ్ధితటేదేశే కోంకణేపిచజాయతే
కర్కటవత్కందోంతర్మృదుః కర్కటకందకః
కృష్ణోమూలాగ్రయోర్వృత్తః గ్రంథికంచుకసంయుతః
స్నిగ్ధవర్ణోపీతసారః హారిద్రవిషఉచ్యతే
యస్తుగోశృంగకెబద్ధః నాసారంధ్రాత్స్రవేదసృక్
లఘుశ్చగోస్తనాకారః శృంగీవిషఉదాహృతః
సంకుష్మార్ద్రికకందాభః సకింజల్కశ్చకేసరః
సరమాదంష్ట్రవద్దంష్ట్రైర్యుతో సోయమదంష్ట్రికః

టీ॥ కలువదుంపవలెనుండి నూరినసత్తుపిండివలెనయి తీవ్రవేగము గలిగిన సక్తుకము. తుంగదుంపవలెనుండి కొద్దిగవేముగలిగిన ముస్తకము. ఇది రోగహారము. తాబేలుచిప్పవలెనున్న కౌర్మము. పాముపడగవలెనున్న దార్వీకము. పీచుగలిగి ఆవాలవంటి పిలకలుగలిగియున్న సర్షపము ఇది జ్వరహారము తెలుపు పసుపు రంగుగలిగి చిన్నవియు పెద్దవియునగు పిలకలుగలిగి పీచులేకున్న సైకతము. ఇది జ్వరాదిసర్వరోగహారము వావిలి ఆకులవంటి ఆకులుగలిగి పార్శ్వములందు చెట్లుపెరుగక నల్లనిపువ్వులుగల్గిహస్తద్వయప్రమాణమెత్తుగలిగి క్షుపజాతికిచెందియున్న వత్సనాభము. దీని 5 మొదలు 7 అంగులములు పొడవుగలదియు 1 మొదలు 2½ అంగులములు చుట్టుకొలతగలదియు మూలము మొదలు క్రమముగా సూలముగానుండునదియు ఆవుచన్నువలెనుండునదియునగు దుంపను పత

కాకవిషమందురు. ఇదిగాఢపాలశాఖీ నేపాలము మున్న ప్రదేశములందు పుట్టును. ఇది పొడవుగను స్థూలముగను పూరితర్యాత కెక్రసికొని శీతాకాలము నందుగాని వసంతర్తువునందుగాని గ్రహించవలెను. ఇది శీఘ్రముగ చంపునదియును లఘుగుణమునుగలది. మరియు కృష్ణము కపిశము శ్వేతము అని మూడువిధములుగ నున్నది. ఆవు కొమ్ములవలె రెండు పలవలుగలిగి లోపలను వెలుపలను తెల్లగనున్న శ్వేతశృంగి. దేవాసుర యుద్ధమందు హతుడయిన పృథుమాలియను రాక్షసుని రక్తమునుండిపుట్టి రావిచెట్టువలెనుండు చెట్టియొక్క జిగురును హాలాహలమందురు. ఇది అహిచ్ఛత్ర శృంగబేర కొంకణ మలయాచల ప్రాంతములయందు పుట్టును. మేక కొమ్మువలెనున్న మేషశృంగి. కప్పవలెనున్న దర్దురము గోస్తనములవంటి గుత్తులకాయలు, తాటియాకులవంటి ఆకులుగలిగి లోపలనల్లగను వెలుపల తెల్లగనుఉండి సమీపమునందలి వృక్షములను తేజస్సుచే చంపివేయు దానిని హాలాహలమందురు. పీత (ఎండ్రకాయ వలె పైన కఠినమైన పెచ్చుగలిగి లోపల మృదువుగ నుండునది కర్కటకము. నల్లగను మొదలు చివర గుండ్రముగను కుబుసముకలది గ్రంథికము. నును పైన కణుపులు గలిగి లోపల పచ్చగనుండునది హారిద్ర్యము లఘువై గోస్తనమువలెనుండి ఆవుకొమ్మును గట్టిన ముక్కునుండి రక్తము స్రవింపజేసిన రక్తశృంగి. ఎండిన అల్లము కొమ్మువలెనుండి కేసరములు గలది కేసరము. కుక్కపన్నువంటి దంష్ట్రములుగలది యమదంష్ట్రికము. లేక కుక్కపన్నువంటి మధ్యఈనెగలది యమదంష్ట్రికము.

శ్లో॥ కందజాష్టాదశైతాని ప్రాణి ప్రాణహారాణిహి

ఆద్యష్టకం భేషజార్థే దశకం రసవాదకే

శస్త్రాశ్చాద్యా మధ్యవీర్యా అంత్యా వహ్నిసమాయతః

టీ॥ పై 18 విధముల కందవిషములు ప్రాణులప్రాణముల హరించును. అందు మొదటి 8 ఔషధాదులయందును మిగిలిన 10 రసవాదము నందును విశేషముగా నుపయోగించును- మరియు మొదటి 8 మధ్యవీర్యములును మిగిలిన 10 అగ్నిసమానవీర్యములును అయియున్నవి.

స్థావరవిషసామాన్యకార్యము

శ్లో॥ స్థావరంచజ్వరం హిక్కాం దంతహర్షంగలగ్రహం
ఫేనఛర్ద్యరుచిశ్వాసాన్ మూర్ఛాంచకురుతేవిషం

టీ॥ స్థావరవిషము జ్వరము ఎక్కిళ్లు దంతహర్షము మింగుటకుపడకుండుట నురువగుచ్చుట వమనము అరుచి శ్వాస మూర్ఛవీటినికలుగజేయును:

మూలాదివిషభక్షణకార్యము

శ్లో॥ ఉద్వేష్టనం మూలవిషైః ప్రలాపోమోహ ఏవచ
జృంభాంగోద్వేష్టనశ్వాసాః జ్ఞేయాః పత్రవిషేణతు
ముష్కశోఫః ఫలవిషైర్దాహో ద్వేషశ్చభోజనె
భవేత్పుష్ప విషైశ్ఛర్దిరాధ్మానం మూర్ఛనంతథా
త్వక్సారనిర్యాస విషైరుపయుక్తైర్భవంతిహి
ఆస్యదౌర్గంధ్య పారుష్య శిరోరుక్కఫసంస్రవాః
ఫేనాగమః క్షీరవిషైః విడ్భేదో గురుజిహ్వతా
హృత్పీడనంధాతు విషైర్మూర్ఛా దాహశ్చతాలుని
ప్రాయేణకాలఘాతీని విషాణ్యేతాని నిర్దిశేత్
కందమల్లవిషేతీక్ష్ణె తెషాం వక్ష్యామివిస్తరం

టీ॥ మూలవిష భక్షణమువలన చుట్టుకొనిపోవుట, ప్రలాపము మోహము

గలుగును. పత్రవిషమువలన ఆవలింతలు శరీరము చుట్టుకొని పోవుట శ్వాసగలుగును. ఫలవిషమువలన వృషణములందువాపు దాహము అన్న ద్వేషము గలుగును. పుష్పవిషము వలన వాంతి ఆధ్మానము మూర్ఛ గలుగును. పట్టచేవ జిగురు విషమువలన నోటివాసన జిహ్వాకాఠిన్యము తలనొప్పి చొల్లుకారుట కలుగును. క్షారవిషము వలన నోటనురుగు వచ్చుట విరేచనము నాలుక బరువెక్కుట కలుగును. ధాతువిషము వలన గుండెయందుపీకు మూర్ఛ తాలువెండుట కలుగును. సాధారణముగ నీ విషములన్నియు తినిన కొంతకాలమునకు ప్రాణములను హరించును. కందవిషములు పాషాణ విషములు తీక్ష్ణములైనవి గనక వాటిని విశేషముగా జెప్పుచున్నాను.

—• సక్తుకాది కందవిషగుణములు. •—

శ్లో॥ గ్రీవాదౌర్బల్యవాక్సంగౌ సక్తుకేనమతౌవిషా
గాత్రస్తంభోవేపథుశ్చ జాయతే ముస్తకేనతు
కార్మ్యేన శ్వేతపిడకాః త్వక్కాఠిన్యంచజాయతే
దార్వీకేనతుసన్న్యాసః శిరోరోగశ్చజాయతే
సర్షపేవాతవైగుణ్యం ఆనాహోగ్రంధిజన్మచ
సైకతేనతనస్రావః జిహ్వాకఠినతాభవేత్
గ్రీవాస్తంభోవత్సనాభే పీతవిణ్మూత్రనేత్రతా
శృంగీవిషేణాంగసాదదాహోదరవివృద్ధయః
స్పర్శాజ్ఞానం కాలకూటే వేపథుస్తంభఏవచ
మేషశృంగ్యాంతు వైవర్ణ్యంహిక్కా శోఫప్రమూఢతాః
దర్దురేణ దురాలాపః కంఠే మండూకవద్ధ్వనిః

చిరేణోచ్ఛ్వసితి శ్యావో నరో హాలాహలేన వై
కర్కోటకేన హృదయే గ్రంథిశూలోద్గమో భృశం
గ్రంధ్యాతు శోఫవైవర్ణ్యే గ్రంధినాథ నవవచ
హారిద్రకేన పాండుత్వం పీతవిణ్మూత్రనేత్రతా
రక్తశృంగ్యాతు రక్తత్వకుక్ష్ణోర్వృద్ధిస్తథోదరే
ప్రసేకః కేసరాఖ్యేతు విడ్భేదో నేత్రపీతతా
ధ్వాంక్షేణతూత్పతత్యూర్ధ్వం హసన్ దంతాన్ దశత్యపి.

టీ॥ వస్తకవిషమువలన మెడవాలిపోవుట, మాట సాగారాకపోవుట కలుగును. ముస్తకమువలన శరీరము కట్టిబారుట వణుకుకలుగును. కార్దమవిషమువలన తెల్లని బొబ్బలులేచుట శరీరము బిరుసెక్కుట కలుగును. వార్కికమువలన సవ్యానము తలనొప్పి కలుగును, సర్షపమువలన వాతము వికృతిజెందుట, కడుపుబ్బరము కణుతులు కలుగును. సైకతము వలన శరీరమునుండి నీరుకారుట నాలుక బిరుసెక్కుట గలుగును, వత్సనాభమువలన మెడబిగియుట మలమూత్ర నేత్రములు పచ్చనగుట కలుగును. శృంగివిషమువలన శరీరము కృశించుట మంట కడుపుబ్బరము కలుగును. కాలకూటమువలన స్పర్శజ్ఞానములేకయుండుట వణుకు శరీరము బిగియుట కలుగును. హేమశృంగివలన శరీరము వివర్ణతజెందుట. ఎక్కిళ్లు వాపు, మూర్ఛము గలుగును. దర్దురమువలన పిచ్చిగామాట్లాడుట కంఠమున మండూకమువలె ధ్వని కలుగును. హాలాహలము వలన శరీరము నల్లబెక్కుట కష్టముగా శ్వాసవచ్చుట కలుగును. కర్కోటకమువలన హృదయమున గ్రంథులు శూలకలుగును. గ్రంథివలన వాపు వివర్ణత, గ్రంథులు కలుగును. హారిద్రకము వలన పాండువు మలమూత్ర

నేత్రములు పచ్చనగుట కలుగును. రక్తశృంగి వలన కన్నులు ఎఱుపుగ నుండుట ఉదరవృద్ధికలుగును. కేసరమువలన చొల్లుకార్చుట విరేచనము లగుట నేత్రములు పచ్చబడుట కలుగును. దంష్ట్రవిషముకలన ఎగిరి పడుట నవ్వుట, పండ్లుకొరుకుట గలుగును.

శ్లో॥ అలభ్యాయత్నతశ్చైతే వివిధావిషజాతయః
అతోనిర్దిష్టమేతచ్చ విషతంత్రవిచక్షణైః
విషంచోప విషంచేతిద్వివిధంస్థావరంవిషం
అగదేరసయోగేచ రసాయన విధావపి.

టీ॥ పైనచెప్పిన విషజాతులన్నియు ప్రయత్నము చేసినను అలభ్యములయినవి అందువలన విషతంత్రకర్తలు విషము విషోపవిషభేదముచే రెండువిధ ములనియు అగదమునందును రసయోగములందున రసాయనవిధియందున అవియే యుపయోగింపబడుచున్నవనియు చెప్పినారు.

శ్లో॥ విషంతు కందజంతత్రి వత్సనాభః ప్రశస్యతే
విషాణాంతంత్రికాంతానాం ప్రయోగోనేహదృశ్యతే
పరంతీక్ష్ణం ధాతువిషేమల్లం కృత్రిమమేవవా

టీ॥ విషోపవిషములలో విషపదముచే కందవిషమేవ్యవహరింపబడుచున్నది. అందురసాదులలో వత్సనాభము ప్రశస్తమయినది. 18 కందవిషముల కును వాదమునందు దప్ప రసాదులయందు ప్రయోగముకనుపించుటలేదు ధాతు విషములలో ఖనిజ పాషాణము కృత్రిమ పాషాణములు వత్స నాభమునకంటెను తీక్ష్ణములయినవి.

—• ఉపవిషములు. •—

శ్లో॥ స్నుహ్యర్క లాంగలీగుంజా హయారి విషముష్టికాః
జేపాలోన్మత్తాహి ఫేనభల్లాత విజయాదయః

గు॥ జమాలి, జిల్లేడు, నాభిదుంప, గురివేంద, గన్నేరు, విషముష్టి, నంజి కొడిసెత్త, ఉమ్మెత్త, జీడిగింజ, గంజాయి మున్నగునవి ఉపవిషములు.

శ్లో॥ స్థావరం జంగమంచాపి కృత్రిమం వాపియద్విషం
సద్యోనిహంతి తత్సర్వంగుణైః పూర్వోదితైర్యుతం.

టీ॥ స్థావర జంగమ కృత్రిమ విషములలో నేదియైనను పూర్వోక్త గుణవిశిష్టమైయుండిన వెంటనే ప్రాణములను హరించును.

స్థావర విషవేగ వివరణము

శ్లో॥ స్థావరస్యోపయుక్తస్య వేగేపూర్వేప్రజాయతే
జిహ్వాయాః శ్యావతా స్తంభో మూర్ఛాత్రాసః క్లమోవమిః
ద్వితీయే వేపథుః స్వేదో దాహః కంఠేచ వేదనా
విషమామాశయం ప్రాప్తం కురుతేహృదివేదనాం
తాలుశోష స్తృతీయేతు శూలంచామాశయేభృశం
దుర్వర్ణేహరితేశూనే జాయతేచాస్యలోచనే
పక్వాశయగతే తోదహిక్కాకాసాంత్రకూజనం
చతుర్థే జాయతేవేగే శిరసశ్చాతిగౌరవం
కఫప్రసేకో వైవర్ణ్యం పర్వభేదశ్చపంచమే
సర్వదోషప్రకోపశ్చ పక్వాధానేచ వేదనా
షష్ఠే సంజ్ఞాప్రణాశశ్చ భృశంచాప్యతిసార్యతే
స్కంధపృష్ఠ కటీభంగః భవేన్మృత్యుశ్చసప్తమే.

టీ॥ స్థావరవిషము తినినవానికి మొదటివేగమునందు నాలుకనల్లనై మొద్దుబారి మూర్ఛ, శ్వాస, క్లమము, వాంతికలుగును. 2వ వేగమున వణుకు చెమట, తాపము, కంఠమునందు బాధకలుగును, 3వ వేగమున విష

మూర్ఛంపు మహిమించి గుండెయందు బాధ కలిగి రెండవ కు అమాశయమునం
తరాల కన్నులు రంగు మారి పచ్చబడి వాపుటకలుగును, 4వ వేగము
పక్వాశయమును పొంది పోటు ఎక్కిళ్ళు దగ్గు వేగలరించుట లలబడుట
వీటిని కలిగించును. 5వ వేగమున కఫము జారుట వివర్ణత కన్నపోటు
సర్వదోషప్రకోపము పక్వాశయమునందు బాధకలుగును. 6వ వేగము
తెలివినశించి విరేచనము లెక్కువగానగును, 7 వ వేగము మెడ,
వీపు నడుములు నిలువకపోవుట తరువాత ప్రాణముపోవుట సంభ
వించును.

— స్థావరవిషవేగ క్రమచికిత్స. —

శ్లో॥ ప్రథమే విషవేగేతు నరం యత్నేన వామయేత్
వమనేన సమానాస్తి యతస్తస్య చికిత్సితం
యస్మాదత్యర్థముష్ణంచ తీక్ష్ణంచ పఠితంవిషం
అతస్సర్వవిషేష్వాక్తః పరిషేకస్తుశీతలః
ఔష్ణ్యాత్ తైక్ష్ణ్యాత్ విశేషేణ విషంపిత్తం ప్రకోపయేత్
వమితంసేచయేత్తస్మాత్ శీతలేనజలేనవై
సర్పిర్మధుభ్యాం సంయుక్త మగదంపాయయేద్ద్రుతం
ద్వితీయే పూర్వవద్వాంతం విరిక్తంచాను పాయయేత్
తృతీయేగదపానం తుహితం నస్యంతథాంజనం
చతుర్థే స్నేహసమ్మిశ్ర మగదం ప్రతియోజయేత్
పంచమే మధుకక్వాథమాక్షికాభ్యాం యుతంహితా
షష్ఠేతి సారవత్సిద్ధి రవపీడశ్చ సప్తమే
మూర్ధ్నికాకపదం కృత్వాసాసృగ్వాపిశితం క్షిపేత్

యస్య యస్య చ దోషస్య పశ్యే ల్లింగాని భూరిశః
తస్య తస్యౌషధైః కుర్యాద్విపరీత గుణైః క్రియాం
సిద్ధైర్మంత్రైర్భోజనం దద్యాత్ప్రీతయాచ సమన్వితం

టీ॥ విషము తినిన వానికి మొదట వేగమున వాంతి జేయించవలెను. విషము నందు వాంతికి సమానమైన చికిత్సలేనేలేదు. విషము మిక్కిలి తీక్ష్ణోష్ణ గుణములు కలదగుటచే సర్వవిషములయందు శీతల జలపరిషేకము హితమైనది. ఉష్ణగుణములచే విషము పిత్తమును ప్రకోపింప జేయును గనుక వమనానంతరము శీతలజలముచే తడపవలెను. పిమ్మట తేనె నేయి కలిసిన మాక్షీకపార్యగదము నివ్వవలెను. 2 వ వేగమందు అట్లే వాంతి జేయించి విరేచనమునిచ్చి అగదపానము జేయించవలెను. 3వ వేగమున మాక్షీకపార్య గదమునిచ్చి నస్యకర్మ జేసి అంజనము వేయవలెను. 4 వ వేగమున నేతితో గలిపిన పైఅగదమును ఇవ్వవలెను. 5 వ వేగమున అతి మధుర కషాయములో తేనెగలిపి పైయగదము నివ్వవలెను. 6వ వేగమున అతిసారమునకువలె చికిత్స జేయవలెను. 7 వ వేగమున అవపీడకమును జేయించి నెత్తిమీద కాకి కాలువవలె గాట్లుపెట్టి రక్తముతో కూడిన కొత్తమాంసముఁజేసి కట్టవలెను. మరియు వేగములయందు ఏయే దోషములయొక్క లక్షణములు ఎక్కువగా కనుపించునో వానికి విపరీత గుణములుగల విషహరౌషధములచే చికిత్స జేయవలెను. నిర్విషుడయిన తరువాత అమ్ల రసముగల ఆహారమునందు చక్కెర గలిపి ఇవ్వవలెను.

విషహరయవాగువు.

శ్లో॥ వేగాంతరేత్వన్యతమేకృతే కర్మణిశీతలాం
యవాగూంసఘృతక్షౌద్రామిమాందద్యాద్విషాపహాం

శిరీషః కిం [illegible] త్రిఫలాః గిర్యాహ్వోరజనిద్వయం
కోశాతకక్రిగ్నికః పంచాస్యూర్యర్వల్లీమత్రాభయాః
పునర్నవేహరేణుక్షత్రికటుః సారిబేబలా
విషాంయవాగూర్భిః క్వాథేక్రతాహంతివిషద్వయం

(ఈ) [illegible] గచికిత్సలలో [illegible] యొకటి చేసినతర్వాత దిరిశనప్రగింజలు దిం [illegible]
[illegible] తెల్లదింతెన పసపు మ్రానిపసపు చేదుబీర అజామోదము [illegible]
[illegible] నుప్పగుడు త్రిప్పతీగె కరక్కాయ గలిజేరు తెల్లగలిజేరు రేణు [illegible]
త్రికటుకములు నల్లసుగంధిపాల తెల్లసుగంధిపాల [illegible] వీటిని [illegible]
ఘుము [illegible] చేర్చి తేనెనేయి గలిపి సేవించిన స్థావరజంగమవిషము
లను హరించును.

—• అజేయఘృతము •—

శ్లో॥ మధుకంతగరం కుష్ఠంభద్రదారుహరేణవః
పున్నాగైలైలవాలూనినాగపుష్పోత్పలంసితా
విడంగంచందనం పత్రం ప్రియంగుర్ధ్యామకంతథా
హరిద్రేద్వేబృహత్యౌచసారిబేచస్థిరాసహా
కల్కైరేషాంఘృతం సిద్ధం అజేయమితివిశ్రుతం
విషాణి హంతసర్వాణి శీఘ్రమేవాజితం క్వచిత్.

టీ॥ యష్టిమధుకము గ్రంథితగరము చెంగల్వకోష్ఠు దేవదారు రే[illegible]
పున్నాగపుష్పము ఏలకులు కూతురుబుడమ నాగకేసరాలు [illegible]
తెల్లదింతెన వాయువిడంగాలు చందనము ఆకుపత్రి ప్రేంకె[illegible]
మంచిగడ్డి పసపు మానిపసపు నేలములక వాకుడు సుగంధి [illegible]
శాలపర్ణి గోకింటి వీటికల్కముచే తయారుచేయబడినది [illegible]
మనబడును. సర్వవిషములను హరించును.

—• మహిషాకాదిఘృతము. •—

శ్లో॥ తద్వన్మధూకమధుక పద్మకేసరచందనైః

టీ॥ పూర్వమువలెనె యష్టిమధుకము ఇప్పపువ్వు తామరకేసరములు చందనములు కలిపిచే ఘృతమును తయారుజేసియిచ్చిన విషమునుహరించును.

—• చంద్రోదయాగదము. •—

శ్లో॥ అంజనంతగరం కుష్ఠం హరితాలంమనశ్శిలా
ఫలినీత్రికటుస్స్పృక్కా నాగపుష్పంసకేసరం
హరేణుమధుకం మాంసరోచనాకాకమాలికా
శ్రీవేష్టకం సర్జరసః శతాహ్వకుంకుమంబలా
తమాలపత్రతాలీసభూర్జోశీరనిశాద్వయం
కన్యోపవాసినీ స్నాతాశుక్లవాసామఘుద్రుత్రైః
ద్విజానభ్యర్చ్యశస్త్రైః పుష్యేకల్పయేదగదోత్తమం
వైద్యశ్చాత్రతదామంత్రం ప్రయతాత్మాపఠేదిమం
నమఃపురుషసింహాయ నమోనారాయణాయచ
యథాసౌనాభిజానాతి రణేకృష్ణపరాజయం
ఏతేనసత్యవాక్యేన అగదోమేప్రసీదతు
నమోవైడూర్యమాతే హులుహులురక్షమాంసర్వవిషేభ్యః
గౌరిగాంధారి చాండాలిమాతంగిస్వాహా
పిష్టేచద్వితీయోమంత్రః ఓంహరిమాయిస్వాహా
అశేషవిషవేతాలగ్రహాకార్మణపాప్మసు
మరకవ్యాధి దుర్భిక్షయుద్ధాశనిభయేషుచ

పాటల్యా [illegible]
[illegible]

టీ॥ (సౌవీరాంజనము గ్రంథితగరము ఉంగశ్వాకోష్ఠు తాళకము మణిశి లము క్రొత్తగు త్రికటుకములు ప్పుష్పకాసము సంగంధఫలవధి (అర్వేన్) దేవదారులుగల పొన్నపువ్వు శేలుకలు యష్టిమధుకము జటామాంసి గోరోచనము తాళక సరిబిబాక (వాక్కిణుతేయుందని) ఘనాదకస్త్రిలము పోక్క [illegible] బల ఆకుపచ్చ) లాళిపత్రి ధూమపత్రి ఇష్ట్రిఖేర పసపు ప్రియంగుపసపు పిప్పలి [illegible] శుద్ధపత్రములు వీనిని ఉపవాసముండి చూర్ణించి బ్రాహ్మణులను పూజించి పుష్యమీనక్షత్ర మునందు తేనెతో అంజనము తయారుచేయవలెను. తయారుచేయు నప్పుడు వైద్యుడు [illegible] మంత్రమును చదువవలెను దానిని ముద్గాదేవేశునకు [illegible] అనువానిని మూల మాయిదునమంత్రమును జదువవలెను. ఇది సౌవీర [illegible] అంజన మణి బంధబంధనామముచే యుపయోగింపబడి సర్వవిష భూతగ్రహ ప్రయో గ పాపములను మరకవ్యాధి దుర్భిక్షము యుద్ధభయము పిడుగుభయ ము అనువానిని పోగొట్టును. దీనిని చంద్రోదయమందురు.) ఇది శాంతి కరమయినది.

శ్లో॥ తండులీయక పత్రైః వా కాష్ఠం బర్బరకస్య వా
శ్వేతమంత్రస్య [illegible] గోక్షుర్యం ఘనగంజ గోత్

టీ॥ చిత్తికూరనుగాని, మాచికాయకషాయమునుగాని, తెల్లమేకమూత్రము అప్పనేయిచేర్చిగాని యుపయోగించిన స్థావర విషము హరించును

స్నుహీక్షీరము.

శ్లో॥ స్నుహీక్షీరవిషం కుర్యాత్ తాపమామాశయే భృశం
విశేషతస్తద్భుక్తం తు కృత్వా వైషూచికాం క్రియాం
ప్రాణాన్ హరతి నిక్షిప్తం త్వక్షి పుష్పం కరోతి చ.

టీ॥ జముడుపాలు ఆమాశయమున ప్రవేశించిన తాపమును ఎక్కువగా కలుగ జేయును. మిక్కుటముగా భుజించినవానికి వమనవిరేచనములు గలుగ జేసి ప్రాణములను హరించును. ఈపాలు కంటియందు పడిన నల్లగ్రుడ్డు యందు పుష్పము కలుగజేయును.

చికిత్స.

శ్లో॥ తత్రతాపవమనం కార్యం ద్రవం ద్రాక్షాభవం పిబేత్
సహేమపుష్పసాముద్గో యూషస్తత్ర ప్రశస్యతే
పుష్పే పశ్యేదక్షితంత్రం యథా దృఙ్నవిపద్యతే.

టీ॥ జముడుపాలను త్రాగినవెంటనే వమనము చేయించవలెను. తరువాత ద్రాక్షారసమును త్రాగించవలెను. తంగేడుపువ్వు, పెసలు, వీనితో తయారయినకట్టు నిచ్చుటమంచిది. కంటియందుపడిన అక్షితంత్రోక్త రీతిని దృష్టిచెడకుండ చికిత్సచేయవలెను.

అర్కక్షీరము.

శ్లో॥ అర్కక్షీరం త్వచిక్షిప్తం సోదంతాపం కరోతి చ
భుక్తం విణ్మూత్రకరణాత్ జిహ్వాతాపాద్ధ్రుదేద్ధసూన్
అక్షిశోథం, దృష్టినాశం యోనాగర్భస్యస్రంసనం

టీ॥ జిల్లేడుపాలు చర్మముమీదపడిన మంట వాపు కలుగును. త్రాగిన యడల మూత్రమును, విరేచనమును, చేయుటచేతను జిహ్వాతాపము

చేతను ప్రాణములు పోవును. ... ముగుటకు తా ప్రణ, ద్వాక్షి
నాశమును కలుగజేయును. వెలిగించుచుండు గో ... సౌరమును చేయును

—॥ చికిత్స. ॥—

శ్లో॥ తత్రయుంజ్యాదాదౌ మూర్ధ్ని ... తతో ద్రాక్షారసం పిబేత్
క్షీరైః ఘృతమధ్వాజ్య సంయుక్తో గాంధారీ ... హిత స్తథా.

టీ॥ విషమును తిన్న ఆహారాశయమును స్టమక్ పంపు (Stomach pump)
వలన కడిగి ద్రాక్షా రసము నివ్వవలెను. క్షీరము, నెయ్యి, తేనె
కలిపి కట్టువివ్వవలెను.

—॥ లాంగలి. ॥—

శ్లో॥ లాంగల్యుక్తా గుణైర్యుక్తా వా సదా వై వత్సనాభతః
వత్సనాభక్రియాం కుర్యాత్ లక్ష్మీం ... యశస్విన్యా తా
క్షీరరసో హితస్తత్ర సాగరో వేగసంభవే.

టీ॥ నాభిదుంప వత్సనాభముకంటె గుణమునందు తక్కువైనదగుట దాని
వేగములందు వత్సనాభచికిత్సలనే చేయవలయును. వేగములయందు
అగదములను శుంఠిరసముతో చేర్చి ఇచ్చుటమంచిది.

—॥ గురివెంద. ॥—

శ్లో॥ గుంజాఫలరసః క్షిప్తో వ్రణేనిద్రా వినాశనం
తీవ్రదౌర్బల్య తాంతంద్రాం స్రోతోభ్యో రక్తసంస్రవం
వ్రణేశోథంచ తాపంచ కృత్వా ప్రాణం హరేద్బలాత్

టీ॥ గురివెందపండురసమును వ్రణమునందు వేసిన నిద్రానాశమును, తీవ్ర
దౌర్బల్యమును, తంద్రను స్రోతస్సులనుండి రక్తము వచ్చుటను కలుగ

శేయును. వ్రణమునందు వాపును తాపమును గలిగించి ప్రాణములను హరించును.

చికిత్స.

శ్లో॥ వ్రణాం పరిషిచ్యత్రిఫలాక్వాథైరగదమాలిపేత్.
భుక్తేఽమాశయమాసుధ్ధక్షతో ద్రాక్షారసంపిబేత్

టీ॥ వ్రణమును త్రిఫలకషాయముతో కడిగి అగదమును పూయవలెను. గురి. గింజరసమును తినిన ఆమాశయమును స్టమక్పంపుతో కడిగి ద్రాక్షారసము నివ్వవలెను.

కరవీరము.

శ్లో॥ కరవీరోశితః కుర్యాత్తాపమామాశయేభృశం
సశూలం రేచనం వాంతిం ధమనీశీఘ్రగామినీ
తతః క్షీణాఽజ్ఞాతరూపా దృష్టిఃకించిద్వికాశినీ
సంస్విద్యహస్త పాదాదిశీతలం వైభవేద్భృశం
భవేదాక్షేపకంవాపి శక్తినాశాన్మృతిర్భవేత్.

టీ॥ గన్నేరుపప్పుతినిన ఆమాశయమున తాపమును నొప్పితోగూడిన విరేచనమును, వాంతినిగలిగించును. నాడితొందరగానడచి తర్వాత క్షీణించి తెలిసికొనుటకు వీలుగానిదగును, పాప కొంచెము పెద్దదగును, చమట పట్టి కాళ్లుచేతులు మున్నగునవి చల్లబడును. ఒక్కొక్కప్పుడు ఆక్షేపకముగలిగి శక్తినశించి మృతిజెందును.

చికిత్స.

శ్లో॥ విషంహృత్వామవస్త్యాతు దద్యాదుత్తేజకం ద్రవం.
ఆక్షేపక ప్రలాపాదౌజయా నిద్రోహితోభవేత్

టి॥ అమవస్తచే (Stomach pump) ఆమాశయమునుకడిగి విషమును తీసివేయవలెను. తర్వాత ఉత్తేజకములు (టీ, కాఫీ, టానిక్ ఆసిడ్, బ్రాంది మున్నగునవి) ఇవ్వవలెను. ఆక్షేపకవాతము ప్రలాప ముకలిగి విజయపత్రిచే నిద్రను పట్టించవలెను. (కొంచెము క్లోరోఫారము ను వాసనచూపించవచ్చును. ఈథర్ హైపోడెర్మిక్ ఇంజక్షను ఇవ్వ వచ్చును.)

—• విషముష్టి. •—

శ్లో॥ భ్రమోహృదిధ్వనిర్బాధశ్శ్వాసేభుక్తేధతిందుకే
హనుగ్రహేణతత్పీడాదంత బంధోభవేద్భృశం
ఉదరోరః స్నాయుజాలంక్రమాత్కుంచీకృతం పునః
ధనుర్వాత ఇవాభాతికుర్యాదాక్షేపకం హఠాత్
అజ్ఞాతమూత్రవిట్స్రంసః సర్వాంగస్వేదతాతథా
కదాచిన్మాంసశైథిల్యమేత్తైర్మరణ సంభవః.

టీ॥(విషముష్టి నెక్కువగాతినిన తలతిరుగును. గుండె ఎక్కువగాకొట్టుకొన్నట్లు కనుపించును. శ్వాసకష్టముగానుండును. దవడలయందు బాధగలిగి పండ్లుకరుచుకుపోవును. పొట్ట వక్షఃస్థలమునందలి స్నాయువులం బిగిసి ధనుర్వాతమువలె వంగును. దీనితోపాటు ఆక్షేపకముగూడ కలుగును. మలమూత్రములు తెలియకనె వెడలును. సర్వాంగములయందు చెమటపట్టును. ఒక్కొక్కప్పుడు మాంసములు శైథిల్యమునుజెంది శ్వాసరోధము మున్నగువానివలన మరణముగలుగును.)

—• చికిత్స. •—

శ్లో॥ ప్రథమేవమనందద్యాదామవస్తి మథాపివా।
ఆక్షేప సంభవేనైవ ప్రయుంజ్యాదామవస్తికం

తత్రయుంజ్యాజ్జయా నిద్రాం యథాక్షేపోవినశ్యతి ।
జంబూత్వక్కేతకీయూపోతిందుకేతి ప్రశస్యతే ॥

టీ. తిందుకవిషమునందు మొదట వమనమునుగాని అమవస్తినిగాని చేయిం చవలెను. (Stomach pump తో ఆమాశయమును కడుగవలెను.) ఆక్షేపకవాతము సంభవించిన అమవస్తిని చేయరాదు. అపుడు ఆక్షేపము తగ్గుటకుగాను జయచేనిద్రను పట్టించవలెను. దీనియందు నేరేడు చక్క మొగలిచక్క వీటి కట్టు ప్రశస్తమైనది. మరియు (ఆక్షేపకము ప్రారంభించిన, Cloropharam చు వాసన చూపించవలెను. Aminal Charcoa, Tonic Acid P Permanganate ను యిచ్చి విషక్రియను పోగొట్టవలెను, Cloral Hydras ను కొంచము నీటిలో కలిపి త్రాగించవలెను. త్రాగలేనియెడల గుదద్వారమందు పిచికారీ చేయవలెను

దంతి.

శ్లో॥ భుక్తం జేపాల బీజంతు కృత్వావాంతిం విరేచనం ।
సంస్విద్యసర్వ గాత్రాణి కృత్వా దుర్బలతాంతథా ।
కదాచిత్ప్రాణహారీదమతిరేచనయోగతః ॥

టీ॥ నేపాలపుగింజను తినిన వమన విరేచనములను గలిగించి శరీరమునం దంతటను చెమటపట్టి దౌర్బల్యమును గలుగజేయును. ఒకొక్కప్పుడు విరేచనము లధికమగుటచే దౌర్బల్యమును గలుగజేసి ప్రాణములను హరించును.

చికిత్స

శ్లో॥ విరేచనేతి యుక్తేతు యవాగూం దాపయేద్బుధః

ప్రతిక్షణం తత్రదద్యా దప్యాహారస్సరేచనే
నకదాపి ప్రయుంజీత తీవ్రస్తంభనకారకం.

టీ॥ నేపాళమువలన విరేచనము లెక్కువైనపుడు యవాగువు నివ్వవలయును. భుజించిన యాహారము విరేచనద్వారా వెడలుచున్నను తిరిగి యాహారము నిచ్చుచుండవలెను తేలికగ విరేచనములను బంధించు ఔషధముల నివ్వవలెనేగాని తీవ్రబంధకము నివ్వరాదు.

ఉన్మత్తము

శ్లో॥ ధూర్తే భుక్తే ముహూర్తేతు వేగోతృష్ణా గలగ్రహః
క్రమేణాపస్మృతిం యాతి భ్రమస్స్వేదో ప్రలాపకం
కనీనికా వికాసశ్చ హసన్ధావతి భ్రామ్యతి
పరస్వం స్వం నజానాతి జలేపతతి కంపతి
గలగ్రహాద్బద్ధశ్వాసో స్యాన్నాడీ మందగామినీ
కేచిదత్ర విపద్యంతే ప్రాప్యాక్షేపక లక్షణాం

టీ॥ ఉమ్మెత్త గింజలుతినిన గంటలో నిషావలె వేగమువచ్చి దప్పిపుట్టి కంఠము బంధించి క్రమక్రమముగా అపస్మృతి కలుగును. త్రిప్పు చెమట ప్రలాపము పుట్టును. కనుపాప వృద్ధిజెందును. నవ్వుచు పరుగెత్తును, తిరుగును, తనది పరునిది యను విభేదము తెలియదు పరుగెత్తి నీటియందుపడును, వణుకును, కంఠము బంధించుటవలనశ్వాస బంధించి క్షీణించును, నాడి మందగించును, ఆక్షేపవాతముగాగి కొందరు మరణింతురు.

విజయా.

శ్లో॥ పిపీలికా ప్రసరణమివశ్యాద్విజయాశనె
భవేయుస్త్వాతరంగాశ్చతథా మనసిసంభ్రమః

అంధకారస్తు దృష్ట్యగ్రే ఊర్ధ్వబుద్ధిరపస్మృతిః
వాగ్విశృంఖలతా వాంతి రామస్య గలరూక్షతా
భూమహాపాదేతు ప్రక్షిప్తేకూపే ప్రక్షేపణంయథా
కదాచిద్వమనాచ్ఛాంతిస్స్వయం వాప్రశామ్యతి.

టీ॥ భంగియాకుతినిన శరీరమున చీమలు ప్రాకినట్లుండును- శరీరమున తిరంగములు కలుగును. మనస్సునందుభ్రమ పుట్టును, కండ్లయెదుట చీకటిగనుండును తనబుద్ధి ఆకాశమున నున్నటులుండును, వెనకచెప్పినది మరచిపోవును, స్వేచ్ఛగా ప్రతిదిగట్టిగామాట్లాడును, ఆమాశయమందు అపక్వపదార్థమున్న వాంతియగును, కంఠమెండుకొనిపోవును, భూమిమీద పాదమూంచిన నూతిలో వేసినట్లుండును. ఒక్కొకపుడు వమనమువలనగాని, స్వయముగగాని ఈవిషము శాంతించును.

—• ధూర్త విజయా చికిత్స •—

శ్లో॥ ధూర్తే జయాయాం వమనంకృత్వా శిరసిపాతయేత్
అత్యంత శీతవార్ధారాం నిద్రాయై భస్మమాక్షికం
యథేష్ట నిద్రామాలింగ్య క్షీరం జాగ్రతి సంపిబేత్
ధూర్తేవద్మంచ నిర్గుండీ తండులోదక మిష్యతే
జయాయాం లాకుచంనీరం గృంజనం వాప్రశస్యతే

టీ॥ ఉమ్మెత్త బంగియాకుతినిన వమనమును జేయించి తలమీద మిక్కిలిచల్లనైన నీటిని ధారగా పోయవలెను- నిద్రవచ్చుటకుగాను మాక్షికభస్మము నివ్వవలెను, (మరియు బ్రొమైడునుగాని క్లోరల్ హైడ్రేట్‌నుగాని ఇవ్వవచ్చును,) నిద్ర బాగాపోయి మేల్కొనినతర్వాత పాలనుత్రాగించవలెను. ఉమ్మెత్తవిషమునందు విరుగుడుగా పద్మము వావిలి

బియ్యపుకడుగును ఉపయోగించరాదు. బంగారావురసము నిమ్మకాయ రసమునుగాని లేక ఉల్లిగడ్డ రసమునుగాని ఉపయోగింపవలెను.

—♦ అహిఫేనము. ♦—

శ్లో॥ భుక్తేహిఫేన ఆదౌతు భ్రాంతిర్భారశ్చమూర్ధని
ఆధ్మానం చ తథాలస్యం స్యాన్నిద్రావదపస్మృతిః
అతిభుక్తే శ్వాసవృద్ధి ర్ముఖనేత్రోష్ఠకృష్ణతా
కనీనికాయాస్సంకోచః ప్రస్వేదాచ్ఛీతశాఖతా
అర్ధనేత్రోష్మ స్యాకారా నిస్పందశ్శిథిలాంగతా
కనీనికావికాసశ్చ శ్వాసరోధోథ వైతథా.

టీ॥ నల్లమందు తినిన మొదట తలతిరిగి బరువెక్కును. తర్వాత కడుపుబ్బి సత్వముగలిగి నిదురవలె మత్తుకలుగును. ఎక్కువగాతినిన శ్వాసహెచ్చును, ముఖము, నేత్రములు, పెదవులు నల్లబడును— కనుపాప సంకోచము జెందును. చెమటబట్టి కాళ్లుచేతులు చల్లబడును— మరణమాసన్నమై అరగన్నుగలిగి నిశ్చేష్టుడై అవయములు శిథిలత్వమును జెందును. పాప వృద్ధిజెందును. శ్వాసబంధించి మరణము గలుగును.

—♦ చికిత్స. ♦—

శ్లో॥ తత్రాశువమనం కార్యం విషోయేననివర్తతే
దివారాత్రం వినిద్రాయనస్యాయోగాని యోజయేత్
శీతానిజలబిందూనిక్షిపేన్నేత్రముఖాదిషు.
శక్తస్యపాయయేన్మిష్టముష్ణజకషాయం పివా
అశక్తస్య గుదద్వారాదాహారం ప్రవేశయేత్సుధీః
తతఃక్షీరం యవాగూం వా పాయయేత్సముహానవథాం

నల్లమందు తిని వెంటనే విషము వెలుపలికి వచ్చునట్లు వమనము చేయించవలెను. ప్రాతము Potas permanganus నీటిచే స్టమక్ పంపుద్వారా ఆమాశయమును బాగా కడిగి వేయవలెను. అట్లు ఒకపింటు నీటియందు 10 గ్రైనులు పెర్మాంగనేసును వేసి లోపలికి పోయిననీరు తేరంగుగా తిరిగిరానంతవరకు చేయవలెను. స్టమక్ పంపు దొరకని యెడల 20 గ్రైనుల జింక్ సల్ఫేటును నీటియందుకల్పి త్రాగించి వమనము చేయించు చుండవలెను.) రోగిని 24 గంటలు నిద్రపోనీయకుండు నట్లు కాపాడుచు నస్యముల నుపయోగింపవలెను. (అమోనియమును వాసన చూపించవచ్చును. నేత్రములు ముఖముమీద చల్లని నీటిబిందువులను చల్లవలెను. కొంచము శక్తిగలిగిన తర్వాత తీపి రసముగల ఉత్తేజక పదార్థములను (టీ, కాఫీ,) ఇవ్వవలెను. త్రాగలేనియెడల గుదమార్గముగుండా ఆహారము నెక్కించవలెను. (రోగికి అపస్మృతి గలిగి నప్పుడు రోగదశ గలిగిన ఒక గురిగింజలో 14 వ వంతు Atropin-sulphate ను ఇంజక్షను చేయవలెను. శిథిలాంగత్వము గలిగిన బ్యాటరీని ఉపయోగించవలెను. ఇట్టి పరిస్థితియందు ఒక అహోరాత్రము గడచినగాని రోగి జీవించునను ఆశయుండదు.) తర్వాత పాలనుగాని యవాగువునుగాని త్రాగించవలెను. నల్లమందు విషమువలన వమన వేదనములు కావు. అందువలన పొట్టనుండి దీనిని తీసివేయుట కష్టము. స్టమక్‌పంపుతో నీటిని ఎక్కించి ఆమాశయమును కడిగిన ఒక్కొక్కప్పుడు నల్లమందులిని ఆలస్యముకాని యెడల కొంచెముగా వెలుపలికి వచ్చును. వమనౌషధమువలన బైటికిరాదు. కొందరు దీనిని విషశాంతికిగాను టీ కాఫీ, స్ట్రిక్నియా దుత్తూరార్కము మొదలగువాని నివ్వవలెనని చెప్పుచున్నారు.

—। భల్లాతకం ।—

శ్లో॥ భుక్తే భల్లాతకే కుర్యాత్సంతాపం రక్తవేగతాం
క్లిష్టం తైలం తనౌశోథం విప్లుష్టం కాలచిహ్నకం
తత్రతత్రైవ విస్ఫోటోయత్రతస్య రసోపతత్.

టీ॥ జీడిగింజను అధికముగా తినిన తాపమును రక్తవేగమును గల్గించును-
దాని తైలము చర్మముమీద పడిన వాపును నల్లని బొబ్బను కలుగ
జేయును- ఆబొబ్బచితికి దానిరస మెచ్చటెచ్చటపడునో ఆప్రదేశమున
కూడ బొబ్బలు లేచును-

—। చికిత్స ।—

శ్లో॥ మిష్టం స్నిగ్ధం గురుతరం భుంజ్యాద్భల్లాతకేశితే
శోథేలింపే న్నారికేల తైలం విప్లుష్టకేపివా
సచించామ్లించవా తైలం సాత్మగుప్తం సకింశుకం

టీ॥ జీడిని అధికముగా తినిన మధురమును స్నిగ్ధమును గురువునైన భోజ
నమును చేయవలెను- వాపుయందును బొబ్బయందును కొబ్బరినూనెను
పూయవలెను- మరియు చింతపండు దూలగోవిల మోదుగపువ్వ వీనిలో
దేనితోనైనను కలసిన కొబ్బరినూనెనుపూయవలెను-

—। కలంజము. ।—

శ్లో॥ కలంజభక్షణాద్ధూమపానాన్నాడీగతిస్త్వరితా
తతః క్షీణాభవేత్ భ్రాంత్యావమథుర్జాయతే భృశం
అస్థిశూలోంగశైథిల్యం రక్తస్థానస్యవైకృతిః
కదాచిచ్ఛ్వాసరోధేన మృత్యుస్సంభవతీహతు
తత్రాశురేచనం కార్యం దద్యాద్వమనసంశయం
శ్వాసరోధేకృతిమశ్చ్వాసః కార్యోవిజానతా.

టీ. పాషాణ మిశ్రమిశ్రిత మినినను పాషాణ గ్రాసించు నాపెంతి వేగమును జెందును. ఆవేగము తర్వాత తగ్గి శక్తియు తిరిగి వచ్చును బాగానగును. ఎముకలలో నొప్పి, శరీర దౌర్బల్యము, రక్తాశయవికారము కలుగును. ఒకొక్కప్పుడు శ్వాసబంధించి మృత్యువుకూడ కలుగును. అపుడు వెంటనే విరేచనము చేయించవలెను. తర్వాత యూషము నివ్వవలెను. శ్వాసబంధించిన కృత్రిమశ్వాసను కలిగించవలెను.

—♦ రసము ♦—

శ్లో॥ రసజాతాః పదార్థాయే రసకర్పూరకాదయః
తచ్ఛేవనాత్తథా శుద్ధరసయోగాది సేవనాత్
లాలాదశన శైథిల్యం దంత వేష్టేషుపాకితా
పూయరక్తాగమస్త్వేభ్యో జ్వరోదుర్బలతాభ్రమః
తనుకంపోహస్త పాదకంపో మందాగ్ని రేచనే
రక్తవాంతిర్మూత్రరోధోబాధోమూత్రస్యస్రంసనే.

టీ. రసమువలన తయారుచేయబడిన రసకర్పూరము మున్నగువానిని అశుద్ధ రసయోగములను సేవించుటవలన చొల్లు, పండ్లుకదలుట, చిగుళ్ళువాచి పాకముజెంది చీము నెత్తురు వచ్చుచుండుట, జ్వరము, దౌర్బల్యము, భ్రమ, శరీరకంపము, హస్తపాదకంపము, అగ్నిమాంద్యము, విరేచనములు కలుగును. రక్తవాంతి, మూత్రబంధము, మూత్రమువచ్చునపుడు పోటు మంట కలుగును;

—♦ చికిత్స. ♦—

శ్లో॥ శ్వేతాంశం కుక్కుటాండస్యక్షీరే నీరేథవాక్షిపేత్
పాయయేన్మేలయిత్వాథ విదధీతామవస్తికం

అథవాతాంశబలం పిష్టం తదాదత్వాప్రశామయేత్
క్షాళితేమాశయే సాగక్షీరాన్నం వాధయాంజం
గత్వాదౌర్బల్యమాయాతే ఉత్తేజకద్రవం పిబేత్
సనీరగంధద్రావస్య కవలగ్రహణమిష్యతే

టీ. రసపదార్థములను తినినపుడు కోడిగుడ్డులో తెల్లని సొనను నీటిలోగాని పాలలోగాని కలిపి త్రాగించవలెను. (దీనిని త్రాగుటవలన రసకర్పూరము దానియందు కలిసి Albuminate మెర్క్యూరి అగును. దీనిని యెక్కువసార్లుగాని యెక్కువగాగాని ఇవ్వకూడదు.) తర్వాత స్టమక్పంపుతో ఆమాశయమును కడిగివేయవలెను. కోడిగ్రుడ్డు కొంకనిసమమును లోబియ్యపుపిండిని నీటిలోగాని పాలలోగాని కల్పి త్రాగించి వాంతి చేయించవలెను. ఆమాశయముపరిశుభ్రమైన తర్వాత సగ్గుబియ్యపుక్షీరాన్నముగాని బార్లీగంజినిగాని త్రాగించవలెను. రోగి దుర్బలుడుగానుండిన ఉత్తేజకపదార్థముల నివ్వవలెను. గంధకద్రావకమును నీటిలో కలిపి పుక్కిలి పట్టిన చిగుళ్ళవాపు మున్నగునవి పోవును.

తామ్రము.

శ్లో॥ తామ్రంతు వమనంకుర్యాత్తత్రతుత్థాంశ సంభవాత్
అతివాంతౌ క్రియా కార్యాయావా వాంతిహరామతా.

టీ. తామ్రమును తినిన దానియందు మైల తుత్థభాగముండుటవలన వాంతిని జేయును. వాంతులెక్కువై ఉపద్రవము కలుగునట్లు తోచిన వాంతిహరక్రియను చేయవలెను.

జసదము.

శ్లో॥ జసదేతామ్రవత్కార్యం తుత్థాంశస్యాతి సంభవాత్.

టీ. సస్యాంచద నద్ధ్రభాగము దుటకలన నదియు వాంతిని గలుగ జేయును, గనుక తామ్రమును వత్తానే చికిత్స జేయవలెను.

—। నా గ ము. ।—

శ్లో॥ మృద్దారశృంగసిందూరకాద్యా నాగభవాశ్చయే
అతితద్భక్షణాత్తాపో జాయతే౽మాశయేభృశం
మలావరోధశ్శూలశ్చ శైథిల్యం హస్తపాదయోః
సిందూరాత్స్వరభంగశ్చ శ్వాసరోధోభవేన్నృణాం.

టీ. సీసమునుండి తయారు చేయబడు మృద్దారశృంగి, సిందూరము మున్నగు వానిని యెక్కువగా సేవించిన ఆమాశయమునందు తాపము, మల బంధము, శూల, కాలుచేతులయందు కంపము కలుగును. సిందూరమువలన స్వరభంగము శ్వాసబంధము కలుగును.

—। చి కి త్స. ।—

శ్లో॥ అత్రాపి వమనం కార్యమథవా చామవస్తికం
పృథివీం గాలచూర్ణంతు తదా విషహరం మతం
దౌర్బల్యేతు సురాదేయా శుంఠీకట్ఫలమర్దనం
శీతాంగేతుహితం శ్వాసబంధే కార్యశ్చకృత్రిమః
ఇందుం కస్తూరికాం దద్యాద్ధృత్క్రియారోధసంభవే

టీ- నాగవిషమునందును వమనమునుగాని ఆమవస్తినిగాని చేయించవలెను తర్వాత రక్షసి బొగ్గుచూర్ణమును తినిపించవలెను- ఇదివిషమును హరించును. దౌర్బల్యము గలిగిన మద్యము నివ్వవలెను- కాలు చేతులు చల్లబడిన శొంఠి కాయఫలము వీటిచూర్ణమును మర్దించవలెను- శ్వాస బంధించిన కృత్రిమశ్వాసను కల్గించవలెను. హృదయముయొక్క క్రియ

బ్రాందివైనను తీసికొనుటకుగాని యివ్వవలెను. బ్రొకెను వాలెగజటీ Liquor Ammoniae పైని 30 చుక్కలు నీళ్ళ ద్వారా యివ్వవలెను 20 Mis. Tinct. Digitalis ను బ్రాందీ వలెను లేక Digitalis Injection ను యివ్వవలెను.

—। వంగము. ।—

శ్లో॥ వంగేనాగం మిలత్యేవ ప్రయుక్తక్రియహేతునా
ఉపద్రవేషు తజ్జన్యేష్వాఖ్యాతా నాగవత్క్రియా

టీ- క్రియా విశేషమువలన లోహముచే లోహమెక్కువవచ్చుటచేత సీసము వంగమునందు గలిసియుండును. అందువలన వంగమునందు గల్గిన ఉపద్రవములయందు నాగమునకువలె చికిత్స చేయవలెను.

—। అంజనము. ।—

శ్లో॥ అంజనేత్యశితే వాంతి రేచనం జాయతే బహు
అహిమల్లస్య చిహ్నానిజాయంతేచ విశేషతః
అత్రాహిమల్లవత్కార్యా చికిత్సాప్రవిజానతా

టీ- అంజనము యెక్కువగా తినిన వాంతులు విరేచనములు విశేషముగా కలుగును, మరియు పాషాణభక్షణమువలన గలుగు లక్షణములు గలుగును. దీనియందును పాషాణమునకువలెనే చికిత్సచేయవలెను.

—। పేనాశ్మ. ।—

శ్లో॥ భుక్తం మల్లం కరోత్యాదౌ దాహమామాశయత్వచిం
క్రమశోంగేషు సర్వేషు తదాసంజాయతే భ్రమః
తేనశాంతిం నచ నాతిక్షుణ్ణామ్లాత్రే చాభిగచ్ఛతి
మూత్రేతుజ్వలనం స్పష్టంకించిచ్ఛాంతిశ్చవిస్మృతి

పీడా స్యాద్ధృదయే కోష్ఠే స్యాదూష్మా ముఖనేత్రయోః
మూత్ర రేచనయో రక్తం దుర్బలేంద్రియతాంతిమే
శీతతా హస్తపాదేషు ధమనీక్షీణతామృతిః
అంతే కేచిత్ప్రలాపం కేచిత్క్షిప్తాఘూర్ణపముంచనం
కేచిదాక్షేపకం మూర్ఛాం కేచిన్నిద్రావిసంజ్ఞతాం
గత్వా త్యజంతి వై ప్రాణాన్ క్రమశో ధనిషేవితే
శాఖాసుకంపో బాష్పస్య జ్వలనం చేంద్రియేషు
పిపీలికా ప్రసరణమివాంగే శక్తిహీనతా.

టీ॥ పాషాణమును తినిన మొదట ఆమాశయమునందలి చర్మమునందు తాపము కలుగజేయును. తర్వాత క్రమక్రమముగా సర్వావయవములయందు తాపము పుట్టించి భ్రమయు గందరగోళము కలుగజేయును. ఏవిధముగను కొంచెమును శాంతిగలుగదు. మలమూత్రములు జారీయగును. మూత్రము వదలునపుడు మంట, వదలినతర్వాత కొంచెము శాంతి కలుగును. గుండియందును కోష్ఠమునందును బాధకలుగును నోరు నేత్రములుమండి ఆవిరివచ్చుచుండును. మూత్రమునందు విరేచనమునందు రక్తము వచ్చును. చివరకు ఇంద్రియములయందు దౌర్బల్యము కాలుచేతులు చల్లబడి నాడిక్షీణించి ప్రాణముబోవును అంతమునందు కొందరు ప్రలాపము, కొందరు పిక్కలు వంచికొనిపోవుటను కొందరు ఆక్షేపక వాతమును, కొందరు మూర్ఛను, కొందరు నిద్రవంటి అపస్మృతిని పొంది ప్రాణములను వదలుదురు- దీనిని క్రమక్రమముగా సేవించిన కాలుచేతులయందు కంపము, చెమట, కాలు, చేతులు, కన్నులు, మూత్రమార్గము మున్నగువానియందు మంటి, శరీరమున చీమలు పాకినట్లుండుట బలహీనము కలుగును-

శ్లో॥ విషైతీవ్రైన్నలికాత్వ చితాపశిరోరుజా
పిపీలికాప్రసరణమివాంగే గ్లానిశూన్యతే
సంజ్ఞాలోపంతథాక్షేపం ప్రాప్యాన్మృత్యుమవాపస్మృతి
వాతదోషోవిశేషేణ సర్వరోగేషుదృశ్యతే.

టీ॥ తీవ్రమైన పాషాణము ప్రయోగించిన అన్నవాహియొక్క త్వక్కు యందు తాపము, శిరోబాధ, శరీరము చీమలు పాకినట్లుండుట గ్లాని శూన్యత్వము, అపస్మృతి ఆక్షేపకవాతము అను వానిని గలిగించి మృత్యువును కలుగజేయును. సర్వవికారముల యందును వాత దోషము విశేషముగా కనుపించుచుండును.

—♦ చికిత్స. ♦—

శ్లో॥ మల్లేశితేచామవస్తిం వారం వారం ప్రయోజయేత్
నహ్యేకవారమాయాతి దృఢం లీనం యతో భవేత్
ఆకంఠం పాయయిత్వోష్ణం నీరంవా క్షీరమేవవా
వామయేన్మేలయిత్వాతు లవణం వాథసర్షపం
తతోపిచేద్రేచనార్థమైరండంతైలముత్తమం
ఆరామశాక సర్వాంగరసోవైతండులాంబునా
పీతోవశిష్టం హరతి వాంతిరేచనసంహృతం
తతో యవాగూంయూషం వాదాపయేత్ప్రచురేనిలే.

టీ॥ పాషాణమును దినిన ఆమావస్తిని మాటిమాటికి ఉపయోగించవలెను. ఆమాశయమునందలి లోచర్మమున అణగి పాచివలె పట్టుకొనియుండు విషము ఒకమారు ఊర్ధ్వవస్తి నుపయోగించుటవలన రానేరదు. లవణము లేక ఆవచూర్ణము గల్పిన నీటినిగాని పాలను

గాలి కటకము సర్యంశము త్రాగించి వమనము జేయించవలెను, తర్వాత విరేచనమునకై మంచి ఆముదమును త్రాగించవలెను. తోటకూర సమూలమును దంచి రసముతీసి కల్కతో గల్పి త్రాగించిన వాంతి విరేచనములచే తీసివేయబడగా మిగిలిన పాషాణమును హరించును. జఠరాగ్ని నివృత్తిజెందిన తర్వాత గంజినిగాని చల్లనైనగాని త్రాగించవలెను. (ఆమాశయము పరిశుద్ధిగాంచిన తర్వాత విషమును పోగొట్టుటకొరకై Hydrited sesqui oxide of iron క్రొత్తగా తయారుచేసి చిక్కని భాగమును ఇవ్వవలెను, పిదప తర్వాత [illegible] తో గాని ఆముదముతోగాని విరేచనము చేయించవలెనని పాశ్చాత్య వైద్యులు చెప్పుచున్నారు.)

శిలాతాళకములు.

శ్లో॥ శిలాలేపస్తుతాలోన్మ్యానగుణే సుబ్లాంశసంభవాత్
అతస్తేషాం వికారేషు మల్లస్యైవక్రియాహితా

టీ॥ మణిశిల తాళకములయందు సపాణ భాగముండుట వలన నీరెండును పాషాణము నందలి కొంచెము తక్కువ వికారములను గలుగజేయును. అందువలన శిలయందను పాషాణ చికిత్సనే చేయవలెను.

దూషీవిషము

శ్లో॥ విషంతు త్రిక్షిద్ధందేహాదశేషం యదనిర్గతం
జీర్ణం హతం విషఘ్నైర్వావాతాగ్న్యాతపశోషితం
స్వభావేన వా గుణైర్హీనం దూషీవిషతాం వ్రజేత్
నాళ్పవీర్యతయా తద్ధి కఫగుప్తం సమాగణమ్.
లిసేహపుటకవ్ఛేదాన్య గచ్ఛేదస్యాత్ఫలగదీ
మూర్ఛావమథుగద్గద గ్లానిస్తు ఉదరాకృతి

విషమా మాశయస్థేతు కఫవాతగదప్రదాన్
పక్వాశయస్థితే గదీనత్వహీనో నిరాశయః
భవేత్ప్రధ్వస్తకేశాంగః పక్షిలూనగరుద్యదా
స్థితంరసాదౌ హేతూక్తాన్ కుర్యాద్ధాతుభవాన్గదాన్
కోపం యాతివిశేషేణ శీతవాతాదిదుర్దినే
పూర్వరూపం శ్లేషహృల్లావంగ మర్దోక్షిజృంభికా
నిద్రాగురుత్వం రూపంతు మండలారుచిభ్రమయః
అపస్మృస్యమదే కోర జలోదరవివర్ణతాః
మోహోధాతు క్షయశ్శోఫ అనసేపాణిపాదయోః
మూర్ఛాతిసారా విషమజ్వరోనాప్రబలాతృషా
ఉన్మాదమన్యజ్జనయే దస్యదానాహమాచరేత్
అన్యత్వక్షుచగాద్గద్యమన్యచ్ఛుక్ర క్షయాదికం
పశుస్యాన్యత్రథా మాసస్యాస్యత్కోపం ప్రయాతిచ
తదామూర్ఛా ప్రబోధాచ ప్రజాయేతేనిరంతరం
ఉత్ప్లుతోత్ప్లుత్యపతన మాంత్రకూర్చస్తంభనం
సంధిశైథిల్యవైవర్ణ్యమల బంధక్లమాస్తథా
క్రమేణావేశ దినసావర్ధ మాయాంతి రంహసా

॥ స్థావర జంగమ కృత్రిమ విషములు మూడును శేషామున్నడి నిశ్శేష ముగా పోగొట్టబడక మిగిలినను ప్రాతలుటవలనగాని విషహరౌషధా దులచే బలహీనముగా జేయబడ టవలనగాని వాయువు అగ్ని ఎండలచే ఆర్చివేయ బడుటవలనగాని స్వభావముగగాని తక్కువ గుణముగలవిగ

నుండి శరీరమునందు ప్రవేశించియున్నను దూషీవిషమని చెప్పబడును
ఇది స్వల్పవీర్యము గలదగుట వలన వెంటనే మరణమును గల్గింపక
కఫముచే ఆవరింపబడి సంవత్సరముల కొలది కోష్ఠమునందణగియుండు
టచే రోగి వివర్ణవదనుండు నోటి కారెడు విరసత్వము, దప్పిక గల్గి
మూర్ఛజెందుచు వాంతిజేసికొనుచు గద్గదస్వరము గల్గి ఉత్సాహ
రహితుడై ఉదర రోగలక్షణములు గలిగియుండును. విషము ఆమాశయ
మందున్న కఫవాత రోగములు గలవాడును పక్వాశయమందున్న వాతపిత్త
రోగములు గలవాడును అయి జలములేక ఏమియు తోచక వెంట్రుకలూడి
పోయి అవయవ పటుత్వముదప్పి రెక్కలూడదీసిన పక్షివలెనుండును.
దూషీవిషము రసాది ధాతువులందు ప్రవేశించిన నిఘంటోక్తములయిన
ఆయాధాతు జన్య రోగములను గలిగించును, ఈవిషము చల్లనిగాలివాన
మొదలగువానిగల దుర్దినమునందు ప్రకోపించును. అపుడు సంధివిశ్లే
షము గుర్రాటు ఒడలునొప్పులు ఆవలింతలు నిద్ర గురుత్వము అను
పూర్వరూపములను గలిగించి విషము బాగా వ్యాపించిన తర్వాత
మచ్చలు అరుచి వాంతి అజీర్ణము అన్నద్వేషము దద్దులు జలోదరము
వివర్ణత మోహము ధాతుక్షయము కాలుసేతుల యందు వాపు, మూర్ఛ
అతిసారము, విషమజ్వరము దారుణమైనదప్పి కలుగును. దూషీవి
షములందే ఒకరకము ఉన్మాదమును మరియొకటి ఆనాహమును మరి
యొకటి కుష్ఠమును గద్గదస్వరమును మరియొకటి శుక్రక్షయము మొ
దలగువాని గలిగించును. మరియొకటి పక్షమునకుగాని మాసమునకుగాని
ప్రకోపించును. అపుడు క్షణకాలము మూర్ఛ వెంటనే తెలివినిరంతరము
గలుగుచుండును. మరియు ఎగిరిపడుట శరీరము కట్టువదలినగుట అంత్ర
కీలాల అవయవములు పట్టులేకుండుట వివర్ణత మలబంధము క్రమము ఇవి
కలుగును. వేగ దివసములు క్రమముగా వృద్ధిజెందుచుండును.

—♦ దూషీవిషనిర్వచనము. ♦— ×

శ్లో॥ దూషితం దేశకాలాన్న దివాస్వప్నైరభీక్ష్ణశః
యస్మా ద్దూషయతే ధాతూంస్తో దూషీవిషం స్మృతం

టీ॥ ఎక్కువ చలిగాలి వర్షముగల యనూపదేశమునందు వాసము అక్లిష్ట ణముగల వాయుసేవనము కల్లుకువ్వులు ఉలవలు మొదలగు పదార్థ సేవనము పగటినిద్ర నిషిద్ధ సంభోగ వ్యాయామాదులవలన ప్రకోపించి రసాది ధాతువులను దూషింప జేయునుగనుక దూషీవిష మనబడుచున్నది

—♦ దూషీవిషచికిత్స. ♦— ×

శ్లో॥ దూషీవిషార్తం సుస్విన్నమూర్ధ్వం చాధశ్చశోధితం
దూ క్షవిషారి మగదం లేహయేన్మధునాప్లుతం.

టీ॥ దూషీవిషముచే పీడింపబడిన వానికి స్వేదకర్మజేసి వమనవిరేచనము లను జేయించి దూషీ విషార్యగదమును తేనెతో గలిపి ఇవ్వవలెను.

—♦ దూషీవిషార్యగదము. ♦—

శ్లో॥ పిప్పల్యోధ్యామకం మాంసరోధ్రమేలాసువర్చికా
కుటంనటం నతంకుష్ఠం యష్టీచందనగైరికం
దూషీవిషారిర్నామ్నాయం నచాన్యత్రాపివార్యతే.

టీ॥ పిప్పళ్లు కామంచిపూరి జటామాంస లొద్దుగ ఏలకులు సౌవర్చలవణము తుంగముస్త గంధితగరము చంగల్వకోష్టు యష్టిమధుకము చందనము గైరికము వీటిని సమభాగములను చూర్ణించిన దూషీవిషార్యగద మందురు.

—♦ దూషీవిషోపద్రవములు. ♦— ×

శ్లో॥ జ్వరేదాహేచహిక్కాయామానాహే శుక్రసంక్షయే

శో॥ శోషే తీసారే మూర్ఛాయాం హృద్రోగే జఠరేపిచ
ఉన్మాదే లేకథా చైవ యే చాన్యే స్యురుపద్రవాః
యథాస్వం తేషు కుర్వీత విషఘ్నైరౌషధైః క్రియాం

టీ॥ దూషీవిషమువలన గలుగు జ్వరము తాపము ఎక్కిళ్లు కడుపుబ్బరము శరీరక్షయము ఉబ్బు అతిసారము మూర్ఛ హృద్రోగము ఉదరము ఉన్మాదము వణుకు మొదలగు నుపద్రవములయందు ఆయారోగములను హరించు చికిత్సను విషహరౌషధములతో కలిపి ఇవ్వవలెను.

సాధ్యాసాధ్యవివరణము.

శ్లో॥ సాధ్యమాత్మవతస్సద్యో యాప్యం సంవత్సరోత్థితం
దూషీవిషమసాధ్యంతు క్షీణస్యాహితసేవినః.

టీ॥ క్రొత్తగా గలిగిన దూషీవిషము స్వస్థతగలవానికి వెంటనె కుదురును. సంవత్సరము దాటిన యాప్యము అసాధ్యము చేయువానికి క్షీణించినవానికి కుదరనేరదు.

దూషీవిషారిరసము.

శ్లో॥ మృతం సూతం మృతం స్వర్ణం శుద్ధలోహం సమాక్షికం
త్రయాణాం గంధకం తుల్యం మర్ద్యం కన్యాద్రవైర్దినం
తచ్ఛుష్కం మాసమేకం తు ససితాక్షౌద్రసంయుతం
దూషీవిషం యోగజం చ నశ్యత్యేవ న సంశయః.

టీ॥ రసభస్మము స్వర్ణభస్మము ఉక్కురాజాడి మాక్షికభస్మము ఇవి ఒక్కొక భాగము గంధకము 3 భాగములు వీటిని కలబంద రసముతో మర్దించి ఆరిన తర్వాత పంచదార తేనె యనుపానములతో మాసమురోజులు సేవించిన దూషీవిషము గరవిషము (పెట్టుమందు) నశించును.

—• పుత్రజీవయోగము. •—

శ్లో॥ పుత్రజీవఫలాన్మజ్జాం నిష్కమాత్రాం గవాంపయైః
పీత్వాదూషీవిషం హన్యాత్ గరం ఘోరతరంతథా

టీ॥ పుత్రజీవి ఫలములోని గుజ్జును నిష్క ప్రమాణ మావుపాలతో సేవించిన దూషీవిషమును పెట్టుమందును పోగొట్టును.

—• సర్పాక్షీయోగము. •—

శ్లో॥ సమూలపత్రాం సర్పాక్షీం పిష్ట్వాపిఃడంన్యమాత్రకే
ఆలోడ్యపాసతోహంతి విషం కృత్రిమసంభవం.

టీ॥ సర్పాక్షి సమూలమును నూరి నస్యమాత్రముతో త్రాగించిన కృత్రిమ విషమును హరించును.

—• దిగ్ధవిద్ధలక్షణము. •—

శ్లో॥ విషదిగ్ధేనవిద్ధస్తు ప్రతాప్యతేమ హుర్ముహుః
విషన్న భావంభజతే విషాదంచాశుగచ్ఛతి
క్లేదరిశావృతం చాస్యగాత్రం చిమిచిమాయతే
శ్రోణిపృష్ఠశిరస్కంధ సంధయస్స్యుస్సవేదనాః
కృష్ణదుష్టాస్రవిస్రావీత్యున్మార్యాజ్వరదాహవాన్
దృష్టికాలుష్యవ మథుశ్వాసకాసకరః క్షణాత్
ఆరక్త పతిపర్యంతః శ్యావవ ధ్యోతిరుగ్వ్రణః
సూయతేపచ్యతే సద్యోగత్వామాంసంచ కృష్ణతాం
పక్లిన్నం శీర్యతే క్షిణ్ణం సపిచ్ఛిలపరిస్రవం.

టీ॥ విషముచే పూయబడిన బాణము మొదలగువానిచే కొట్టబడినవాడు మాటిమాటికి తాపమును బొంది నిలువలేకయుండును వైవర్ణ్యమును విషాద

మును పోవును, ఒడలంతయు చీములు పొక్కినట్లుల చిమచిమ మనును. నడుము వెన్ను శిరస్సు భుజము సంధులు వీటియందు బాధగలుగును. దెబ్బనుండి నల్లని దుష్టరక్తము కారును దప్పిక మూర్ఛ జ్వరము దాహము దృష్టికాలుష్యము వాంతి శ్వాస కాస వీటినికలుగజేయును. వ్రణముగల ప్రదేశము ఎరుపుగను పచ్చగను ఉండి మధ్యనల్లనై మిక్కిలి బాధను గలుగజేయుచు మాంసమంతయు నల్లబడి సూదులచే పొడిచినట్లును నిప్పుచే కాల్చినట్లును ఉండును మరియు తడిగనుండి పిచ్ఛిలమైన నీరుగారుచు మాంసము ముక్కలు విడిపోవుచుండును.

—। దిగ్ధవిద్ధచికిత్స. ।—

శ్లో॥ కుర్యాదమర్మవిద్ధస్యహృదయావరణం ద్రుతం
శల్యమాకృష్యతప్తేనలోహేనాశుదహేద్వ్రణం
అథవాముష్కకశ్వేతాసోమత్వక్తామ్రవల్లితః
శిరీషాత్ గృధ్రనఖ్యాశ్చక్షారేణ ప్రతిసారయేత్
శుకనాసాప్రతివిషవ్యాఘ్రమూలైశ్చలేపయేత్
కీటదష్టచికిత్సాంచ కుర్యాత్తస్యయథార్హతః
వ్రణేతు పూతిపిశితే క్రియాపిత్తవిసర్పవత్

టీ॥ మర్మస్థానములయందు కొట్టబడినవానికి హృదయ రక్షణను వెంటనే చేయవలెను. తరువాత వ్రణమునందలి శల్యమును లాగివేసి కాల్చిన లోహముచే వ్రణమును కాల్చవలెను. లేక మొక్కపుచెట్టు తెల్లదింతెన రక్తచందనముపట్ట మంజిష్ఠ దిరిశనము పెద్దగోరుచెట్టు వీటి క్షారములచే ప్రతిసారణ చేయవలెను. దుండిలము అతివస ములకపీటి వేళ్ళను నూరి పూయవలెను, మరియు తగునట్లు కీటదష్ట చికిత్సను జేయ

[illegible]

పూతిమాంస వ్రణములు.

శ్లో॥ [illegible] దష్టం [illegible] విషజుష్టం వ్రణం తథా।
పూతిమాంసం విజానీయాత్ భిషగ్విద్భిః [illegible]॥

టీ॥ [illegible] వ్రణమును [illegible] వలన [illegible] వ్రణములు [illegible] పూతిమాంస వ్రణములు [illegible] వలెను.

పూతిమాంస వ్రణచికిత్స.

శ్లో॥ [illegible] పూతి యత్ర [illegible] లాకాభిః శోధయేత్
[illegible] సంశోధ్య [illegible] త్వచాం జలైః
[illegible] ప్రదిహ్య [illegible] సాజ్యైః [illegible]
విశేషేణ [illegible] కార్యాతు యోగా పిత్తవిషక్రియా.

టీ॥ [illegible] వ్రణములయందు [illegible] కుళ్ళిన మాంసమును యుక్తిగా [illegible] వేసి [illegible] తీసివేసి కోష్ఠమును వమన విరేచనములచే శోధనచేసి వ్రణమును [illegible] క్షీరవృక్షకషాయములచేకడిగి శీతవీర్యములగు విషహరములను [illegible] ద్రవ్యములను శతధౌత ఘృతముతో గలపి గుడ్డమీద పూసి వేయవలెను. మఱియు విశేషముగా పిత్తాధిక విషమందు జెప్పబడిన చికిత్సను చేయవలెను.

గరలక్షణము.

శ్లో॥ నానాప్రాణ్యంగశమల విరుద్ధౌషధి భస్మనాం
విషాణాం చాల్పవీర్యాణాం యోగో గర ఇతిస్మృతః

టీ॥ అనేకవిధములయిన జంతువుల అవయవములు వాటినుండి పుట్టు మలములు విరుద్ధములైన ఔషధులు వాటి భస్మములు అల్పవీర్యములుగల విషములు వీటి సంయోగమువలన తయారుచేయబడునది గరమని చెప్పబడును.

గరోపయోగము.

శ్లో॥ సౌభాగ్యార్థం స్త్రియోభర్త్రే రాజ్ఞే వారాతిచోదితాః
గరమాహారసంపృక్తం యచ్ఛంత్యాసన్నవర్తినః
హంతియోగవశేనాశు చిరాచ్చిరతరాచ్చతత్.

టీ॥ స్త్రీలు భర్తనుగాని ఇతరపురుషులనుగాని వశ్యముజేసికొనవలయునను తలంపుతోను వంటవారు మొదలగువారు శత్రువులనుండి లంచము దిని రాజును జంపవలయునను యుద్దేశ్యముతోను గరవిషమును ఆహారములో గలిపి పెట్టుచుందురు. అది యోగమునందుజేరిన పదార్థమునుబట్టి వెంటనే గాని కొంచె మాలస్యముగగాని చాలకాలమునకు గాని చంపును.

విషకన్యా.

శ్లో॥ ఆరభ్యజన్మతో యస్యా ఆహారో విషమిశ్రితః
దీయతే విషకన్యాసా తయా యోగాన్మృతిర్భవేత్.

టీ॥ పుట్టినది మొదలుకొని ఏ స్త్రీకి ఆహారము విషముతో గలిపి ఇవ్వబడుచుండునో ఆ స్త్రీకి విషకన్యయని పేరు. దానితో కలిసిన పురుషునకు మృతిగలుగును.

విషకన్యా లక్షణము.

శ్లో॥ హంతిస్పృశంతీ స్వేదేన గమ్యమానా చ మైధునే
పక్వం వృంతాదివ ఫలం ప్రశాతయతిమోహనం.

టీ॥ విషకన్య చమటతగిలిన ప్రాణములుపోవును. మైధునమునందు పురుషుడు తన శిశ్నము ఎంతవరకు విషకన్యాయోనియందు ప్రవేశపెట్టునో అంతవరకు తొటిచెట్టునుండి పండిన పండు రాలినట్లు శిశ్నము రాలిపోవును.

గరసాధ్యాసాధ్యములు.

శ్లో॥ గరేణపాండుః కృశోఽల్పాగ్నిః కాసశ్వాస జ్వరార్దితః
వాయునా ప్రతిలోమేన స్వప్న చింతాపరాయణః
మహోదరయకృత్ప్లీహీ దీనవాగ్దుర్బలోఽలసః
శోఫవాన్ సతతాధ్మాతః శుష్కపాదకరః క్షయీ
స్వప్నే గోమాయుమార్జారనకుల వ్యాలవానరాన్
ప్రాయః పశ్యతి శుష్కాంశ్చ వనస్పతి జలాశయాన్
మన్యతే కృష్ణమాత్మానం గౌరో గౌరంచ కాలకః
వికర్ణనాసానయనం పశ్యేత్తద్విహతేంద్రియః
ఏతైరన్యైశ్చ బహుభిః క్లిష్టో ఘోరైరుపద్రవైః
గరార్తో నాశమాప్నోతి కశ్చిత్సద్యోఽచికిత్సితః.

టీ॥ గరవిషము ప్రయోగింపబడినవాడు పాండువు, కృశత్వము అల్పాగ్ని, కాసశ్వాసంబు, జ్వరము, ఊర్ధ్వవాతము, (నిద్ర) చింత, మహోదరము, యకృదుదరము, ప్లీహోదరము, దీనవాక్కు, దౌర్బల్యము, ఆలస్యము, వాపు, ఎల్లప్పుడు అధ్మానము, కాళ్లు, చేతులు ఎండిపోవుట, క్షయ ఇవి గలిగి స్వప్నమందు నక్క, పిల్లి, ముంగిస, పెద్దపులి, కోతి, మొదలగువానిని తరచుగా ఎండిపోయినచెట్లను, జలాశయములను చూచుచుండును. తాను తెల్లగానున్న నల్లగనున్నట్లును నల్లగనున్న తెల్లగనున్నట్లును తలచును. గరముచే ఇంద్రియదౌర్బల్యముగలిగి చెవులు ముక్కు నేత్రములు లేనట్లు చూచుచుండును. ఇట్టివియును ఇంక నితరములగు ఘోరోపద్రవములచే పీడింపబడిన గరరోగి వెంటనే చికిత్స చేయనియెడల నశించును.

గరదానాధిష్ఠానములు

శ్లో॥ అన్నపానేదంతకాష్ఠే తథాభ్యంగేవ లేఖనే
ఉత్సాదనేకషాయేచ పరిషేకేను లేపనే

[illegible]
[illegible]
[illegible] ధూమాం [illegible]
అతో వైద్యః [illegible] మేధావీని హితాగదః
మహానసాదిసర్వం చ పరీక్షేత ప్రయత్నతః.

టీ॥ అన్నము, పానము, దంతకాష్ఠము, అభ్యంజనము, [illegible] [illegible] మొదలగువాని [illegible] [illegible] స్నానము చేయు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] మొదలగువన్నియు పరీక్షింపవలెను.

కీటములకు ఆహారస్థితి.

శ్లో॥ ఆహారే [illegible] [illegible] భవంతి [illegible] [illegible]
విరుద్ధవస్తు సంయోగో [illegible] [illegible]
యతః [illegible] క్రిమిజాం [illegible]
అతో మహానసే వైద్యః ప్రమాదరహితో భవేత్.

టీ॥ సూక్ష్మక్రిములు [illegible] మొదలగు ఆహారములయందుండు [illegible] విరుద్ధవస్తువుల సంయోగము విషమువలె వికారమును గలిగించును గనుకను కళ్ళెలపదార్థము [illegible] [illegible] నుండి క్రిములు పుట్టును గను [illegible] వంటయింటియందు వైద్యుడు అప్రమత్తుడై యుండవలెను.

మహానసలక్షణము.

శ్లో॥ ప్రశస్తదిగ్దేశకృతం శుచిభాండం మహాచ్ఛుచి

సజాలకంగవాక్షాఢ్యం పదార్థప్రవిభాగితం
వికక్షస్పష్ట సంస్పష్టం సవితానపిధానకం
వినిర్మల స్త్రీపురుషం భవేచ్చాపి మహానసం.

టీ॥ (వంటయిల్లు ఆగ్నేయదిక్కునందు ప్రశస్తభూమియందు నిర్మింపబడి పరిశుద్ధ భాండములుగలిగి విశాలమై పరిశుభ్రముగ గవాక్షములు తూములుగలదై ప్రతివస్తువునకు విభజింపబడిన ప్రదేశముగలదై చుట్టుప్రక్కలతో తొందరగా తగులబడు గడ్డి మొదలగునవి లేనిదై చాందిని గలిగి ప్రతిదినము కసవు తీయుట గలిగి శుచిగల స్త్రీ పురుషులు గలదై యుండవలెను.)

పరిచారక లక్షణము ✱

శ్లో॥ శుచయోదక్షిణాస్స్నాతా నీచకేశనఖాః స్థిరాః
కృతోష్ణీషాస్తత్రయోగ్యాః కర్మిణః ప్రియధర్మిణః

టీ॥ శుచిగలవారుగ, సమర్థులై స్నానముచేసి కత్తిరించిన గోళ్ళు వెండ్రుకలుగలవారై తలపాగను ధరించి చూచుట కందముగనుండు పరిచారకులు మహానసమునందు యోగ్యులు.

విషయుతాన్న లక్షణము. ✱

శ్లో॥ ఓదనోవిషవాన్ సాంద్రోయాత్యవిస్రావ్యతామివ
చిరేణపచ్యతే పక్వోభవేత్పర్యుషితోపమః
మయూరకంఠతుల్యోష్మా మోహమూర్ఛాప్రసేకకృత్
హీయతేవర్ణగంధాద్యైః క్లిద్యతే చంద్రకాంచితః
వ్యంజనాన్యాశుశుష్యంతి ధ్యామక్వాథానితత్రచ
హీనాతిరిక్తావికృతాఛాయాదృశ్యేత నైవవా
ఫేనోర్ధ్వరాజీసీమంతతంతు బుద్బుదసంభవః
విచ్ఛిన్న విరసారాగాః ఖాండవాశ్శాక మామిషం.

టీ॥ విషయుక్తాన్నము గట్టిపడి పడతీయుటకు వీలులేకయుండును ఆలస్యముగా పక్వమగును పక్వమైనది వెంటనె పర్యుషితము (నిన్న వండినది) వలెనగును. నెమలికంఠమువంటి ఆవిరివచ్చును. మోహము మూర్ఛ చొల్లు వీటిని కలుగజేయును రంగువాసన మొదలైనవి మారియుండును. చంద్రికలు గలిగి తడిచేసినట్లుండును. పచ్చడి కూర మొదలగునవి త్వరగా ఎండిపోవును. చారు మొదలగు కషాయములు నల్లబడి నురుగు ఊర్ధ్వముగా చారలు ఎండి పోవుట, తీగలు సాగుట, బుడగలువచ్చుట కలుగును. రాగములు, ఖాండవములు, కూరలు, మాంసము మొదలైనవి విరసములుగను, వివర్ణములుగను వుండును.

× విషయుక్తద్రవద్రవ్యలక్షణము.

శ్లో॥ నీలారాజీః సేతామ్రా క్షీరే దధని దృశ్యతే
శ్యావా పీతాసితా తక్రే ఘృతే పానీయసన్నిభా
కాలీ మద్యాంభసోః క్షౌద్రే హారిత్తైలేఽరుణోపమా

టీ॥ మాంసరసమునందు నీలముగను పాలయందు పెరుగుయందు పెరుగునందు తామ్రవర్ణముగను, మజ్జిగయందు శ్యావవర్ణముగను, పచ్చగను, నల్లగను, నేతియందు మంచినీటివలెను మద్యమునందు ఉదకమునందు నల్లగను, నూనెయందు అరుణముగను విషముగలసినపుడు చారలు ఏర్పడును.

విషయుక్తఫలాది లక్షణము

శ్లో॥ పాకః ఫలానామామానాం పక్వానాం పరిశోధనం
ద్రవ్యాణామార్ద్రశుష్కాణాం స్యాతాంమ్లాని వివర్ణతే
మృదూనాం కఠినానాంచ భవేత్స్పర్శవిపర్యయః
మాల్యస్య స్ఫుటితాగ్రత్వం మ్లానిర్గంధాంతరోద్భవః
ధ్యామమండలతావస్త్రే శదనంతంతు పక్ష్మణాం
ధాతుమాక్తిక కాష్ఠాశ్మరత్నాదిషుమలాక్తతా

స్నేహస్పర్శ రస గంధ హానిః స్వభావాత్తు మృణ్మయే.

టీ॥ విషయుక్తములయిన పచ్చికాయలు త్వరగా పండును. పండినవి కుళ్ళును, పస్సని పదార్థములు వాడిపోవును. ఎండుపదార్థములు వైవర్ణ్యమును పొందును. మృదువులు కఠినములుగను, కఠినములు మృదువులుగను అగును. పుష్పముల కొనలు పగిలిపోవుట వాడిపోవుట పుష్పవాసన మారిపోవుట సంభవించును. వస్త్రములందు నల్లనిమచ్చలు, దారములు నక్కలు కొసకొట్టుపోవుట, ధాతువులు, ముత్యములు, కఱ్ఱలు, రాళ్ళు, రత్నములు మొదలగువానియందు మాలిన్యము గలుగుట మరియు స్నిగ్ధత్వము, స్పర్శ, కాంతి మారియుండుట మట్టిపస్తువులు కాంతిగలిగి యుండుట సంభవించును.

✶ విషదాత లక్షణము.

శ్లో॥ విషదః శ్యావశుష్కాస్యో విలక్షో వీక్షతే దిశః
నచదాత్ముత్తరం పృష్టో వివక్షన్ మోహమేతిచ
అపార్థంబహుసంకీర్ణం భాషతే చాపిమూఢవత్
నఖైఃఛినత్తి యత్కించిద్బిరోజిమసకృత్స్పృశేత్
స్వేదవేపథుమాన్ భీతస్త్రస్తశ్చాన్యోన్యవ్యధిక్షతే
నిర్యయాసురపద్వారైః వీక్షతేచ పునః పునః
స్ఫోటయత్యంగుళీర్భూమిం శరోతాద్వి లిఖేద్ధనేత్
కేచిద్భయాత్మాథివస్యసంతః కుర్వంతి విక్రియాన్
తస్మాత్పరీక్షణం కార్యంభృత్యానామాదితోన్నపైః

టీ॥ విషముపెట్టినవాడు నల్లబడి ఎండిపోయిన ముఖముగలవాడై విలక్షణముగా దిక్కులనుజూచును. అడిగినమాటకు సమాధానము జెప్పడు. చెప్పబోవుచు మోహమును పొందును. అర్థములేనిదిగను అతిధోరణిగను సంబంధములేకుండగను మూఢునివలె మాట్లాడుచు గోళ్ళచే దేనినైన తుంపును, జుట్టును మాటిమాటికి స్పృశించుచుండును. చెమట వణుకు

కలుగును. ఇద్దఱకన్నసి చేసినప్పుడు ఇంద్రవదానిపైపు చూచును. దొంగ
దారులను పోఁపోవుట । పరియుత్సించును. తెలివిగల దొంగ జెట్లేళ్ళను
భూమిలోఁ గ్రుచ్చుచు వ్రాయుచు హాస్యముగా నవ్వును. కొందఱు
సత్పురుషులుగూడ రాజభయమువలన పై పనులను జేయుదురు. అందు
వలను భృత్యులను నిడటినుండి పరీక్షించవలెను

విషయుక్తాన్న పరీక్షణము.

శ్లో॥ ప్రాక్షిప్తం సవిషం త్వగ్నౌ ఏకావర్తః స్ఫుటత్యతి
శిఖికంఠాభధూమార్చి స్సచ్ఛిన్నోఽగ్రోగ్రగంధవాన్
మ్రియంతే మక్షికాః ప్రాశ్య కాకః క్షామస్వరో భవేత్
ఉత్క్రోశంతి చ దృష్ట్వైతచ్ఛుకదాత్యూహసారికాః
హంసః ప్రస్ఖలతిర్త్యర్థం గ్లానిం జీవంజీవస్య జాయతే
చకోరస్యాక్షివైరాగ్యం క్రౌంచస్య స్యాన్మదోదయః
కపోతఃభృంగదక్షచక్రవాకాః స్వరక్షయం
ఉద్వేగం యాతి మార్జారః శకృన్ముంచతి వానరః
హృష్యేన్మయూరః సద్వృష్ట్యా మందతేజో భవేద్విషం
ఇత్యన్నే విషసంయుక్తం త్యజేదేవం ప్రయత్నతః
యథా తేన విపద్యంతే న స్పృశంత్సుద్విజంతి చ.

టీ॥ విషయుక్తాన్నమును అగ్నియందు వేసిన మంట గిఱ్ఱున తిరిగి ధ్వని చేయును.
నెమలికంఠమువంటి పొగజ్వాలకలదిగాని అసలే జ్వాలలేనిదిగాని అయి
ఉగ్రమైన వాసనగలదగును. ఆ యన్నము తినిన ఈఁగలు చచ్చును. కాకికి
స్వరము క్షీణించి చచ్చును. దానిని చూచి చిలుక పాలకోయిల గోరింక
అఱచును. హంస తొట్రుపడును. జీవంజీవజాతిపక్షి చచ్చును. చకోరమునకు
నేత్రము లెఱ్ఱబడును. క్రౌంచపక్షికి మత్తెక్కును, పావురాయి, కోకిల,
కోడి చక్రవాకములకు స్వరము క్షీణించును. పిల్లి ఉద్వేగమును పొం

డును. కోతివలమును వదలును. ఈమలివిషయుక్తాన్నమున జూచి సంతో షించును. దానివలన విషశక్తి తగ్గును. ఈ పరీక్షలచే విషయుక్తాన్న మును తెలిసికొని విసర్జించవలెను. అందువలన క్షుద్రజంతువులుకూడ విషత్తును కొందవు.

విషాన్నోష్మజన్యరోగచికిత్స.

శ్లో॥ ఉపత్తి ప్రస్యచాన్నస్యబాష్పేణోర్ధ్వం ప్రసర్పతా
హృత్పీడా భ్రాంతనేత్రత్వంశిరోదుఃఖంచజాయతే
తత్రనస్యాంజనేకుష్ఠం రామఠంనలదంమధు
కుర్యాచ్ఛిరీషరజనీచందనైశ్చ ప్రలేపనం
హృదిచందనలేపేన తథాసుఖమవాప్నుయాత్

టీ॥ విషయుక్తాన్నముయొక్క ఆవిరి తగులుటవలన హృదయపీడ కండ్ల తిరుగుట తలనొప్పి కలుగును. చంగల్వకోష్ఠు ఇంగువ వట్టివేరు వీటిని తేనెతోచాది నస్యము అంజనము చేయవలెను. దిరిశనచక్క పసపు చంద నము వీటి గంధమును తలకు వేయవలెను. హృదయమునకు గంధము రాచిన సుఖముగానుండును.

పాణిగతవిషాన్నకృత్యచికిత్సలు.

శ్లో॥ స్పృష్టేతుకండూదాహోషాజ్వరార్తిస్ఫోటసుప్తయః
నఖరోమచ్యుతిశ్శోఫః సేకాద్యావిషనాశనాః
అత్రప్రలేపః శ్యామేంద్రగోపకైరవపద్మకైః
చవ్యతాలీసపోమత్వక్పత్రకుష్ఠామతానతైః

టీ॥ విషాన్నమును స్పృశించిన దురద మంట ఉడుకు జ్వరము పగులుట మొద్దుబారుట బాధ గోళ్ళు వెంట్రుకలూడుట వాపుకలుగును. విషహార వస్తు కషాయముచే చేతినికడుగవలెను. తెగడ అర్ద్రిపురుగు కలువ పద్మకాష్ఠము చవ్యము తాళిసపత్రి కానుగచక్క ఆకుపత్రి చంగల్వ కోష్ఠు తిప్పతీగె గ్రంథితగరము వీటిని నూరిపూయవలెను.

భుక్తవిషాన్నకార్యచికిత్స.

శ్లో॥ లాలాజిహ్వౌష్ఠయోర్జాడ్యమాచూషాచిమిచిమాయనమ్
దంతహర్షోరసాజ్ఞత్వం హనుస్తంభశ్చవక్త్రగే
సేవ్యాద్యైస్తత్ర గండూషాః సర్వంచవిషజిద్ధితం

తా॥ విషయుతాన్నము నోటియందుంచుకొనిన చొల్లుకారుట నాలుక పెదవులు మొద్దుబారుట ఆవిరి చిమచిమయనుట దంతహర్షము రుచి తెలియకుండుట హనుస్తంభము ఇవి కలుగును. చవ్యము మొదలగు పూర్వము చెప్పిన వస్తువులచే గండూషము జేయించి విషహరచికిత్స జేయవలెను.

ఆమాశయగత విషాన్నకార్యచికిత్స.

శ్లో॥ ఆమాశయగతేస్వేదమూర్ఛాధ్మానమదభ్రమాః
రోమహర్షోవమిర్దాహశ్చక్షుర్హృదయరోధనం
బిందుభిశ్చాచయోంగానాం వేపథుర్జాయతేభృశం
తత్రాసుమదనాలాబు బింబీకోశాతకీఫలైః
ఛర్దనందధ్యుదశ్విభ్యాం అథవాతండులాంబునా.

తా॥ విషాన్నమామాశయమునుపొందిన చెమట మూర్ఛ ఆధ్మానము మదము భ్రమ గగుర్పాటు వాంతి దాహము కండ్లు కనుపించకుండుట గుండె బిగబట్టుట శరీరమున మచ్చలు వణుకు కలుగును. అపుడు మ్రంగకాయ చేదానప చేమదొండ చేదుబీర వీటిని పెరుగుతోగాని తరవాణితోగాని బియ్యపు కడుగుతోగాని కలపిన వమనము జేయించవలెను.

పక్వాశయగతవిషాన్నకార్యచికిత్స.

శ్లో॥ పక్వాశయగతేన్యాణా మాటోపేంద్రియవైకృతీ
అనేకవర్ణంవమతిమూత్రయత్యతిసార్యతే

తంద్రా ప్రశేకత్వా పాండుత్వోదరం బలసంక్షయః
విరేచనం సనస్యమంతత్రోక్తం నీలినీఫలం.

టీ॥ విషాన్నము పక్వాశయమును పొందిన ఆటోపము ఇంద్రియవికారము అనేకరంగులుగా వాంతి మాత్రము వెడలుట మతిపోవుట తంద్ర దప్పిక శోషత్వము పాండుత్వము ఉదరము బలక్షయము కలుగును. అప్పుడు నేతితో నల్లఊడుగు పండును విరేచనమునకై ఇవ్వవలెను.

ఆమాశయ పక్వాశయగత విషచికిత్స.

శ్లో॥ తయోర్వాంతి విరిక్తస్య హరిద్రే కటభీ గుడం
సింధువారి తనిష్ఠాన బాష్పికాశతపత్రకాః
తండులీయక మూలాని కుక్కుటాండ మధువల్గుజా
పానసానస పాకేషు యోజయేద్విషశాంతయే.

టీ॥ విషమామాశయగతమైనప్పుడు వాంతిని పక్వాశయగతమైనప్పుడు విరేచనము జేయించి పసుపు మానిపసుపు దింతెన కర్రయు వావిలి అనుములు జీలకఱ్ఱ వస చిత్రమూలము కోడిగుడ్డు బావంచాలు తెటిగినార్ నస్యము అంజనము పానములయందుపయోగించిన విషశాంతిగలుగును.

శ్లో॥ దద్యాద్దూషీవిషార్తస్య పేయో వా మధుసంయుతః.

టీ॥ మరియు దూషీవిషార్తునకు తేనెతో గలిపి పెరుగుతో తీసికొనవలెను.

విషయుక్తదంతకాష్ఠాదిలక్షణచికిత్స. ×

శ్లో॥ విశీర్యతే కూర్చకస్తు దంతకాష్ఠగతే విషే
జిహ్వాదంతౌష్ఠమాంసానాం శ్వయథుశ్చోపజాయతే
అథాస్య ధాతకీపుష్ప పథ్యాజంబూఫలాస్థిభిః
సక్షౌద్రైః ప్రచ్ఛితే శోఫే కర్తవ్యం ప్రతిసారణం
శిరీషమాషపత్త్రాంగంకోలైః ప్రతిసారణం

జిహ్వ్యాని ర్లేఖకవలాదంత కాష్ఠవదాది శేత్.

టీ॥ దంతకాష్టమునందు విషమున్న కుంచరాలిపోవును. నాలుకదంపములు శ్వాసములు దంతమాంసములు వాచును దీనికి ధాతకీపుష్పము కరక్కాయ నేరేడుగింజ వీటిని చూర్ణమును తేనెతో గలిపి ...పుమీదరుద్దవలెను. దిరిశెనపుగింజ ఏడాకుల అరటిచక్క ఊడుగవేరు వీటితోగాని ప్రతిసారణ చేయవలెను. మరియు జిహ్వానిర్లేఖని(నాలుక గీచుకొనునది)కవలము విషయుక్తమైన దంతకాష్టమునకువలె చికిత్స జేయవలెను.

విషయుతాభ్యంగకార్యచికిత్సలు

శ్లో॥ పిచ్ఛిలో బహులోభ్యంగో వివర్ణో వా విషాన్వితః
స్ఫోటజన్మరుజా స్రావ త్వక్పాకః స్వేదనంజ్వరః
దరణంచాపిమాంసానామభ్యంగే విషసంయుతే
తత్రశీతాంబుసిక్తస్య కర్తవ్యమనులేపనం
చందనంతగరాః కుష్ఠముశీరం వేణుపత్రికా
సోమవల్ల్యమృతా శ్వేతా పద్మం కాలీయకంత్వచం
కపిత్థరసమూత్రాభ్యాం పానమేతచ్చ యుజ్యతే.

టీ॥ అభ్యంగద్రవ్యములయందువిషము కలుపబడిన అవి మిక్కిలి చిక్కదనమునుపొంది రంగు మారియుండును, దాని నుపయోగించిన పొక్కుట బాధ నీరుకారుట చర్మము పండుట చమట జ్వరము మాంసము ముక్కలు ముక్కలుగా నూడుట కలుగును అపుడు చల్లనినీటిచే స్నానము చేయించి చందనము గంధి తగరము చంగల్వకోష్టు వట్టివేరు వేణుపత్రి సోమలత తిప్పతీగె తెల్లవస తామరపుష్పం అగరు దాల్చినచక్క వీటిచూర్ణము వెలగాపు రసము గోమూత్రముతో గలిపి శరీరమునకు పూసి త్రాగించవలెను,

విషయుతానులేపాదిజన్య వికారచికిత్స.

శ్లో॥ ఉత్సాదనేపరిషేకేకషాయేచానులేపనే
శయ్యావస్త్రతనుత్రేషుజ్ఞేయమభ్యంగలక్షణైః

కేశశాతశ్శిరోదుఃఖం ఖేభ్యశ్చ రుధిరాగమః
గ్రంధిజన్మోత్తమాంగేషు విషజుష్టేతు లేపనే
ప్రలేపోబహుశస్తత్ర శ్యామాశ్వేతాః కృష్ణగంధాతిలాః
ఋష్యపిత్తఘృతశ్యామా పాలిందీశింగ్లీయుక్తైః
గోమయస్వరసోవాపి హితో మాలతీరసః
రసోమూషికపర్ణ్యావా ధూమో వాగారసంభవః
శిరోభ్యంగః శిరస్త్రాణం స్నానముష్ణీషమేవచ
స్రజశ్చవిషసంస్పృష్టాః సాధయేదనులేపవత్.

టీ॥ నలుగుపిండి స్నానమునీరు స్నానశాటియము మైపూత పసుపు వస్త్రము చౌకట్లు పీటియందు విషమున్న విషయుతాభ్యంగ లక్షణములు గలుగును. మరియు అనులేపనము విషయుక్తమైన వెండ్రుకలూడుట, తలనొప్పి ఇంద్రియములనుండి రక్తము స్రవించుట తలపై గ్రంధులు కలుగును. ఎలుగుబంటిచేదు నెయ్యిచేతను సుగంధి పాగడ చిత్రమూల క్లటి రసములచేతను పలుమారు భావనచేయబడిన నల్లనువ్వుల వ్రాయవలెను. గోమయస్వరసముగాని మాలతీరసముగాని ఎలుకచెవియాకు రసముగాని కరిదూపముగాని వ్రాయవలెను. శిరస్స్నానము అభ్యంగనము తలపాగా స్నానము తలకు ధరించు కవచము మాలికలు విషయుక్తములైన అనులేపనమువలెనే చికిత్సజేయవలెను.

ముఖలేపవిషజన్యవికారచికిత్స.

శ్లో॥ ముఖస్యవేముఖాశ్యావం యుక్తమభ్యంగలక్షణైః
పద్మినీకంటకప్రఖ్యైః కంటకైశ్చోపచీయతే
తత్రక్షౌద్రఘృతంపానం ప్రలేపశ్చందనంఘృతం
పయస్యామధుకంఫంజీబంధుజీవంపునర్నవా

టీ॥ ముఖము మెరుగు విషయుక్తమైన ముఖము నల్లబడి అభ్యంగలక్షణములు గలుగును. ముఖముమీద తామరముండ్లవంటి ముండ్లు వచ్చును. చంద

సము నెయ్యి క్షీరకాకోలి యష్టిమధుకము గంటుభారంగి మంకెన గలిజేరు వీటిని నూరిపూసి తేనె నెయ్యి కలిపి త్రాగించవలెను.

విషయుక్తగజాశ్వాదిచికిత్స

శ్లో॥ అశ్వాదీనాంకుంజరాదీనాంలాలాస్రావోక్షిరక్తతా
స్ఫిక్పాయుమేఢ్రముష్కేషుయః క్లేశస్ఫోటసంభవః
తత్రాభ్యంగవదేవేష్టాయాత్ర్యవాహనయోఃక్రియా.

టీ॥ గుఱ్ఱము ఏనుగ మొదలగువాని జీనులను విషముపూసిన అవి చొంగ కార్చుట కన్ను లెఱ్ఱబడుట రొమ్ము తుంటి గుదము మేఢ్రము వృషణములు వీటియందు పొక్కులు లేచుటకలుగును. అభ్యంగనమునందలి చికిత్స జేయవలెను.

నస్యాది విషజన్యవికారచికిత్స

శ్లో॥ శోణితాగమనంఖేభ్యః శిరోరుక్కఫసంస్రవః
నస్యధూమగతేలింగమింద్రియాణాంతువైకృతం
తత్రదుగ్ధైర్గవాదీనాం సర్పిఃసాతివిషైశ్శృతం
పానేనస్యేచశస్తం హితంసమదయంతికం.

టీ॥ నస్యధూమద్రవ్యములందు విషమున్న ఇంద్రియములనుండి రక్తము కారుట తలనొప్పి కఫముకారుట శ్రోత్రాది పంచేంద్రియ వికారము గలుగును. ఆవు మొదలగువాని పాలయందు అతివసవేసి కాచి చిలికి వెన్నదీసి కాచిననేతినిగాని ఋషభకము మల్లె వీటితో కాచిన ఘృతమును గాని పాననస్యములం దుపయోగించవలెను.

విషయుక్తపుష్పమాలికా జన్యవికారచికిత్స.

శ్లో॥ గంధహానిర్వివర్ణత్వం పుష్పాణాం మ్లానతాభవేత్
జిఘ్రతశ్చశిరోదుఃఖం వారిపూర్ణేచలోచనే
తత్రబాష్పైరితంకర్ణముఖాలేపేచయత్స్మృతం

టీ॥ పుష్పమాలికలు విషలిప్తములైన వాసనపోవుట వైవర్ణ్యము వాడిపోవుట వాసనజూచిన తలనొప్పి కన్నులనీరు గ్రమ్ముట గలుగును. అపుడు బాహ్యచికిత్సను ముఖాలేప చికిత్సను జేయవలెను.

విషయుక్తకర్ణపూరణజన్య వికారచికిత్స-

శ్లో॥ కర్ణతైలగతే శ్రోత్రవైగుణ్యం శోఫవేదనే
కర్ణస్రావశ్చతత్రాశు కర్తవ్యం ప్రతిపూరణం
స్వరసోబహుపుత్రాయా స్సఘృతః క్షౌద్రసంయుతః
సోమవల్కరసశ్చాపి సుశీతో హితఇష్యతే.

టీ॥ విషముకలిసిన నూనెను చెవిలోబోసిన శబ్దవైగుణ్యము వాపు బాధ కర్ణస్రావము కలుగును. అపుడు వెంటనే మంచి నూనెను పోసి పంచి శతావరీరసమును తేనె నేతితోగల్పిగాని చల్లని కానుగ చెక్కరసమును గాని పోయవలెను.

విషయుక్తాంజనజన్య వికారచికిత్స

శ్లో॥ అశ్రూపదేహో దాహశ్చ వేదనాదృష్టివిభ్రమః
అంజనేవిషసంసృష్టేభవేదాంధ్యమథాపివా
తత్రసద్యోఘృతంపేయం తర్పణంచసమాగధం
అంజనంమేషశృంగస్యనిర్యాసోవరుణస్యచ
ముష్కకస్యాజకర్ణస్య ఫేనోగోపిత్తసంయుతః
కపిత్థమేషశృంగోశ్చ పుష్పంభల్లాతకస్యవా
వ్వైకైకంకారయేత్పుష్పం బంధూకాంకోఠయోరపి

టీ॥ విషయుతాంజనము నుపయోగించిన నీరుకారుట పుసికట్టుట మంట బాధ చూపుతిరుగుట కలుగును. అంధ్యముగాని కలుగును. అప్పుడే కాచిన నేతిని త్రాగవలెను పిప్పలికషాయముచే తర్పణముచేయవలెను. పాదపత్రాలు ఉలిమిడిచెక్క మొక్కపుచెక్క ఏపిచెక్క ఏటిరసములలో సముద్రపు నురుగు [illegible]

పాడపత్రి జీడి మంకెన ఊడుగు స్ఫటిలో దేనిపుష్పమునైనా అంజనము వేయవలెను.

విషయుక్త పాదుకాదిజన్య వికారచికిత్స

శ్లో॥ శోఫఃస్రావస్స్ఫుటస్స్వాపో పాదయోర్విషపాదుకాత్
హత్వార్ద్ర్యాభవణంస్థానం హంత్యేవా పాకదారణైః
పాదపీఠేతయోర్యుక్తమభ్యంగ విధిమాచరేత్.

టీ॥ పాదుకలయందు విషమున్న కాళ్ళకు వాపు స్రావము పొక్కుట మొద్దుబారుట కలుగును. అలంకారములయందు విషమున్న కాంతితగ్గి వాటి స్థానములయందు మంట పాకము పగులుటను కలుగజేయును. పై కెంటియందును పాదపీఠమునందు విషమున్నపుడు పాదుకా లక్షణములే కలుగును. గనుక అభ్యంగచికిత్స చేయవలెను.

శ్లో॥ ఉక్తేషూపద్రవాన్ వీక్ష్యవిదధీత చికిత్సితం
విరేచనాని తీక్ష్ణాని కుర్యాత్ప్రచ్ఛర్దనానిచ
శిరావ్యధయేత్ క్షిప్రం ప్రాప్తం విస్రావణం యది
పానాలేపననస్యేషు గంధ్యగదమంజనే

టీ॥ పూర్వోక్త విషములయందు ఉపద్రవములనుజూచి చికిత్సచేయవలెను. తీక్ష్ణములైన వమన విరేచనములను జేయించవలెను. విస్రావణము చేయించవలసిన వెంటనే శిరావ్యధచేయవలెను. పానము అనులేపనము నస్యము అంజనములయందు సుగంధ్యగదము నుపయోగింపవలెను.

గరచికిత్స ✱

శ్లో॥ గరార్తోవాంతవాన్ భుంజ్యాత్ తత్పథ్యంపానభోజనం
పిబేదజేయమమృతం ఘృతం హృదయగుప్తయే
సర్పిర్దధిపయః క్షౌద్రంపిబేద్వాశీతలంజలం
మయూరాన్నకులాన్గోధాన్ పృషతాన్హరిణానపి
సతతంభక్షయేచ్చాపి రసాన్తేషాంపిబేదపి

గోధానకులమాంసేషు హరిణస్య చ బుద్ధిమాన్
దద్యాత్సుపిష్టాం పాలిందీం మధుకం శర్కరాం తథా
శర్కరాతివిషే దేయా మాయూరే సమహౌషధే
పార్షతే చాపి దేయాస్స్యుః పిప్పల్యస్సమహౌషధాః
సక్షౌద్రస్సఘృతశ్చైవ శింబీయూషోహితస్సదా
పిప్పలీమధుకక్షౌద్ర శర్కరేక్షురసాంబుభిః
ఛర్దయేన్నష్టహృదయో భక్షితం యది వా విషం

తా॥ గరవిషముచే పీడింపబడినవానికి వమనము చేయించి, పథ్యమైన పానభోజనములను తీసికొనవలెను. హృదయరక్షణకొరకై అజేయఘృతమును అమృత ఘృతమును త్రాగవలెను. ఆవునెయ్యి పెరుగు పాలు తేనె చల్లని నీళ్ళు త్రాగవలెను. నెమలి ముంగిస ఉడుము జింక దుప్పి లేడి మాంసమును మాంసరసమును త్రాగవలెను. ఉడుము ముంగిస మాంసములందు తగర యష్టిమధుకము శర్కర వీటిని నూరి వేయవలెను. నెమలి మాంసమునందు శొంఠి శర్కర అతివస వీటిని వేయవలెను దుప్పిమాంసమునందు పిప్పలి శొంఠి వీటిని వేయవలెను. ఎల్లప్పుడును శింబీధాన్యపు కట్టునందు తేనె నెయ్యి కలిపి త్రాగుట మంచిది. విష భక్షణ చేసినప్పుడు వాంతి చేయింపవలెసిన పిప్పళ్ళు యష్టిమధుకము, తేనె శర్కర చెరుకుగడ రసము మున్నగువానిని హృదయరక్షణకొరకై త్రాగించి వాంతిని చేయించవలెను.

శ్లో॥ శర్కరాక్షౌద్రసంయుక్తం చూర్ణం తామ్రసువర్ణయోః
లేహః ప్రశమయత్యుగ్రం సర్వయోగకృతం విషం
మూర్వామృతానతకణా పటోలీచవ్యచిత్రకాన్
వచాముస్తవిడంగాని తక్రకోష్ణాంబుమస్తుభిః
పిబేద్రసేన వామ్లేన గరోపహతపావకః
పారావతామిషశ్శక్తి పుష్కరాహ్వం శృతం హిమం
శరత్కష్ణారుజాకాసశ్వాసహిధ్మాజ్వరాపహం.

టీ॥ రాగిమార్గము బంగారుమార్గములను పంచదార తేనె గలిపితినిన సర్వగరములను హరించును. చాగ తప్పటీగె గ్రంథికగరము పిప్పలి చేదుపొట్ల ద్రవ్యము చిత్రమూలము వస గంగముస్త వాయువిడంగాలు పటిమ ర్గము మజ్జిగతోగాని ఉష్ణోదకముతోగాని మద్యముతోగాని ఆమ్లరసముతోగాని సేవించిన గరవిషముచే తగిలపోయిన జాఠరాగ్ని వృద్ధియైయందును. కచోరాలు పుష్కరమూలము మూర్గించి పావురాయి మాంసముతో చేర్చి వండి చల్లార్చితినిన పెట్టమందు దప్పిక దగ్గు శ్వాస ఎక్కిళ్లు జ్వరము అనుపానినిపోగొట్టును.

అభయాఘృతము

శ్లో॥ వృషభూనింబపత్రాణి పటోలంచ పలంపలం
తోయేచాష్టగుణేక్వాథ్యం పాదశేషం సమాహరేత్
క్వాథతుల్యం ఘృతంగవ్యం ఘృతార్ధమభయారసం
ఘృతశేషంపచేత్సర్వం పానాద్విషహరంఘృతం.

టీ॥ అడ్డసరము నేలవేము చేదుపొట్ల వీటియాకులను సమానముగా గ్రహించి 8 రెట్లు నీళ్ళుపోసి 4 వవంతు మిగులునట్లుకాచి మిగిలినదానితో సమానముగా ఆవునెయ్యి, నేతిలోసగము కరక్కాయల రసముతుబోసి నెయ్యి మిగులునట్లుకాచి సేవించిన విషమును హరించును.

శ్లో॥ న్యగ్రోధోగజనీకుష్ఠం పిష్ట్వాజ్యంగృహధూమకం
తండులీయకమూలేనకర్షంగరహారంపిబేత్

టీ॥ మఱ్ఱి పసపు చంగల్వకోష్ఠు కరధూపము చిఱ్ఱివేరు వీటినినూరి నేతిలో గలిపి తులము ప్రమాణముతాగినగరవిషముహరించును.

అజరుహామూషికా లక్షణములు-

శ్లో॥ కంద శ్శ్వేతస్తపి దకోభేదేచాంజనసన్నిభః
నరోత్తద్గం ధపాణిస్తువిషంజరయతేక్షణాత్
దష్టాశ్చవిషపీతాశ్చయేచాన్యేవిషమోహితాః
విషంజరయతే తేషాం తస్మాదజరుహామతా
మూషికాలోమశాకృష్ణాథవేతాస్పిచతద్గుణా

టీ॥ పైకితెల్లగను పిడికె యెగిరిగి పగలగొట్టిన కాటుకవలెనుండును మంపను నూరి చేతికిరాచిన్ గొని విషమును జీర్ణింపజేయుచు. దష్టులు విషముత్రాగిన వారు విషమోహితులు గిరిచిపమును పోగొట్టును గనుక దానికి అజరుహా యనిపేర్లు పైన రోమములవంటిపేచుగలిగి నల్లగనుండు మూలిక మూషిక యనబడును. ఇదియు అజరుహా గుణములను గలిగియున్నది.

విషపీతలక్షణము.

శ్లో॥ సవాతం గ్రాహఘూమాభం పురీషం యోతిసార్యతే
ఆధ్మాతో త్సక్తముస్తాస్రో వివర్ణస్సాదపీడితః
ఉద్వమత్యథ ఫేనంచ విషపీతంతమాదిశేత్
నచాస్యహృదయంవహ్నిర్విషజుష్టందహత్యపి
తద్ధిస్థానంచేతనాయాఃస్వభావాద్వ్యాప్యతిష్ఠతి

టీ॥ ధ్వనితోకూడి కరధూపమువంటి రంగుల విరేచనము వెడలుచు కడుపుబ్బరము మిక్కిలి ఉష్ణమైనకన్నీరు వివర్ణత బలహీనము నోటనురుగు కలిగియుండిన వానిని విషముత్రాగిన వానినిగా తెలియవలెను, హృదయముచేతనా స్థానముగనుక విషము స్వభావముగా చైతన్యస్థానముపొందును గనుకను మనుజునియొక్క విషయుక్తమైన హృదయమును అగ్నిదహింపనేరదు,

విషపీతచికిత్స

శ్లో॥ విషభుక్తాయదద్యాచ్ఛుద్ధాయోర్ధ్వమధస్తథా
సూక్ష్మంతామ్రరజఃకాలేసక్షౌద్రంహృద్విశోధనం
శుద్ధేహృదితతశ్శాణం హేమచూర్ణస్యదాపయేత్
నసజ్జతేహేమపాంగేపద్మపత్రేంబువద్విషం
జాయతేవిపులంచాయుర్గరేప్యేషవిధిఃస్మృతః
ఉక్తేప్రతిహతేపీతేదంశనంచాంతఇష్యతే

టీ॥ విషము త్రాగినవానికి వమన విరేచనములనుజేయించి వెంటనే సూక్ష్మమైన తామ్రరజను తేనెతో ఇవ్వవలెను, దానిచే హృదయశుద్ధి

తర్వాత పావలాయెత్తు బంగారు చూర్ణమును తేనెతో ఇవ్వవలెను. తామ్ర రాగియందు చేరుఅంటని భంగి బంగారు భస్మానికి విషమంటదు. మరియు దీర్ఘాయుర్దాయముగలుగు. గరళములందుగూడ ఇట్లే చేయవలెను. పై జెప్పిన పద్ధతులు విషపీడితులయం దుపయోగింపని యెడల చివరకు వాములచే క్రపించవలెను, విషము విషమును హరించును గనుక త్రాగిన విషమును సర్పవిషము హరించును.

✕ విషము విషమును హరించుటకు హేతువు

శ్లో॥ విషంవిషఘ్నముక్తం యత్ప్రభావస్తత్ర కారణం
స్థావరం తే కేచిదేతస్మిన్నూర్ధ్వాధోగామి హేతుతః
అసత్యం తద్యతో దృష్టం విషఘ్నం మదనత్రివృత్.

టీ॥ స్థావరజంగమ విషములు ఒకదానినొకటి హరించుటకు వాటియందుండు ప్రభావమే కారణము కొందరు జంగమంస్యాదధోభాగమూర్ధ్వభాగం తుమూలజం తస్మాద్దంష్ట్రివిషం హంతి మూలజం దంష్ట్రిజం జంగమమధోగామి స్థావరము ఊర్ధ్వగామి యగుటవలన ఈ రెండు గమన భేదముచే ఒకదానినొకటి హరించునని చెప్పుచున్నారు. ఈ పద్ధతియందు ఊర్ధ్వగామి అధోగామిని అధోగామి ఊర్ధ్వగామిని హరించునని స్పష్టమగుచున్నది. అయిన ఊర్ధ్వగామియగు మదనకాయ జంగమవిషమును అధోగామియగు త్రివృత్తు స్థావరవిషమును హరించవలసియుండగా అట్లు హరించుటలేదుగావున పై హేతువు అసత్యము, ప్రభావమే కారణము.

విషదూషితజలాశయ లక్షణచికిత్స

శ్లో॥ దుష్టం జలం తీక్ష్ణగంధి పిచ్ఛిలం ఫేనరాజిమత్
మండూక మత్స్యామ్రియతే మత్తాః కూజంతి పక్షిణః
నిః జ్వనరనాగాశ్చ ఛర్దిం మోహం జ్వరం మదం
దాహం శోఫం చ గచ్ఛంతి తేషాం దోషవ్యపోహనే
పాటలా పారిభద్రాశ్వకర్ణసిద్ధక మోక్షకాన్.
రాజద్రుమం సోమవల్కం దగ్ధ్వా సహధవే తథా

త్రిః పీత్వా సితపత్రస్యాఘనే జలిప్రమాణకః
తచ్ఛోధయతి తత్తోయం సరసం ఘటసంస్థితం

టీ॥ (ఉపద్రవ జలాశయమందలినీరు తీవ్రమైన వాసనగలిగి చిక్కనైనట్టి నల్లనిచారలుగలదియుండును. నీటియందలి కప్పలు చేపలు చచ్చును. నీటి దగ్గరనుండు పక్షులు కనపడకపోవుటయేగాక చచ్చుచుండును. అట్టి నీటియందు మునిగిన మనుష్యులు ఏనుగులు మున్నగువానికి వాంతి మోహము జ్వరము మదము శోషము వాపు మొదలైనవికలుగును. అప్పుడు ఆ జంతువులు మందచికిత్సచేసి నర్వాతకలిగొట్టి, ఉడికిన ఏసై వావిలి మొక్కపుచెట్టు శేల కాయఫలముచెట్టు చంద్రవేగిస నీటిని తగలబెట్టి బూడిదను పరిశుభ్రమందు చల్లవలెను. దృష్టమైన ద్రోణప్రమాణమగు (13 శేర్లు) నీటిని కుండయందుబోసి దానిలో ,6 తులముల బూడిదను వేసి కలిపి తేర్చిన ఆ నీరు పరిశుద్ధమగును.)

విషజుష్టభూమ్యాదిజన్య వికారచికిత్స.

శ్లో॥ భూశిలాతలతీర్థాది విషజుష్టంగజాదయః
స్పృశంతి యేనగాత్రేణ రోమాణి విశీర్యతే
శోధోదాహాః స్ఫోటజన్మాతత్రాపి సంశాంప్రసన్నయా
ససర్వగంధాంసంపిష్ట్వాసించేన్మూత్రం మద్యాదనిర్వితైః
జలైర్వాస్యంధకటభిః పాత్రాక్షమిహారాంబుభిః

॥ విషదుష్టములైన భూమి రాళ్ళు స్పర్శమొదలగు మొదలగువానిని ఏనుగులు మున్నగునవి ఏయే అవయవములతో స్పృశించునో అచ్చటి రోమములు గోళ్ళు ఊడిపోవును. వాపు మంట పగులుట కలుగును. అప్పుడు రేవటి దూలగొవిలను (నీటివద్దనుండు ముండ్లుగల ఒకవిధమైనగడ్డి) సర్వగంధములతో (చాతుర్జాతక కర్పూర కంకోలాగరు సింహాకం లవంగ సహితంచైవ సర్వగంధం వినిర్దిశేత్) కలిపి మద్యముతోగాని లేక నీటిలో నల్లమట్టిని గలిపి పైవస్తువులనుచేర్చిగాని లేక దింతెన చిరుబొద్ది వాయువిడంగములు నీటికపాటమునందు పై వస్తువులనుగలిపిగాని ఆయా మార్గములయందు చల్లవలెను.

విషజుష్టతృణాదిజన్య వికారచికిత్స

శ్లో॥ సీదంతి మూర్ఛంత్యగ్నేతు వహంతి మలభేదనం
బుధ్యంత్యేమ్రియంతే వా తృణేభక్తే చ దూషితే
క్రియాం విషాపహాం కృత్వా లిప్త్వా వాద్యాని చాగదైః
విచిత్రం వాదయేల్లిప్త పతాకాం దర్శయేత వా
సుతారతారాగోపశ్చ సురేంద్రశ్చ సమం సమం
కురువిందం సర్వతుల్యం కపిలాపిత్తమర్దితం
తల్లిప్తవాద్యశబ్దేన యాంతి నాశం విషాణి వై

టీ॥ గడ్డి మొదలగు ఆహారములు విషదూష్యములైన అవయవములు స్రసపడును- కొన్ని మూర్ఛజెందును- వమనము జేసికొనును కొన్నిటికి విరేచనములగును కొన్ని చచ్చును, అపుడు పూర్వోక్త విషచికిత్సలను జేసి అగదములచే వాద్యములను పూయించి విచిత్రముగా వాయించవలెను- అగదములచే పూయబడిన పతాకలను చూపించవలెను- వెండి పాదరసము, స్వర్ణము సుగంధి సమానభాగములు సర్వతుల్యము తుంగముస్తలు వీటిని కపిల గోపిత్తముతో నూరి లేపనము జేసి భేరిలను వాయించ విషములు నశించును.

శ్లో॥ ధూమేనిలే వా దుష్టేతు పతంత్యార్తాః ఖగాః క్షితౌ
ప్రతిశ్యాయశ్శిరోదుఃఖం కాసో నేత్రామయో భవేత
లాక్షాభయాబ్దాతివిషాని శైలా రేణుకత్వచః
పత్రింకుష్ఠం ప్రియంగుం చాప్యగ్నౌ సందీప్య శోధయేత్ .

టీ॥ పొగ గాలి విషదుష్టములైన పక్షులు బాధచే పీడింపబడినవై భూమి యందుపడును- రొంప తలపోటు దగ్గు నేత్రరోగములు కలుగును- అపుడు కరక్కాయ తుంగముస్త అతివస పసపు ఏలకులు రేణుకలు దాల్చిన చెక్క ఆకుపత్రి చంగల్వకోష్ఠు ప్రేంకణము వీటిని అగ్నియందు వేసి మండించి పొగను వాయువును శోధనచేయవలెను-

విషసంకటము.

శ్లో॥ విషప్రకృతికాలాన్నదోష దూష్యాదిసంగమే

విరుద్ధాహారములు.

శ్లో॥ విరుద్ధమపిచాహారం విద్యాద్విషగరోపమం
అనూపమామిషం మాషక్షౌద్రక్షీరవిరూఢకైః
విరుధ్యతే సహబిసైర్మూలకేనగుడేనవా
విశేషాత్పయసా మత్స్యా మత్స్యేష్వపిచిలిచిమః
విరుద్ధమమ్లంపయసాసహాసర్వం ఫలంతథా
తద్వత్కులుత్థవరకకంగు వల్లమకుష్ఠకాః
భక్షయిత్వా హారితకం మూలకాది పయస్త్యజేత్
వారాహంశ్వావిధానాద్యాద్దధ్నా పృషతకుక్కుటా
ఆమమాంసాని పిత్తేనమాషసూపేనమూలకం
అవింకుసుంభ శాకేన బిసైస్సహవిరూఢకం
మాషసూపగుడ క్షీరదధ్యాజ్యైర్లాకుచం ఫలం
ఫలంకదల్యాస్తక్రేణ దధ్నా తాలఫలేనవా
కపోతనాభ్యాం మధునాకాక మాచీంగుడేనవా
సిద్ధాంవామత్స్య పచనే పచనే నాగరస్యవా
సిద్ధామన్యత్రవాపాత్రే కామాత్తాముషితాం నిశాం
మత్స్యనిస్తలనస్నేహసాధితాః పిప్పలీస్త్యజేత్.

టీ॥ సంయోగవిరుద్ధమైన ద్రవ్యములుకలిసినపుడు వాటినుపయోగించిన విషమువలెను గరమువలెను పనిచేయును. ఆనూపమాంసము, మినుము తేనె పాలు విరుగుడు తామరతూడు ముల్లంగి బెల్లము వీటిలో తేనితో కలసినను విరోధించును. మత్స్యములందు చిలిచిమమను చేప పాలతో కలసిన విరోధించును. పాలు అమ్లరసముతోను సర్వఫలములతోను విరోధించును, మరియు ఉలవలు వరిగెలు కొఱ్ఱలు రాజశింబి ఆడవి పెసలు పళిరిగ పిట్టమాంసము ముల్లంగి వీటిని తినినవెంటనే పాలుత్రాగరాదు. పందిమాంసమును ఏదుమాంసమును కలిపితినరాదు, తెల్లమచ్చలు

గల ఇఱ్ఱిమాంసము కోడిమాంసము పెరుగుతో తినరాదు. అపక్వమాంసమును పిత్తముతోను మినపపప్పుచే ముల్లంగితోను తినరాదు అడవి ఉలవలను కుసుంబాకూరతోను తామరకాడలను చిఱుధాన్యముతోను మినపపప్పు బెల్లము పాలు పెరుగు నెయ్యి వీటిని నిమ్మపండుతోను అరటిపండును మజ్జిగ పెరుగు తాటిపండు త్రికటుకముల తేనె వీటిలో దేనితోనైనను తినరాదు. కామంచికూరను బెల్లముకలిపిగాని చేపలువేయించిన పాత్రయందుగాని తొంటిరివేయించిన పాత్రయందు వండిగాని ఇతరపాత్రయందు వండినది మర్నాటికి వుంచిగాని తినరాదు. చేపలువేయించిన చమురులో వేయించినపిప్పళ్ళను తినరాదు.

శ్లో॥ కాంస్యేచ హాముషితం సర్పిర్గృహ్ణం స్త్రుషష్కరే
భాసోవిరుధ్యతేశూల్యః కంపిల్లస్త్రసాధితః
ఐకధ్యంపాయససురాకృశరాఃపరివర్జయేత్
మధుసర్పిర్వసాతైలపానీయానిద్విశస్త్రిశః
ఏకత్రవాసమాంశానివిరుధ్యంతే పరస్పరం
భిన్నాంశేఅపిమధ్వాజ్యే దివ్యావార్యనుపానతః
మధుపుష్కరబీజంచమధుమైరేయశార్కరం
మంధానుపానఃత్రైఫలోహారిద్రః కటుతైలవాన్
ఉపోదకాతిసారాయతిలకల్కనసాధితా
బలాకావారుణీయుక్తాకుల్మాషైశ్చవిరుధ్యతే
భృష్టావరాహావసయా సైవసద్యోనిహంత్యసూన్
తద్వత్తిత్తిరపత్రాఢ్యగోధాలావకపింజలాః
ఐరండేనాగ్నినాసిద్ధాస్తత్తైలేనవిమూర్ఛితాః
హారీతమాంసంహారిద్రశూలకప్రోతపాచితం
హారిద్రవహ్నినాసద్యోవ్యాపాదయతిజీవితం
భస్మపాంసుపరిధ్వస్తంతదేవచసమాక్షికం

యత్కించిద్దోషముత్క్లేశ్య నహరేత్తత్సమాసతః
విరుద్ధంశుద్ధిరత్రేష్టా శమోవాతద్విరోధిభిః
ద్రవ్యైస్తైర్వాపూర్వసంస్కారః స్యాద్ధితం హితైః
వ్యాయామస్నిగ్ధదీప్తాగ్నివయస్థబలశాలినాం
విరోధ్యపినపీడాయైసాత్మ్యమల్పంచభోజనం
విషంతువిషయుక్తస్యయథా ప్రవిమారకం
తద్వద్వ్యోగిణేతద్వన్నైః శుద్ధ్యాది క్రియా.

టీ॥ కాంస్యపాత్రయందు పదిరోజులుంచిన నేయి విరోధించును. జీడిగింజ కలిసి పడినప్పుడు యాంను వెచ్చని నీటిని వేయరాదు. బాసపక్షిమాంసము శూలముచే గ్రుచ్చి కాల్చిన విరోధించును. మజ్జిగచేవండిన కంపిల్లము విరోధించును. పరమాన్నము కల్లు పులగము ఒకటినికలిపి తినరాదు తేనె నెయ్యి వస నూనె నీరు వీటిలోరెంటినిగాని మూటినిగాని సమాంశములుచేర్చి యుపయోగింపకూడదు. తేనె నెయ్యి భిన్నభాగములైనప్పటికి అంతరిక్షోదకానుపానమువలన విరోధించును. తేనె తామరగింజలుగాని, తేనె, మద్యము, శర్కరగాని, కలిపిన, విరోధించును. క్షీరవికృతి మంథాను పానముతోను హారిద్రకశాకము కటుతైలముతోను విరోధించును. నువ్వుపిండి కలిపి వండిన బచ్చలి అతిసారమును కలిగించును. మద్యములోకలిసిన బెగురు పక్షిమాంసము అలచందలతో విరోధించును. ఆ మాంసమే పందికొవ్వుతో వండిన ప్రాణములను వెంటనేహరించును. మరియు కోడి పిప్పలిమోడి ఉడుము లావుకపిట్ట కాతువ్వపిట్ట ఇవి ఆముదము కఱ్ఱలతో ఆముదములో వేయించిన మనుజుని ప్రాణములను, తత్క్షణమే హరించును పచ్చని పావురాయి మాంసమును, పసపుకఱ్ఱకు గుచ్చి పసుపు నిప్పులతో కాల్చిన తత్క్షణమే ప్రాణములనుహరించును. దుమ్ము మట్టిపడిన దానినే తేనెతోకలిపితినిన ప్రాణములను హరించును. అన్నపానౌషధములలోనేదైన స్వస్థానమునుండి కదలి దోషమును ప్రకోపింపజేసి బయటికి వెళ్లిపోనియెడల నదియు విరోధించును. విరుద్ధాహారమువలన గలిగిన వికారములయందు వమన విరేచనరూపమైన శుద్ధినిగాని అట్లు

ప్రకోపించిన దోషములకు వానివలనగలిగిన విస్ఫోటము మున్నగువానికి విరుద్ధములైన ద్రవ్యములచే శాంతినిగాని చేయవలెను. ఉభయములు చేయవచ్చును. మరియు విరుద్ధాహారకృతమైన వికారమునందు విరుద్ధముగా ప్రకోపించిన దోషములకు శత్రుభూతములైన ద్రవ్యములచే వెంటనే శరీరమును సంస్కరించవలెను. ఉదాహరణము కరక్కాయ తేనె మున్నగు పిత్తశ్లేష్మహరములైన ద్రవ్యముల నెపుడు సేవించుట వలన సంస్కరింపబడిన శరీరమునందు పిత్తశ్లేష్మకరమైన విరుద్ధద్రవ్యముపయోగింపబడినను వికారమును జేయదు. విరుద్ధద్రవ్యముగూడ వికారము గలుగజేయునట్లు విరుద్ధప్రతిపక్షద్రవ్యములచే శరీరమును జాగ్రపరచవలయునని భావము. వ్యాయామము చేయువారు స్నిగ్ధులు అగ్నిదీప్తి గలవారు తరుణులు బలముగలవారు వీరికి సాత్మ్యమును అల్పమును అగు విరుద్ధాన్నముగూడ పీడను గలుగజేయదు. విషముతోగూడిన పురుషునకు ఆ విషఘాతుకమైన మరియొక విషము ప్రయోగించిన, ప్రయోగించిన విషమువలన పురుషునకెట్లు లోపము గలుగదో అట్లే విరుద్ధద్రవ్య సంయోగమువలన హరింపబడు రోగముగలవానికిగూడ దీనివలన బాధయుండదు.

వమనార్హ విషవమనవిధి

శ్లో॥ వామ్యోదత్వాతుత్థచూర్ణం ద్విమాషంపాయయేదపః
తదైవవాంతిరాయాతివమనీయేష్వయంవిధిః
దోషేవశిష్టేయుంజ్యాద్ధిపానఃపున్యేనవాక్రియాం

టీ॥ విషము తినినపుడు వమనము జేయించవలసినయెడల రెండు మాషముల ప్రమాణము (0-2-0 ఎత్తుసరి) మైలతుత్థచూర్ణమునిచ్చి బాగా నీటిని త్రాగించవలెను. వెంటనే వాంతియగును. వాంతియైనప్పటికి దోషము మిగిలియున్నయెడల దోషము సంపూర్తిగా హరించువరకు వాంతి పైన జెప్పినట్లు చేయించుచునే యుండవలయును.

విషప్రతిక్రియాసూచి.

విషము. ప్రతివిషము.

అనుములు — గంధకము

అజీర్ణాన్నము — ఆవాలు

అడవిబీర — కుంకుమపువ్వు

అటుకులు — సైంధవలవణము

ఆవ — ఉసిరికపప్పు

ఇంగువ — ఉప్పు

ఉడుగు — కనక్కాయ

ఉమ్మెత్త — [illegible]

ఉమ్మెత్తగింజ — నిమ్మకాయరసము

కర్పూరము — కలగరాకు

కంద — కమలపాకు

కొబ్బరి — బియ్యము

గన్నేరు — కరక్కాయ

చింతకాయ — పసుపు

చేగరాసి — విరిగిపాల

తెలకపిండి — నూనె

తెగడ — తుమ్మచెక్క

తేనె — నీరు

త్రికటుకాలు — కడుగు

నిమ్మకాయ — ఖర్జూరము

నువ్వులు — మొగలిరసము

నూనె — కేతకీరసము, తెల్లగలిజేరురసము

నేరేడుపండు — పాలు

నెయ్యి — ఉదకము

పనసపండు — కొండి

సామ — దొండమురుగుడు — వెలగపాకు

పాషాణము -- పమిడి పత్తిరసము
వెరుగు -- వేడినీరు
పాత్రిదుంప -- శొంఠి
జిల్లేడుపాలు -- చెంచలి--ఆలి--నెయ్యి చక్కెర
జీడిగింజ -- మోదుగపప్పు--చింతాకు--దూలగోవిల--కొబ్బరినూనె
జెముడుపాలు -- తంగేడాకు
బెల్లము -- చల్లగుమ్మడి--గేదెపెరుగు
ఖలుంకన్ని -- ఉసిమిడి
మామిడిజీడ -- నారికడపాసు
వత్సనాభి -- చిల్ల మాచికాయ--తెల్లమేకమూత్రము--ఆవునెయ్యి
విషముష్టి నేరేడు--మొగలి--చన్నురసము
సున్నము -- తిప్పతీగె
సొప్పు తాంబూలము -- చింతపండు--పుల్లబచ్చ
గోరింటాకు -- తానికాయ
చింతపండు -- ఉప్పు--ఉల్లిగడ్డ
ఉప్పు -- జీలకఱ్ఱ
జిల్లేడుఆకులు -- ఉప్పిపండ్లు
నల్లమందు--శొంఠిరసము--అల్లపురసము--ఆక్రోటు--బాదము--దాల్చినచక్క--
మిర్యాలు--ఆవునెయ్యి

నల్లమందు నూనెలో కల్పుకొనితినిన

అల్లపురసము-శొంఠిరసము 2 జామముల ఎత్తు-ఇంగువకలిపిననీళ్లు-ఎఱ్ఱ జొన్నలపిండి-మంగకాయలరసము-ముండ్లతోటకూర అష్టభాగకషాయము,

నాభినల్లమందు కల్పుకొనితినిన

నరమూత్రము -- పంచపల్లవకషాయము

ఇంగ్లీకభస్మమునకు

చనుపాలు -- ఫిరంగిచెక్క

నవరత్నములు మ్రింగినవానికి

ఆవునెయ్యికలిపి వమనము చేయించవలెను

కల్లు — తంగేడాకుపసరు - నిమ్మకాయరసము - పెద్దవుల్లిగడ్డరసము
గరము త్రిము

పొగాకు — జీలకఱ్ఱ ధనియాలరసము - నిమ్మరసము-అరటిపట్టరసము-

రసకర్పూరము — తెల్లగలిజేరు రసము (ఎఱ్ఱవుల్లిగడ్డలరసము

పాదరసము — గంధకము - లఘుమెత్త్రి-వామింట

సౌరము — దేహము ఉష్ణముగనుండిన నారికేళఘృతము నివ్వవలెను. నారికేళ తైలముతో స్నానము, కొబ్బరికాయనీళ్ళు కాచి దానిలో నిమ్మకాయరసముపిండి ఇవ్వవలెను. లేక భాగమాత్రము-

గంధకము — చెరుకురసము-పెన్నముల్లుదురసము (ఖరమాత్రము

గురివెంద — నెయ్యి

బొంతజెముడు — కరక్కాయలు-జీలకఱ్ఱ ధనియాల కషాయము

సర్వపాషాణములు — పసిడిపత్తి ఆకురసము-పువ్వులరసము-కాయల రసము త్రాగించవలెను. నీలివేరు మిర్యాలకషాయము కాకరాకుపసరు-నేరేడుచిగుళ్ళు-నెలగపత్ర రసము, తమలపత్రిగ మిర్యాల కషాయము - చిత్ర వేళ్ళుమిర్యాలకషాయము.

పాషాణమిశ్రము — పనసకాయరసము-కషాయము-ఋషభకము.

నేపాళము — చింతపండుల వస పాత్రలో వేసి ముద్దైనమని రెండు శేర్లు నీళ్ళుపోసి అర శేరుగా కాచి గంటకు 4 తులములు వంతున త్రాగించిన రేచనముకట్టును,

గంజాయి — నిమ్మరసము-ఎఱ్ఱ ఉల్లిరసము-ఆరమాత్రము

కోడిమాంసము — పుల్లనిపెరుగు-నిమ్మరసము

రసవిషగంధకలోహపాషాణాలకు-నీలివేరుగాని-వంగవేరుగానినల్లకామంచి వేరుగాని మిర్యాలకషాయముతో ఇవ్వవలెను

శ్లో॥ ఇతివెంపటి వంశీయకోటీశ్వరమనీషిణా
రచితేఽగదతంత్రేఽస్మిన్ స్థావరంవిషమీరితం.

టీ॥ వెంపటి కోటీశ్వరశాస్త్రిచే వ్రాయబడిన అగదతంత్రమునందు స్థావర విషప్రకరణము సమాప్తిజెందినది.

అగదతంత్రము.

జంగమ విషవిజ్ఞానము

జంగమవిషాధిష్ఠానములు

శ్లో॥ దృక్శ్వాసదంష్ట్రాసందంశ లాలార్తవవిశర్ధితాః
గుదాస్థిపిత్తశూకాన్నాం నఖశుక్రశకృత్సు చ
శవాకంచ జంగమస్యేతి వ్యాధిష్ఠానాని షోడశ.

టీ॥ దృష్టి, శ్వాస, కోర, కాటు, చొల్లు ఆర్తవము, అపానవాయువు గుదము, అస్థి, పిత్తము, మలము, మూత్రము. గోరు, శుక్రము, శవము, ముల్లు అను నీ పదునారు జంగమవిషాధిష్ఠానములు.

దృష్టిశ్వాసదంష్ట్రావిషములు.

శ్లో॥ దృష్టిశ్వాసవిషాదివ్యాః భౌమాదంష్ట్రావిషాః స్మృతాః

టీ॥ దృష్టి, శ్వాసవిషముగాగలవి దేవతాసర్పములు, భూమియందు తిరుగా సర్పములు కోరలయందు విషముగలవి. ఈ విషయముననే సుశ్రుతము దివ్య సర్పములను భౌమసర్పములను గుఱించి (అసంఖ్యా వాసుకిముఖా విఖ్యాతాస్తక్షకాదయః మహీధరాశ్చ నాగేంద్రాహుతాగ్నిసమతేజసః యేచాప్యజస్రం గర్జంతి వర్షంతి చ తపంతి చ ససాగరగిరిద్వీపా యైరిదం ధార్యతే మహీ, క్రుద్ధా నిశ్వాసదృష్టిభ్యాం యేహన్యురఖిలం జగత్, నమస్తేభ్యోஉస్తి నో తేషాం కార్యం కించిచ్చికిత్సితం, అనియు తత్రదృష్టినిశ్వాసవిషాస్తు దివ్యాః ప్రోక్తాః భౌమాస్తు దంష్ట్రావిషాః మార్జార శ్వ వానర మండూక పాకమత్స్య గోధా శంబూక ప్రచలాక గృహగోధికా చతుష్పాద కీటాస్తథాన్యే దంష్ట్రానఖవిషాః చిపిట పిచ్చిట కషాయవాసిక సర్షపవాసిక తోటక వర్చఃకీట కౌండిన్యకాః శకృన్మూత్రవిషాః మూషి

కాశ్శుక్రవిషాః లూతాశ్చ లాలా మూత్ర పురీష ముఖసందంశ నఖ శుక్రార్తవవిషాః. వృశ్చిక విశ్వంభర రాజీవమత్స్య ఉచ్చిటింగ సముద్రవృశ్చికాశ్శూకవిషాః. చిత్రశిరః శరావకుర్దిశతదారుక అరిమేదక శారికాముఖా ముఖసందంశ విశర్ధిత మూత్రపురీషవిషాః. మక్షికా క ణ భ జ లా యు కా ము ఖ సం దం శ వి షాః విషహతాస్థి సర్పకంటక వరటీమత్స్యాస్థిశేషాస్థివిషాః. శకులీ మత్స్య రక్తరాజీ వరకీమత్స్యాశ్చ పిత్తవిషాః సూక్ష్మతుండ ఉచ్చిటింగ వరటీ శతపదీ శూక వలభికా శృంగీ భ్రమరాః కూకతుండవిషాః. కీటసర్ప దేహాః గతాసవః శవవిషాః శేషాస్త్వనుక్తా ముఖసందంశవిషా ఏవగణయితవ్యాః. వాసుకి మున్నగు దేవతా సర్పములు కోపముతో గూడిన తమదృష్టిచేతనే సముద్రములు పర్వతములతో గూడిన ఈ భూమిని భస్మము చేయగలవు. వాటికి నమస్కారమే గాని మనము చేయు చికిత్స లేదు అట్టి దివ్యసర్పములన్నియు శ్వాస దృష్టి విషములుగా గలవి భూమియందలి సర్పములు కోరలయందు విషముగలవి పిల్లి మున్నగునవి కోరలు గోళ్ళయందు విషముగలవి ఎలుకలు శుక్రమందు విషముగలవి లూతలు చొల్లుమూత్రము మలము కాటు గోరు శుక్రము ఆర్తవమునందు విషముగలవి. తేలు మున్నగునవి కొండియందు విషముగలవి చిత్రశిరము మున్నగునవి కాటు అపానవాయువు మూత్రపురీషములయందు విషము గలవి. తేనెటీగమున్నగునవి కాటునందు విషముగలవి. విషము చేజచ్చిన జంతువు ఎముక పాముముల్లు మున్నగునవి ఎముకయందు విషముగలవి. శకులీమత్స్యము మున్నగునవి పిత్తమునందు విషముగలవి. సూక్ష్మతుండము మున్నగునవి ముల్లుతొండమునందు విషముగలవి. చచ్చిన పాము తేళ్ళు శవవిషములు ఇతరములన్నియు కాటునందు విషముగలవి.

సర్పభేదములు.

శ్లో॥ దర్వీకరామండలినోరాజిమంతస్తథైవచ
నిర్విషావ్యంతరాశ్చేతి సర్పాఃపంచవిధాఃస్మృతాః
ఏతేసమాసతోభౌమాభిద్యంతే తే త్వనేకధా
వ్యాసతో యోనిభేదేననోచ్యంతేఽనుపయోగినః.

టీ॥ భూమియందు సంచరించు సర్పములు దర్వీకరములు మండలములు రాజిమంతములు నిర్విషములు వ్యంతరములు అని సంక్షేపముగా ౫ విధములు ఇవి సంఖ్యవలనను యోనిభేదమువలనను అనేకవిధములగుచున్నవి. అనుపయోగములైనవాటి విషయమై విశేషముగా చెప్పబడదు

దర్వీకరాదిలక్షణము.

శ్లో॥ రథాంగలాంగలచ్ఛత్ర స్వస్తికాంకుశధారిణః
ఫణినశ్శీఘ్రగతయస్సర్పాదర్వీకరాః స్మృతాః
జ్ఞేయామండలినోభోగామండలైర్వివిధైశ్చితాః
ప్రాంశవోమందగమనాః పృథవోర్కాగ్నిసంప్రభాః
స్నిగ్ధావిచిత్రవర్ణాభిస్తిర్యగూర్ధ్వంతు రాజిభిః
చిత్రితాఇవయే భాంతిరాజీమంతస్తుతేస్మృతాః

టీ॥ చక్రము నాగలి గొడుగు స్వస్తికము అంకుశమువంటి మచ్చలు పడగయందుగల్గి శీఘ్రముగ పరుగెత్తు సర్పములు దర్వీకములనబడును దర్వీకరములన గరిగెవంటి కరముగలవి యని అర్థము అనేకరకములైన మండలములు గలిగి లావై మందగమనముగలిగి పొడవుగను సూర్యుడు అగ్నివంటి కాంతిగలవి మండల సర్పములనబడును. నును పైశరీరముగల్గి అనేకరంగులుగల అడ్డ నిలువుగీతలచే రంగువేయబడినటుల ప్రకాశించు నవి రాజిమంతములనబడును

నిర్విషములు.

శ్లో॥ నిర్విషాలఘవః పీతరాజిమంతోప్సుచారిణః
అంధాహికోహ్యజగరస్తథావృక్షేశయాదయః

టీ॥ లఘుశరీరము పచ్చనిచారలుగలిగి నీటియందె ల్లప్పుడు సంచరించు పాములు అంధాహికము అజగరము(కొండచిలువ)పశిరికపాము మున్నగునవి నిర్విషములు.

గాధేరలక్షణము

శ్లో॥ గోధాసుతస్తుగాధేరోచతుష్పాత్పణినాసమః

టీ॥ [illegible] ప్రకృతి [illegible] గాక్షే [illegible]. [illegible] విషములందు దర్వీకరములోనిగా [illegible].

[illegible] ములు.

శ్లో॥ పూర్వోక్తోపాంశుకగాన్ధారా సధావ్యాఘ్రశిలభూగాః
వ్యంతరాజాశ్చ తే సర్పా హేతుదోషప్రకోపనాః

టీ॥ పూర్వము [illegible] వాటి సంఖ్య [illegible] పంచలక్షణములుగల [illegible] బడును [illegible] సర్పములు [illegible] ములు [illegible] "[illegible] దర్వీకరా [illegible] నిర్విషా వైకరంజాశ్చ [illegible] దర్వీకరా [illegible] మండలినో [illegible] నిర్విషా [illegible] వైకరంజ [illegible] చిత్రా మండలినో [illegible]" దర్వీకరములు మండలములు రాజిమంతములు నిర్విషములు వైకరంజములు అని 5 విధములు అందు దర్వీకరములు మండలులును రాజిమంతులును ప్రధానమైనవి. అందు దర్వీకరములు 26 విధములు మండలులు 22 విధములు రాజిమంతములు 10 విధములు నిర్విషములు 12 వైకరంజములు 3 విధములు వైకరంజములవలన బుట్టిన చిత్రములు మండలులు రాజిలములు 7 విధములు ఈ విధముగా నన్నియు కలిసి 80 విధములు వాటిపేర్లు గూడ నిట్లుచెప్పబడినవి 'తత్ర దర్వీకరాః కృష్ణసర్పో మహాకృష్ణః కృష్ణోదరః శ్వేతకపోతః మహాకపోతః బలాహకః మహాసర్పః శంఖపాలః లోహితాక్షః గవేధుకః పరిసర్పః ఖండఫణః కకుదః పద్మః మహాపద్మః దర్భపుష్పః దధిముఖః పుండరీకః భ్రూకుటీముఖః విష్కిరః పుష్పాభికీర్ణః గిరిసర్పః ఋజుసర్పః శ్వేతోదరః మహాశిరాః అలగర్దః ఆశీవిష ఇతి మండలినస్తు ఆదర్శమండలః శ్వేతమండలః రక్తమండలః చిత్రమండలః పృషతః రోధ్రపుష్పః మిలిందకః గోనసః వృద్ధగోనసః పనసః మహాపనసః వేణుపత్రకః శిశుకః మదనః పాలిందిరః పింగలః తంతుకః పుష్పపాండుః షడంగః అగ్నికః బభ్రుకః కషాయః కలుషః

వః పారావతః హస్తాభరణః చిత్రకః ఏణీపదఇతి రాజీమంతస్తు పుండరీకః రాజిచిత్రః అంగులిరాజిః బిందురాజిః కర్దమకః తృణశోషకః సర్షపకః శ్వేతహనుః దర్భపుష్పః చక్రకః గోధూమకః కిక్కిసాదఇతి నిర్విషాస్తు గలగోలీ శూకపత్రో అజగరో దివ్యకో వర్షాహికః పుష్పశకలీ జ్యోతీరథః క్షీరికా పుష్పకః అహిపతాకః అంధాహికః గౌరాహికః వృక్షేశయఇతి వైకరంజాస్తు త్రయాణాందర్వీకరాణాంవ్యతికరాజ్జాతాః తద్యథా మాకులిః పోటగలః స్నిగ్ధరాజిరితి తత్రకృష్ణసర్పేణ గోనస్యాంవైపరీత్యేనవాజాతః మాకులిః రాజిలేనగోనస్యాంవైపరీత్యేనవాజాతః స్నిగ్ధరాజిరితి తేషాం ఆద్యస్యపితృవద్విషోత్కర్షః ద్వయోర్మాతృవదిత్యేకే" ఇచట వ్యంతరములే వైకరంజములను భేదముచే జెప్పబడినవి అందు కృష్ణసర్పమువలన గోనసియందుగాని గోనసమువలన కృష్ణసర్పమునందుగాని పుట్టినది మాకులియనియు రాజిలమువలన గోనసియందుగాని గోనసమువలన రాజిలమునందుగాని పుట్టినది పోటగలమనియు కృష్ణసర్పమువలన రాజీమంతమునందుగాని రాజీమంతమువలన కృష్ణసర్పమునందుగాని పుట్టినది స్నిగ్ధరాజియనబడును. ఆమూడింటిలో మాకులి విషము తండ్రివిషమువలెను తక్కినరెంటివిషము తల్లులవిషమువలెను బాధించును. అని చెప్పబడినది. మరియు "త్రయాణాం వైకరంజానాంపూర్వః దివ్యేలక రోధ్రపుష్పక రాజిచిత్రక పోటగల పుష్పాభికీర్ణ దర్భపుష్ప వెల్లితకాస్సప్త తేషామాద్యాస్త్రయః రాజిలవత్ శేషాఃమండలివత్ ఏవమేతేషాం సర్పాణాం అశీతిర్వ్యాఖ్యాతా" పైజెప్పిన వైకరంజములు మూడింటివలనబుట్టిన దివ్యేలకము మున్నగు 7 టిలో మొదటి మూటికి రాజిలమువలెను మిగిలినవాటికి మండలిసర్పమువలెను విషోత్కర్షయుండును. ఈ విధముగా సర్పములు ఎనుబదివిధములు మరియు "తత్రమహానేత్ర జిహ్వాస్యశిరసః పుమాంసః సూక్ష్మనేత్రజిహ్వాస్యశిరసః స్త్రియః ఉభయలక్షణామందవిషాః అక్రోధానపుంసకాఇతి" సర్పములలో పెద్దకండ్లు నాలుక శిరస్సుగలవి మగవి చిన్నవిగలవి ఆడవి ఉభయలక్షణములుగలిగితీక్ష్ణవిషములేక కోపములేనివినపుంసకములుగా తెలియవలెను. మరియు "ముక్తారూప్య ప్రభాయేచ కపిలాయేచపన్నగాః సుగంధినస్సువర్ణాభాస్తేజాత్యా బ్రాహ్మణాస్స్మృతాః క్షత్రియాస్స్నిగ్ధ వర్ణాస్తుపన్నగా

స్నిగ్ధకోపనాః క్ష్మాద్రిశైః ప్రాజ్ఞాశ్చిత్రా ఉగ్రాస్తేషాంతత్రాద్యవర్ణకా
వజ్రనిభాస్తేజసాఢ్యాః క్షత్రస్తథా ధూమ్రాః పారావతాభాశ్చ వైశ్యాస్తే
పన్నగాః కృష్ణాః మహిషద్విపవర్ణాభాః తద్వైపరుషచర్మాణః భిన్నవర్ణా
శ్చయేకేచిత్ శూద్రాస్తే పరికీర్తితాః సుమనోవాయురా బ్రాహ్మణానాం
క్షత్రియాణాంచ మూషకాః వైశ్యానాం మండూకభక్షాశ్చ శూద్రాస్సర్వాశి
నస్తథా, మున్నగు వెండివంటి తెల్లని కపిలవర్ణము బంగారురంగు గలవి సువాసనగలవి బ్రాహ్మణజాతి సర్పములు. స్నిగ్ధమైన వర్ణము అతి కోపము శిరస్సునందు చంద్ర ధనుశ్చక్రాకృతులుగల చిహ్నములుగలవి క్షత్రియజాతివి. నలుపు ఎఱుపు ధూమ్రవర్ణము పారావతవర్ణము అను వానిలో నొకటైన రంగుగలిగి వజ్రమువలె మెఱయుచుండునవి వైశ్య జాతివి. గేదె ఏనుగవంటి రంగుగలిగి బిరుసగు చర్మముగలిగి నానారంగులుగలవి శూద్రజాతిసర్పములు. అందు బ్రాహ్మణజాతి సర్పములు పుష్పములను వాయువును క్షత్రియజాతివి ఎలుకలను వైశ్యజాతివి కప్పలను శూద్రజాతివి సర్వవిధాహారములను భక్షించును. వాగ్భటమునందు వ్యంతరములనుగురించి "తేహింసన్తి పాప్రకోపనాః" వ్యంతరములు సన్నిపాతమును ప్రకోపింపజేయునని వేదముగా జెప్పబడినది.

విషస్థానము.

శ్లో॥ శుక్రవత్సర్వసర్పాణాంవిషం సర్వశరీరగం
క్రుద్ధానామేతిచాంగేభ్యశ్శుక్రం నిర్మంథనాదివ
తేషాంబడిశవద్దంష్ట్రాస్తాసు సజ్జతిచాగతం
అనుద్ధృతంవిషంతస్మాన్నముంచంతిచభోగినః.

॥ శుక్రము సర్వశరీరవ్యాపియైయున్నట్లు సర్పములకు విషముకూడ సర్వశరీరమునువ్యాపించియున్నది. యోనిలింగసమ్మర్దనవలన శుక్రమెట్టుల వెలికివచ్చునో ఆట్లే సర్పములకు కోపముగలిగినపుడు విషము సర్వశరీరమునుండి వెడలి గాలములవలెనున్న కోరలను ప్రవేశించును, అందువలన కోపములేనపుడు సర్పములు విషమును వదలనేరవు.

దర్వీకరాదులకు విషము తీవ్రముగనుండు కాలము.

శ్లో॥ తారుణ్యమధ్యవృద్ధత్వే వృష్టిశీతోష్ణకేషుచ
విషోల్బణాభవంత్యేతే వ్యంతరాఋతుసంధిషు

టీ॥ దర్వీకరములు యవ్వనమునందు వర్షాకాలమునందును మండలవంతములు మధ్యవయస్సునను శీతాకాలమునందు రాజిమంతములు, వార్ధక్యమునను ఎండకాలమునను విషాధిక్యము కలవైయుండును. వ్యంతరములు ఋతుసంధులయందు విషాధిక్యము గలిగియుండును.

దర్వీకరాది సర్పవిషగుణములు.

శ్లో॥ విశేషాద్రూక్షకటుకమమ్లోష్ణం స్వాదుశీతలం
విషందర్వీకరాదీనాం క్రమాద్వాతాదికోపనం
అపత్యమసవర్ణాభ్యాం దోషద్వయముదీరయేత్

టీ॥ దర్వీకరవిషము విశేషముగా కటురసము రూక్షగుణము గలిగియుండుటచే వాతమును మండలివిషము ఆమ్లరసము ఉష్ణవీర్యము గలిగియుండుటచే పిత్తమును రాజిమంతవిషము స్వాదురసము శీతవీర్యము గలిగియుండుటచే శ్లేష్మమును ప్రకోపింపజేయును. అసవర్ణములవలన పుట్టిన వ్యంతర సర్పము తల్లిదండ్రుల సంబంధమైనదోషద్వయమును ప్రకోపింపజేయును.

సర్పములుకరచుటకు హేతువు.

శ్లో॥ ఆహారార్థంభయాత్పాద స్పర్శాదతివిషాత్క్రుధః
పాపవృత్తితయావైరాద్దేవర్షియమచోదనాత్
దంశంతిసర్పాస్తేషూక్తం విషాధిక్యంయథోత్తరం
ఆదిష్టాత్కారణంజ్ఞాత్వా ప్రతికుర్యాద్యథావిధం

టీ॥ సర్పములు ఆహారముకొరకుగాని, భయమువలనగాని పాదముతగులుట వలనగాని విషమెక్కువగుటవలనగాని కోపమువలనగాని పాపస్వభావము కలవగుటచేగాని వైరమువలనగాని దేవతలు ఋషులు యముడువీరిప్రేరేపణవలనగాని కరచును. వీటిలో ఒకదానికంటె ఒకదానియందు క్రమముగా విషమెక్కువగానుండును. చికిత్సజేయునపుడు కరువబడినవానివలన

[illegible] పాపస్వభావము [illegible]
[illegible]

శ్లో॥ వ్యంతరః పాపశీలత్వాన్న్యాసమాశ్రిత్యతిష్ఠతి
టీ॥ వ్యంతరము పాపస్వభావము గలదగుటవలన కదలకుండగా [illegible]
కాచుకొనియుండును.

సర్పములవిషము స్వల్పమగుటకు కారణము.

శ్లో॥ జలప్లుతా రతిక్షీణా భీతా నకులనిర్జితాః
శీతవాతాతపవ్యాధి క్షుత్తృష్ణాశ్రమపీడితాః
తీర్థాంతదేశాంతరయాతాః విముక్తవిషకంచుకాః
అత్యంతకాలవృద్ధాశ్చ గుర్వాహారాతిభోజనాః
కుశాంపకంటకవద్యే చరంతిచ కాననం
దేశంచ యే వాస్యుషితం సర్పాస్తేల్పవిషామతాః

టీ॥ (నీటకొట్టుకొనిపోయినవి, రతిచేత క్షీణించినవి, భయపడినవి, ముంగిసచే బాధింపబడినవి, చలి, గాలి, ఎండ, వ్యాధి, ఆకలి, దప్పి, శ్రమ, వీటిచే బాధింపబడినవి, అన్యదేశమునుండి వచ్చినవి, కుబుసము విడచినవి, మిక్కిలి బాల్యము లేక వృద్ధత్వము గలవి, గుర్వాహారము అమితముగా భుజించినవి, [illegible] గలయడవిని [illegible] గల ప్రదేశమునందు సంచరించునట్టివియునగు సర్పములు అల్పవిషముగలవి) ఇచట [illegible] యజ్ఞసిద్ధనిషేవి [illegible] విషమెక్కుడని [illegible] తుడు [illegible] గల ప్రదేశమునందు విషమెక్కుడని చెప్పబడినది.

దర్వీకరాదులసామాన్య సంచారకాలము.

శ్లో॥ రజన్యాః పశ్చిమే యామే సర్పాశ్చిత్రాశ్చరంతిహి
శేషేష్వహస్సుమండలినో దివాదర్వీకరాస్స్మృతాః

టీ॥ రాత్రి నాలవజామున రాజిమంతములు ఇతరజాములందు మండలులు పగలు దర్వీకరములు సామాన్యముగా తిరుగుచుండును.

అగదతంత్రము:

[illegible] కాలము.

శ్లో॥ [illegible]
[illegible]
[illegible]
[illegible] నే.

తా॥ [illegible] దుర్దినములందు అజీర్ణము [illegible] వాడు ఆకలిగొన్న వాడు [illegible] వృద్ధులు భయపడువాడు వడగొన్నవాడు [illegible] [illegible] గలవగును.

పాముకాటు భేదములు.

శ్లో॥ యత్రలాలాపరిక్లేదమాత్రంగాత్రేప్రదృశ్యతే
నతుదంష్ట్రాకృతందంశం తత్తుండాహతమాదిశేత్
ఏకందంష్ట్రాపదంద్వేవావ్యాలీఢాఖ్యమశోణితం
దంష్ట్రాపదేసరక్తేద్వేవ్యాలుప్తంత్రీణితానితు
మాంసచ్ఛేదాదవిచ్ఛిన్నరక్తవాహీనిదంష్ట్రకం
దంష్ట్రాపదానిచత్వారి తద్వద్దష్టనిపీడితం
నిర్విషంద్వయమత్రాద్యమసాధ్యంపశ్చిమంవదేత్.

తా॥ శరీరమునందు పాముయొక్క చొల్లుకారి తడిసియుండి కోరదిగకున్న దానిని తుండాహతమందురు. ఒకటిగాని రెండుగాని కోరలుదిగి రక్తము లేకున్న వ్యాలీఢమందురు. రెండుకోరలుదిగి రక్తముతోకూడుకొని యున్న వ్యాలుప్తమందురు. మూడుకోరలులోతుగాదిగి రక్తము బాగా కారుచున్న దంష్ట్రకమందురు. నాలుగుకోరలుదిగి రక్తముకారుచున్న దష్టనిపీడితమందురు. అందు మొదటివి రెండు నిర్విషములును చివరది అసాధ్యమై యున్నది.

శ్లో॥ సర్పస్పృష్టస్యభీరోర్హి భయేనకుపితోనిలః
కస్యచిత్కురుతేశోథం సర్పాంగాభిహతంతుతత్

దుఃరంధకారేద్ధస్య కేనచిద్దష్టశ కయా
విషోద్వేగో జ్వరశ్ఛర్దిర్మూర్ఛా దాహోపి వాభవేత్
గ్లానిర్మోహోతిసారోవా తచ్ఛంకావిషముచ్యతే.

టీ॥ స్వభావముగ పామునిన భయపడువానికి పాముతగిలిన, అభయముచే వాతమాత్రకోపి-విషాప్రను గలుంగజేయును. దానిని సర్వాంగాభిహితమం దురు. చీకటియందు తిరుగునపుడు ఏదియోకరచిన పాముకరచినదను భయముచే విషోద్వేగముగలిగి జ్వరము వమనము మూర్ఛ దాహము గ్లాని మోహము అతిసారముగలిగిన శంకావిషమందురు పాముకాటువిషయమునసే న్సుశ్రుతమున 'తద్ధి' తి విథముచ్యతే సర్వతంరదితంవాపీత్యాతియమధనిర్విషం సర్వాంగాభిహితంసే చిదిచ్ఛంతిఖలుతద్విదః పదానియత్రదంష్ట్రాణాం ద్వేవాబహూనిచ నిమగ్నాన్యల్పరక్తానియాన్యుద్వృత్యైకమేవహి చుంచు మాలక యుక్తానివైకృత్యకరణానిచ సంక్షిప్తాని సశోఫాని విద్యాత్తత్స ర్పితంభిషక్ రాజ్యస్సలోహితాయత్ర నీలాః పీతాస్సితాస్తథా విజ్ఞేయం రదితంత్వేతజ్ఞేయమల్పవిషంచతత్ అశోఫమల్పదుష్టాసృక్ ప్రకృతిస్థస్య దేహినః పదంపదానివావిద్యాదవిషంతచ్చికిత్సకః కాటునందు 1, 2, లేక బహుదంతములుదిగి కొంచెము రక్తమువచ్చుచు రోగికి వికృతిగలిగిం చునవియును కొంచెము వాపుతోకూడిన సన్నని వెంట్రుకలవంటి ఆంకు రములుగలిగియున్న సర్పితమందురు. ఉద్వేగముచే కరచినకాటు నందీ లక్షణములుండును. చర్మముపైన కాటువద్ద ఎఱుపుగ నల్లగ పచ్చగ తెల్లగ గీట్లుయున్నరదితము ఇది అల్పవిషముగలది కాటునందు వాపులేక కొంచెము దుష్టరక్తముకారుచుగాని ఎక్కువగాగాని గోరలుదిగినప్పటికి శరీరప్రకృతిమారకయున్న అవిషమందురు. అని చెప్పబడియున్నది.

దర్వీకరాదిదంశలక్షణము

శ్లో॥ దంశోభోగికృతఃకృష్ణః సర్వవాతవికారకృత్
పీతోమండలినశ్శోథోమృదుఃపిత్తవికారకృత్
రాజిలోత్థోభవేద్దంశః స్థిరశోథశ్చపిచ్ఛిలః
పాండుఃస్నిగ్ధోతిసాంద్రాసృక్ సర్వశ్లేష్మవికారకృత్

అగదతంత్రము:

శరీరమున విషములకు వీర్యము హెచ్చగు కాలము.

శ్లో॥ విషాణిదివ్యగుణా యాంతి రోగిణ్యుష్ణేధదుర్దినే
అజీర్ణపితమే హేమంతక్షేళక్షీణేనబుభుక్షితే
గర్భిణీబాలవృద్ధేషు భీరావాతఃపీడితే.

టీ॥ విషములన్నియు రోగియందు ఉష్ణకాలము దుర్దినములందు అజీర్ణము పిత్తము కోపము కలవానియందు హేమంతమునందు క్షీణించినవాడు ఆకలిగొన్నవాడు గర్భిణి బాలుడు వృద్ధులు భయపడువాడు వడగొన్నవాడు వీరలందరు దివ్యగుణాధిక్యముగలవగును.

పాముకాటు భేదములు.

శ్లో॥ యత్రలాలాపరిక్లేదమాత్రంగాత్రేప్రదృశ్యతే
పతుదంష్ట్రాకృతందంశం తతుండాహతమాదిశేత్
ఏకందంష్ట్రాపదంద్వేవా వ్యాలీఢాఖ్యమశోణితం
దంష్ట్రాపదేసరక్తేద్వే వ్యాలుప్తంత్రీణితానితు
మాంసచ్ఛేదాదవిచ్ఛిన్నరక్తవాహీనిదంష్ట్రికం
దంష్ట్రికాదానిచత్వారి తద్వద్దష్టనిపీడితం
నిర్విషంద్వయమత్రాద్యమసాధ్యాం పశ్చిమంవదేత్.

టీ॥ శరీరమునందు పాముయొక్క చొల్లుకారి తడిసియుండి గాటుదిగకున్న దానిని తుండాహతమందురు. ఒకటిగాని రెండుగాని కోరలుదిగి రక్తము లేకున్న వ్యాలీఢమందురు. రెండుకోరలుదిగి రక్తముతో కూడుకొని యున్న వ్యాలుప్తమందురు. మూడుకోరలులోతుగాదిగి రక్తము బాగా కారుచున్న దంష్ట్రికమందురు. నాలుగుకోరలుదిగి రక్తముకారుచున్న దష్టనిపీడితమందురు. అందు మొదటివి రెండు నిర్విషములు. చివరది అసాధ్యమైయున్నది.

శ్లో॥ సర్పస్పృష్టస్యభీరోర్హి భయేనకుపితోనిలః
కస్యచిత్కురుతేశోఫం సర్పాంగాభిహతంతుతత్

భీరోర్వాథ నాకేర్దష్టస్య కేనచిద్దష్టశంకయా
విషోద్వేగో జ్వరశ్ఛర్ది ర్మూర్ఛా దాహోపి వా భవేత్
గ్లానిర్మోహో ఽతిసారో వా తచ్ఛంకావిషముచ్యతే.

టీ॥ స్వభావముగ పామునకు భయపడువానికి పాముతగిలిన, ఆభయముచే వాతముప్రకోపించి వాపును గలుగజేయును. దానిని సర్పాంగాభిహతమందురు. చీకటియందు తిరుగునప్పుడు ఏదియైనాకరచిన పాము కరచినదను భయముచే విషోద్వేగముగలిగి జ్వరము వమనము మూర్ఛ దాహము గ్లాని మోహము అతిసారముగలిగిన శంకావిషమందురు పాముకాటు విషయమునసే సుశ్రుతమున (తద్యథా) త్రివిధమువ్యతే సర్పితందదితం వాపీత్వా తృతీయమథనిర్విషం సర్పాంగాభిహతంకే చిదిచ్ఛంతిఖలుతద్విదః పదానియత్రదంష్ట్రాణామేకం ద్వేవాబహూనిచ నిమగ్నాన్యల్పరక్తానియాన్యుద్వృత్త్యకరోతిహి చుంచుమాలక యుక్తానిహై కృత్యకరణానిచ సంక్షిప్తాని సశోఫాని విద్యాత్తత్సర్పితంభిషక్ రాజ్యస్సలోహితాయత్ర నీలాః పీతాస్సితాస్తథా విజ్ఞేయం రదితంత్వేతత్జ్ఞేయమల్పవిషంచతత్ అశోఫమల్పదుష్టాసృక్ ప్రకృతిస్థస్య దేహినః పదంపదానివావిద్యా దవిషంతచ్చికిత్సకః కాటునందు 1. 2, లేక బహుదంతములుదిగి కొంచెము రక్తమువచ్చుచు రోగికి వికృతిగలిగించునవియును కొంచెము వాపుతోకూడిన సన్నని వెంట్రుకలవంటి అంకురములుగలిగియున్న సర్పితమందురు. ఉద్వేగముచే కరచినకాటు నందీ లక్షణములుండును. చర్మముపైన కాటువద్ద ఎఱుపుగ నల్లగ పచ్చగ తెల్లగ గీట్లుయున్నరదితము ఇది అల్పవిషముగలది కాటునందు వాపులేక కొంచెము దుష్టరక్తముకారుచుగాని ఎక్కువగాగాని కోరలుదిగినప్పటికి శరీరప్రకృతిమారకయున్న అవిషమందురు. అని చెప్పబడియున్నది.

దర్వీకరాదిదంశ లక్షణము

శ్లో॥ దంశోభోగికృతః కృష్ణః సర్వవాతవికారకృత్
పీతోమండలినశ్శోథో మృదుః పిత్తవికారకృత్
రాజిలోత్థోభవేద్దంశః స్థిరశ్శోథశ్చపిచ్ఛిలః
పాండుఃస్నిగ్ధోతిసాంద్రాసృక్ సర్వశ్లేష్మవికారకృత్

వృ [illegible] తథాద్వ్యంద్వ్యపికారకః [illegible]

టీ॥ [illegible] అవిరకాములను గలిగ [illegible] మృదువుగను వాపుగలదిగనుండి [illegible] శీరస్థైనవాపుగల్గి [illegible] ముగను గట్టిపడి దిగనున్న రక్తము [illegible] కారములను జేయును. వ్యంతరముల కాటు [illegible] ద్వంద్వ దోషలక్షణములను గలిగియుండును.

సవిషనిర్విషదంశలక్షణము

శ్లో॥ తుద్యతే సవిషో దంశః కండూశోఫరుజాన్వితః
దహ్యతే గ్రథితః కి చిత్ విపరీతస్తునిర్విషః

టీ॥ విషమున్న కాటు దురద, వాపు, బాధ, పోటు, మంటగల్గియుండును.
వై లక్షణములు లేకయుండుల నిర్విషము.

సర్పదష్టులలో వర్జనీయులు

శ్లో॥ అశ్వత్థదేవాయతన వల్మీకేషుచతుష్పథే
శ్మశానచితిచైత్యాదౌ పంచమీపక్షసంధిషు
అష్టమీనవమీసంధ్యా మధ్యరాత్రిదినేషుచ
యామ్యాగ్నేయమఖాశ్లేషావిశాఖాపూర్వనైఋతే
నైఋతౌ స్వేమూహూర్తేచదష్టం మర్మసుచత్యజేత్

టీ॥ రావిచెట్టు దేవాలయము పుట్ట నాలుగుమార్గములుకలియుచోటు శ్మశానము [illegible] కూడుచోటు మున్నగువానియందు పంచమి పక్షసంధులు (పూర్ణిమ అమావాస్య) అష్టమి నవమి సంధ్యాకాలము, అర్ధరాత్రి మధ్యాహ్నము వీటియందు భరణి, కృత్తిక, మఖ, ఆశ్లేష, విశాఖ, [illegible] పూర్వాషాఢ, పూర్వాభాద్ర, మూల, సంధ్యోదయ కాలము వీటియందును మర్మస్థానములయందు కరచినవానిని వర్జించవలెను.

శ్లో॥ నవస్త్యైశ్చైతనాతీక్ష్ణైర్నక్షతాన్నతజాగమః
దండాహతస్య నోరాజిః ప్రహతస్యాయమాంతికం
దష్టమాత్రస్మిన్నాస్యాక్షిక్షస్త్రస్యమాణశిరోరుహః
స్తబ్ధజిహ్వోమ్ముహుర్మూర్ఛన్ శీతోచ్ఛ్వాసోనజీవతి
హిధ్మాశ్వాసోవమిఃకాసో దష్టమాత్రస్య దేహినః
జాయంతేయుగపద్యస్యసహృచ్ఛూలీనజీవతి
ఫేనంవమతినిస్సంజ్ఞశ్యావపాదకరాననః
నాసావసాదోభంగోంగేవిడ్భేదశ్శ్లథసంధితా
విషపీతస్యదష్టస్యదిగ్ధేనాభిహతస్యచ
భవంత్యేతానిరూపాణిసంప్రాప్తేజీవితక్షయే
జిహ్వాసితాకేశశాతో నాసాభంగోగలగ్రహః
దంశేశోథః కృష్ణరక్తోహన్వోస్స్తంభస్తథా
రక్తస్రావస్సూక్ష్మమధోవక్త్రాయాత్తైర్వైముఖాత్
దంష్ట్రానిపాతాశ్చత్వారః జహ్యాత్తంవిషదూషితం

టీ॥ తీక్ష్ణశస్త్రములచే స్మృతిలేకయుండగకొట్టినను కర్రతోగొట్టినను రక్తముకారకున్నను బెత్తముతోగొట్టిన దద్దులేవకున్నను వానిని వర్జించవలెను. పాముకరచినవెంటనే ముఖము కన్నులు తెల్లబడి వెంట్రుకలూడుచు నాలుకతిరుగక మాటిమాటికి మూర్ఛజెందుచు చల్లని ఉచ్ఛ్వాసముగలవానిని వర్జించవలెను. కరచినవెంటనే ఎక్కిళ్లు శ్వాస వాంతి దగ్గు గుండెశూల యివన్ని ఒకేసారి గలిగినవాడు జీవించడు విషముత్రాగినవాడు పాముకరచినవాడు దిగ్ధబిద్ధుడు వీరు స్మృతిలేక నురుగు గ్రక్కుచు కాలుచేతులు నల్లబడి ముక్కువంకరబోయిఅవయవములు సంధులుపట్టులేకశరీరముమీదనీళ్లుచిమ్మినట్లున్న జీవించరు. నాలుకనల్లబడిలేక తెల్లబడి వెంట్రుకలూడుచునాసారంధ్రములువికృతిజెందిగలగ్రహముకాటునందు వాపునల్లని రక్తము గలిగి హనువులు బిగించుకొనిపోయిన వానిని

వర్జించవలెను. సర్పాంఘ్రిమూలమందుండి రక్తము వచ్చుచు నోటినుండి గట్టిపడిన శ్లేష్మము పొరవలెగా వెడలును వాలుకోరలందిరియున్నవాని వర్జించవలెను. మరియు కూడ "పూర్వోక్తమత్యర్థము ప్రమృతం వా హీనస్వరం వాప్యథవా వివర్ణం సారిష్టమత్యర్థమవేగినం చ జహ్యాత్ప్రశస్తం కర్మ న తత్ర కుర్యాత్" అని చెప్పబడియున్నది.

జంగమవిషసామాన్యకార్యము.

శ్లో॥ నిద్రాంతంద్రాంక్లమందాహంసపాకంలోమహర్షణం
శోథంచైవాతిసారంచ జంగమంకురుతేవిషం

టీ॥ నిద్ర తంద్ర క్లమము మంట శరీరమున పాకము గగుర్పాటు వాపు అతిసారము వీటిని జంగమవిషము కలుగజేయును. ఇచ్చట సుశ్రుతమున "తత్రదర్వీకరవిషేణ త్వఙ్నయననఖదశనవదన మూత్రపురీష దంశకృష్ణత్వం రౌక్ష్యంశిరసోగౌరవం సంధివేదనా కటీపృష్ఠగ్రీవాదౌర్బల్యంజృంభణం వేపథుః స్వరావసాదః ఘుర్ఘురకః జడతా శుష్కోద్గారః కాసశ్వాసౌ హిక్కా వాయోరూర్ధ్వగమనం శూలోద్వేష్టనం తృష్ణా లాలాస్రావః ఫేనాగమనంస్రోతోవరోధః నానాశ్చవాతవేదనాభవంతి మండలివిషేణ త్వగాదీనాంపీతత్వం శీతాభిలాషః పరిధూపనం దాహః తృష్ణా మదః మూర్ఛా జ్వరః శోణితాగమనమూర్ధ్వ మధశ్చ మాంసానామవశాతనం శ్వయథుః దంశకోథః పీతరూపదర్శనం ఆశుకోపః నానాశ్చపిత్తవేదనా భవంతి రాజిమద్విషేణ శుక్లత్వంత్వగాదీనాం శీతజ్వరః రోమహర్షః స్తబ్ధత్వంగాత్రాణాం ఆదంశశోథః సాంద్రకఫప్రసేకః ఛర్దిరభీక్ష్ణం అక్ష్ణోః కండూః కంఠేశ్వయథుః ఘుర్ఘురకః ఉచ్ఛ్వాసనిరోధః తమఃప్రవేశః నానాశ్చకఫవేదనాభవంతి అనిఇట్లు విశదముగా చెప్పబడినది. మరియు స్త్రీపురుషాది విజ్ఞానముకూడ "పురుషాభిదష్ట ఊర్ధ్వంప్రేక్షతే అధస్తాత్స్త్రియః శిరాశ్చోత్తిష్ఠంతి లలాటే నపుంసకాభిదష్టస్తిర్యక్ప్రేక్షీ భవతి గర్భిణ్యా పాండుముఖోధ్మాతశ్చ సూతికయాకుక్షిశూలార్తో సరుధిరంమేహత్యుపజిహ్వికాచాస్యభవతి గ్రాసార్థినాన్నంకాంక్షతి వృద్ధేనచిరాన్మందావేగాశ్చ బాలేన ఆశుమృదవశ్చ నిర్విషేణఅవిషలింగం అంధాహికేనాంధత్వమిత్యేకే గ్రసనాదజగరః శరీరప్రాణహరోనవిషాత్

“తత్రసద్యః ప్రాణహరా హిదష్టః పతతిశస్త్రాశనిహతవవ భూమౌసన్నా ఙ్గః స్వపితి” పురుషసర్పము కరచిన పైకిచూచును స్త్రీసర్పము కరచిన క్రిందికి చూచును. ..టముంపక కోలుసగంగు నపుంసకము కరచిన అడ్డముగ జూచును. గర్భిణికరచిన ముఖము తెల్లబడి కడుపుబ్బును. సూతికకరచిన కడుపునొప్పులు శిశ్నమునుండి రక్తము వెడలుట నాలుక పైకివచ్చుట కలుగును. ఆకలిగొన్నది కరచిన ఆకలిగొనును. ముసలిపాముకరచిన ఆలస్యముగను మందముగను వేగములు వచ్చును. చిన్నవయసు పాముకరచిన వేగములు త్వరగవచ్చి త్వరగ పోవుచుండును. నిర్విషసర్పముకరచిన విషవేగములుండవు. గుడిదిక్కుచిమ్మ కనులు కనుపించవని కొందరి మతము కొందరు దీనిని నిర్విషములలోజేర్చిరి. కొండచిలువమ్రింగి శరీరమును ప్రాణములనుహరించును. విషమువలన చంప నేరదు. తక్షణము ప్రాణము హరించు విషముగలపాము కరచిన కత్తిచేత కలుగబడిన వానివలె పిడుగు పడిన వానివలె నరములు పట్టువదలి పడిపోవును, నిద్రించినవానివలెనుండును

శ్లో॥ నివాతాంశోహి కలాంకాల కల్యంభిన త్రిహి
పవిూకాశేకోన్యానూంతస్థ వేగాంతరంస్మృతం

టీ॥ మనుష్యుని విషము వాయువుచే తీసికొనిపోబడుచున్నదై ఎంత
కాలమునకు ప్రత్యేకావస్థను పొందుచుండెనో ఆ కాలమును చెప్పుచున్న
ప్రాణవ్యాపారము మరియు కలాభాగమును పొందించి ఉత్తరధాతువును
ప్రవేశించునో ఆ కాలమునకు వేగమని పేరు.

దర్వీకరసర్ప వేగవివరణము

శ్లో॥ పూర్వేదర్వీకృతాంవేగే దుష్టంశ్యామీభవత్యసృక్
శ్యావతాతేనవక్త్రాదౌ సర్పంతీవచ కీటకాః
ద్వితీయే గ్రంథయోవక్షః స్పృష్టామాంసదూషణాత్
తృతీయే గౌరవంమూర్ధ్ని క్లేదశ్చక్షుర్నిరోధస్తథా
తంద్రా ప్రసేకవిదాహ చతుర్థే శ్లేష్మసంక్షయాత్

[illegible] పావణమువలన శీఘ్ర [illegible] లెక్కట మంటలు [illegible] ఆ వేగమున మజ్జను ప్రవేశించి [illegible] ఎక్కువగా [illegible] బడుకు శరీరముబ్బవడి [illegible] మాగ్ని అతిపాదము గలుగును. 7వ వేగమున శుక్రమును ప్రవేశించి [illegible] జీర్ణముగాకయుండ అతి [illegible]ము చొంగ్గకార్చుట చెమట భుజములు నొప్పి నడుము పట్టుత్రప్పి [illegible] చేష్టలుడుగుట నోటినుండి శ్లేష్మము గారుట శ్వాసబంధించు [illegible] పరిశోషము గలుగును.

మండలిసర్ప వేగవివరణము

శ్లో॥ అథమండలిదష్టస్య దష్టః పీతిభవత్యసృక్
తేనపీతాంగతాదాహౌ ద్వితీయేశ్వయథు[illegible]
తృతీయేద శః క్లేదస్స్వేదస్తృష్ణాచ[illegible]హాః
చతుర్థేజ్వర[illegible]దాహౌ [illegible] పంచమే సర్వగాత్రగః
దష్టస్తుమయోర్వ్యకరవద్వేగక్రియాః

టీ॥ మండలసర్పము గాటుచే మొదటి వేగమున [illegible] పచ్చబడి దానివలన శరీరమంతయు పచ్చపడును. మంట కలుగును. రెండవ వేగమున మాంస మును [illegible]షించును గాన [illegible] పుట్టును. (పచ్చదనము మంట ఎక్కువగును.) 3వ వేగమున (మేదస్సును [illegible]షించును గాన [illegible]) కాటునందు [illegible] చెమట దప్పి కన్నులు [illegible] గలుగును. 4వ వేగమున (శ్లేష్మమును [illegible] గాన [illegible]) [illegible]ముగలుగును. 5వ వేగమున సర్వావయవములయందు మంటను [illegible]. 6-7 వేగములయందు [illegible] తెలియజేయును.

రాజీవంతసర్ప వేగవివరణము

శ్లో॥ దష్టస్యరాజిలైర్దుష్టం పాండుతాంయాతిశోణితం
పాండుతా తేనగాత్రాణాంరోమహర్షశ్చజాయతే
ద్వితీయే పాండుతాత్యర్థం శిరశ్శోఫశ్చగౌరవం
తృతీయేదంశవిక్లేదనాసికాక్షిముఖస్రావాః

అగదతంత్రము.

[illegible] చతు[illegible] గౌరవం
[illegible] సంధి[illegible] చమే
[illegible] మోహ[illegible] వద్ద[illegible] క్రియాః

టీ॥ [illegible] రక్తము [illegible] వేగమున [illegible] పాండుత్వము [illegible] మును [illegible] 2 వ వేగమున [illegible] తలయందు [illegible] గలుగును. 3 వ వేగమున [illegible] ముఖము [illegible] నీరు [illegible] గలుగును. 4 వ వేగమున [illegible] 5 వ వేగమున [illegible] జ్వరముగలుగును. 6.7 వ వేగములయం[illegible] వేగము [illegible]

[illegible] ఖ్యానుసారము [illegible] X

శ్లో॥ మానవానాం [illegible] మే వేగే [illegible]
లాలా [illegible] స్తేషు [illegible]
తృతీయే చ శిరో దుఃఖం [illegible] గ్రీవం చ భజ్యతే
చతుర్థే [illegible] జహాత్యసూన్
కేచిద్వేగ [illegible] తేషు [illegible]
ధ్యాయతి [illegible] మే [illegible] ద్వితీయే [illegible]
తృతీయే [illegible] తుర్యే [illegible]
కేచిదేకం [illegible] వేగము [illegible]
మార్జార నకులాదీనాం విషం నాతి ప్రవర్తతే

టీ॥ పశువు మొదటి వేగమున శరీరము వాచి దుఃఖముతో ఆలోచించుచుం డును. 2 వ వేగమున శరీరమునుండి గుండెయందు బాధగలిగి చొంగ కార్చును. 3 వ వేగమున తలయందు బాధగలిగి మెడ నిలువక గుటక పడక యుండును. 4 వ వేగమున [illegible] మోహముగలిగి [illegible] [illegible] పక్షి మొదటివేగమున ధ్యానించుచు మోహమును పొందును. రెండవ వేగమున

విహ్వలతయందును 3 వ వేగమున జన్మించును. కొందరు పక్షులకు ఒకటే వేగమును చెప్పియున్నారు. పిల్లి, ముంగిస, నెమలి మున్నగువానికి విషము బాధను గలిగించనేరదు.

విషమునకు తత్క్షణ చికిత్సాహేతువు.

శ్లో॥ అతో౽ప్రమాదీత్వరయా ప్రదీప్తాగారవద్భిషక్
రక్షన్ కంఠగతాన్ ప్రాణాన్ విషమాశు శమం నయేత్
మాత్రాశతం విషం స్థిత్వా దంశే దష్టస్య దేహినః
దేహం ప్రక్రమతే ధాతూన్ రుధిరాదీన్ ప్రదూషయన్
ఏతస్మిన్నంతరే కర్మదంశస్యోత్కర్తనాదికం
కుర్యాచ్ఛీఘ్రం యథా దేహే విషవల్లీ న రోహతి

టీ॥ విషము తీవ్రముగా పనిచేయునుగనుక వైద్యుడు ప్రమాదరహితుడై ఇల్లు తగులబడుచున్నపుడెంత త్వరగా కాపాడుటకు ప్రయత్నించునో అట్లే కంఠగతములైన ప్రాణములను రక్షించుచూ విషమును హరింపవలెను. పాముకరచినవానికి కాటునందు విషము 100 మాత్రలకాలముండి పిమ్మట రక్తము మున్నగువానిని దూషింపుచు శరీరమున శీఘ్రముగ వ్యాపించును. అట్లు శరీరమున విషము వ్యాపించకపూర్వమే తొందరగా కాటును ఛేదించుట, కాల్చుట మున్నగు చెప్పబోవు క్రియలను జేయవలెను.

జంగమవిషమునందు మంత్రావశ్యకత.

శ్లో॥ దేవబ్రహ్మర్షిభిః ప్రోక్తామంత్రాస్సత్యతపోమయాః
భవంతి నాన్యథా క్షిప్రం విషం హన్యుస్సుదుస్తరం
వైర్యథా హన్యతే క్షిప్రం ప్రయుక్తైర్నతథౌషధైః
అతశ్శిష్టవిధానేన తాన్గృహ్ణీయాద్భిషగ్వరః

మంత్రా స్స్వవిధినా ప్రోక్తా హీనా వా స్వరవర్ణతః
యస్మాన్న సిద్ధిమాయాంతి తస్మాద్యోజ్యో ఽగదక్రమః

టీ॥ శేషబ్రహ్మాదులచే చెప్పబడిన తపోమయములైన మంత్రములు అప్రతిహతముగ స్థిరజంగమ విషములనుగూడ చంపివేయును మంత్రములు పనిచేసినంతత్వరగా ఔషధములు పని చేయజాలవు. అందువలన యోగ్యులగు వారినుండి విధిప్రకారము వాటిని గ్రహించవలెను. విధిహీనముగగాని స్వరవర్ణలోపముగగాని పొందబడిన మంత్రములు పనిచేయవుగావున అప్పుడు అగదముల నుపయోగింపవలెను.

సామాన్య సర్పదష్టచికిత్స.

శ్లో॥ దష్టమాత్రోదహేదాశు తమేవ పవనాశినం
లోహం మహీం వా దశనైశ్ఛిత్త్వా చానుససంభ్రమం
నిష్ఠీవేన సమాలింపేద్దంశం కర్ణమలేన వా
ప్రతిపూర్య ముఖం వస్త్రైర్హితమాచూషణం భవేత్

దంశస్యోపరి బధ్నీయాదరిష్టాశ్చతురంగుళే
క్షౌమాదిభిర్వేణికయా సిద్ధైర్మంత్రైశ్చ మంత్రవిత్

అంబువత్సేతుబంధేన బంధేన స్తంభ్యతే విషం
న వహంతి శిరాశ్చాస్య విషం బంధాభిపీడితాః
నిష్పీడ్యానుద్ధరేద్దంశం మర్మసంధ్యగతం తథా
న జాయతే విషావేగో బీజనాశాదివాంకురః
దంశం మండలినాం ముక్త్వా పిత్తలత్వాదథాపరం
ప్రతప్తైర్హేమలోహాద్యైర్దహేదాశూల్ముకేన వా
కరోతి భస్మసాత్సద్యో వహ్నిః కిం నామ న క్షణాత్

టీ॥ పాము కరచిన వెంటనే ఆ పామును కరువవలెను, లేక లోహమును గాని భూమినిగాని కరచి తొందరగా గుడ్డను నోటియందుంచుకొని గాటు

పండలి విషమును పీల్చి వేయవలెను. ఇచ్చట చరకమున "తందంశంవా చూషేత్ ముఖేనయవచూర్ణ పాంశుపూర్ణేన" యనలపిండినిగాని దుమ్ము నుగాని నోటియందు పోసికొని పీల్చి వేయవలెనని చెప్పబడినది. కాటును ఉమ్మితోగాని గుమిలితోగాని రుద్దవలెను. కాటుకపైన నాలు గంగుళములలో పట్టుత్రాటితోగాని మరి దేనితోనైనను గాని మం త్రించి 3 కట్లు బిగించి కట్టవలెను. దీనివలన అడుకట్ట వేసిన నీరట్లు నిలుచునో అట్లు విషమెక్కక నిలిచిపోవును. కట్టుచే పీడింపబడిన పై శిరలు ప్రవహింపవు. మర్మస్థలములయందలి కాటుకానియెడల కాటునుపిండి కోసి వేయవలెను. దీనివలన బీజము నశించుటవలన వెంట్రు కలుల పుట్టదో అట్లే విషమెక్కదు. మండలి పాముకాటును వదలి పెట్టి ఇతరపాము కాట్లను బాగాకాల్చన బంగారు మున్నగు లోహము లచేగాని అవి వెంటనే దొరకనియెడల కొరవితోగాని కాల్చవలెను. అగ్ని సర్వభక్షకముగనుక విషమునుహరించును మరియు చరకమున మంత్రారిష్టోత్కర్తన నిష్పీడన చూషణాగ్ని పరిషేకాః అవగాహన రక్తమోక్షణవమన విరేకోపధానాని హృదయావరణాంజన నస్య ధూమ లేహౌషధ ప్రశమనాని ప్రతిసారణం ప్రతివిషం సంజ్ఞా సంస్థాపనం లేపః అని 24 లుగు ఉపక్రమములు సర్వసర్పవిషముల యందు చేయవలయునని చెప్పడినది.

మండలివిషమునకు ప్రత్యేకచికిత్స.

శ్లో॥ అథమండలినాదష్టం నకథంచనదాహయేత్
సపిత్తవిషబాహుల్యాద్దంశో దాహాద్విసర్పతే
ఆచూషేత్పూర్ణవక్త్రోవా మృద్భస్మాగదగోమయైః
ప్రచ్ఛాయాంతరరిష్టాయాంమాంసలంతువిశేషతః
అంగంసమ్యావదం శేనలేపయేదగదైర్మహుః
చందనోశీరయుక్తేనవారిణా పరిషేచయేత్

టీ॥ మండల సర్పదంశమును కాల్చకూడదు. అది పిత్తబాహుల్యమైన విషముగలది గనుక కాల్పుటవలన కాటువిసర్పము చ

కెందుకనగ వస్త్రీ, బూడిద, అగదము, గోమయము వీనిలో దేని యొకదానితో నోటియందుంచుకొని కాటునందలి విషమును పీల్చవలెను. పిమ్మట అరిష్టమును బంధించి విశేషముగా మాంసముగల ప్రదేశము నందలి కాటును [illegible] మాటిమాటికి అగదములచే రాయవలెను. మఱియు [illegible] నీటిచే తడప వలెను. ఈ రీతిల [illegible] ముపయోగించి తీక్ష్ణంచ పరితం విషం అతి[illegible] [illegible] రీతిలః అని సర్వవిషముల యందు విధింపబడినది.

సర్పవిషమునందు రక్తమోక్షణము.

శ్లో॥ సమంతతశ్శిరాశ్శంఖాద్వ్యధ్యేత్తు కుశలోభిషక్
శాఖాగ్రే వాలలాటే వా వేధ్యానాసిరా తేషుషే
రక్తేహ్రుష్టే యమాజేతుకత్స్నం నిర్హ్రియతే విషం
తస్మాద్విస్రావయేద్రక్తం సావ్యాస్యపరమాక్రియా
దుర్గంధం సవిషం రక్తమగ్నౌ చటచటాయతే
యథాదోషం సుద్ధం చ పూర్వవల్లక్షయేదసృక్
శిరాస్వవ్యధ్యమానాసు యోజ్యాశ్శృంగజలౌకసః
శోణితం స్రుతశేషం తు ప్రవిలీనం విషోష్మణా
లేపశ్చైకైస్తు బహుళైః స్తంభయేద్బృశశీతలైః
అస్కన్నే విషవేగాద్ధిమూర్ఛాయమదహృద్ద్రవాః
భవంతి తాన్జయేచ్ఛీతైర్వీజేచ్చారో మహార్షతః
స్కన్నే తు రుధిరే సద్యోవిషవేగః ప్రశామ్యతి
విషంకర్షతితీక్ష్ణత్వాద్ధృదయంతస్యగుప్తయే
పాయయేదగదాంస్తాంస్తాన్ క్షీరక్షౌద్రఘృతాదిభిః
తదలాభే హితాపాం సుత్కృష్ణ వల్మీకమృత్తికా
కోవిదారశిరీషార్కకటభీర్వాపిభక్షయేత్.

హృదయావరణేచాస్య శ్లేష్మా హృద్యుపచీయతే
ప్రవృత్తగౌరవో శ్లేష్మా హృల్లాసంపశ్యసత్వరం
ద్రవమన్యద్విషఘ్నంయత్పీత్వాపీత్వా తదుద్వమేత్
ప్రాయోహివమనేనైవసుఖంనిర్హ్రియతేవిషం.

టీ॥ నేర్పరియగు వైద్యుఁడు కాటున కన్నివైపులగల శిరలను వేధింపవలెను. విషము వ్యాపించినయెడల కాలు చేతుల కొనలయందలి శిరలనుగాని లలాటమందలి శిరలనుగాని వేధింపవలెను. మొదటవిషము రక్తమును దూషించును గనుక దుష్టరక్తమును తీసివేసిన విషముగూడపోవును. అందువలన రక్తస్రావము చేయించవలెను. అదియే ముఖ్యమైనచికిత్స. విషముతో కలసినరక్తము దుర్గంధముగలిగి అగ్నియందువైచిన చిటచిటమనును దీనివలన దోషయుక్తమైనది, పరిశుద్ధమైనది- పూర్వమువలెనే తెలిసికొనవలెను. శిరలు కనుపించనియెడల కొమ్ము జలగలు వీటిచే రక్తమును లాగవలెను. ఇచ్చట చరకమున "తస్మాత్ప్రచ్ఛన్నైరసృక్ వర్తమానం ప్రవర్త్యంస్యాత్ త్రికటు గృహధూమరజనీ పంచలవణాస్స్వార్తాకాః ఘర్షణమతిప్రవృత్తేపటాదిభిశ్శీతశైత్యేలేపః" శిరావ్యధచేసిన పిమ్మట రక్తము కారనియెడల త్రికటుకములు, కరదూపము పసపు, పంచలవణములు, వంగవరుగు వీటిచూర్ణముచే వేధించిన స్థలమందు రుద్దవలెను. ఎక్కువగాకారుచున్న మట్టి వట్టివేరు మున్నగు శీతలద్రవ్యములను నూరిపూయవలెను. కార్పగా మిగిలిన విషయుత రక్తమును మిక్కిలి-శీతలములైన లేపము సేకము అనుక్రియలచే బాగుగా స్తంభనచేయవలెను. విషరక్తము కారనియెడల విషవేగమువలన మూర్ఛ, మదము, గుండెపీకు గలుగును. కారినయెడల వెంటనే విషవేగము శాంతించును. విషము తీక్ష్ణముగుటవలన హృదయమును బాధించును. అందువలన హృదయరక్షణకుగాను పాలు, తేనె, నెయ్యి మున్నగు వానితో గలిపి యోగ్యములైన అగదములను త్రాగించవలెను. అగదముదొరకనియెడల నల్లని పుట్టమట్టినిగాని ఎఱ్ఱదేవకాంచనము, దిరిశన, జిల్లేడు, నల్లమద్ది వీటినిగాని పైజెప్పిన యనుపానముచే త్రాగించవలెను

ఇచ్చోట శ్లోకము: "తాం పాహయిత్వా శిరావ్యధనం విజేద్యథా ంశం మస్తకే ఘృతార్దిత మధురామయా సవా ...ముంసుపక్వ ...ఖాః ...దసంబః ... ... మృదంవా ...దాః" అని శ్లోకము చెప్పబడినది. హృదయరక్షణకై జేయబడిన క్రియలవలన శ్లేష్మము గుండెయందు వృద్ధ్యాది శరీరగౌరవము గుండె బరువు శ్లేష్మము శోషించుచుండుట యీలక్షణములు కనుపించిన వెంటనే ...విగాక ఇతరములైన విషహారౌదనపదార్థమును త్రాగించు చూ వమనము జేయించుచుండవలెను. అటు వమనము జేయించుటవలన విషము సుఖముగా బయటికివచ్చును.

సర్పదష్టులలో శిరావ్యధ చేయకూడనివారు

శ్లో॥ గర్భిణీబాలవృద్ధానాం శిరావ్యధ వివర్జితం
విషార్తానాం యథోద్దిష్టం విధానం శస్యతే ముదు

టీ. విషార్తులలో గర్భిణీ, బాలుర, వృద్ధులు, వీరికి శిరావ్యధ లేకుండ వ్యక్తోక్తమైన యితరక్రియలు చేయవలెను.

విషమునందు నిషిద్ధవస్తువులు.

శ్లో॥ సపిచేత్తైలకౌలుత్థమద్యసౌవీరకాణిచ.

టీ. విషమునందు తైలము, ఉలవకట్టు, మద్యము, పుల్లనీళ్ళు వీటిని ఇవ్వకూడదు.

దర్వీకరవిషవేగచికిత్స.

శ్లో॥ అథదర్వీకృతాంవేగేపూర్వం విస్రావ్యశోణితం
అగదంమధుసర్పిర్భ్యాం సంయుక్తం త్వరితఃపిబేత్
ద్వితీయేవమనంకృత్వా తద్వదేవాగదంపిబేత్
విషాపహైః ప్రయుంజీతతృతీయేంజననావనే
వాంతంచతుర్థే పూర్వోక్తాంయవాగూమథపాయయేత్

షష్ఠపంచమయోశ్శీతైస్సిక్తంసిక్తమభీక్ష్ణశః
పాయయేద్వమనంతీక్ష్ణం యవాగూం చవిషాపహాం
సప్తమేత్వవపీడేనశిరస్సిక్తే సశోధనాత్
తీక్ష్ణమేవాంజనందద్యాత్ తీక్ష్ణశస్త్రేణమూర్ధ్నిచ
కృత్వాకాకపదం చర్మసాసృగ్వాపిశితం క్షిపేత్.

టీ. త్రాచుయొక్క మొదటివేగమునందు రక్తమోక్షణము జేయించి తేనె నేయి గలిపిన అగదమును త్రాగించవలెను. రెండవవేగమున వమనము జేయించి పైరీతిగ అగదమును త్రాగవలెను. మూడవవేగమున విషహరద్రవ్యములచే నస్యకర్మ అంజనకర్మలను చేయవలెను. నాలుగవవేగమున వాంతిజేయించి స్థావరవిషప్రకరణమందు జెప్పబడిన యవాగువును త్రాగవలయును. అయిదు, ఆరు వేగములయందు శీతలద్రవ్యములచే బాగుగాపూసి తడిపి తీక్ష్ణమైన వమనము జేయించి విషహరమయిన యవాగువు నివ్వవలయును. ఏడవ వేగమున అవపీడకనస్యమును జేసి తీక్ష్ణమయిన కళికమును వేయవలయును. మరియు నడినెత్తిని పదునగు శస్త్రముచే కాకపదాకృతిగ జీల్చి రక్తము కారుచున్న క్రొత్త మాంసపు ముక్కనుగాని చర్మమునుగాని వేసికట్టవలయును.

మండలి విష వేగ చికిత్స.

శ్లో॥ తృతీయేవమితః పేయాం వేగేమండలినాంపిబేత్
కాకోల్యాదిర్హితః షష్ఠే పేయశ్చ మధురోగణః.
ఇతరేషుచ వేగేషు దర్వీకరవదాచరేత్.

టీ. మండలసర్పముయొక్క మూడవవేగమున వాంతిచేయించి పేయమునివ్వవలయును. ఆరవవేగమున కాకోల్యాదిగణక్వాథమునుగాని, మధురగణక్వాథమునుగాని ఇవ్వవలయును. ఇచ్చట వాగ్భటమున (అతీక్ష్ణమగదంషష్ఠే గణంవా పద్మకాదికం) అని చెప్పబడినది. ఇతర వేగములయందు త్రాచునువలె చికిత్స జేయవలయును.

రాజిల సర్ప విషచికిత్స.

శ్లో॥ ఆద్యేవగాహసం ప్రచ్ఛా ద్వితీయే దష్టస్య రాజిలైః
అలాబునా హరే ... పూర్వవచ్చాగదం పిబేత్
వస్తిం జపం తీక్ష్ణం ... నస్యం ... యోజయేత్
అనుక్తేషు తు వేగేషు విధిం దార్వీకరోహితః ॥

టీ॥ రాజిలముల మొదటివేగమునందు శృంగముగా అంధించినట్లు ఆనపకాయ బుఱ్ఱచే రక్తము ... తీసి పూర్వము చెప్పినట్లు అగదములు త్రాగించవలయును. రెండవ వేగమున తీక్ష్ణమైన అంజనమును అవపీడనస్యమును జేయవలయును. ఇతర వేగములయందు దార్వీకరములకు చెప్పిన చికిత్స జేయవలయును.

చికిత్సానియమము.

శ్లో॥ దేశప్రకృతి సాత్మ్యర్తు విషవేగ బలాబలం
ప్రధార్య నిపుణం బుద్ధ్యా తతః కర్మసమాచరేత్ ॥

టీ॥ వైద్యుడు, దేశము, ప్రకృతి, సాత్మ్యము, ఋతువు, విషవేగము, విషముయొక్కయు, రోగముయొక్కయు, బలాబలములు బాగుగా గుర్తించి చికిత్స జేయవలయును. దీనికే తంత్రాంతరమున "భుజంగదోష ప్రకృతి స్థానవేగ విశేషతః సునూక్ష్మం సమ్యగాలోచ్య విశిష్టాంవా చరేత్క్రియాం" అని కొంచెము విశేషముగ జెప్పబడినది.

అవస్థాభేదముచే చికిత్సాభేదము.

శ్లో॥ కర్మోక్తం వేగతః పూర్వం అవస్థాతః ప్రచక్ష్మహే
విషస్థే త్వగతే శోణే సరుజే రాగే విసార్పితే.
పూర్ణం విస్రావణం కార్యం ఉక్తేన విధినా తతః
క్షుధార్తమనిలప్రాయం తద్విషార్తం సమాహితః
పాయయేత్ తరసం సర్పిః తక్రం తౌద్రం తథా దధి
తృట్ దాహఘర్మ సమ్మోహే పైత్తం పైత్తే విషాతురే

శీతైస్సంవాహనస్నాన ప్రదేహైస్సముపాచరేత్.
శీతేశీతపరిసేకార్తం శ్లైష్మికంకఫకృద్విషం
వామయేద్వమనైస్తీక్ష్ణైః తథా మూర్ఛామదాన్వితం
కోష్ఠదాహ రుగాధ్మానమూత్ర సంగరుగన్వితం
విరేచయేచ్ఛకృద్వాయు సంగపిత్తాతురం నరం
శూనాక్షికూటం నిద్రార్తం వివర్ణావిలలోచనం
వివర్ణం చాప్యపశ్యంతం అంజనైస్సముపాచరేత్
శిరోరుగ్గౌరవాలస్య హనుస్తంభగలగ్రహే
శిరోవిరేచయేత్క్షిప్రం మన్యాస్తంభే చదారుణే.

టీ॥ పూర్వము వేగములననుసరించి చికిత్స జెప్పబడినది. ఇప్పుడు అవస్థల ననుసరించి చికిత్సను జెప్పుచున్నారు- రోగి శరీరము రంగుమారి కఠినమయి వాచి బాధగలిగియున్న శీఘ్రముగ రక్తమోక్షణము జేసి చెప్పినట్లు చేయవలెను. వాతప్రకృతిగలవాడు వాతదోషాధికవిషముచే పీడింపబడి ఆకలిగొన్నయడల విషవేగము వచ్చినప్పుడు సుఖముగా వమనమగుటకై మాంసరసము, నేయి, మజ్జిగ, తేనె, పెరుగు, అను దేనినైనను త్రాగించవలెను. రోగిపిత్త ప్రకృతిగలవాడైపిత్తదోషాధిక విషముచే,పీడింపబడి, దప్పి, మంట, వేడి మూర్ఛ. కలిగియున్న శీతలములైన మృదుస్పర్శ, స్నానము, పూత, మున్నగువానిచే, ఉపచరించవలెను. రోగి కఫప్రకృతిగలవాడై కఫదోషాధిక విషముచే, పీడింపబడి శీతకాలమునందు చలి, చొల్లు- మూర్ఛ- మదము- గలిగియున్న తీక్ష్ణములైన వమనములచే చికిత్స జేయవలెను. విషార్తుడు కడుపులో మంట- బాధ ఉబ్బరము- మలమూత్ర తబంధము- పిత్తాధిక్యతగలిగియున్న విరేచనముల జేయించవలెను. కనుపాట్లు వాచి నిద్రవచ్చుచు రంగుమారి నీరు పుసిగల నేత్రములు గలిగి రంగులను మార్పుగా జూచుచున్న వానిని అంజనములచే చికిత్స జేయవలెను. తల శరీరముబరువు అలస్యము హను

స్తంభము శ్వాసము మన్యాస్తంభము కలవానికి తత్క్షణము నస్యకర్మ చేయించవలెను.

శ్లో॥ నష్టసంజ్ఞం వివృత్తాక్షం భగ్నగ్రీవం విరేచనైః
చూర్ణైః ప్రధమనైస్తీక్ష్ణైః విషార్తం సముపాచరేత్
తాడయేచ్చ శిరాః క్షిప్రం తస్య శాఖాలలాటజాః
తాస్వప్రసిచ్యమానాసు మూర్ధ్ని శస్త్రేణశస్త్రవిత్
కుర్యాత్కాకపదాకారం వ్రణమేవం స్రవంతితాః
సరక్తం చర్మమాంసంవానిక్షిపేచ్చాస్యమూర్ధని
చర్మవృక్షకషాయం వాకల్కం వాకుశలోభిషక్
వాదయేచ్చాగదైర్లిప్త్వా దుందుభీస్తస్యపార్శ్వయోః
లబ్ధ సంజ్ఞంపునస్త్వేనం ఊర్ధ్వంచాధశ్చశోధయేత్
నిశ్శేషం నిర్హరేచ్చైవం విషం పరమదుర్జయం
అల్పమప్యవశిష్టంహి భూయోవేగాయకల్పతే
కుర్యాద్వాసాదవైవర్ణ్యజ్వరకాస శిరోరుజః
శోఫశోషప్రతిశ్యాయ తిమిరారుచిపీనసాన్
తేషుచాపి యథాదోషం ప్రతికర్మప్రయోజయేత్
విషార్తోపద్రవాంశ్చాపి యథాస్వం సముపాచరేత్.

టీ॥ స్మృతిలేక కంఠముతిరిగిపోయి మెడ నిలువకయున్న విషార్తుని తీక్ష్ణమును శిరోవిరేచన కరమగు చూర్ణములచే ప్రధమన సంజ్ఞక నస్యకర్మ చేయవలెను. మరియు చేతులు, కాళ్ళు లలాటమునందుగల శిరలను ఛేదింపవలెను. వాటినుండి రక్తము కారకున్న నడినెత్తిన కాకికాలువలె కోసి రక్తమును కార్చవలెను. దానిమీద రక్తము కారుచున్న చర్మమునుగాని మాంసమునుగాని, భోజపత్ర బంకనుగాని దాని కల్కమునుగాని వేయవలెను. మరియు అగదము పూసిన దుందుభిని రోగి పార్శ్వములయందు

వాయించవలెను. స్త్రైవాటీవలన సంజ్ఞగలిగిన తర్వాత వమనవిరేచనము లను జేయించవలెను. ఇట్లు కష్టసాధ్యమగు సీవిషము శరీరమునుండి నిశ్శేషముగ తసివేయవలెను విషముశరీరమునందు కొంచెము మిగిలినను తిరిగి వేగములను గలిగించును. లేక బలహీనత, వివర్ణత, జ్వరము, దగ్గు, తలనొప్పి, వాపు, క్షయ, కంప, దృష్టిమాంద్యము, అరుచి, పీనస, వీటిని కలిగించును. వాటియందు దోషములననుసరించి చికిత్స జేయవలెను; విషాస్త్రలకు గలుగు నుపద్రవములయందుగూడ అట్టిచికిత్స ల జేయవలెను.

శ్లో॥ సిందువారితమూలా నిశ్వేతాచగిరి కర్ణి కా
పానం దర్వీకరైర్దష్టేనస్యం మధుసపాకలం.

టీ॥ వావిలివేళ్ళు తెల్లదింతెన దింతెన వీటి కషాయమును త్రాచు కరచిన వానిచే త్రాగించవలెను. చంగల్వకోష్ఠు చూర్ణమును తేనెతో గలిపి నస్యము జేయించవలెను.

శ్లో॥ కృష్ణసర్పేణదష్టస్యలింపేద్దంశంప్రతేస్సృజః.
శారటీనకులీభ్యాంవా తీక్ష్ణమూలవిషేణవా
పానంచక్షౌద్రమంజిష్ఠాగృహధూమయుతంఘృతం
తండులీయక కాశ్మీరక్తకిణిహిగిరికర్ణి కాః
మాతులుంగీ శితాశేలుఃపాన నస్యాంజనైర్హితః
అగదఃఫణినాం ఘోరే విషేరాజిమతామపి.

టీ॥ త్రాచుకరచినపుడు రక్తమును కార్చినతర్వాత నీటిపిప్పిలి నల్లకంద లచేగాని, తీక్ష్ణమైన మూలవిషముచేగాని కాటును లేపనచేయవలెను. తేనె, మంజిష్ఠ, కరదూపము, వీటిచే తయారుచేయబడిన ఘృతమును, త్రాగవలెను. చిర్రి, పెగ్గుమ్మడు, ఉత్తరేణు, దింతెన, మాదీఫలము తెల్లదింతెన విరిగి వీటిని పానము నస్యము అంజనముల యందుపయోగించిన త్రాచువిషములను రాజిమంతవిషములను హరించును.

శ్లో॥ సమాస్సుగంధామ్యుక్షీరా శ్వేతాచనగప[illegible]కా
సమాంగాచార్ధ భాగాస్స్యు[illegible]కాం [illegible] సింధురాః
ద్విభాగం సారసం పత్రిం కపి[illegible] నిర్విదాడిమం
స[illegible]ద్రో మండలి విషే లేపాదగదో హితః.

టీ॥ వాకిరి, దాక్ష, తి[illegible]తెన, [illegible] ఇవి సమభాగములు. [illegible]కము [illegible]డుగు [illegible] వాకిరి ఇవి అర్ధభాగములు తులసిఆకు, వెలగాకు మారేడుఆకు దానిమ్మ[illegible] [illegible]భాగములు తేనె కీటిలేపనము మండలి విషమునకు విశేషముగా పనిచేయును.

మండలివిషమునందు హిమవదగదము;

శ్లో॥ పంచవల్కవరాయష్టి నాగపుష్పైలవాలుకం
జీవకర్షభకోశీరం సితాపద్మకమంత్రలం
సక్షౌద్రో హిమవాన్నామ హంతిమండలినాంవిషం
లేపాచ్ఛ్వయథువీ సర్పవిస్ఫోటజ్వరదాహహా॥

టీ॥ పంచవల్కములు త్రిఫలములు అతిమధురము, [illegible], కురుబుడమ, జీవకము ఋషభకము వట్టివేరు [illegible] దింతెన పద్మకాష్ఠము కలువదుంప కీటినిమర్దించి తేనె కలిపిన హిమవదగదమందురు. ఇది మండలి విషమును హరించును. లేపనము చేసినవాపు, విసర్పము పొక్కు, జ్వరము, మంట కీటిని పోగొట్టును.

శ్లో॥ కాశ్మర్యవటశృంగాణి జీవకర్షభకౌసితా
మంజిష్ఠామధుకంచేతి దష్టోమండలినాపిబేత్:

టీ॥ [illegible] మఱ్ఱిచిగుళ్లు జీవకము ఋషభకము దింతెన మంజిష్ఠ అతి మధురము కీటి చూర్ణము మండలివిషమునందు త్రాగించవలెను.

శ్లో॥ వంశత్వగ్బీజకటుకాపాటలీబీజనాగరం
శిరీషబీ జాతిపిప్పలీమూలంగా వేధుకం వచా
పిష్ట్వా గోవారిణాస్తాం గోహంతిగోనసజంవిషం.

టీ॥ వెఱ్ఱిచిక్కుడుగింజలు కటుకరోహిణి కఱిగొట్టుగింజలు శొంఠి దిరిశెనగింజలు అతివస జిల్లేడువేరు వస వీటిని గోమూత్రముతో నూరి యుపయోగించిన గోనసవిషము హరించును.

శ్లో॥ కటురాతివిషా కుష్ఠగృహధూమహరేణుకాః
సక్షౌద్రవ్యోషతగరాఘ్నంతి రాజీమతాంవిషం.

టీ॥ కటుకరోహిణి అతివస చంగల్వకోష్ఠు కరదూపము రేణుకలు శొంఠి, పిప్పలి మిర్యాలు గ్రంథితగరము వీటిని చూర్ణించి తేనెలోగలిపి సేవించిన రాజమంతవిషము హరించును.

శ్లో॥ నిఖనేత్కాకంగచిత్రాయాదంశంయామద్వయంభువి
ఉద్ధృత్యప్రస్థితంసర్పిః ధాన్యమృద్భ్యాం ప్రలేపయేత్
పిబేత్పురాణంచఘృతం వరా చూర్ణావచూర్ణితం
జీర్ణే విరిక్తే భుంజీత యవాన్నం సూపసంస్కృతం.

టీ॥ రాజమంతవిషముయొక్క కాటును, రెండుఝాములు భూమియందు పాతి తీసి నెయ్యి ధాన్యములోనుండు మట్టిచే పూయవలెను. త్రిఫల ఘృతమును త్రాగవలెను. జీర్ణమైనతర్వాత విరేచనముజేయించి సూపముతో కలిసిన యవాన్నమును భుజించవలెను.

శ్లో॥ కరవీరార్కకుసుమమూల లాంగలికాకణాః
కల్కయేదారనాలేన పాఠామరిచ సంయుతాః
విషవ్యంతర దష్టానాం అగదస్సార్వకార్మికః-

టీ॥ గన్నేరుపువ్వు, జిల్లేడుపువ్వు మోడి పాత్తిదుంప పిప్పళ్ళు, చిరుబొద్ది మిర్యాలు వీటిని చూర్ణించి ఆరనాళముతో ఇచ్చిన వ్యంతరముల సర్వవేగములందు పనిచేయును.

శ్లో॥ శిరీషపుష్పస్వరసే సప్తాహం మరిచంసితం
భావితం సర్పదష్టానాం పానేనస్యాంజనేహితం.

టీ॥ దిరిశనపూలస్వరసమునందు 7 రోజులు తెల్లమిర్యాలను భావనజేసి పాననస్య అంజనముయందుపయోగించిన సర్వవిషములను హరించును.

శ్లో॥ ద్విపలం నత కుష్ఠాభ్యాం ఘృత క్షౌద్రచతుష్పలం
అపితక్షుకదష్టానాం పానమేతత్సుఖప్రదం.

టీ॥ గంధితగరము చంగల్వకోష్ఠు 8 గురిజలు నెయ్యి తేనె 16 తు॥ వీటిని కలిపి యుపయోగించిన తక్షకవిషమునైన హరించును.

శ్లో॥ త్వఙ్మనోహ్వాని శేవర్ణిం రసశ్యామాలజోనఖః
తమాలః కేసరంశీతం పీతం తండులవారిణా
హంతిసర్వవిషాణ్యేత ద్వ్రజినస్త్రమివాసురాన్.

టీ॥ దాల్చినచెక్క మణిశిల పసపు గ్రంధితగరము అడవినీరుల్లి రసము నఖం చిప్ప ఉలిమిడి, నాగకేసరాలు చందనము, వీటిని తండులోదకముతో త్రాగిన సర్వవిషములను హరించును.

శ్లో॥ బిల్వస్యమూలం సురసాపుష్పం కారంజమాషకం
ఫలత్రికం నిశాయుగ్మం కటుత్రయవిమిశ్రితం
బస్తమూత్రేణసంపిష్టంపాన నస్యాంజనాదిభిః
భుజంగోందురు లూతానాం విషం వృశ్చికజంతథా
గరం విషూచికా జీర్ణజ్వరభూతాన్ నిహంతితత్.

టీ॥ మారేడువేరు తులసిపూలు గానుగగింజలు త్రిఫలములు పసపు మ్రానిపసపు త్రికటుకాలు వీటిని మేకమూత్రముతోనూరి పానము నస్యము అంజనములయందుపయోగించిన పాము ఎలుక లూత తేలు వీటి విషములను గరమును కలరా అజీర్ణము జ్వరము భూతములను పోగొట్టును.

మహాగదము.

శ్లో॥ త్రివృదిశల్య మధుక మంజిష్ఠా కృతమాలకాః
హరిద్రేలావణో వర్గః కటు త్రికవి చూర్ణితః
సక్షౌద్రోనిహిత శ్శృంగే పానసస్యాంజనాదిభిః
విషం సర్వంహరత్యేవ మహాగద ఇతిస్మృతః ॥

టీ. తెగడ- కలిగొట్లు అతిమధురము ముంజిష్ట శేల పసుపు ... లవణములు త్రికటుకములు వీటిని సమభాగములు చూర్ణించి ... తెలిపి ఆవుకొమ్ములోనుంచి పానము- నస్యము- అంజనము- అభ్యంజనము ముగ్గునానియం దుపయోగించిన సర్వవిషములను హరించును-

కాలశైలాశనిరసః

శ్లో॥ సూతకం గంధకం తుత్థం టంకణం రజనీసమం
దేవదాల్యార్ద్రసైర్మర్ద్యం దినం నిష్కంతు భక్షయేత్
కాలశైలా శనిర్నామరసః సర్వవిషాపహః ॥

టీ- పాదరసము- గంధకము- శైలతుత్థము- వెలిగారము- పసపు సమభాగములు దేవదాళీరసముతో నొకరోజు మర్దించి నిష్కప్రమాణము భక్షించిన సర్వవిషమును హరించును- దీనిని కాలశైలాని రసమందురు-

అజితాగదము.

శ్లో॥ విడంగపాఠాత్రిఫలహింగు త్రికటు చిత్రకాః
దీప్యకోలావణోవర్గస్తగరః క్షౌద్ర సంయుతః
శృంగకూపీవినిక్షిప్తః పక్షమాత్ర ముపేక్షిత.
విషద్వయం హరత్యేవ నామ్నా జిత ఇతి శ్రుతః ॥

టీ- వాయువిడంగాలు- చిరుబొద్ది- త్రిఫలములు- ఇంగువ- త్రికటుకములు- చిత్రమూలము- ఆజామోదము- పంచలవణములు- గ్రంధితగరము వీటిని సమముగ చూర్ణించి తేనెగలిపి ఆవుకొమ్ములోనుంచి 15 రోజులుంచి యుపయోగించిన స్థావరజంగమవిషములను హరించును-

తార్క్ష్యాగదము:

శ్లో॥ కాలానుసార్యాకటుకందారుము స్తేచ శ్యామకం
ప్రపౌండరీకం స్థౌణేయం పుండైలాసిత సింధుకాః
శైలేయకుష్ఠతగరం కుటన్నట సువర్చికే
రోధ్రతాలీసపున్నాగ జలకాంచన గైరికం

క్రౌంకణం సైంధవం శ్వేతచందనం మాగధం తథా
చూర్ణితం క్షౌద్రసంయుక్తం శృంగకూప్యాం వినిక్షిపేత్
ఏష తార్క్ష్యాగదో నామ తక్షకస్య విషం హరేత్.

టీ॥ తగరము జేరు, కటుకరోహిణి దేవదారు, ముస్త, కామంచిపూరి, మెట్టతామర గ్రంథితగరము ఏలకులు, తెల్లవావిలి, రాతిపువ్వు, చంగల్వకోష్టము, గ్రంథితగరము, దండిలము సౌవర్చలవణము, లొద్దుగ, తాలిసపత్రి, [illegible], కురువేరు, స్థౌణేయకము, క్రౌంకణము సైంధవలవణము, తెల్లచందనము, పిప్పళ్ళు, వీటిని సమభాగములు చూర్ణించి తేనె గలిపి ఆవుకొమ్ములో నుంచి యుపయోగించిన తక్షకవిషమును గూడ హరించును ఇది తార్క్ష్యాగదము

ఋషభాగదము.

శ్లో॥ మాంసీ హరేణుస్త్రిఫలా మంజిష్ఠా శిగ్రుపద్మకం
క్షౌమిఘ్నం మధుకం చైలా కుష్ఠతాలీసపత్రికం
చందనం సారిబా భార్గీ పటోలం కిణిహీ పురం
పాలింద్యశోకౌ క్రముకం వాతాశృంగీంద్రవారుణీ
భల్లాతసురసాపుష్పం చూర్ణితే చ సమాంక్షికే
వరాహశ్వాకి గోధాశ్వి మార్జారనాకులం
పార్ష్‌దంపిత్తమాక్షిప్య శృంగకూప్యాం వినిక్షిపేత్
శస్త్రవాద్యాని పదశ్రవణాచ్చ పునః పునః
దర్శనాచ్చ పతాకానాం నిర్విషాస్సుం భవంతిహి.

టీ॥ జటామాంసి, రేణుకలు, త్రిఫలములు, మంజిష్ఠ, మునగ, పద్మకాష్టము, వాయువిడంగాలు, అతిమధురము, ఏలకులు, చంగల్వకోష్టు, తాలిసపత్రి, చందనము, సుగంధిపాల, గంటుభారంగి, చేదుపొట్ల, దింత్రెనపత్రి, గుగ్గులము. తెగడ, అశోకము, పోక, చిరుబొద్ది, కర్కాటశృంగి, వేపపువ్వు, జీడిపువ్వు, తులసిపువ్వు, వీటిని సమభాగములు

చూర్ణించి తేనె గలిపి పంది- ముండ్లపంది- ఉడుము- కెపల్లి- పి.. యూంగిస- దుప్పికొటి చేదుకట్టు గలిపి ఆవుకొమ్ము యందుంచవలెను దీనితో పూయబడిన వాద్యముల శబ్దము మాటిమాటికి వినుట వలన అట్టి పతాకలను జూచుటవలనను సవిషులు నిర్విషులగుదురు.

సంజీవనాగదము.

శ్లో॥ లాక్షాహరేణుర్నలదం ప్రేంకణం మధుకం నిశా
శిగ్రుద్వయంచ స్థూలైలాసర్పిర్మధుని మిశ్రితః
శృంగకూపీవినిక్షిప్తః పానసస్యాంజనాదిభిః
ఏషసంజీవనోనామ ప్రయుక్తస్తు విషం హరేత్ ॥

టీ. లక్క- రేణుకలు- వట్టివేరు- ప్రేంకణం- అతిమధురం- పసపు- మునగ. కారుమునగ- పెద్దఏలకులు వీటిని చూర్ణించి తేనె నేయి గలిపి ఆవుకొమ్మునందుంచి పానము- నస్యము అంజనాదులయం దుపయోగించిన విషమును హరించును. దీనిని సంజీవనాగదమందురు.

సర్వకామికాగదము.

శ్లో॥ వంశత్వగాభ్రామలకం వచాకుష్ఠం కటుత్రికం
కరంజబీజంకాపిత్థం వక్త్రిశైరీషపుష్పకం
గోపిత్త్రయుక్తోపయుక్తః పానసస్యాంజనాదిభిః
భుజంగోందురులూతానాం కీటంవిషమపోహతి
వర్తినానాభిలేపేన విణ్మూత్రానిలసంగమాన్
గర్భసంగంహరత్యేవ నస్యాంజనప్రయోగతః
కాచార్మకోథపటల పుష్పాణి వినిహంతిహి.

టీ॥ పచ్చివెదురుపెచ్చు ఆమలకము వస చంగల్వకోష్ఠు త్రికటుకములు గానుగగింజ, వెలగ గ్రంధి తగరము దిరిశనపుపువ్వు వీటిని చూర్ణించి గోపిత్తముతో గలిపి పానము నస్యము అంజనము మున్నగువానియందుపయోగించిన సర్పము, ఎలుక, లూత, కీటము, వీటి విషమును పోగొట్టును. ఫల

వర్తిప్రయోగము చేతను నాసికాక్షేపము చేతను మలమూత్రానిలగర్భసంముగలను నస్యాంజన ప్రయోగములచే కాచము, అర్మము, కోథము పటలము, ప్రభృతి నేత్రరోగములను పోగొట్టును.

క్షారాగదము.

శ్లో॥ ధవాశ్వకర్ణతినిశపలాశపిచుమర్దకాః
పాటలాపారిభద్రాహ్వయజ్ఞాంగార్జునసర్జకాః
వామినీకకుభాంకోర శ్లేష్మాతకకపీతనాః
శమీకపిత్థకాశ్మంత కారావామలకప్రగ్రహాః
చిరబిల్వమహావృక్షకుటజారలుశిగ్రవః
మధూకాకురుపక్రా భూర్జశ్యాకగోజ్యరిమేదకాః
కర్కటీకురకామూర్వా తిల్వశైరీషకాస్సమం
భస్మకృత్వాగవాం మూత్రే తత్సాంకత్స్నేనస్రావయేత్
పచెపచ్యక్షిపేత్తత్ర పిప్పలీమూలపారిజే
త్వక్కందులీయమంజిష్ఠాకరంజస్థక్షచోచకాః
విడంగాతివిషేరా స్సిపిప్పలీ మరిచానిచ
సరలాకుంకుమానంతా సోమకోశామ్రవేతసాః
గృహధూమగుహాశ్వేతరాజికాలవణానిచ
వర్ధమానద్రవంప్రైల వాలుకాః కుష్టదండకే
నాగదంతీ సప్తపర్ణభద్రదార్వభయావచాః
హరిద్రాతగరాలాని సర్వలోహానిచూరవత్
పాకంజ్ఞాత్వావతార్యాథలోహకుంభేనిధాపయేత్
అనేనదుందుభింలిపేత్పతాకాతోరణానిచ
శ్రవణాద్దర్శనాత్స్పర్శాత్ విషాత్సం ప్రతిముచ్యతే

ఏవ క్షారాగదో హంతి శర్కరాశ్మరీషు చ
అర్శస్సు వాతగుల్మేషు కాసశూలోదరేషు చ
అజీర్ణగ్రహణీదోషే భక్తద్వేషే చ దారుణే
శోఫే సర్వసరే చాపి దేయః శ్వాసే చ దారుణే

ఏవ సర్వ విషార్తానాం సర్వథైవోపయుజ్యతే
తథా తక్షకముఖ్యానామయం దర్పాంకుశో గదః ॥

టీ. ఖామి అరటిలవంటి ఆకులుగల ధవవృక్షము- ఏపే- నెమ్మి- మోదుగ- వేప- కలిగొట్టు- పాడిత- మామిడి- మేడి- తెల్లమద్ది- వేగిస- మంగ- నల్లమద్ది- ఊడుగ- కరి- గంగరావి- జమ్మి- వెలగ- ఆరే- జిల్లేడు- ఉశిరిక- శేల- త్రాయిగ- కైముడు- కొడిశపాల- దుందిలము- ముసగ- ఇప్ప- నల్లజీడి- తపసిచెట్టు- ఓరె- జివిలిక- దుర్గంధచంద్ర- డావరడాగి గొబ్బి- చాగ- గాబ- శిరీశ- వీటిని సమభాగములు కాల్చి బూడిదజేసి గోమూత్రములో వేసి క్షారవిధానము ననుసరించి వడపోయవలెను. తర్వాత కాచి అందు మోషి- సుగంధిపాల- దాల్చినచెక్క- చిత్ర- మంజిష్ఠ గానుగ- జువ్వి- ముద్దదాల్చినచెక్క- వాయువిడంగాలు- అతివస- గజపిప్పలి- మిర్యాలు- సరళదేవదారు- కుంకుమపువ్వు- దూలగొండివేరు- కాయఫలము- అడవిమామిడి- నీటిప్రబ్బలి, కరధూపము- శాలిపర్ణి- తెల్లావాలు- సైంధవలవణము- ఆముదపుగింజలు- ఎలుకచెవిఆకు- కూతురుబుడమ- చెంగల్వకోష్ఠు- దుంపిలము- చేదుపుచ్చ- జాతి- ఏడాకుల అరటి- దేవదారు, కరక్కాయ- వస- పసపు- గంధితగరము. తామ్రకము- సర్వలోహములు సమభాగములు చూర్ణించి వేసి క్షారమువక్వ పాకమువచ్చిన తరువాత దింపి లోహపుబానయందుంచవలెను. దీనిని దుందుభుల ముఖములకు రాచి వాయించిన ఆధ్వని విన్నను- జండాగుడ్డలకు బహిర్ద్వారములకు రాచి వాటిని జూచినను తగిలినను విషమును హరించును. దీనిని క్షారాగదమందురు. ఇది శర్కర- అశ్మరి- అర్శస్సు- వాతగుల్మము- దగ్గు- శూల- ఉదరము- అజీర్ణము- గ్రహణి- అన్నద్వే

[illegible]

[illegible]

కల్యాణఘృతము.

శ్లో॥ విడంగ త్రిఫలాదంతీ భద్రదారుహరేణవః
తాళీసక [illegible] కేసరోత్పలపద్మకం
దాడిమం మాలతీపుష్పం రజన్యౌ సారివే స్థిరే
ప్రియంగుం [illegible] బృహత్యౌ [illegible] ఏలవాలుకం
[illegible]
సర్పిః కల్యాణకం [illegible] గ్రహాపస్మారనాశనం
పాండ్వామయ [illegible] మందాగ్ని జ్వరకాసనుత్
[illegible] సంధ్యానాం చ ప్రశస్యతే

[illegible], [illegible], [illegible] దారు, [illegible]
తాళీసపత్రి [illegible] పత్రి [illegible] దానిమ్మ,
[illegible] మాలతీపుష్పము [illegible] తెల్లనుగంధి, నల్లనుగంధి
[illegible] బృహతి [illegible] ములక [illegible]
[illegible] ఘృతమును తయారుచేసి-
కల్యాణఘృత [illegible]. [illegible] గ్రహములు- అపస్మారము-
పాండు [illegible] జ్వరము- కాస-
[illegible] వానిని పోగొట్టును.

అమృతసర్పి.

శ్లో॥ [illegible] బీజాని [illegible]
శ్వేతేద్వే [illegible] మాత్రేణ పేషయేత్
సర్పిః [illegible] సంసిద్ధం విషసంశమనం పరం
అమృతం నామ విఖ్యాత మపి సంజీవయేన్మృతం ॥

టీ. ఉత్తరేణుగింజలు- బిళ్లగన్నేరుగింజలు- తెల్లదింతెన- పల్లేరుతెన- కాపరంచి నటినికల్కముజేసి వీటికి నాలుగురెట్లు ఘృతము. దానికి నాలుగురెట్లు గోమూత్రము బోసి ఘృతము మిగులునటుల కాచి సేవించిన విషము వలన మృతప్రాయునిగూడ జీవింపజేయును.

మహాసుగంధికాగదము.

శ్లో॥ చందనాగురుణీకుష్ఠం తగరం తిలపర్ణికాం
ప్రపౌండరీకం నలదం సరలం దేవదారుచ
భద్రశ్రియా యవఫలాం భార్గీం నీలీం సుగంధికాం
కాలేయకం పద్మకంచ మధుకం నాగరంజటాం
పున్నాగైలైల వాలూని గైరికం ధ్యామకంబలాం
తోయం సర్జరసంమాంసీం శతపుష్పాం హరేణుకాం
తాళీసపత్రం క్షుద్రైలాం ప్రియంగుం సకటన్నటం
శిలాపుష్పంసశైలేయం పత్రిం కాలానుసారిబాం
కటుత్రికం శతవిషా కాశ్మర్యం కటురోహిణీం
సోమరాజీ మతివిషాం పృథ్వీకామింద్రవారుణీం
ఉశీర వరుణం ముస్తం తథాకుస్తుంబురంనఖం
శ్వేతేహరిద్రే స్థౌణేయం లాక్షాచలవణానిచ
కుముదోత్పల పద్మాని పుష్పంచాపి తథార్కజం
చంపకాశోకసుమనస్తిలక ప్రసవానిచ
పాటలాశాల్మలీశేలు శిరీషాణాంత థైవచ
కుంకుమంతృణమూల్యాచ సురభీ సింధువారజం
ధవాశ్వకర్ణపార్థానాం పుష్పాణితిలకస్యచ
గుగ్గులం కుంకుమం బింబీం సర్పాక్షీం గంధనాకులీం
ఏతత్సంభృత్యసంభారం సూక్ష్మచూర్ణానికారయేత్

గోపిత్తమధుసర్పిర్భిః యుక్తం శృంగేనిధాపయేత్
భగ్నస్కంధం వివృత్తాక్షం మృత్యోర్దంష్ట్రాంతరంగతం
అనేనాగదముఖ్యేన మనుష్యం పునరాహరేత్
విషాగ్నికల్పం దుర్వారం క్రుద్ధస్యామితతేజసః
విషం నాగపతేర్హన్యాత్ ప్రసభం వాసుకేరపి
మహాసుగంధినామాయం పంచాశీత్యంగసంయుతః
రాజాగదానాం సర్వేషాం రాజ్ఞోహస్తేభవేత్సదా
తేనానులిప్తస్సునరోభవేత్సర్వజనప్రియః
భ్రాజిష్ణుకాంచలభతే శక్రమధ్యగతోపిసన్

టీ. చందనము- అగరు- చంగల్వకోష్టు- గ్రంథితగరము- సూర్యకాంతము- పుండరీకము వట్టివేరు భేదము సరళదేవదారు దేవదారు శ్వేతచందనము చిన్నరెక్కివారి కానశాల- గంటుభారంగి- నల్లపత్తి- యాశ్వరి- తప్పచందనము, పద్మకాష్టము- అతిమధురము- కొంరి- జటామాంసి- పున్నాగము పెద్దఏలకులు- కూతురుబుడమ- గైరికము- నిమ్మగడ్డి- బల- కురువేరు- ధూపశ్కిలము- పెద్దజటామాంసి- పెద్దసవాప- రేణుకలు- తాళిసపత్రి ఏలకులు- ప్రేంకణము- దండిలము- మణిశిల- పుష్పకాసీసం- శిలాజతు, ఆకుపత్రి- పింకతగరము- కొంతి- పిప్పలి- మిర్యాలు- కర్పూరము- పెగ్గుమ్మడు- కటురోహిణి- బావంచాలు- అతివస- నల్లతెలకర్ర- చేదుపుచ్చ; వట్టివేరు- ఉలిమిడి- ముస్తలు- కాకిమెగ్గ- నఖంచిప్ప- తెల్లనల్లదింతెనలు పసపు- మ్రానిపసపు- గ్రంథిపర్ణి- లక్క- పంచలవణములు- తెల్లకలువ ఎర్రకలువ- తామరపువ్వు- జల్లేడుపువ్వు- సంపెంగ- అశోకము- జాపత్రి చెట్టు- రక్షచెట్టు- కలిగొట్టు- బూరుగు- విరిగి- దిరిశెన- మొగలి- తులసి- వావిలి- ధవవృక్షము, ఏపె- వద్ది- వెమ్మిటిపువ్వులు కాయలు- గుగ్గిలము- కుంకుమపువ్వు- కాకిదొండగింజలు- సర్పాక్షి- గంధరాస్న వీటిని సమభాగములు గ్రహించి చూర్ణముచేసి గోపిత్తము- తేనె- నెయ్యిగలిపి ఆవుకొమ్ముయందుంచి యుపయోగించవలెను- మెడవిఱిగి కండ్లు తిరిగి

పోయి మృతప్రాయుడైనట్టి వానిని జీవింపజేయును. అగ్నితో సమాన మయిన విషముగల వానికి తక్షణముల విషముకూడ హరించును. దీనిని మహాసుగంధ్యగదమందురు ౧౮ వస్తువులచే తయారయినది అగదములకన్నిటికి రాజు. ఎల్లప్పుడు గాజుపద్ధనుండదగినది. దీనిని అనులేపనము జేసికొనిన మనుష్యుడు సర్వజనప్రియుడగును. ఇంద్రునివద్దయున్న నుప్రకాశించును.

మల్లమార్తాండరసము.

శ్లో॥ రసోగంధశ్శంఖమల్లస్తుత్థం హింగుమనశ్శిలా
నాగబింబీనింబబీజకుండలీ తిందుకాస్సమం
జేపాలం వేదభాగంచ శ్వేతార్కక్షీరమర్దితం
తద్వైవనింబతైలేన మర్దితం సంపుటేక్షిపేత్
గుంజామాత్రం తాళికఃజేద్భ్రాత్వాదద్యాత్ ప్రమాణవిత్
తదర్ధంనింబతైలేన క్షిపేదం జనహేతవే
హంతిసర్వవిషాన్యేతద్వజ్రవజ్రమివాసురాన్॥

టీ. రసము- గంధకము- శంఖపాషాణము- మైలతుత్థము- ఇంగువ- మణిశిల పాముదొండగడ్డ- వేపపత్రి- నాగముషిణీ వేరుపట్ట- ఇవిసమభాగములు, జేపాలము ౪ గు భాగములు వీటిని తెల్లజిల్లేడుపాలతోను వేపనూనెతోను నూరించి దంతపుభరిణయందుంచవలెను- దీని గురివెందగింజప్రమాణము తాటిబెల్లమునపాళిగిపాము కరచినవానికి ఇవ్వవలెను. విరేచనములగును. గురివెందగింజలో సగము వేపనూనెతో చాది కలికము వేయవలెను- ఇది సర్వ విషములను హరించును- పండ్లు బిగునుకొని రొమ్ము పట్టుబట్టి కండ్లు పెదవులు నల్లగించి యున్న వానికి ఉపాయముగా పండ్లు తెరచి గురిగింజ ప్రమాణము వేపనూనెలోగాని మంచినీటిలోగాని చాది పోయవలెను. వాంతి విరేచనములగును- మందుమ్రింగని పరిస్థితులయందు కలికము పెసరబేడంత వేపనూనెతో చాదివేయవలెను. పిచ్చినక్క, పిచ్చికుక్క మనిషి ఎలుక, పందికొక్కు వీటికాటులయందు గురిగింజప్రమాణము బెల్లముతో ఇవ్వవలెను. తేలు, మండ్రగబ్బలకాటుమీద రాచి పూగవేయవలెను. తెల్లమండ్రగ

త్త్రులకు గోపలికి యివ్వవలెను. అంజనము చేసినప్పుడు పాషాణమిశ్రితముగనుక కంటికి హానికలుగకుండ ప్రాణికి కొంచెము వాచి ఘోరముగా నగును. అప్పుడు పెరుగును నరకట్టి గట్టిముద్దుగ కంటియందునుంచి వాపు మొదలైనవి తగ్గవలెను. అప్పుడు కన్ను తిరిగి బాగుపడును.

పశుపక్షుల చికిత్స.

శ్లో॥ విశ్వాపనీతా జనాని నరతుల్యాన్యజావికే
త్రిగుణం మాహిషే హ్యేవ గవాశ్వే ద్విగుణం తు తత్
చతుర్గుణం తు నాగానాం కేవలం సర్వపక్షిణాం
పరిషేకాః ప్రదేహాశ్చ సుశీతానవచారయేత్
మానుషం త్వం జనం శ్రేష్ఠం గ్వ్యగుణాం నస్యతో హితం
పానే చతుర్గుణాం పథ్యం వమనే త్వష్టగుణం పునః
ఇతి కేచిత్తు మాత్రాతు మహతీ సర్వసమ్మతా.

టీ॥ మేక - గొఱ్ఱెలకు - రక్తమోక్షణము - అంజనము మనుష్యునితో సమానము. గేదె - ఒంటెలకు 3 రెట్లు అవులకు గుఱ్ఱములకు 2 రెట్లు - ఏనుగుకు 4 రెట్లు పక్షులకు చల్లని విషహార కషాయముచే పరిషేకము అగదముచే లేపనము చేయవలెను; రక్తమోక్షణాంజనములు చేయరాదు. అంజనాదుల నుపయోగించునపుడు అంజనమును మానవప్రమాణముగను నస్యము రెండుమాత్రలుగను పానౌషధము 4 మాత్రలుగను - వమనౌషధము 8 మాత్రములుగను ఉపయోగించవలెనని కొందరు చెప్పుచున్నారుగాని ఇంతకంటె యెక్కువ మాత్రయే సర్వసమ్మత మయినది.

విషహారగణము.

శ్లో॥ సోమరాజీఫలం పృథ్వ్యా కటభీసింధువారకః
చోరకో వరుణః కుష్ఠం సర్వగంధా సప్తలా
పునర్నవా శిరీషశ్చ పుష్పమారగ్వధార్కజం

శ్యామాంబష్ఠా విడంగాని తథామ్రాశ్మంతకానిచ
భూమీకురవకశ్చైవ గణోవిషహరస్స్మృతః
ఏకశోద్విత్రిశోవాపి ప్రయోక్తవ్యో విషాపహః

టీ. బావంచాలు- దానిపువ్వు- దింతెన- వాయిలి- కచోరాలు- ఉశిమిడి- చంగల్వకోష్టు- ఈశ్వరి- కొడిశ- కలిజేరు- దిరిసెన- రేలపువ్వు- జిల్లేడు పువ్వు- తెగడ- చిరుబొద్ది- వాయువిడంగాలు- మామిడి- ఆరె- నల్లమద్ది ములంగోరింట- ఇవి విషహారగణమందురు. ఇవి ఒక్కొక్కటిగాని రెండేసిగాని- మూడేసిగాని విషమును హరించుట కుపయోగింపవలెను.

ఆంధ్రదేశవిఖ్యాత సర్ప నిర్ణయము.

శ్లో॥ అథాంధ్రదేశే విఖ్యాతం సర్పభేదాది నిర్ణయం
ప్రవక్ష్యామి విశేషేణ సర్పశాస్త్రజ్ఞ సమ్మతం.

టీ. ఆంధ్రదేశమునందు ప్రసిద్ధులైన సర్పశాస్త్రజ్ఞులచే నిశ్చయింపబడినదియు ఆంధ్రదేశమునందు చాలకాలమునుండి ప్రచారమునందున్నదియు (శ్రేయ ము మున్నగు ఆటవిక జనులచే పరిగ్రహింపబడినదియు) నగుసర్పశాస్త్రమును జెప్పుచున్నాను.

సర్పభేదములు.

శ్లో॥ దివ్యోదర్వీ కరశ్చైవ మండలీ రాజమాంస్తథా
ఉపజాతిభుజంగశ్చ సర్పాః పంచవిధాః స్మృతాః ॥

టీ. సర్పములు దివ్యములు, దర్వీకరములు (త్రాచులు) మండలవంతములు (పింజరలు) రాజిమంతములు (కట్లపాములున్నగునవి) ఉపజాతిసర్పములు (గోధేరకము) అని ఆయిదు విధములు.

దివ్యసర్పములు.

శ్లో॥ అనంతో వాసుకిస్తక్షః కర్కోటశ్చైవ పద్మకః
మహాపద్మశ్శంఖపాలః కులికో దివ్యపన్నగాః ॥

టీ. అనంతుడు, వాసుకి, తక్షకుడు, కర్కోటకుడు, పద్ముడు, మహాపద్ముడు, శంఖపాలుడు, గుళికుడు, అని దేవతాసర్పములు 8 విధములు.

దేవతాసర్పముల గురుతులు.

శ్లో॥ శ్వేతపద్మమనంతస్య మూర్ధ్ని రమ్యం ప్రదృశ్యతే
ఉత్పలం వాసుకేః పృష్ఠే తక్షకస్యతు స్వస్తికం
కర్కోటకస్య పృష్ఠేతు త్రినేత్రాంకం సమీక్ష్యతే
పద్మస్యపృష్ఠే దృశ్యంతే సురక్తాః పంచబిందవః
రాజావర్త సమో బిందుః మహాపద్మస్యమస్తకే
అర్ధచంద్రత్రిశూలాంకో శంఖపాలస్యమూర్ధని
రమ్యం సందృశ్యతే శంఖ చిహ్నం గుళికమూర్ధని॥

టీ. అనంతుని పడగయందు శ్వేతపద్మాకారముగల తెల్లనిమచ్చలును- వాసుకి ఫణమునందు నల్లకలువ పువ్వువంటి చిహ్నమును, తక్షకుని ఫణమునందు స్వస్తికమువంటి చిహ్నమును- కర్కోటకుని ఫణమునందు త్రినేత్ర చిహ్నమును- పద్ముని ఫణమునందు ఎఱ్ఱనివర్ణముగల పంచబిందువులును- మహాపద్ముని ఫణమునందు రాజావర్తమణిసమానమగు చిహ్నమును- శంఖపాలుని ఫణమునందు అర్ధచంద్రత్రిశూలాకార చిహ్నములును గుళికుని ఫణమునందు శంఖమువంటి చిహ్నమును కనుపించుచుండును.

దేవతానాగములకు వారములు.

శ్లో॥ రవీంద్వారజ్ఞ జీవానాం వారేషు సితమందయోః
క్రమాద్విషోల్బణం తేషాం తదాదంశతి ప్రాణినః.

టీ. ఆది- సోమ- మంగళ- బుధ- గురు- శుక్రవారములు శనివారము పగలు- రాత్రి అనువానియందు దేవతాసర్పములకు క్రమముగా విషాధిక్యత యుండును, అప్పుడే అవి ప్రాణులను కరచును.

త్రివిధ గ్రామసర్పముల లక్షణములు.

శ్లో॥ దర్వీకరః ఫణీజ్ఞేయో మండలీమండలాంచితః
బిందులేఖా విచిత్రాంగః పన్నగస్స్యాత్తు రాజిమాన్

టీ॥ పన్నగములు [illegible], [illegible]లవలె [illegible] దర్వీకరములు [illegible] మండలములు [illegible]తయు స్వచ్ఛముగానైనగాని- పాడిరంగైనగాని చిత్రవిచిత్రములగు పొడలు గలిగియుండునని మఱియు సర్పములనియు- శరీరమునందు [illegible] చక్కని [illegible]రేఖలు- అడ్డచారలు గలిగి చిత్రవర్ణముగానుండు నని రాజిమంతములనియు చెప్పబడెను-

త్రివిధ భౌమ సర్పముల సంఖ్య

శ్లో॥ చతుర్దశైక వింశచ్చ షట్త్రింశత్క్రమశస్స్మృతాః ॥
దర్వీకరా మండలినో రాజిమంతశ్చ పన్నగాః ॥

టీ॥ సర్పములలో దర్వీకరములు 14 విధములుగను- మండలవంతములు 21 విధములుగను- రాజిమంతములు 26 విధములుగను చెప్పబడినవి-

దర్వీకరనామములు.

శ్లో॥ చించాపుష్పఫణీనాగ భోగ్యారగ్వధ పన్నగః
శ్వేతభోగి కృష్ణఫణి చణకాభక పన్నగా
కుక్కుటాహిః కోద్రవాహిః గోధూమాహి స్తథైవచ
కేతకీ పన్నగో రాజ భోగభూధర పన్నగః
జలఫణి ఇతి ఫణినః చతుర్దశభువి స్మృతాః ॥

టీ॥ చింతపువ్వువన్నెత్రాచు- నాగజెఱ్ఱి- కేతుత్రాచు- తెల్లత్రాచు- నల్లత్రాచు- శెనగపూవన్నెత్రాచు- కండిపొడలత్రాచు- కోడిత్రాచు- అరికెవన్నెత్రాచు- గోధుమవన్నెత్రాచు- మొగలిపూవువన్నెత్రాచు- రాచపాము- గిరిపాగు- నీరుత్రాచు అని దర్వీకరములు పదునాలుగు విధములుగా చెప్పబడినవి-

చింతపూవువన్నె త్రాచు.

శ్లో॥ చించాపుష్ప సమాభశ్చ క్రోధస్సాధారణ స్తథా ।
చించాపుష్పాహిరుచ్యేత భానువారే విషోల్బణః॥

టీ॥ చింతపూవువంటి శరీరకాంతియు సాధారణమగు క్రోధము, ఆదివారము నందు విషాధిక్యము గలిగియుండునది చింతపూవన్నె త్రాచని చెప్పబడును.

నాగజెఱ్ఱియనుత్రాచు.

శ్లో॥ అత్యాహితో నాగిసదృశ అత్యాశస్తి వ్రగామనః
విష్ణుహీనాశ్చ దృశ్యేషు నివసన్త్యై...తుసై
గోధూమపాండురాభః స్ఫటికోపి జ్వలత్ప్రభః
నాగభోగీతి విఖ్యాతశ్చేందు వారే విషోల్బణః॥

టీ॥ సామాన్యత్రాచువలెనే పగము శ్రీగోధుమవలెను ...చుచు నెట్టెలో ...యుండును... నివసించుచు గోధుమవన్నె తెలుపు ... అగ్నివంటి కోపమును ...కాంతియును సోమవారమునం దు విషాధిక్యమును గలిగియుండునది నాగజెఱ్ఱియని చెప్పబడును.

రేలత్రాచు.

శ్లో॥ దీర్ఘస్సూక్ష్మ శరీరశ్చ సమక్రోధీ వనేచరః
ఆరగ్వధఫలాకారో శనివారే విషోల్బణః
ఆరగ్వధస్సత్యేవ ప్రోచ్యతే శాస్త్రపారగైః

టీ॥ రేలకాయవలె పొడవుగను సన్నముగనుండు శరీరమును సామాన్యకో పమును శనివారమునందు విషాధిక్యమును గలిగి అడవులయందు సంచ రించు పాము రేలత్రాచని చెప్పబడును.

తెల్లత్రాచు,

శ్లో॥ అక్రోధస్సాత్త్వికశ్శాంతశ్చంద్రికా ధవలద్యుతిః
కథ్యతే శ్వేతభోగీతి గురువారే విషోల్బణః ॥

టీ॥ కోపము లేమియు సాత్త్వికగుణమును శాంతస్వభావమును వెన్నెల వలె తెల్లనిశరీరకాంతియు గురువారమునందు విషాధిక్యతను గలిగియుం డునది తెల్లత్రాచని చెప్పబడును.

నల్లత్రాచు.

శ్లో॥ అతిదుష్టశ్చండకోపీ నాతిదీర్ఘోభయంకరః
జంబూఫలాభోచ్ఛ్వవిషో వనభూధర సంచరః

కృష్ణసర్పఇతిఖ్యాతో కుజవారే విషోల్బణః ॥

టీ॥ అత్యంతరౌద్రస్వభావమును- ప్రచండకోపమును- మితముగు పొడవును భయమును గలుగజేయునదియును నేరేడుపండు, వర్ణమును స్వచ్ఛమగు విషమును- అరణ్యపర్వతములయందు సంచారమును- మంగళవారమునందు విషాధిక్యతను గలిగియుండునది నల్లత్రాచని చెప్పబడును-

సెనగపూవువన్నెత్రాచు.

శ్లో॥ చణప్రసూనసంకాశస్సక్రోధీ శశిద్యుతిః
సారభారణ్యసంచారీ శాంతస్స్వల్పతనుస్తథా
చణకాహిస్సవోక్త శ్శశివారే విషోల్బణః॥

టీ॥ శనగపూవువంటి వర్ణమును- ఒకొక్కప్పుడు కోపమును- తెల్లనికాంతియును- పరిమళయుక్తారణ్యసంచారమును శాంతస్వభావమును స్వల్పమయిన శరీరమును సోమవారమునందు విషాధిక్యతను గలిగియుండునది సెనగపూవువన్నెత్రాచని చెప్పబడును-

కందిపొడలత్రాచు.

శ్లో॥ అథకాస్థిపమోబిందు బృందోయస్మిన్ ప్రదృశ్యతే
అథకాహిస్సౌమ్యకోపీ సౌమ్యవారే విషోల్బణః॥

టీ॥ కందిబేడలవంటి పొడలుగల శరీరమును- సామాన్యకోపమును- బుధవారమునందు విషాధిక్యతను గలిగియుండునది కందిపొడలత్రాచని చెప్పబడును-

కోడిత్రాచు.

శ్లో॥ అష్టాదశాంగులాయామః కూజన్నైతామ్రచూడవత్
కుక్కుటాయేష్వాలయేషు నివసత్యధికక్రుధా
అశ్నాతి కుక్కుటానండాన్ని శితీక్ష్ణమతిర్ధృతిః
కుక్కుటాహిస్స ఏవోక్తో భృగువారే విషోల్బణః

టీ॥ పదునెనిమిదంగులముల పొడవును- కోళ్ళను (భయపెట్టుటకయి) కోళ్ళవలె నరచుటయును- కోళ్ళగూళ్లయందును ఇండ్లయందును నివాసమును

అధికకోపమును- శత్రులయందు శౌర్యము- గ్రుడ్లను భక్షించుటయును- చురుకుదనమును- క్రౌర్యమును శుక్రవారమందు విషాధిక్యతను గలిగియుండునది కోడిత్రాచని చెప్పబడును.

ఆరికెవన్నె త్రాచు.

శ్లో॥ అతికోపీ కోద్రవాభ స్తీక్ష్ణస్స్వచ్ఛవిష స్తథా
మలోత్సృష్టప్రదేశేషు సంచరేన్మలభక్షకః
కోద్రవాహిస్సవిప్రోక్త స్సౌమ్యవారే విషోల్బణః ।

టీ. అధికకోపమును, అరికధాన్యమువంటివర్ణమును, తీక్ష్ణత్వమును, స్వచ్ఛమునైన విషమును, మలోత్సృష్టచేయు స్థలములయందు సంచారమును, మలభక్షణమును బుధవారమునందు విషాధిక్యతను గలిగియుండునది ఆరికెవన్నె త్రాచని చెప్పబడును.

గోధుమత్రాచు.

శ్లో॥ పాదత్రయోన్నత శ్శాంతో గోధూమాభో మృదు స్తథా
గోధూమాహిస్స ఏవోక్తో మందవారే విషోల్బణః ॥

టీ. గజము పొడవును, శాంతస్వభావమును, గోధుమలవంటి రంగును మృదుత్వమును- శనివారమునందు విషాధిక్యతను గలిగియుండునది గోధుమత్రాచని చెప్పబడును.

మొగలిపూవువన్నెత్రాచు

శ్లో॥ కేతకీపుష్పసదృశ శ్శాంత స్స్వల్పతను స్తథా
సంచారీ కేతకీగుల్మ సౌరభప్రసవేషుచ
కేతకీ భుజగః ప్రోక్తో గురువారే విషోల్బణః ॥

టీ॥ మొగలిపువ్వువంటి శరీరకాంతియును, శాంతస్వభావమును, స్వల్పమయిన శరీరమును- మొగలిపొదలయందు పరిమళముగల పువ్వులయందు సంచారమును, గురువారమునందు విషాధిక్యతను గలిగియున్న మొగలిపూవువన్నె త్రాచని చెప్పబడును.

రాచపాము.

శ్లో॥ షట్త్రింశ దంగుళాయామ స్సోష్ణకోపీ భయంకరః ।
దేవకీపుత్రపాద్ధీనవర్తులాకార భోగవాన్ ।
భూధరారణ్య సంచారీ వైరినిర్యాత నిస్పృదా
కళింగదేశసంజాతో గౌరవర్ణ తను స్తథా
రాజభోగీస ఏవోక్త స్సౌమ్యవారే విషోల్బణః॥

టీ॥ ముప్పది యారంగులములు పొడవును, అతికోపమును. భయంకరాకారమును, కృష్ణపాదములులేని గుండ్రని పడగయును, కొండలు అడవులయందు సంచారమును, పగపట్టినవానిని చంపుటయందు పట్టుదలయును గౌరవర్ణమును బుధవారమందు విషాధిక్యతయును గలిగియున్న రాచపామని చెప్పబడును. ఇది కళింగదేశమునందు (విశాఖపట్టణ మండలము) పుట్టుచున్నది.

గిరినాగు.

శ్లో॥ చంద్రబింబసమాకార ఫణోనాగిరిసంచరః
తరుశాఖా నివాసీచ విహంగాశనతత్పరః
పూర్ణానుస్వార సదృశ కృష్ణపాద ఫణ స్తథా
గిరిభోగీస ఏవోక్తో భృగువారే విషోల్బణః॥

టీ॥ చంద్రబింబమువలె గుండ్రనై ధావళ్యముగల పడగయును, కొండలయందుసంచారమును, చెట్లకొమ్మలయందు నివాసమును, పక్షులను తినుటయందెల్లప్పుడు ఆసక్తియును, సున్నవలె గుండ్రనైన కృష్ణపాదలును, శుక్రవారమునందు విషాధిక్యతయును గలిగియున్న గిరినాగు అని చెప్పబడును.

నీరుత్రాచు.

శ్లో॥ విషోల్బణోఽతికోపశ్చ సతతం సంచరేజ్జలే
జలాహిర్జల జంత్వాశీ భృగువారే విషోల్బణః॥

తా॥ విషాధిక్యతయును, అతిశోషమును, ఎల్లప్పుడు జలసంచారమును, జల జంతు భక్షణమును శుక్రవారమునందు విషాధిక్యతయును గలిగియుండు నది నీరుత్రాచని చెప్పబడును.

మండలసర్పములు (పెంజరలు)

శ్లో॥ గోధికామండలీ రక్తమండల్యాం జనమండలీ
చిత్రవర్ణ పటోలాగ్ని తిక్షకంబల మండలాః
ఘూత్కారిచటకస్సాంధమండలీ మధుమండలీ
ఉత్పన్నిపాటలీ దూర్వా బింబీ శంబు కమండలీ
కపోతి గ్రీవముఖశ్చైవ నిశాపాలాశమండలీ
ఏవం మండలినః ప్రోక్తావేక వింశతి భేదతః ॥

తా. పెంజరలు, ఉడుముపాద పెంజర, రక్త పెంజర, కాటుకపాద పెంజర కలంకారి పెంజర- పొట్ల పెంజర, అగ్నిపాద పెంజర- తివాసిపాద పెంజర, పాద పెంజర- ఊదుపాద పెంజర- పిచ్చుకకోడ పెంజర- సన్నపుపాద పెంజర- తేనెపాద పెంజర- కుళ్ళుపాద పెంజర- పాదిరిపాద పెంజర- గరికపాద పెంజర- దొండపండుపాద పెంజర- గవ్వపాద పెంజర- గువ్వ పాద పెంజర- రెండుతలలకొండి- పనుపుపాద పెంజర- మోదుగపూపాద పెంజర అని మండలసర్పములు 21 విధములుగ గుర్తింపబడినవి.

ఉడుముపాద పెంజర.

శ్లో॥ గోధికాసదృశాకారో బృహన్మూర్ధా భయంకరః
గోధకాహిః ఖరస్పర్శ స్తద్దంశా ద్రుధిరంస్రవేత్ ॥
విస్మృతిర్వివశో భ్రాంతో మృతిస్స్యాద్దినసప్తయే॥

తా॥ ఉడుమువంటియాకారమును- లావుతలయును- భయంకరమైన రూపమును- గరుకుస్పర్శమును గలిగియున్న ఉడుముపాద పెంజరయని చెప్పబడెను. ఇది కరచిన కాటునుండి రక్తము కారును. విస్మృతి- వివశత్వము- భ్రాంతి కలిగి మూడురోజులలో చచ్చును.

[illegible] పెంజర

శ్లో॥ హ[illegible]సామ[illegible] [illegible] హీర[illegible] కమ[illegible]లం
తద్దష్టే[illegible] [illegible] మూర్ఛాలాలా ప్రజాయతే
నాసికాదంతమూలేషు [illegible] నేత్రయోః
కం[illegible] ర[illegible]కం ప్రవహే[illegible] దినాంతేవా మృతిర్భవేత్ ॥

[illegible] చెవుడు [illegible] విషము [illegible] కలిగియున్న [illegible]పెంజర యని చెప్పబడును. ఇది [illegible]కపోవు [illegible] మూర్ఛ [illegible] దంతమూలములు [illegible] నేత్రములు [illegible] ప్రవించుట, వాపు [illegible]లలో [illegible] ది సంభవించును.

కాటుకపొడ పెంజర.

శ్లో॥ కజ్జలా [illegible] పుండ్రకః
తద్దష్టే [illegible] కదా[illegible]
[illegible] సత్వ[illegible] చ జాయతే ।

టీ॥ మిక్కిలి [illegible] వర్ణము [illegible] కలిగియున్న కాటుకపొడ పెంజర యనబడును. దీని కాటువలన వాపు పాండుత్వము [illegible] కలుగును. [illegible] కలుగదు. దీనిని [illegible]

కలంకారి పెంజర.

శ్లో॥ హస్తాయామస్త్రిత వస్త్రైర్మండలైర్వ్యాప్తరద్వపుః
చిత్రవర్ణశ్చ తద్దష్టే శరీరస్పర్శవద్భవేత్
దాహశ్శోషః పిపాసాచ కంఠశోషశ్చ జాయతే
దంశే[illegible]లం క్రియతేచ దినాంతే మరణంభవేత్ ॥

టీ॥ యీ నాలుగు పాదవుడు- కలంకారి రంగువంటి పొడలును గలిగియున్న కలంకారి పెంజర యుండును. ఇది కరచినయెడల శరీరమున ఆపాము వలెనే కలంకారీపనిచేయబడిన చాందినివంటి మచ్చలును, మంటలు, వాపు, దప్పిక- కంఠమునందు వాపు కలుగును- కాటునందు తైలమును వేసిన ఇనికిపోవును. ఈపాము మనుజుని 4 జాములలో చంపును.

పొట్ల పెంజర.

శ్లో॥ స్వల్పపుచ్ఛ స్స్వల్పశీర్ష స్స్థూలమధ్యో విషోల్బణః
పటోలాహిః పటోలాభో హ్రస్వాయామః పటోలవత్
తద్దష్టేచ భవేచ్ఛోఫః కంఠేఘుర్ఘురనిస్వనః
కండూతిర్వి స్మృతిశ్చైవ చతుర్థ దివసే మృతిః॥

టీ॰ తల తోకలు సన్నముగను- శరీరము లావుగను ఉండి విషాధిక్యమును గలిగి పొట్లకాయరంగుగలిగి మూరెడు పొడవుగలదయి పొట్లకాయ వలెనే యుండు పెంజరను పొట్లపెంజరయందురు, ఇది కరచిన శరీరమున వాపు- కంఠమున గుఱుగురధ్వని- దురద- మైకము- కలిగి నాలుగవ దినమున మరణము సంభవించును-

అగ్నిపాడ పెంజర

శ్లో॥ అష్టాదశాంగులాయామో వహ్నిసాదృశ్య మండలః
లాలాదంష్ట్రాశ్వాసవిషో వహ్నిమండలి రుచ్యతే
తద్దష్టేనమృతిర్దాహో మూర్ఛా పిత్తక్రియాభవేత్ ॥

టీ- పదునెనిమిదంగులముల పొడవును నిప్పువంటి మండలములుగలది అగ్ని పాడ పెంజర యని చెప్పబడును. ఇది చొల్లు కోర- శ్వాసలయందు విషము గలది, ఇది కరచినను- చొల్లుకార్చినను- ఊదినను, శరీరమున మంటలు మూర్ఛ పిత్త వికారములు గలుగును. మరణము గలుగదు-

శివాసీపాడ పెంజర.

శ్లో॥ వింశదంగుల దీర్ఘాం గోరత్నకంబళ కుండలీ
రత్నకంబల పచ్చిత్రమండలోద్భాసితాకృతిః

ఏతద్దంశాద్భవేచ్ఛోషః దాహస్సంజాయతే ధ్రువం
విస్మృతి శ్నేత్ర వైకల్యం మృతిస్స్యాద్వాసరార్ధకే॥

టీ- 20 అంగుళముల పొడవు గలిగి రత్నకంబళివలె చిత్రములైన మచ్చలు గలిగియున్న తివాసిపాదపెంజర యందును- ఇది కరచిన శరీరమున వాపు మంటలు- విస్మృతి- కన్నులకు చీకటి కలిగి నాలుగుజాములలో మరణము కలుగును-

పాదపెంజర

శ్లో॥ ద్వాదశాంగుల దీర్ఘాంగో విఖ్యాతో మండలోరగః
స్పృష్టేతస్యనిశ్వాసేచ్ఛ్వాసే తీక్ష్ణో దాహః ప్రజాయతే॥
అగ్నిదగ్ధ సమాకార స్ఫోటకాః ప్రభవంతిహి
జాయంతే తైల పానేన శరీరే నీలమండలాః
కాలాంతరే మృతిస్తస్య నదంశతి కస్యచిత్॥

టీ. పాదపెంజర యనునది పదికొండంగులముల పొడవుగలిగియుండును. ఇది కరువదు- దీని విషపూరితమయిన ఉచ్ఛ్వాసవాయువు తగిలినయడల శరీరమున అమితమయిన మంటలుపుట్టి క్రమముగా నిప్పుతో కాల్చినమాదిరి బొబ్బలు పొక్కును. నూనె మున్నగు తైలపదార్థములు సేవించిన కొంతకాలమునకు నల్లని మచ్చలు పుట్టును- తర్వాత కొంతకాలమునకు మరణము కలుగును.

ఊదుపాదపెంజర.

శ్లో॥ పాదప్రమాణ దీర్ఘాంగః ఫూత్కారా హిర్నదంశతి
ఫూత్కారాచ్ఛ్వయథుర్గాత్రే రక్తహానిశ్చ పాండుతా
నిస్సత్వమంగవైకల్యం చిరకాలాన్మృతిర్భవేత్॥

టీ॥ ఊదుపాద పెంజర ఒకఅడుగు పొడవుండును. ఇదికరవదు. ఇది బుస్సుమనియూదును- ఆగాలి తగిలిన శరీరమున వాపు, రక్తహాని, పాండుత్వము, నిస్సత్తువ- కీళ్లుపట్టులేకుండుట కలిగి చిరకాలమునకు మరణము గలుగును-

పిచ్చుకపాద పెంజర.

శ్లో॥ పాదత్రయమాణాక్షీణాం గోముఖే త్రితిలచిహ్నితః
గృహపార్శ్వేషు వసతి సదాగచ్ఛతి లంఘయన్
దంశనాచ్ఛటకాకారదద్రూని వ్యాధివేదనా
పిత్తవాంతిశ్చ సమ్మతిః భవేచ్ఛటకమండలాత్॥

టీ॥ ఇది మూడంగుళముల పొడవుండి మొఖమునందు మూడుమచ్చలు గలిగియున్న పిచ్చుకపాద పెంజర యనబడును. ఇది ఇండ్ల గోడలయందు నివసించుచు ప్రాకుచు నుండును. ఇది కరచిన శరీరమున పిచ్చుకలవంటి మండలములు పుట్టును. గుండెలలో బాధ కలిగి పసరు వమనమగుచుండును. కాని మరణము గలుగదు.

సున్నపుపాద పెంజర.

శ్లో॥ ద్వాదశాంగులదీర్ఘాం గోచరే శ్చేదారభూమిషు
కర్కటీబిల సంవాసీ కర్కటాశనతత్పరః
... దద్రుమండల సంభవః
గ్రంథయః కుష్ఠవ ... నస్మృతిస్సాధ మండలాత్॥

టీ॥ సున్నపుపాద పెంజర పన్నెండంగుళముల పొడవుండి వరిమళ్ళయందు సంచరించుచుండును. ఎండ్రకాయ బొక్కలలో నివసించుచు వాటిని తినుచుండును. ఇది మనుజులను కరచిన ... చుండును. దానివలన శరీరమున మచ్చలు, ..., దద్దుర్లు, మచ్చలు పుట్టును. దురదగలిగి ... పుట్టును. దీనివలన మరణము గలుగదు.

తేనెపాద పెంజర.

శ్లో॥ పాదత్రయప్రమాణాం గోమధువర్ణాంకచిహ్నితః
మధుమండలి ... దృష్టేశ్చ యద్ధుసంభవః
భవంతి మండలాగాత్రే వాతేషు కతిచిన్మృతిః॥

టీ॥ మూడడుగుల పొడవుండి తేనెరంగువంటి మచ్చలు గలిగియున్న తేనెపాద పెంజరయనబడును. ఇది కరచిన శరీరమున వాపు తేనెరంగు మచ్చలుపుట్టి కొన్నిరోజులకు మరణము గలుగును.

కుళ్ళుపాద పెంజర.

శ్లో॥ షట్త్రింశదంగులాయామో నానావర్ణతిలాంచితః
దుర్భగః పూతిగంధశ్చ కోథమండలిరుచ్యతే
తస్యదంశనమాత్రేణగాత్రే శ్వాసస్సముద్భవేత్
కుక్షివద్గాత్ర ముత్పన్నం కునాసః కనకీభవేత్
గతేతు వత్సరే మృత్యుః సతతం బద్ధశ్వాసతా ।

టీ॥ ముప్పదియారంగుళముల పొడవుగలిగి అనేకరంగులుగల మచ్చలుగలిగి చూచుట కసహ్యముగను దుర్గంధము గలిగియు నుండునది కుళ్ళుపాదపెంజరయనబడును. ఇది కరచిన శరీరము వెంటనే బరువెక్కును. కుష్ఠువ్యాధి సంభవించినట్లు శరీరము కుళ్ళి దుర్గంధమేర్పడి చప్పిడి ముక్కయి కారుకొనిపోవును. గోళ్ళు పుచ్చిపట్టును ఎల్లప్పుడు శ్వాసకష్టముగా బాధించుచుండును. సంవత్సరమైనపిమ్మట మృత్యువు కలుగును.

పాదిరిపాడ పెంజర.

శ్లో॥ హస్తప్రమాణ దీర్ఘాంగః పాటలీసమమండలః
వదంశతి జడాత్మాచ పాటలాఖ్యో భుజంగమః
తదోభగిలిహానాద్గాత్రే శైత్యం కండూర్వివర్ణతా
వాంతిర్హిక్కారుచిర్గాత్రే సత్వహైన్యంచజాయతే॥

టీ॥ చేతెడుపొడవగు శరీరమును కలిగొట్టుపూవన్నె మచ్చలును- మందస్వభావమును గలిగియుండిన పాదిరిపాడపెంజరయందురు. యిది కరవదు- యిది శరీరమును నాకును అందువలన శరీరమున శైత్యము, దురద- వైవర్ణ్యము- వాంతి- ఎక్కిళ్ళు- అరుచి- బలహీనత కలుగును-

గరికపాద పెంజర.

శ్లో॥ దూర్వాభమండలః పాదదీర్ఘో దూర్వాభుజంగమః
తద్దష్టేదృగ్భ్రమ స్తంద్రా కండూర్దాహ్యమశక్తతా
శోధః శుష్కంచ వంగుత్వం హరిన్మండల సంభవః
దూర్వామండల సర్పేణ మృత్యుర్భీర్నకదాపిహి॥

టీ॥ అడుగు పాడవును గరికవర్ణపు మచ్చలను గలిగిన గరికపాడపెంజర యందురు. ఇదికరచిన కన్నులు భ్రమగప్పుట, తంద్ర, దురద, మాంద్యము, నిస్సత్తువ, వాపు, కుష్ఠము, కాళ్ళుచేతులయొక్క వేళ్ళు వంకరలై ఎండిపోయినట్లుండుట, ఆకుపచ్చనిమచ్చలు శరీరమున పుట్టుట సంభవించును. కాని మరణము గలుగదు.

దొండపండుపాద పెంజర.

శ్లో॥ హస్తప్రమాణదీర్ఘాం గోనస్తే బింబఫలోపమః
బింబాహితిప్రకథితో తస్యదంశాన్స్రుతిర్నహి
శరీరః కాచవర్ణాభో దృశ్యంతే రక్తనాడికాః
గాత్రం క్షీణం శతేక్షోభః భవేద్బింబాహిదంశనాత్॥

టీ॥ చేతెడుపాడవును దొండపండువంటి శరీరమునుగలిగియున్న దొండపండుపాద పెంజరయందురు. ఇదికరచిన శరీరముగాజువారి నరములుబైకనపించుచు శరీరముశుష్కించి, కాటునందు బాధగలుగును. కాని మరణము గలుగదు.

గవ్వపాద పెంజర.

శ్లో॥ హస్తత్రయోన్నతస్థూలశ్చంబూకాభో భయంకరః
శంబూకాహిశ్చతద్దష్టే ముఖనేత్రేషు పీతతా
పాండుత్వంచక్షతే నిమ్నం మరణం నప్రజాయతే॥

టీ॥ మూడుమూరల పొడవును. లావును. గవ్వవర్ణమునుగలిగి భయంకరముగానున్నదానిని గవ్వపాదపెంజర యందురు. ఇది కరచిన ముఖము,

నేత్రములయందు పసుపుపచ్చదనము, శరీరమున పాండిమ- కాటు నందుకుంగుట గలుగును. మరణము గలుగదు-

గువ్వపాద పెంజర.

శ్లో॥ త్రింశదంగుళదీర్ఘశ్చ కపోతాభతనుస్తథా
పీతమండలచిత్రాంగః కపోతాహిః ప్రకథ్యతే
తద్దష్టే పాండుకండూతీ పీతమండల సంభవః
జాయంతేదద్రవఃశోథః భ్రమో తేనసకృన్మృతిః॥

టీ॥ మూడ్పదియంగుళముల పొడవును- కపోతవర్ణముగల శరీరము పసుపుపచ్చని మచ్చలును గలిగియుండు దానిని గువ్వపాదపెంజరయందురు- ఇది కరచిన శరీరమున పాండుత్వము- దురద- పసుపుపచ్చనిమచ్చలు- దద్దుర్లు వాపు కన్నులకు భ్రమ కలుగును. కొందరికి మరణముగలుగును.

రెండుతలల శిఖండియను పెంజర.

శ్లో॥ పాదత్రయోన్నతశ్చైవ రక్తశ్యామతనుః ఖరః
తామ్రాభః పాండు మచ్ఛాక్తో ద్విశీర్షఇవదృశ్యతే
విలోమగ మనాఖ్యాసీతాడనాన్ని ధనం నహి
అర్క-సేహుండకాష్ఠైశ్చ తాడనాద్వాగ్నినా మృతిః
తల్లేహాద్దేహమాద్యంతం కండూమండల పాండిమాః
అన్నద్వేషశ్చశ్వయధుః ద్విశ్లేషేణ ప్రజాయతే ॥

టీ. రెండుతలల శిఖండియను పెంజర మూడడుగుల పొడవును, తామ్రవర్ణమువలె ఎరుపు శ్యామలవర్ణము గలిసిన తేలిక ఊదారంగు గలిగియుండును- శరీరము బిరుసెక్కి తెల్లని మచ్చలును గలిగి యుండును- దీనికి తలవైపువలె త్రోకవైపును మొద్దుగనుండుటచేతను, తలవైపునవలె త్రోకవైపునను ప్రాకుటవలనను దీనికి రెండుతలలున్నట్లు జనులు భ్రమించెదరు, దీనిని కర్రలతో కొట్టిన చావదు. జిల్లేడు జముడు కట్టెలతో కొట్టినను- నిప్పులలో కాల్చినను చచ్చును- యిది నాకుట

టీ॥ శరీరము [illegible] మచ్చలు, పాండుత్వము, వాపు [illegible] కలుగును.

పసపుపొడపెంజర.

శ్లో॥ హస్తప్రమాణ దీర్ఘాంగః పీతమండల చిహ్నితః
హరిద్రాభస్తద్దష్టే జాయంతే పీతమండలాః
తద్దేశశూలో జ్వరఃపీడానిస్సత్వంచ భవేన్మృతిః ॥

టీ॥ మూరెడు పొడవుండి పసపుపచ్చని మచ్చలు గలిగియున్న పసపుపొడ పెంజరయందురు. యిది కరచిన శరీరమున పచ్చనిమచ్చలు, కాటునందు పోటు, జ్వరము, పీడ, బలహీనత కలిగి మరణము గలుగును.

మోదుగపూపొడ పెంజర

శ్లో॥ పాదద్వయప్రమాణాంగో రక్తమండల మండితః
పలాశమండలః ప్రోక్తో దష్టే శోఫః ప్రజాయతే
గ్రంధయశ్చ తద్దేశే శూలః రక్తవాంతిర్మృతిర్నహి॥

టీ॥ రెండుమూరల పొడవుగలిగి ఎర్రని మచ్చలు గలిగియున్న మోదుగపూపొడ పెంజరయందురు. యిది కరచిన శరీరమున వాపు గ్రంధులు పుట్టును కాటునందు పోటు రక్తవాంతి కలుగును, మరణము గలుగదు,

రాజిమంతములు.

శ్లో॥ క్షుద్రా వైదేశికాశ్చైవ మహాసర్పాశ్చనిర్విషాః
ఏతే చతుర్విధాః ప్రోక్తా రాజిమంతాఖ్యపన్నగాః
పరస్పరాభిషంగేణ తేషు భేదః పునః స్మృతః
క్షుద్రానవ విధాశ్చైవ చాష్టౌ కుంభినీ సోరగాః
మహాసర్పాస్త్రివిధాః నిర్విషా షోడశస్మృతాః॥

టీ॥ రాజిమంతసర్పములు, క్షుద్రములు, వైదేశికములు, మహాసర్పములు, నిర్విషములు అని నాలుగు విధములు, మరియు వాటిలో నవి కలియుటచే క్షుద్రములు 9 విధములుగను, కుంభీనసములు 8 విధములుగను మహా

[illegible] ములు 8 [illegible] 1 [illegible]
చేయబడినవి.

[illegible] ములు

శ్లో॥ [illegible] తైల [illegible] వరాహి [illegible] నాగ [illegible]
బ [illegible] ధా [illegible] కు [illegible] ఫణస్కగః
కుద్యాహ్యూకశ్చ తాలాహిక్ష సైకేషు దపర్ణగాః॥

టీ॥ [illegible] ములు - [illegible] పాము - [illegible] పాము - [illegible] పాము - [illegible] పాము - [illegible] గుడుపాము - [illegible] పాము, గో [illegible] పాము - తాటిచెట్టుపాము అని 9 [illegible] -

పెద్దకట్లపాము.

శ్లో॥ షట్త్రింశదంగులాయామో మోహాపే గోధాముఖోగివత్
పృథుబంధశ్చ తద్దష్టే విషవే గోముహుర్ముహుః
[illegible] నభవే న్మరణం [illegible] స్మృతాం.

టీ॥ పెద్దకట్లపాము (పెద్దపసుగుడుపాము) ముప్పదియారంగుళముల పొడవు కలిగి గోధముఖము తాచువలెనుండును - యిది కరచినవానికి మాటిమాటికి విషమెక్కునుగాని మరణము గలుగదు.

నూనెకట్లపాము.

శ్లో॥ షట్త్రింశదంగులాయామ స్స్నిగ్ధస్తైల నిభస్తథా
అతిక్రూర స్తీక్ష్ణ విషస్తైలబంధః ప్రకీర్తితః
దష్టే ముహుర్విషావేగో మరణంన ప్రజాయతే॥

టీ॥ నూనెకట్లపాము ముప్పదియారంగుళముల పొడవుగను శరీరమున తైలమువలె తెల్లనికట్లు గలిగి నునుపుగను - అతిక్రూరముగను ఉండును - దీని విషము చురుకయినది - యిది కరచిన మాటిమాటికి విషమెక్కునుగాని మరణము గలుగదు.

బట్టకట్లపాము

శ్లో॥ పంచాశదంగులాయామ స్థూలో దారుసమాకృతిః
ఖరస్పర్శః క్రూరవిషో మందో బహులబంధకః
మాహిషాహిరితిఖ్యాతో తదష్టే నమృతిర్భవేత్॥

టీ. ఏబదియంగుళముల పొడవును, లావును, శరీరమందు గరుకుదనమును క్రూరమైన విషమును కలిగి మొద్దువలె మాంద్యముగనుండి పెద్దవైన కట్లు గలిగి బట్టకట్లపామని చెప్పబడును. ఇది కరచిన మరణముగలుగదు.

నాగులకట్లపాము (నాగపరుగుడు)

శ్లో॥ షట్త్రింశదంగులాయామః కృష్ణసర్ప సమాకృతిః
నాగవేగశ్చ తద్దష్టే విషోద్వేగో మహాన్మహాః
మంత్రాదిభిర్నిర్విషస్స్యాత్ మరణం న ప్రజాయతే॥

టీ॥ ముప్పదియారంగుళముల పొడవుగలిగి నల్లత్రాచువలె నుండుదానిని నాగులకట్లపామందురు. ఇది కరచిన మాటిమాటికి విషమెక్కును. దీనివిషము మణి మంత్రాదులవలన దిగిపోవును. మరణముగలుగదు.

కట్లపాము.

శ్లో॥ అరత్నిత్రయమానాంగః పర్వరేఖాన్వితాకృతిః
ముహుర్ముహుర్విషావేశీ బంధకాహిర్నమారకః
పంచానాం బంధసర్పాణాం గతిబంధాశ్చసంహితా
రోమాంతివేగాన్నావాంత ఇతి శాస్త్రజ్ఞసమ్మతం॥

టీ. మూడుమూరల పొడవు శరీరము కణుపులవంటి కట్లును కలిగిన కట్లపామందురు. దీని కాటువలన మాటిమాటికిని విషమెక్కును. మరణము కలుగదు. పైన చెప్పిన అయిదు విధములగు కట్లపాములగు పాముకెన్ని కట్లుండునో అన్నిసార్లు విష మెక్కునని పెద్దలు చెప్పుదురు, మరియు లావు సన్నములనుబట్టి వేగములయొక్క కాలము నుద్రేకముగూడ హెచ్చుతగ్గులుగానుండునని చెప్పుదురు,

చెట్టుగురుపాము.

శ్లో॥ అష్టాదశాంగులాయామః స్థౌల్యే కానిష్ఠికానమః
వృక్షాద్వృక్షంలంఘతేచ సర్వదాతరు సంచరః
మస్తకే నేత్రయోర్దంశేత్ వైరే తాళాహినాసమః
మణిమంత్రౌషధాదీనాం వ్యవధిర్నాత్ర విద్యతే
తరులంఘః తీక్ష్ణవిషః సత్వరం ప్రాణహారకః
అతోవనచరిష్ణూనాం భద్రం వక్ష్యేప్రయత్నతః ॥

టీ. చెట్టుగురుపాము పదునెనిమిదంగుళములపొడవును-చిటికెనవ్రేలంలావునుగలిగి ఒకవృక్షమునుండిమరియొకవృక్షమునకు ఎగురుచు ఎల్లప్పుడువృక్షములయందు సంచరించుచుండును. ఇది తలమీదను- నేత్రములయందును కరచును- పగసాధించు విషయములో ముందుచెప్పబోవు తాడి బోగులపాముతో సమానమయినది- ఇదికరచిన తక్షణమే మణిమంత్రౌషధాదిక్రియల నాలోచించుటకు నవకాశములేనంత త్వరితములోనే మనుజుల ప్రాణముల విడచును- జీవజంతువులను జంపువిషయములో దీని విషమునకు సమానమయినదిలేదు- తక్షణము ప్రాణములను హరించును- కావున అడవులయందును ఉద్యానవనములయందనుసంచరించు మనుజులు దీని విషయములో జాగ్రతగానుండవలెను.

గొడ్డలిమొగపుపాము.

శ్లో॥ హస్తాయామో ధూమ్రవర్ణః కుఠారాకార మస్తకః
ఊషరే కృష్ణమృద్దేశే పంకిలేనివసేత్సదా
వర్షాసు బహిరాయాతి కుఠార ముఖపన్నగః
తేన దష్టస్య కుబ్జాని భవంత్యంగానిదేహినః ॥

టీ॥ మూరెడు పొడవును, ఊదారంగును, గొడ్డలివలెనుండు తలయును గలిగియుండిన గొడ్డలిమొగపుపామందురు - ఇది చవిటిభూములలోను, రేగటిభూములలోను బురదనేలలలోను నివసించును- ఇది వర్షాకాలములో

మాత్రము తెలుపట తిన్నదగు- యిది కొంచెము యెడల అవయవములు వం కి గానంగి హాట్లినటు.

గోడప్రాకుడుపాము

శ్లో॥ మాషస్య మాత్రమానాంగశ్చాంగుష్ఠ సమస్తథా
చంద్రికా ధవలో సిలతిర్యక్రేఖాసమంచితః
జానాతి కుడ్యమారోఢుమవరోఢుం న పండతి
అతః పతేద్యతా మూర్ధ్ని విషవేగేతి దారుణః
భయంకరో మహాక్రూరః కుడ్యసర్పః ప్రకీర్తితః॥

టీ॥ పెందుమూలహొడవును గొప్పయుక్రోశపొడవును వెన్నెలవలె తెలుపుకాం తియును గలిగి యిసుకనేలయందుండు గోడప్రాకుడుపామందురు, ఇది ఎంతయున్నగోడ నయినను ప్రాకి పైకెక్కునుగాని దిగలేదుగాన శిరా లపై పడును. ఇది భయంకరమును క్రూరమును దారుణమైనవిషము గలదియును అయియున్నది.

తాటిబొగులు [తాడిగిరి] పాము.

శ్లో॥ సార్ధహస్తప్రమాణాంగః స్థూల్యేకానిష్ఠికాసమః
లక్షేషు తాలవృక్షేషు సంచరేత్తైలసన్నిభః
శిరచ్ఛేదం చేత్కరోతి వైరినిర్యాతనిస్సదా
స్త్రీతావలభ్యమన్మాసే ఉపోష్యమృత్యుమృచ్ఛతి
తాళాహిస్తు మహాక్రూరో తత్క్షణాన్మృత్యుదాయకః॥

టీ॥ మూరెన్నరపొడవును చిటికెనవ్రేలిలావును నూనెరంగును గలిగియున్న తాటిబొగులపామందురు. ఇది లతాగుల్మాదులయందును విశేషముగ తాటిచెట్లయందును సంచరించును- ఇది మనుజులను తలమీదదప్ప మరె చ్చటను కరువదు- దీనిక్రోధము భయంకరమైనది- ఇది పగబట్టెనేని మనుజుని చంపియేతీరును- పగబట్టినమనుష్యుడు వెంటనే దొరకనియెడల ఆరుమాసములవరకు నిరశనవ్రతముబూని వానిని చంపుటకై వేచియుం

డును అప్పటికిని చొరకనియడల చచ్చును- ఇదికరచిన మనుష్యుడు తత్క్ష
ణమే విషమెక్కి రెంటిజాపలనే చచ్చును-

వైదేశికములు.

శ్లో॥ సూకరాస్యో రక్తముఖో ఘంటాపుచ్ఛో గరుత్ఫణీ
త్రిపుచ్ఛో వహ్నినేత్రశ్చ రోమశశ్ఛత్రకస్తథా
వైదేశికోరగాః ఖ్యాతాహ్యష్టౌ వేతే పృథగ్విధాః ॥

టీ॥ సూకరాస్యము, రక్తముఖము- ఘంటాపుచ్ఛము, గరుత్ఫణి, త్రిపుచ్ఛ
ము, వహ్నినేత్రము- రోమశము- ఛత్రకము అని వైదేశిక సర్పములు
8 విధములు.

పందిమొగపుపాము.

శ్లో॥ హస్తత్రయ ప్రమాణాంగో హ్రస్వపుచ్ఛో ఘటోదరః
సూకరాస్యో మందగామీ భృంగధ్వానోతిదారుణః
సూకరాస్య ఇతిఖ్యాత స్తత్రతత్రసకృద్భవేత్ ॥

టీ॥ మూడుమూరల పొడవును, పొట్టితోకయును, కుండవంటి కడుపును,
పందిముఖమువంటి ముఖమును, మందగమనమును, తుమ్మెదధ్వనివంటి
ధ్వనియు గలిగి భయంకరముగానుండు సర్పము పందిమొగపుపామని చె
ప్పబడును- యిది అచ్చటచ్చట సకృత్తుగానుండును-

నెత్తురుమొగపుపాము.

శ్లో॥ ద్విషడ్ఢస్త ప్రమాణాంగో పద్మరాగారుణాననః
శ్వేతవర్ణో మహావేగ కోపవిక్రమ సంయుతః
సర్పోరక్తముఖః ఖ్యాత స్తథా దారుణగర్జనః

టీ. పదిరెండుమూరలపొడవుగల శరీరమును- పద్మరాగమణివలె నెఱ్ఱని
ముఖమును- తెల్లనిరంగును- మిక్కిలి తీవ్రమైనవేగము- కోపము-
పరాక్రమములును- భయంకరమయిన గర్జనమును గలిగి యుండునది-
నెత్తురుమొగపుపామని చెప్పబడును.

గంటతోకపాము.

శ్లో॥ అతిదీర్ఘః క్రూరవిషో మహాసత్త్వో భయంకరః
పుచ్ఛాగ్రే ఘంటికానాదాద్ఘంటా పుచ్ఛ ఇతిస్మృతః
తన్నాదశ్రవణాద్దూర మపక్రామంతి జంతవః
ఆఫ్రికాదేశ సంచారీ సర్వజంతు వినాశకః ॥

టీ. ఘంటాపుచ్ఛమనుపాము మిక్కిలి పొడవగు శరీరమును, క్రూరమయిన విషమును- గొప్పబలమును- భయంకర స్వరూపమును గలిగియుండును. ఇది సంచరించునప్పుడు తోకచివర ఘంటవాయించిన ధ్వనివంటిధ్వనియగు చుండును గావున గంటతోకపామని పేరు వచ్చినది. ఈధ్వనిని వినినంతనే జంతువులన్నియు ఇది వచ్చుచున్నదని గ్రహించిమారముగాపోవును ఈసర్పము సర్వజంతువులను భక్షించును. ఈసర్పము ఆఫ్రికాదేశపు అడవులయందు సంచరించుచుండును-

రెక్కలపాము.

శ్లో॥ అష్టహస్తప్రమాణాంగో విహంగాశనతత్పరః
ఖడ్గజిహ్వాశ్చర్మపక్షో ఘూకాస్యో భూనభోగతిః
ఆఫ్రికాఖండ ఏవైషః ప్రసిద్ధో భూద్గరుత్ఫణీ ॥

టీ॥ ఎనిమిదిమూరల పొడవుగల శరీరమును, యెల్లప్పుడు పక్షులను భక్షించెడు స్వభావమును, కత్తివంటి నాలుకయు గబ్బిలపు రెక్కలవంటి రెక్కలును, గుడ్లగూబ ముఖమువంటి ముఖమును నేలమీదను, ఆకాశము మీదను తిరిగెడు శక్తియును గలపామును రెక్కలపామందురు. యిది ఆఫ్రికాఖండమందుమాత్రమే సంచరించుచుండును-

మూషముతోకలపాము.

శ్లో॥ హస్తషోడశదీర్ఘాంగో మార్జార వదన స్తథా
పృష్ఠే మకరతోభాభీ రేఖాభిః పరిమండితః

త్రిశూలాకార విలసత్పుచ్ఛ త్రయ సమన్వితః
అఫ్రికాఖండ సంచారీ త్రిపుచ్ఛో నామపన్నగః ॥

టీ॥ పదునారుమూరల పొడవును- పిల్లి ముఖమువంటి ముఖమును, [illegible] కతమణివలె పచ్చనగు చారలును, త్రిశూలములవలెనుండు మూడు తోకలును గలిగియుండుపామును మూడుతోకల పామందురు. ఇది ఆఫ్రికా దేశమందుండును.

నిప్పుకండ్లపాము.

శ్లో॥ పంచహస్త ప్రమాణాం గోభీమో సిలోజ్వలత్ప్రభః
భూమేర్వ్యోమ్ని వృక్షేభ్యో భూమిం ప్లవతి సత్వరః
దృష్ట్వాన్స్ఫులింగాన్ కిరతి తీక్ష్ణాగ్ని సములోచనః
వహ్ని నేత్రఇతిఖ్యాత స్సర్పవిద్యావిశారదైః

టీ॥ అయిదుమూరలపొడవును- భయంకర స్వరూపమును, [illegible] మిక్కిలి ప్రకాశమును; నిప్పులవలె మెరయుచుండు నేత్రములు [illegible] అగ్నికణములను రాల్చుటయును గలిగి భూమినుండి [illegible] నుండి భూమిమీదికి దుముకుచుండు సర్పమును నిప్పుకండ్ల పామందురు-

బొచ్చుపాము.

శ్లో॥ షడరత్నిప్రమాణో తిస్థూలాంగో తి భయంకరః
మేషస్వరః క్రూరవిషో రోమశః కంబలోయథా
సింహాలద్వీపసంచారీ రోమశో నామపన్నగః॥

టీ॥ ఆరుమూరల పొడవును మిక్కిలి లావైనశరీరమును, భయంకరస్వరూపమును, మేకఅరచినట్లరచుటయును, క్రూరమైన విషమును, కంబళివలె బొచ్చుతో అల్లుకొనిపోయిన శరీరమును గలదానిని బొచ్చుపామందురు. ఇదిసింహాలద్వీపమునందుండును.

గొడుగుపాము.

శ్లో॥ పంచహస్తప్రమాణాంగ స్సర్వజంతునినాదకృత్

స్నిగ్ధశ్యామవిషః కేసరాభాసి కోమలాంగకః
లతా పాదపసంచారీ వికసత్సంకుచత్ఫణః
ఛత్రపో నామ భుజగః సితచ్ఛత్ర లసచ్ఛిరః॥

టీ॥ అయిదుమూరల పొడవును. సర్వజంతువులధ్వనులను చేయగల శక్తియును స్నిగ్ధశ్యామమును మృదువైన శరీరమును తెల్లగొడుగువంటి చిహ్నముచే ప్రకాశించుచున్న శిరస్సును గలిగి శ్యామ విషముగాగల పాము గొడుగుపామందురు. ఇది తీగెలయందును వృక్షములయందును తిరుగుచుండును. దీనిపడగ ఎల్లప్పుడువికసించుచు, ముడుచుకొనుచునుండును. ఇది కోశదేశమునందుండును.

మహాసర్పములు.

శ్లో॥ తిలిత్సోజగరశ్చైవ సముద్రాజగరస్తథా
మహాసర్పాస్త్రిధా ప్రోక్తాః విషవైద్యవిశారదైః ॥

టీ॥ దాసరిపాము - కొండచిలువ - సముద్రపుచిలువ అని మహాసర్పములు మూడువిధములు.

దాసరిపాము.

శ్లో॥ షష్టిహస్తప్రమాణాంగో వ్యామస్థూల కళేబరః
త్రిపుండ్రాంకిత సర్వాంగః కాంత్యాకజ్జల సన్నిభః
కరివేష్ట్య నిహంత్యాశు గ్రసత్యజంతుంశ్చ నిశ్చరేత్
త్రిపుండ్రాంకముఖో వ్యాళః తిలిత్సో నామనామతః ॥

టీ॥ అరువదిమూరలపొడవు, బానెడులావు, శరీరమునందంతట దాసునకువలె నామములు, కాటుకవంటి కాంతి, ముఖమున నామములు గలిగియున్న దాసరిపామని చెప్పబడును. దీనికి దొరకిన ప్రతి జంతువును శరీరమంత చుట్టివేసి నిగిడి బిగించును. జంతువుచచ్చినతర్వాత మ్రింగివేయును.

కొండచిలువ

శ్లో॥ శతహస్త ప్రమాణాంగః శ్వేతమండల మండితః
నీలోవ్యామమాత్రయా స్థూలస్సర్పస్స్యా జగరోమతః

సగ్రసిత్వాత్క్షణాజ్జంతుం పాదపంపరివేష్టయేత్
తేనసంచూర్ణితో జంతు స్సశల్యో జీర్ణతాం వ్రజేత్
తిలిత్సాజగరావేతౌ శైలేష్వేవచరిష్యతః ॥

టీ. మారుమూరలపాదవును, తెల్లనిపాడలును, నల్లనికాంతియును, మూడు బారలలావును గలిగి యుండునది కొండచిలువయనబడును. అది తనకు దొరకిన జంతువును క్షణములో మ్రింగి జెనీ చెట్టునుచుట్టుకొని నీల్గును. అప్పుడు మ్రింగబడిన జంతువుశల్యములతో కూడ చూర్ణమై జీర్ణించును.
• దాగరిపాము- కొండచిలువ యను నీరెండు పర్వతములయందేయుండును

సముద్రపు చిలువ.

శ్లో॥ దీర్ఘోతిస్థూల సర్వాంగ స్సముద్రే సంచరేత్సదా
సముద్రాజగరః ప్రోక్తో సర్పశాస్త్రవిశారదైః
తేనదష్టో భువం ప్రాప్య నైవశక్యశ్చికిత్సితుం
తస్మాత్సముద్ర ఏవైనం స్థాపయిత్వా చికిత్సయేత్ ॥

టీ. మిక్కిలి పొడవులావుగనుండి సముద్రమునం దెల్లపుడుసంచరించుచుండు పామును సముద్రపు చిలువయందురు. ఇది కరచిన మనుజుని సముద్రము నుండి వెలుపలికి తెచ్చి చికిత్సించిన జీవింపడు. అందువలన వానిని సముద్రమునందుంచియే చికిత్స చేయవలెను.

నిర్విషసర్పములు.

శ్లో॥ దివ్యకో జాలకశ్చైవ పాతకః కలశీతథా
వృక్షశాయీ పుష్కలశ్చ వాహినీ సారవాహికః
క్షీరీపుష్కలశ్చకోద్రశ్చ జలభేదో బలాహకః
వర్షాహ్వీకో జ్యోతి రథః గజభక్షశ్చ నిర్విషాః ॥

టీ. దివ్యకము, జాలకము, పాతకము, కలశి, వృక్షశాయి, పుష్కలము, వాహిని, సారవాహి, క్షీరి, పుష్కలము, (పశికపాము) కోద్రము, జలభేదము, (నీరుకట్టు) బలాహకము (జెర్రిపోతు) వర్షాహ్వీకము (వాన

కోయిల) శ్వేతగోధము, గజభక్ష్యము (అగుడు ఇది వీటిలో కొన్నిచోట్ల నుండును ఇది స్పష్టముగా కొన్నివందల మూరల పొడవుండును. తనకు దొరకిన యేజంతువునైనను చుట్టుకొని లోపలికి లాగుకొనిపోవును. దీనిని కొట్టినప్పటికి పట్టిన జంతువును విడువదు. ఒక్కొక్కప్పుడు కోసివేసిన యాడల విడుచును. లోపలికి లాగుకొనిపోయి రక్తమును పీల్చి వదలును. ఇట్లని వృద్ధులు చెప్పుదురు.

ఉపజాతిసర్పములు.

శ్లో॥ గాధేరకో గోనసశ్చ భుజంగాశ్చోపజాతయః

టీ॥ గాధేరకము. గోనసము. అను నీరెండు ఉపజాతి సర్పములు.

గోనసర్పము.

శ్లో॥ అతపాతప్త గోనాస జాతో గోనసపన్నగః
ఊర్ధ్వదృష్టిశ్చాల్ప రూపోదీర్ఘ జిహ్వశ్శిరోరుతః ॥

టీ. ఎండవెల్పుచే కొట్టబడిన ఆవుముక్కునుండి పుట్టుపాము గోనసపామని చెప్పబడును. ఇది ఊర్ధ్వదృష్టి. స్వల్పశరీరము. పొడవగునాలుక. తలయందు కూత కలిగియుండును.

సర్పభేదములు.

శ్లో॥ బ్రహ్మ క్షత్రియ విట్ఛూద్ర భేదాత్సర్పాశ్చతుర్విధాః.

టీ॥ బ్రాహ్మణ. క్షత్రియ. వైశ్య. శూద్ర జాతిభేదముచే సర్పములు నాలుగు విధములుగా నున్నవి.

చతుర్వర్ణ సర్ప సంచారకాలము.

శ్లో. పూర్వాహ్ణే విప్రవర్ణినో మధ్యాహ్నే క్షత్రజాతయః
విశోపరాహ్ణే సంధ్యాసుచరేయుశ్శూద్రపన్నగాః ॥

టీ॥ బ్రాహ్మణసర్పములు పూర్వాహ్ణమందును. క్షత్రియసర్పములు మధ్యాహ్నమందును. వైశ్యసర్పములు మూడుజాముల మీదటను. శూద్రజాతిసర్పములు సంధ్యాకాలమునందును సంచరించును.

చతుర్విధసర్పదంశస్థానములు.

శ్లో॥ విప్రాహి రగ్రతో దంశేత్ దక్షిణే క్షత్రియః ఫణీ
వామతో వైశ్యజాతీయః శూద్రసర్పస్తు పృష్ఠతః ॥

టీ॥ బ్రాహ్మణసర్పములు ముందుభాగమునందును, క్షత్రియసర్పములు కుడిభాగమునందును. వైశ్యసర్పములు యెడమవైపునను. శూద్రజాతి సర్పములు వెనుకభాగమునను కరచును.

స్థానభేదమువలన దోషప్రకోపము.

శ్లో॥ దష్టస్య దక్షిణేభాగే వాతః కోపం ప్రపద్యతే
వామే పిత్తం పురః పశ్చాదుద్రిక్తో జాయతే కఫః ॥

టీ॥ సర్పములు కుడివైపు కరచిన వాతమును. ఎడమభాగమున పిత్తమును. ముందు వెనుక భాగములయందు కఫమును ప్రకోపింపజేయును.

సర్పములకు కామాదులు.

శ్లో॥ చైత్రే నాగః కామపూర్ణో జ్యేష్ఠేను సరతిప్రియం
ఆషాఢే సంగతాతేన కార్తికేండాన్ ప్రసూయతే ॥

టీ॥ సర్పములకు చైత్రమాసమున కామేచ్ఛగలుగును. జేష్ఠమాసమున పురుషసర్పముల ననుసరించి తిరుగును. ఆషాఢమాసమున సంయోగమును పొందును. కార్తీకమాసమున గ్రుడ్లుపెట్టును.

సర్పములుపెట్టు గ్రుడ్లసంఖ్య.

శ్లో॥ చత్వారింశచ్ఛతంవాండాన్ ద్విశతంవాపివన్నగీ
సూతేవశ్యంతి కేచిత్తు తేషు వాతాతపాదిభిః
అన్యేన్వయం పరిణతాజాయంతే భువి పన్నగాః ॥

టీ॥ సర్పములు నలుబది లేక నూరు లేక ఇన్నూరువరకు గ్రుడ్లను పెట్టును. అందుకొన్ని ఎండకు గాలికి దెబ్బతిని చెడిపోవును. కొన్ని క్రమముగా పరిణామముజెంది పగిలి పాములగును. సర్పము గ్రుడ్లు పెట్టినతర్వాత

కంఠము కనుపింపవు గనుక ఆకలితో కొన్ని గ్రుడ్లను అదియే భక్షించునని కొందరు చెప్పెదరు.

సర్పముల కాయుఃప్రమాణము-

శ్లో॥ పంచవర్షాణి జీవంతిసర్పాః కేచిత్తు వింశతిం
పంచాశ త్పంచపంచాశచ్ఛతం వాద్విశతంపరే
కేచిత్పంచశతంకే చిత్సహస్రంవత్సరానపి॥

టీ॥ సర్పములు కొన్ని అయిదు కొన్ని ఇరువది కొన్ని ఏబది కొన్ని ఏబదియైదు కొన్ని నూరు కొన్ని ఏనూరు కొన్ని అయిదునూర్లు కొన్ని వేయి సంవత్సరములు జీవించును.

స్త్రీపురుష నపుంసక సర్పలక్షణములు.

శ్లో॥ మహాజిహ్వానేత్ర ఫణోధీరః పురుషన్నగః
వక్రీకతనూస్సూక్ష్మజిహ్వాఫణనేత్రా భుజంగమా
మృదుదీర్ఘ తనుర్మంద వేగకోపస్వరోజడః
త్రిభిరేవదినైర్వృద్ధిం యాతశ్శ్వేతఫణాధరః
దేవతాసర్ప విద్వేషీ జ్ఞేయః క్లీబభుజంగమః॥

టీ॥ పురుషసర్పము గొప్పవగు నాలుక నేత్రములు, పడగ గలిగి ధైర్యము గలిగి యుండును- స్త్రీసర్పము చిన్నవగు నాలుక నేత్రములు పడగ గలిగి ఒకవైపు వంకరగాయుండును- నపుంసకసర్పము మృదువు, పొడవగు శరీరము, మందమైన వేగ కోప స్వరములు, జడత్వము పుట్టిన మూడురోజులకే వృద్ధిజెందుట- తెల్లనిపడగ, మొద్దువంటి యాకారము గలిగియుండును.

సర్పదంష్ట్రాస్వరూపము

శ్లో॥ సర్పదంష్ట్రా భుజంగానా మూర్ధ్వం రక్తాసితప్రభాః
శిరీషకేసరాకారాః పీతాస్సంభవంత్యధః

విషకోశాశ్చరక్ష్యం తాసుదంష్ట్రాసు కాసుచిత్
చతస్రస్తా సుదివసే ర్జాత్రౌత్రిస్రోవిషాన్వితాః ॥

టీ॥ సర్పములకు ఎరుపు- నలుపువర్ణముగల ఏడుకోరలు మీది వైపునను- దిరిశనపూవు కేసరములవంటి యాకారముగలిగి పచ్చని రంగుగల ఏడుకోరలు క్రిందివైపునను యుండును. వాటిలో కొన్నిటియందు లోపల బోలుగలిగి విషకోశములుండును. విషకోశములుగల అకోరలలో పగలు నాలుగును. రాత్రియాడును విషముతో పూరింపబడుచుండును.

సర్పదంష్ట్రలయా నుత్పత్తి వినాశములు.

శ్లో॥ వత్సరస్యైకదా దంష్ట్రా నవాః ప్రాదుర్భవంత్యహేః॥

టీ॥ సర్పములకు సంవత్సరమున కొకసారి కోరలువూడిపోయి క్రొత్తవిపుట్టుచుండును. కాని ప్రత్యక్షముగా ఊడిపోవుచుండుట కనుపించుటలేదు.

సర్పదంష్ట్రలయందు విషపరిమాణము.

శ్లో॥ దంశేత్రి చతురామాషముద్గమానాస్తు బిందవః
గళంతిసర్పదంష్ట్రాభ్యో విషస్యేతి ప్రచక్షతే॥

టీ॥ పాముకరచినప్పుడు విషయుక్తమయిన వాటి కోరలనుండి పెసరగింజంతలేక మినపగింజంత- ప్రమాణముగల మూడు నాలుగు బిందువులు కాటునందు పడుచుండును. ఈవిషయమునే మరియొకచోట "సర్పస్యతాలుకామధ్యేదంతోయాం తుశసన్నిభః - విముంచతి విషం ఘోరంతేషాయుంకాల సంజ్ఞితః" యనియు- "సర్పదంష్ట్రాశ్చతస్రస్తు తాసాం వామధరాప్సితాః - పీతావామోత్తరాదంష్ట్రా రక్తాశ్యామేత ధాతరే - యస్మాత్రతః పతతేబిందుః గోవాలాత్సరిలో ధృతాత్ - వామాధరాయాందంష్ట్రాయాంతస్మాత్రీంస్యాత్ పార్శ్వవం - ఏకద్విత్రి చతుర్వృద్ధి విషభాగోత్తరోత్తరా - సవర్ణాస్తత్కృతాదంశా యథావధ్యుత్తరోత్తరాః" అనియు చెప్పబడినది.

సర్పనివాసస్థల దోషము.

శ్లో॥ జీర్ణకూపవటోద్యాన శృంగాటక చతుష్పథే
శ్మశానప్లక్షశ్లేష్మాత శిగ్రుశుష్కద్రుమేతథా
దేవాలయేతథాశోకే వల్మీకే చైత్యమందిరే
వసంతియేదష్టసర్పాస్తైర్దష్టోన జీవతి ॥

టీ॥ పాడుబావి, మఱ్ఱిచెట్టు, ఉద్యానవనము- నాలుగుదారులు కలియు చోటు- శ్మశానము- జువ్విచెట్టు- నక్కెరచెట్టు- (శిగి) మునగచెట్టు ఎండిపోయినచెట్టు- దేవాలయము- అశోకవృక్షము- పుట్ట- బౌద్ధదేవాలయము- ఈస్థలములయందు నివశించు సర్పములు కరచినయడల మనుజుడు జీవించడు-

సర్పములు కరవగూడని స్థానములు.

శ్లో॥ శిరోభ్రూమధ్య భ్రూనేత్రతాల్వోష్ఠచిబుకేషుచ
గ్రీవాకంఠస్తనస్కంధకుక్షి నాభిషు మేహనే
వృషణేకర మధ్యేచ జంఘయోర్మర్మ సంధిషు
పాయౌచ స్రవణేదేశే సర్పదష్టోన జీవతి.

టీ॥ తలమీదను- కనుబొమలమధ్యను, కనుబొమలమీదను- నేత్రములయందును- చెంపలయందును- పెదవులయందును- గడ్డమునందును- మెడమీదను- కొంతుకయందును- స్తనములయందును- భుజశిరస్సులమీదను- పొట్టమీదను- బొడ్డుమీదను- శిశ్నముమీదను- వృషణములయందును- అరచేతులయందును- పిక్కలయందును- ఇతర మర్మస్థానములయందును- సంధులయందును- గుదమునందును- స్రవణముగల ప్రదేశములయందును పాము కరచినయడల మనుజుడు జీవింపడు.

సర్పములు కరవతగని వారములు.

శ్లో॥ రవౌ కుజే శనైర్వారే సర్పదష్టో నజీవతి ॥

టీ॥ ఆదివారము- మంగళవారము- శనివారము అను నీవారములయందు పాము కరచిన జీవించడు-

బాల తరుణ వృద్ధ సర్పదష్ట లక్షణము.

శ్లో॥ దష్టేబాలా హీనావామం దక్షిణం తరుణాహీనా
రక్తంస్యా దక్షి వృద్ధే నవ్యోలావస్స్వల్ప వేదనా॥

టీ॥ పాముపూన కరచినయెడల ఎడమకన్ను, జౌదెపాముకరచిన యెడల కుడికన్ను ఎఱ్ఱబడును. ముసలిపాము కరచిన వదరుట. కొంచము వేదన కలుగును.

శ్లో॥ దష్టే బాలేనాశువేగా మ్యాదవస్యాంభవంతిహి
చిరాద్వృద్ధేన మందాశ్చ యూనాదీర్ఘా భయంకరాః॥

టీ॥ పసిపాముకరచిన వేగములు త్వరగవచ్చి త్వరగపోవుచుండును. ముసలిపాముకరచిన వేగములు ఆలస్యముగను మందముగను వచ్చుచుండును, జౌదెనయను పాముకరచిన దీర్ఘములుగను భయంకరములుగను వేగములు వచ్చును.

స్త్రీపుంనపుంసక సర్పదష్ట లక్షణములు.

శ్లో॥ సర్పస్త్రియా ప్రదష్టానామధోంగే సత్వహీనతా
త్రిష్యంతి లలాటేతు శిరాః కాంత్యుజ్వలాభృశం
అధోదృష్టిః పదంవామం పృథివ్యాం నస్థిరాయతే
పుంసాసర్పేణదష్టానా మూర్ధ్వాంగే సత్వహీనతా
ఊర్ధ్వదృష్టిఃపదం భూమౌ దక్షిణం నస్థిరాయతే
తిర్యక్ప్రేక్షీ మిశ్రలింగష్షండ దష్టోనరస్స్మృతః॥

టీ॥ ఆడుపాముకరచిన అధఃకాయము చచ్చుబడుట. లలాటమునందలి శిరలు కాంతిమంతములయి పొంగుట. క్రిందిచూపు. ఎడమకాలు క్రింద మోపకుండుట. అను నీలక్షణములు గలిగియుండును. మొగపాము కరచిన. పైభాగము చచ్చుబడుట, మీదిచూపు, కుడికాలు భూమిమీద మోపకుండుట, అను నీ లక్షణములు గలిగియుండును. నపుంసకసర్పము కరచిన అడ్డుగచూచుట, స్త్రీపురుషసర్పదష్ట లక్షణములు గలియుండుట అనునవి సంభవించును.

కుమారీగర్భిణీసూతికా సర్పదష్టలక్షణములు.

శ్లో॥ వామేకుమార్యాదష్టస్తు దీర్ఘరోగీ భవేన్నరః
స్థూలాసిరాథవేజ్జిహ్వా శీర్షార్తి హృదయవ్యథా
ముఖం వాంఛథ వేదష్టే పన్నగ్యాఽపన్నసత్వయా
సూతికా పన్నగీదష్టే రక్తం వమతి వక్త్రతః
రక్తమేహః కుక్షిశూలశ్చోపజిహ్వాస్య జాయతే
హాల్లాసో నేత్రశూలశ్చ సూచీవిద్ధ ఇవాంగకే ॥

టీ. చిన్నదానిని ఆడపాము యెడమవైపు కరచినయెడల వాడు దీర్ఘరోగి యగును. గర్భిణిపాము కరచినయెడల నాలుక లావెక్కి నల్లబడును- తల- పెదవులు- పొదలు- కడుపు వీటి యందు నొప్పులు పుట్టును. ముఖము నెర్రబడును- గుడ్లు పెట్టి- పాము కరచినయెడల నెత్తురు గక్కుట, అంగమునుండి రక్తము పడుట- కడుపునొప్పి, నాలుక పైకి వచ్చుట, గుండెదడ- కండ్లుపోటు, శరీరమున సూదులతో గ్రుచ్చినట్లుండుట- ఈ లక్షణములు కలుగును.

పాముకోరలగుణము.

శ్లో॥ లాలాస్రావోఽహిదష్టానాం దంష్ట్రాగుణకృదాహృతః ॥

టీ- సర్పదష్టుడైనవానికి నోటచొంగ కారుచున్నయెడల నది కోరల గుణమని తెలియవలెను.

శ్లో॥ చక్రాకృతిశ్చ వాదంశః పక్వ జంబూఫలాకృతిః
సునీల శ్వేతరక్తోవా త్రిదంశోఽపిన జీవతి ॥

టీ. పాముకాటు గుండ్రముగనుండినను- నేరేడుపండువర్ణము గలిగియుండినను- కాటునందలి రక్తము నలుపు- తెలుపు- ఎరుపు కలిసిన వర్ణముగ నుండినను జీవించడు, మరియు పాము కరచినవెంటనే అప్రయత్నముగ మలమూత్రములు జారినను- దాహము కలిగినను- ముక్కుతో మాట్లాడినను- హృదయమున శూలపుట్టి వాంతియైనను నేత్రములు నల్లబడినను,

లేక ఎఱ్ఱబడినను కీళ్లయందు పోట్లుగలిగినను కాలునందు మంట పోటు కలిగినను- కోర విరిగినను- తేలుకుట్టినటుల మంటపుట్టినను- సూర్యుడు చంద్రుడు- ప్రకాశము క్షతములు కనుపించకపోయినను. నేతియందు గాని, నూనెయందుగాని- నీటియందుగాని- అద్దమునందుగాని తన ముఖముకనుపించకపోయినను వాడుజీవించడు- మరియు పాము కరచి నట్లనుమానము గలిగిన లవణమునుగాని, వేపాకునుగాని నోటియం దుంచుకొనినపుడు రాటిరుచి తెలియనియడల పాముకరచినట్లును. తెలిసినయడల పాము కరవనట్లును పెద్దలు నిర్ధారణ చేయుచున్నారు,

సర్పభీతి నివారణక్రియలు.

శ్లో॥ పుష్యే శ్వేతార్కవర్షాభూమూలం తండుల వారిణా
పిష్ట్వాస్నాత్వాచ పేయంతద్వత్సరే సర్పభీర్నహి ॥

టీ॥ పుష్యమీ నక్షత్రమందు తెల్లజిల్లేడు వేరును- తెల్లగలిజేరు వేరును గ్రహించి బియ్యపుకడుగుతో నూరిదానితోనే స్నానముచేసి దానినే పుచ్చుకొనిన ఆసంవత్సరము పాముపలన భయముండదు.

శ్లో॥ ఆషాఢశుక్లపంచమ్యా మథవాభద్రయోగకే
శిరీషమూలం పిష్ట్వాయః పిబేత్తండులవారిణా
తస్యవృదాకుజాబాధా నకదాపి ప్రజాయతే
భ్రమాత్తం దంశంతి యదాతదా సర్పోవినశ్యతి॥

టీ. ఆషాఢశుక్లపంచమియందుగాని లేక భద్రయను యోగమునందుగాని దిరిశనపు వేరును బియ్యపుకడుగులోనూరి త్రాగినయడలనాసంవత్సరము సర్ప భయముండదు. ప్రమాదమువలన సర్పమువానిని కరచినయడల అదియే చచ్చును గాని వానికి భయములేదు- మరియు సూర్యుడు మేషరాశి యందు ప్రవేశించినపుడు దిరిశనగలు వేపాకు నూరి తినినయడల ఆ సంవత్సరము సర్పభయముండదు. కనుకనే "మసూరం నింబత్రాజిఖా దేన్మేషగతేరవౌ - సర్పభీతి వినాశార్థం ప్రతి సంవత్సరంబుధైః ॥ అని చెప్పబడినది.

శ్లో॥ కృకలాసస్య దంతంతు శ్వానసూత్రేణ వేష్టయేత్
అయంమంత్రః శబరీ [illegible] యక్షిర్తయ సం
జీవ సంజీవస్వాహా - సహస్రజపాత్సిద్ధిః
మంత్రేణానేన సంమంత్ర్య బాహౌ సంబంధయేత్ [illegible]
హంతిసర్వవిషా[illegible] తద్విషం భుక్త్వానబాధతే
సర్పవృశ్చిక మూషాణాం ముఖస్తంభః ప్రజాయతే॥

టీ॥ ఈమంత్రమును నియమముతో వెయ్యిసార్లు జపించిన సిద్ధియగును. తర్వాత తొండపల్లు సంపాదించి కుక్కదారముతో చుట్టి సిద్ధిచెందిన ఈమంత్రముచే మంత్రించి భుజమునకు కట్టుకొనిన యడల సర్వవిషములను హరించును. విషముతినినను బాధకలుగదు. పాములు తేళ్ళు ఎలుకలు స్తంభించిపోవును.

శ్లో॥ పాతాల గారుడీమూలం ల[illegible] మూ[illegible] గృహేపునః
దృష్ట్వాపలాయంతిదూరం సర్పా ద్వారి విషజంతవః॥

టీ॥ పాతాళగరుడిచెట్టువేరు తెచ్చి ఇంటియందు ద్వారమువద్ద కట్టినయడల దానిని జూచి విషజంతువులన్నియు పారిపోవును.

శ్లో॥ ద్విశీర్ష చూర్ణం మాయూర పిత్తంనేత్రంతు నాకులం
తత్కృతాద్వైదనం కుర్యాత్కటిక్షిప్తాహి మస్తకే॥

టీ॥ రెండుతలల [illegible] చూర్ణమును, నెమలిపిత్త[illegible], ముంగిసకన్ను [illegible] పాముతలపై [illegible] వేసిన దానితల [illegible] పోవును.

శ్లో॥ పుత్రే [illegible] కుమారీమూల మాలాంధ్య త్యాగ [illegible] నరః
సర్పబాధాద్విముచ్యేత నాన్యథాశంకరోదితం
దృష్ట్వామయూరకమధుక కాష్ఠ దీపం భుజంగమాః
పలాయంతే ప్రాణభయాన్నాన్యథాశంకరోదితం
అస్తికం మునిరాజంచ నమస్కృత్య త్వవఃపునః

స్వప్నే సర్పభయం నాస్తి నాన్యథా శంకరోదితం
శ్వేతాపరాజితామూలం పిబేత్తండులవారిణా
నపశ్యాసం సర్పభయో నాన్యథా శంకరోదితం
శీతం చేద్గ్రాహ్యడీమూలం పిష్ఠం తండులవారిణా
నపశ్యాసం సర్పభయో నాన్యథా శంకరోదితం
వరాహకర్ణికామూలం పుష్యేణోద్ధృత్య బంధయేత్
హస్తే సర్పభయం నాస్తి నాన్యథా శంకరోదితం

టీ॥ పుష్యమీనక్షత్రమందు తిప్పతీగవేళ్లను తెచ్చి ముక్కలుగాకోసి మాలికగాగ్రుచ్చి కంఠమునందు ధరించినను సర్పబాధ తొలగును. యష్టిమధుకము, ఇప్పకట్టె ఈరెంటిని తగులబెట్టినయెడల ఆమంటనుజూచి సర్పములు పరుగెత్తును; రాత్రి పరుండబోవునప్పుడు ఆ స్త్రీపడగను మహాముని కిపలుసార్లు నమస్కరించి పరుండిన రాత్రినిద్రయందు సర్పభయముండదు. తెల్లదింటెనవేరును బియ్యపుకడుగుతోనూరి త్రాగిన ఆరుమాసములవరకు సర్పభయముండదు. దూసరివేరును బియ్యపుకడుగుతోనూరి త్రాగిన ఆరుమాసములవరకు సర్పభయముండదు. పుష్యమీనక్షత్రమందు పందిచెవిగడ్డను త్రవ్వి బాహువునందు బంధించిన వానికి సర్పభయములేదు. ఈయోగములు శంకరునిచే చెప్పబడినవి.

శ్లో॥ రూపంనిర్మాయ తార్క్ష్యస్య శరత్సుదశనేనయః
సతతంధారయేదంగే తస్య సర్పభయంనహి.

టీ॥ శివంగిదంతముచే గరుడపక్షిరూపమును తయారుచేసి శరీరమునందెల్లప్పుడు ధరించినవానికి సర్పభయములేదు.

సర్పపలాయనమంత్రము.

జంప్లః సర్పకులాయస్వాహా । అశేషకులసర్పకులాయస్వాహా । సహస్రజపాత్సిద్ధిః అనేనసప్తాభిమంత్రితాం మృత్తికాం గృహమధ్యేక్షిపేత్ సర్పాః పలాయంతే ।

టీ॥ ఈమంత్రమును నియమముగా వెయ్యిసార్లు జపించిన సిద్ధించును. ఈ మంత్రముతో మట్టిని యేడుసార్లు మంత్రించి ఇంటియందు చల్లిన సర్ప ములింటినుండిపరుగెత్తును,

శ్లో॥ సద్యస్సర్పేణ దష్టస్య నిక్షిపేద్వామనాసికే
భృశంకర్ణ్ణమలం తత్రన:మూత్రిస్సేచయేత్తతః ॥

టీ॥ పాముకరచినవెంటనే ఎడమముక్కునందు బాగా చెవిగుమిలిని పట్టించి మూత్రమును పోయవలెను.

విషభంజనరసము.

శ్లో॥ తాళకంచ శిలాకుష్ఠం గృహధూమంచ పిప్పలీం
మరిచంస్సైంధవం శ్వేతం గోపిత్తే నచమర్దయేత్
అంజనాల్లేపనాత్పానాన్నస్యేన విషభంజనీ
తక్షకేనాపి దష్టంతు నిర్విషంకురుతేక్షణాత్ ॥

టీ॥ తాళకము- మణిశిల- చంగల్వకోష్ఠు- ఇంటిధూపము- పిప్పళ్ళు- మిర్యాలు, తెల్లాకాలం- వీటిని గోపిత్తముతో నూరి కన్నులయందు బెట్టుట. కాటు మీదరాచుట- త్రాగుట- నస్యకర్మచేయుట- అను వానిచే తక్షకుని విషమునుగూడ క్షణములో హరించును. దీనినివిషభంజనమనియందురు.

విషనాశనరసము.

శ్లో॥ జాతీఫలంటంకణంచ హరిద్రాచసమంసమం
దేవదాల్యార్కసైర్మర్ద్యం నామతో విషనాశనీ
నిష్కమాత్రం ప్రయుక్తంతు నరమూత్రానుపానతః
స్థావరం జంగమం హంతి విషం కృత్రిమసంభవం ॥

మృత్యుపాశాపహామృతము,

శ్లో॥ అథయాంరోచనాం కుష్ఠమర్కపత్రం తథోత్పలం
వలవేతసమూలాని సరలంసురసాంవచాం

సకలింగాం సమంజిష్ఠా మనఃశిలాంచ శతావరీం
శృంగాటకం సమంగాంచ పద్మకేసరమిత్యపి
కల్కీకృత్యపచేత్సర్పిః పయోదత్వాచతుర్గుణం
సమ్యక్పక్వేవతీర్ణేచ శృతశీతే వినిక్షిపేత్
సర్పిస్తుల్యం భిషక్ క్షౌద్రం కృతరక్షం నిధాపయేత్
విషాణిహంతి దుర్గాణి గరదోషకృతానిచ
స్థిరస్యాద్ఘంతివిషం సర్వాంగకైరుపహతాంత్వచం
యోగజంతమకంకండూం మాంసపాదం విసంజ్ఞతాం
నాశయత్యం జనాభ్యంగపానవస్తిషు యోజితం
సర్పకీటాలూతాది దష్టానాం విషహృత్పరం
మృత్యుపాశాపహంనామ ఘృతమేతత్ప్రకీర్తితం ॥

టీ॥ కరక్కాయలు, గోరోచనము, చంగల్వకోష్ఠు, జిల్లేడుఆకులు, కలువగడ్డ, చెల్లువేరు- ప్రబ్బలివేరు, సరళదేవదారు- తులసీఆకు- పసుకలింగరాష్ట్రిము- మంజిష్ఠ- తిప్పతీగె- శతావరి- పరికెగడ్డ- అంతరదామర- పద్మకేసరములు వీటిని సమభాగములుగా గ్రహించి కల్కముచేసి కల్కమునకు నాలుగురెట్లు నెయ్యి- నెయ్యికినాలుగురెట్లు పాలుబోసి నేయి మిగులునటుల కాచి దించివడపోసి వేడియుండగనే నేతికి సమానముగా తేనెనుబోసి పరిశుద్ధపాత్రయందు జాగ్రతగా నుంచవలెను. స్థావరజంగమవిషములను గరవిషమునుహరించును. గరవిషమువలన చెడిపోయినచర్మమునకుకాచినయడల బాగుపడును- మరియు యోగజవిషమువలనగలిగిన తమకశ్వాసనుదురదను-మాంసముకుళ్ళుటను-చర్మమునకుస్పర్శజ్ఞానములేకపోవుటను పోగొట్టును. పానము- వస్తి- అంజనము- అభ్యంగము అనువానియందుపయోగించిన సర్పములు- తేళ్లు- లూతలు మున్నగువానివిషమును హరించును- దీనిని మృత్యుపాశాపహఘృతమందురు-

భీమరుద్రరసము

శ్లో॥ మనశ్శిలాలమరిచైర్దారు దరదేనచ
అపామార్గస్యహేమ్నశ్చ సాయమూర శిరీషయోః
మూత్రైరుద్రాక్షతో యేన విష్ణుక్రాంతాంబునాతథా
శతధా భావితైః కుర్యాద్వటికాముద్గసమ్మితాః
వ్యాలదష్టంపీతవిషం నిరింద్రియమచేతనం
పునస్సంజీవయేదేవ భీమరుద్రాభిధోరసః॥

టీ॥ మణిశిల- తాళకము- మిర్యాలు- శంఖపాషాణము-ఇంగిలీకము- ఉత్తరేణు పచ్చిమనుబాలు- గన్నేరు దిరిశెన వీటివేళ్ళు సమభాగములు గ్రహించి వాటిని రుద్రాక్షచెట్టు వేరురసము- విష్ణుక్రాంత వేరురసముతో నూరుసార్లు భావనచేసి పెసరగింజలంత మాత్రలుచేసి యుపయోగించిన యడల సర్పము కరచినప్పుడుకాని విషముత్రాగినప్పుడుగాని పంచేంద్రియములు పనిచేయక చైతన్యము కూడ నశించిన సమయమందు ఇది జీవింపచేయును- దీనిని భీమరుద్రరసమందురు-

కులికాదివటికా

శ్లో॥ కులికంసత్రిపర్ణంచ కుష్ఠంతోలకసమ్మితం
మాషమాత్రంతథా దారుమర్దయే దర్కవారిణా
సర్షపాభాంవటీం కృత్వా యోజయేత్పయసాసహ
అపితక్షకదష్టంచ మృతకల్పంహతస్వరం
పునస్సంజీవయేదాశు సర్వక్ష్వేడ వినాశినీ
కులికాదివటీహంతిజ్వరాంశ్చ విషమాంస్తథా॥

టీ॥ గురిగింజ- పేడాపులయాకు- చంగల్వకోష్ఠు- ఇవి ప్రత్యేకము తులమున్ను శంఖుపాషాణము- అణాయెత్తు- (తులములో పదునారవవంతు) వీటిని జిల్లేడువేరు రసముతో మర్దనచేసి ఆవగింజంత మాత్రలుచేసి పాలతో

నుపయోగించిన తక్షణమే విషమునుకూడ హరించును. విషమజ్వరములను పోగొట్టును. దీనిని షట్ఫలాశివటీయందురు.

శిఖరీఘృతము.

శ్లో॥ శిఖరీస్వరసేనైవ కల్కాన్ దత్వాచ దాడిమం
కుష్ఠమేలాద్వయం శృంగీం శిరీషమమృతంవచాం
పరశూపారి భద్రంచ చందనం తగరంమురాం
పచేత్ప్రస్థ్రి స్వ సలిలం మందమందేనవహ్నినా
ఘృతమేతన్నిహంత్యాశు నిఖిలాన్విషజాన్ గదాన్
సన్నిపాతజ్వరం ఘోరం జ్వరాంశ్చ విషమాం స్తథా॥

టీ॥ దానిమ్మచెక్క, చంగల్వకోష్టు, పెద్దఏలకులు, సన్నఏలకులు, కర్కాటశృంగి, దిరిశనపట్ట, తిప్పతీగె, వస, వేపచెక్క, మంచిగంధము, గ్రంధితగరము వాగ పీటిని సమభాగములు మార్పించి ఆచూర్ణమునకు నాలుగురెట్లు దిరిశనపట్టస్వరసమునుగాని దానికి సమము ఆవునేతినిబోసి నేయిమిగులునట్లు సన్నని శగతో కాచవలెను. ఈఘృతము సర్వవిషములను పోగొట్టును. మరియు సన్నిపాతజ్వరమును విషమజ్వరమునుకూడపోగొట్టను.

శిరీషారిష్టః.

శ్లో॥ పచేత్తులార్థం ద్విద్రోణే శిరీషస్య జలేసుధీః
పాదశేషేకషాయేస్మిన్ క్షిపేద్గుడతులాద్వయం
కృష్ణాప్రియంగుకుష్టైలా నలినీ నాగకేసరం
రజన్యాపలమానేన దద్యాద్రత్రచనాగరం
మాసాదూర్ధ్వంజాతరసంయథామాత్రంప్రయోజయేత్
శిరీషారిష్ట ఇత్యేషవిషవ్యాపద్వినాశనః॥

టీ॥ 200 తులములు (పచ్చిది 400 తు) దిరిశనపట్టను దెచ్చి నలియగొట్టి 4 ద్రోణముల (52 శేర్లు) నీటిలోబోసి 4 గవ వంతు మిగులునట్లు, కాచి వడపోసి చల్లారినతర్వాత 800 తులముల బెల్లమును పిప్పళ్ళు

ప్రేంకణము, చంగల్వకోష్టు, ఏలకులు, నీరుజేక, నాగకేసరాలు, పసపు, మ్రానిపసపు, గొర్జ, వీటిచూర్ణము ను ప్రత్యేకము నాలుగులములెత్తు చేసి పిండిచేసి మాసముగోలెం నిలువయుంచి తీసి పసి పోసి దేశకాలాదుల ననుసరించిన ప్రమాణముగ నుపయోగించిన సర్వ విషములను హరించును. దీనిని శక్తిహారిష్టయందురు. విషవ్యాపత్తులను పోగొట్టును.

శ్లో॥ పుష్యేణోత్పాట్య నిర్గుండీంతగరం మదనం విషం
దంశే దేయం విదారీంచ సర్వసర్పవిషం హరేత్॥

టీ॥ పుష్యమి నక్షత్రమందు నల్లవావిలి, గంధితగరము, మంగవేరు, నాభి నేలగుమ్మడు వీటిని తెచ్చి నూరి కాటునందు పట్టించిన సర్వవిషమును హరించును.

శ్లో॥ హరిద్రేద్వేశిలాతాలం ముస్తకం కుంకుమంజలైః
పిష్ట్వా దంశే లేపనేన విషం హరతిసర్పజం॥

టీ॥ పసపు, మ్రానిపసపు, మణిశిల, తాలకము, తుంగముస్తలు, కుంకుమ పువ్వు వీటిని నీటితో నూరి పాము కరచినచోట దట్టముగా పట్టించిన విషమును హరించును.

శ్లో॥ శ్వేతాపరాజితామూలం దేవదాలీయ మూలకం
వారిపిష్టం నస్యకర్మ కుర్యాత్సర్పవిషాపహం॥

టీ. తెల్లదింతెనవేరు, దావరదంగివేరు, వీటిని నీటితో నూరి నస్యముచేసిన సర్పవిషమునుహరించును.

శ్లో॥ వృశ్చికావీరణామూల కల్కంవా భానుమూలజం
కర్కటి కందకల్కంవా రక్తచిత్రేంద్రగోపజం
పథ్యాక్షౌద్రశిలాహింగు వచాపత్రమరీచజం
రోచనాకుంకుమాలక్తశిలాలోధ్రభవంతథా
అశ్వగంధామేఘనాదగృహధూమ పురోద్భవం
గుంజాఫలజకల్కంవా లేపాత్సర్పవిషాపహం॥

౧. తెల్లగరిజెము, ఆవిరిగడ్డ ఇటివేళ్ళు నూరగాని- తెల్లజిల్లేడువేరు నూరి గాని- అగాకంగిన్నెనూ కాని, [illegible] మూలము, అర్ధప్రుదుబంబు నూరిగాని, కరక్కాయ, తెల్ల- మణిశిల- [illegible] పత్రి- మి ర్యాలు- వీటిని నూరిగాని గోరోచనము, గంగముప్పప్పు, లక్క- మణి శిల- [illegible] వీటిని నూరిగాని పెన్నేరు- చిట్టివేరు- కరమాపము- మ హిషాక్షి- వీటిని గోమూత్రముతో నూరిగాని గురివెంద గింజలను నూరి గాని పాముకరచినచోట వేసిన విషమును హరించును.

శ్లో॥ కటుతుంబీమూలచూర్ణం గోమూత్రం పరిపేషితం
పాణిలేపాద్విషం హంతి సర్వజంతు ససంశయః ॥

టీ- చేదానపకాయవేర్లచూర్ణమును గోమూత్రముతో నూరి అరచేతులకు రాచిన సర్ప విషమును హరించును,

మృతసంజీవనీ నస్యము.

శ్లో॥ అహేర్దంష్ట్రితస్యస్య పుచ్ఛాగ్రంఛేదయేచ్ఛిరః
శుక్లం కృష్ణంపృథక్చూర్ణం భవేన్నస్యేన యోజయేత్
శుక్లం శుక్లేసవ్యనాసే కృష్ణం కృష్ణేచవామకే
మృతసంజీవనంహ్యేతత్కాల దష్టోపిజీవతి ॥

టీ- పసప్రవన్నె సర్పముయొక్కతోక, తలవేరుగా తెగనరికి రెండటిని చూర్ణించియుంచుకొనవలెను- ఆరెండు ఒకటి తెల్లగను- ఒకటినల్లగను ఉండును. శుక్లపక్షమునందు పాముకరచినవానికి కుడిముక్కునందు తెల్లని చూర్ణమును- కృష్ణపక్షమునందు కరచిన వాని యెడమముక్కునందు నల్లని చూర్ణమును నస్యము చేయవలెను. అట్లుచేసిన సర్పము కరచినవాడు జీవించును.

శ్లో॥ శిలాహింగువచావ్యోషా భయాత్వక్పత్రజం తథా
కులిశామూలజంవాపిలాంగలీ కందజంతథా
నస్యం సర్వవిషంహంతి భాస్కరస్తిమిరంయథా॥

టీ. మణిశిల - ఇంగిలీకం - నల్ల [illegible] - శిస్వ[illegible] - మిర్యాలు - కరక్కాయ - [illegible] ల్వనదళ్ళ - ఆ[illegible] - [illegible]ములుగాని లేక కాంచనమువే, [illegible]మునుగాని - [illegible]పమాన మునుగాని నస్యముచేసిన సర్పవిషము [illegible].

శ్లో॥ శ్వేతార్క కోరకం సమ్యక్ తద్దుగ్ధేన విమర్ధయేత్
బదరీఫలమాత్రేణ వటికాః కారయేద్భిషక్
యామేదశ్ప్రదాతవ్యా హాంత్యాశీవిషజం విషం

టీ. తెల్లజిల్లేడు మొగ్గలను గ్రహించి అవి గ్రుంచునప్పుడు కారుపాలను గ్గానులో నికి పట్టి వాటితో ఆమొగ్గలను బాగా[illegible]చేయవలెను, తర్వాత రేగు పండు ప్రమాణము మాత్రలుచేసి పాముక[illegible]వానికి ఝామునకు పది వంతున [illegible]. సర్పవిషము [illegible].

శ్లో॥ ఖదిరాదార్ ఖండయిత్వా భావ[illegible] [illegible]
రవి[illegible] [illegible]
పడ్వార[illegible]యా మేచ సర్పదష్ట [illegible] ॥

టీ. [illegible] కొట్టి జిల్లేడు పాలతో నేడుసార్లు భావనచేసి [illegible] - పాముక[illegible]వానికి [illegible] అరతులము వంతున [illegible] ము ఆరుసార్లు యివ్వవలెను. సర్పవిషము శాంతించును.

శ్లో॥ తూలఫలాల్యర్క పత్రాగ్రాంతద్దుగ్ధేన విమర్దయేత్
గుంజామాత్రాః వటీః కృత్వాచాచకూప్యాంత రేక్షిపేత్
యామేదశ్ప్రదాతవ్యాఘ్నంత్యాశీ విషజం విషం.

టీ. జిల్లేడాకుల కింద నెప్రల నంటుకొని యుండెడు దూదివంటి తెల్లనినూగు ను చేతితో గీచి తీసి జిల్లేడుపాలతో మర్దన చేయవలెను. దానిని గురి గింజప్రమాణముగ మాత్రలుచేసి గాజు సీసాలోపోసి యుంచవలెను. [illegible]టిని ఝామునకు పదివంతున పాముకరచినవానికిచ్చినయెడల సర్పదష్టుడు జీవించును. ఈమాత్రలు రెండునెలలు నిలువయున్న తర్వాత నిర్వీర్యము లగునుగావున రెండునెలలకొకసారి క్రొత్తమాత్రలను తయారుచేసి యుంచుకొనుచుండవలెను.

శ్లో॥ వచాకోశాతకీ [illegible] కుటజసంభవా
[illegible]ర్క మూల త్రికటు హింగూని పరిపేషయేత్
అజామూత్రేణ తత్పీతం హంతి సర్పభవం విషం॥

టీ॥ [illegible], కొడిశపేరు, [illegible], త్రికటుకమూలం, ఇంగువ, [illegible] సమముగా గ్రహించి మేక మూత్రములో నూరి పుచ్చుకొని సర్పవిషములను హరించును.

శ్లో॥ పూతీకరంజ మజ్జానం మజ్జానం కారవేల్లజం
పిష్ట్వాపిబేత్స సర్పిష్కం విషం హంతితు సర్పజం॥

టీ॥ తపసివిత్తులపప్పు, కాకరవిత్తులపప్పును, పాతనేతితో నూరి పుచ్చుకొనిన సర్పవిషమును హరించును.

శ్లో॥ గృహీత్వా కృష్ణశనకమూలచూర్ణం పలం బుధః
కరంజతైలకర్షేణ వటీంకృత్వా ముఖేన్యసేత్
అపిపీతం జభసి[illegible] సర్పసర్ప విషంహరేత్॥

టీ॥ 4 తులములు [illegible] కమూలము గ్రహించి దానిని ఒకతులము కానుగగింజల తైలములో మర్దనజేసి నోటిలో వేసికొని చప్పరించుచుండవలెను. మరియు దానినే నిమ్మకాయరసములో కలిపి త్రాగవలెను సర్వసర్ప విషములను హరించును.

శ్లో॥ మూలం హయారి దార్వ్యర్క లాంగల్యగ్నిభవం సమం
పిష్ట్వాజలేన తత్పీతం హంతి సర్పభవంవిషం॥

టీ॥ గన్నేరు- దేవదారు- జిల్లేడు- చన్నచెర్లగడ్డ- చిత్రమూలము- [illegible] వేళ్ళను సమముగా గ్రహించి ఉదకముతో నూరి పుచ్చుకొనిన సర్పవిషమును హరించును.

శ్లో॥ తిక్తకోశాతకీమూలం ముసలీమూల జంరసేన
యామే పలార్ధం త్రిఃపీత్వా హంతి సర్పభవంవిషం॥

టీ॥ చేదుబీరచెరు- నేలతాటిగడ్డలు- వీటిరసమును అరపలము రెండుతులముల వంతున ఒకయామములో మూడుసార్లు త్రాగిన సర్పవిషమును హరించును.

శ్లో॥ తిక్తకోశాతకీతి కతుంబీకారం జమూషకాన్
శిరీషబీజాన్ ప్రత్యేకకర్షమానాన్ విమర్దయేత్
గోమూత్రేణతతః పీతం సర్వసర్పవిషంహరేత్॥

టీ॥ చేదుబీరగింజలు, చేదుపొగింజలు, కానుగగింజలు, దిరిశనపుగింజలు వీటిని ప్రత్యేక మొక్కొకతులము వంతున గ్రహించి గోమూత్రముతో నూరి గోమూత్రములో గలిపి త్రాగిన సర్వసర్పవిషములను హరించును.

శ్లో॥ సోమరాజీ బీజచూర్ణం సకృద్గోమూత్రభావితం
గోమూత్రేణపలం పీతంహంతి సర్పధనంవిషం॥

టీ॥ వాలుగుతులముల్ల భావంచివిత్తులను గోమూత్రములో నానబెట్టి నూరి గోమూత్రములోగల్పి త్రాగిన సర్పవిషమును హరించును.

శ్లో॥ ఏకవింశతి వారంతు వభావయేద్దంతిబీజకం
జంభనీరైస్తుతాం వర్తిం నేత్రేదం శేంజయేద్బుధః
మనుష్యలాలయాతత్తు సర్వసర్పవిషం హరేత్॥

టీ॥ నేపాలపు పప్పును ఇరువదియొక్కసారి నిమ్మపండ్లరసముతో భావన జేసి కణికనుజేసి నీడనారబెట్టి పాముకరచినవానికి దానిని ఉమ్మినీటితో నరగదీసి కన్నులయందు బెట్టినను కాటునందురాచినను విషమును హరించును.

శ్లో॥ లజ్జాలుమూలం నీల్యావామూలం స్వచ్ఛేనవారిణా
పీతం సర్పవిషం హంతి లేపాద్గుంజాఫలం తథా॥

టీ॥ అత్తిపత్తివేరునుగాని నీలివేరునుగాని మంచినీటితోనూరి త్రాగిన సర్పవిషమును హరించును. మరియు తెల్లగురిగింజ పప్పులను అరుగదీసి కాటునందు వ్రాసిన సర్పవిషమునుహరించును.

శ్లో॥ గోమూత్రైర్నరమూత్రైర్వాపురాణే నఘృతేనవా
హరిద్రాపానమాత్రేణ విషం హంతి చరాచరం॥

టీ॥ పసపుమాత్రముగు గోమూత్రములోగాని మూత్రములోగాని ప్రాశ చేయుటలోగాని నిస్సి ప్రమ్ము[illegible] పాడ [illegible] విషము [illegible]

శ్లో॥ గృహధూమం హరిద్రే ద్వేసమూలం తండులీయకం
పీతం సర్పవిషం హంతి ఘృతాక్తం ఘృతాన్వితం॥

టీ॥ ఇంటిబూజు, పసపు, మ్రానిపసపు, చిఱ్ఱికూర వేళ్లు నెయ్యితో గూడి ప్రాగిన సర్పవిషము హరించును.

శ్లో॥ మూలంతు శ్వేతగుంజాయా వక్త్రస్థం విషనాశనం
పాత్రాద్రవేణ తన్మూలం పానే విషహరం మతం॥

టీ॥ తెల్లగురివెంద వేరును నోటిలో నుంచుకొని రసము మ్రింగుచుండినను, లేక బియ్యపు కడుగు నీరుతో గూడ ప్రాగినను విషము హరించును.

శ్లో॥ ఇంద్రవారుణికా మూలమీశ్వరస్యచ మూలకం
తండులీయక మూలంచ మత్స్యాక్షం పుత్రజీవికం
భానుమూలం టంకణంవా భృంగరాజస్యమూలకం
త్రిశూల్యనంతమూలంవా, ముసలీకటుకీభవం
నాగదిందుకమూలం వామూలంవారిష్ట సంభవం
పిష్ట్వాజలేన సంపీతం విషం సర్పభవం హరేత్॥

టీ॥ చేదుపుచ్చ వేరునుగాని, ఈశ్వరి వేరునుగాని, చిఱ్ఱి వేరునుగాని పుత్రజీవి పండ్లు పప్పునుగాని, తెల్లజిల్లేడు వేరునుగాని, వెలిగారమునుగాని, గుంట గలగర వేరునుగాని, త్రిశూలియను వాని వేరును, తిప్పతీగె వేరునుగాని, నేలతాడిగడ్డలు కటుకరోహిణినిగాని నాగముషిణి వేరునుగాని కుంకుడు చెట్టు వేరునుగాని నీటితో నూరి ప్రాగిన సర్పవిషము హరించును.

శ్లో॥ బలాబీజం శగ్గమాత్రం పిష్ట్వాకాంజికయోగతః
యామేపీతంతు షడ్వారం దర్వీకర విషంహరేత్॥

టీ॥ చేరామట్టిగింజలను తులమ్ము గ్రహించి కాంజికముతో నూరి ప్రాగవలెను ఇట్లు ఝామునకు 6 సార్లు ప్రాగిన త్రాచువిషము హరించును.

శ్లో॥ నిశామధ్వాజ్యకుష్ఠంనాముసలీరసటంకణాః
నరమూత్రం పిబేదాశు విషంసర్పభవం హరేత్ ॥

టీ॥ పసపు- తేనె- నెయ్యి- చెంగల్వకోష్టు వీటిని కల్కముజేసిగాని- నేల తాటిగడ్డల రసమునందు వెలిగారమునుగల్పిగాని- పాము కరచినవెంటనే నరమూత్రమునుగాని త్రాగిన సర్పవిషమును హరించును.

శ్లో॥ గోక్షీరక్వథితే కుష్ఠనిశే సర్పవిషాపహే

టీ॥ చెంగల్వకోష్టు- పసపు- వీటిని పాలతో కషాయముకాచి పుచ్చుకొనిన సర్పవిషమును హరించును.

శ్లో॥ రాజవృక్షస్య చంద్రాహ్వాం శుక్లాం కృష్ణం పృథక్పృథక్
శుక్లేదష్టస్తతశ్ఛుక్లం చతుర్వింశతిభిస్సహ
పిష్ట్వా మరీచైః కృష్ణే తు దష్టః కృష్ణత్వచం తథా
పీత్వాముచ్యేతాహి విషాత్ కథిత హారమేఖలే

టీ॥ తెల్లరేలచక్కను నల్లరేలచక్కను దెచ్చి వేరువేరుగా జాగ్రతపెట్టవలెను. శుక్లపక్షమందు పాము కరచినవాడు తెల్లరేలచక్కను. కృష్ణపక్షమందు పాముగరచినవాడు నల్లరేలచక్కను ఇరువదియొగు మిర్యాలతో గలిపి నూరి నీటిలోగల్పి త్రాగిన సర్పవిషమునుండి విడువబడునని హారమేఖల యను గ్రంథమున జెప్పబడినది.

అమృతాగదము.

శ్లో॥ అమృతాంనాగమల్లీంచ వల్మీకాంకోలచాలికాః
చండాలీంతిందుకీంచైవ శంఖిచాన్మర్దయేజ్జలైః
అరిష్టబీజమానేన సేవయే దుష్ణవారిణా
రాజిలానాం విషం హంతి పథ్యంచోష్ణోదకాంధసం॥

టీ॥ తిప్పతీగవేరు- నాగమల్లెవేరు- పుట్టపాదరువేరు- ఊడుగవేరు- వస్త్రగాలితపువేరు- నీలివేరు- ముషిణివేరు- మిర్యాలు- వీటిని సమానముగా గ్రహించి నీటితోనూరి కుంకుడుగింజంత ప్రమాణముగా మాత్రలుచేసిన

గిత్తనాగ్రహ్మి గోళ్ళను చందావంతున సేవించిన పెంకుల విషమును నాగముకోరాలలో మారి చుము. పథ్యము జరియన్నము. వేడినీరు. తాతిగెను. నాగమల్లెవేళ్ళు ౧ తులము. సన్నావాలు తులములో ఎనిమిదవవంతు కలిపినూరి గంజిలో కలిపి ఇచ్చుచుండిన త్రివిధ సర్పవిషమును హరించును.

మరియు. తెల్లఉలిమిడివేళ్ళు అరతులము. సన్నావాలు 1/8 తుల॥ నూరి అయిదు తులముల నీటిలో కలిపి ఇచ్చిన త్రివిధ విషమును హరించును.

మరియు. సుగంధివేళ్ళు. కాండ్రేగుచెక్క. ఈశ్వరిచేరు. పాలతీగెవేళ్ళు. గచ్చవేళ్ళు. పాలకొడిశచెక్క. మిర్యాలు వీటిని సమభాగములుగ గ్రహించి నేతిబీరకాయల రసముచే నూరి ఒకతులముగింజంత మాత్రలు చేసి 3 గంటలకొక మాత్రవంతున నీటిలో కల్పి ఇచ్చుచుండిన విషమును హరించును. ఈమాత్రలు 3 మాసములు దాటినతర్వాత పనికిరావు.

మరియు. ఈశ్వరిచేరు 1/2 తులము. కొన్నెములగేరు 1/8 తులము. సన్నావాలు 1/8 తులము నూరి నీటిలో కల్పి ఇచ్చిన విషమును హరించును.

మరియు, జామచెక్క 1/2 తులము వేపవేరుచెక్క 1/2 తులము సన్నావాలు 1/8 తులము నూరి నీటిలో కల్పి ఇచ్చిన విషమును హరించును.

మరియు, తూరుపుబుడమవేరు 1/2 తులము దిరిశనచెక్క 1/2 తులము నూరి నీటిలో కల్పి ఇచ్చిన విషమును హరించును.

మరియు, ఆగాకరదుంప 1/2 తులము నాకిదొండదుంప 1/2 తులము సన్నావాలు 1-8 తులము వీటినినూరి నీటితో కలిపి ఇచ్చిన విషమును హరించును.

మరియు అడవిగోగివేరు అరతులము సన్నావాలు తులములో 8వ వంతు నూరి నీటిలో కలిపి ఇచ్చిన విషము హరించును.

మరియు పుత్రజీవివేరు అరతులం శీతాఫలపువేరు తులములో నాలుగవవంతు సన్నావాలు తులములో 8వ వంతు నీటితో నూరి యిచ్చిన విషమును హరించును.

మరియు నాగముషిణివేరు అరతులం, తెలుసాకు అరతులం మిర్యాలు పావుతులం నీటితో నూరి త్రాగించిన విషమును హరించును.

మరియు తుమ్మిచెట్టు మిర్యాలు సమభాగములుగ నూరి రసముతీసి పాముకరచిన వెంటనే 5, 6 చెంచాలు కండ్లలో వేయవలెను. కరచిన 10, 15 నిముషములలో నైనను ముక్కుల నిండు 1, 2 చుక్కలు వేసినచో విషము నివర్తించును. ఈ గుండువల్లపులు నూరి రసముతీయుటకు అవకాశము లేనియెడల ఆ గింజలను నోటిలో బాగా నమిలి గుడ్డలో వేసి రసము కండ్లలో పిండవలెను. గుణము నిస్సందేహముగ కనుపించును. విషలక్షణములు వృద్ధిపొందనీయక ఆపును. రక్తపెంజర కరచినయెడల పైరసమునే 5, 6, పాళ్లు కండ్లలో వేసినచో మంపులుగాకుండ కాపును. వచ్చినను వెంటనే తగ్గించి ఉపద్రవము రాకుండ జేయును. ఈచికిత్సలు చేయుచు తెల్లజిల్లేడాకుల రసముకూడా ముక్కులలో పోయుట చాలామంచిది.

మరియు. నేలవేము 1 తులము- నాగమల్లె 1 తులము జిట్టివరగోగు 1 తులము నాగముషిణి 1 తులము కలిపి నూరి నీటిలోకల్పి త్రాగించిన త్రివిధ సర్పవిషముల హరించును. నాభిని అరుగదీసి కళికము కొద్దిగ వేయవలెను.

మరియు, కచ్చిపసపు 1 తులము ఈశ్వరి అరతులము నూరి పాలలో గలిపి ఇచ్చిన విషమును హరించును.

మరియు 5 తులముల పొగాకును పదితులముల నీటిలోకల్పి రసముతీసి వడపోసి దానిని త్రాగించిన విషమును హరించును. పండ్లు కట్టియున్న నోరు తెరచి పోయవలెను. గుటకపడనియెడల నస్యము చేయవలెను.

మరియు, దిరిశనపువ్వు చూర్ణము 1/2 తులము నేయి రెండుతులములు గలిపి ఇచ్చిన విషమును హరించును.

మరియు- నాగముషిణివేరు $\frac{1}{2}$ తులము సన్నాలు $\frac{1}{4}$ తులము నూరి నీటిలోగలిపి ఇచ్చిన విషమును హరించును.

మరియు, దుష్టపువేరు $\frac{1}{4}$ తులము జిల్లేడువేరు $\frac{1}{4}$ తులము సన్నాలు $\frac{1}{4}$ తులము నీటితోనూరి త్రాగించిన విషమును హరించును.

ఉష్ణపాములకు (తాడిగిరి)

తిప్పతీగె వాయువిడంగము మాదీఫలము ఆముదపువేరు సైంధవలవణము నేలవుసిరి వేరు జిల్లేడుపువేరు తెల్లజిల్లేడు వేరు మిర్యాలు కలిపిని సమభాగము గ్రహించి నీటిలోనూరి కుంకుడుగింజలంత మాత్రలుచేసి సేవించిన ఉష్ణపాము విషమును హరించును; పథ్యముచప్పిడి 3 రోజులవరకు

సర్పవిషమున కంజనములు.

కుంకుడుపండు 1 భాగము మంగవిత్తులు 4 భాగములు మిర్యాలు $1\frac{1}{2}$ భాగములు కలిపిని నిమ్మపండు రసముతో నూరి కణికలుచేసి కలితోగాని నిమ్మపండు రసముతోగాని నూరి అంజనము వేసిన సర్పవిషములను సన్నిపాతములను హరించును.

లవంగములు ఆవాలు మిర్యాలు [illegible] కోడిపుచ్చ రసముతో నూరి కణికలుచేసి నీటితో నరగదీసి కన్నులయందు ప్రమాణముగనుంచిన పాము పురుగు విషములను హరించును. కుంకుడుపండు నరగదీసి కన్నులయందువేసి పైయోగములలో నొకదానిని త్రాగించిన సర్పవిషమును హరించును.

పుత్రజీవి యోగము.

శ్లో॥ పుత్రజీవిఫలే మజ్జాంశీతతోయేన పేషయేత్
లేపనేచాంజనేపానే నస్యే సర్పవిషాపహం॥

టీ॥ పుత్రజీవి కాయలలోని గుజ్జును శీతోదకముతో నూరి కాటునందు లేపన కన్నులయందు అంజనము, త్రాగుట, నస్యము అనువానిని చేసిన సర్ప విషమును హరించును.

శ్లో॥ జలేనలాంగలీ కందో నస్యాత్సర్పవిషాపహః
గోక్షీరై రజనీక్వాథం పిబేత్సర్పవిషాపహం॥

టీ॥ చన్నచక్కగడ్డను నీటితో నూరి నస్యము చేసి ఆవుపాలలో పచ్చిపసుపు వేసి కషాయము కాచి త్రాగించిన సర్పవిషమును హరించును.

శ్లో॥ అశ్వగంధా మేఘనాదో గోమూత్రే మహిసాక్షికం
గృహధూమయుతం లేపో శివకర విషాపహం ॥

టీ. పెన్నేరు, చిర్రివేరు, మహిసాక్షి, గుగ్గిలము, కరదూపము వీటిని గోమూత్రముతో నూరి కాటునందు లేపనజేసిన సర్పవిషమును హరించును.

శ్లో॥ పంచాంగమశ్వగంధాయాశ్ఛాగ మూత్రేణ పేషయేత్
లేపాత్పానాన్నసందేహో నానావిష వినాశనం.

టీ. పెన్నేరుమూలమును మేకపంచితముతో నూరి లేపన జేసినను త్రాగినను సర్వసర్పవిషములను హరించును.
మరియు అమావాస్య ఆదివారమునాడు భూతాంకశపువేరును దెచ్చి యుంచి కాటునందు నీటితో నరగదీసి రాచి దానినే మూడు నూనె బొట్లు కలిపి త్రాగిన సర్వసర్పవిషములను హరించును.

శ్లో॥ తండులీయక మూలేన గృహధూమేన చైకతః
క్షీరేణ సఘృతం సిద్ధం సమస్తవిషహృత్పరం ॥

టీ. చిర్రివేళ్ళు, కరదూపము, ఆవుపాలలో గల్పి పాలుగవవంతు మిగుల కాగాచి వడపోసి దానిలో ఆకషాయప్రమాణము ఆవునేయిని బోసి నేయి మిగులునట్లు కాచి యుపయోగించిన సర్వసర్ప విషములను హరించును,

పాముకాటువాపు చికిత్స.

జిల్లేడాకునుగాని మారేడాకునుగాని నూరి కలితో నుడికించి మూడేసి కట్లు కట్టి తర్వాత జిల్లేడుపాలు పుట్టపాదరాకు జిల్లేడాకు వీటి రసములతో మిర్యాల చూర్ణము కలిపి వాపుపై రాచిన పాముకాటువలన గలిగిన వాపు హరించును.

పాముకాటు కురుపులు.

జముడువేరు, పుట్టపాదరవేరు, జిల్లేడువేరు, నాగమల్లెవేరు, తీగ ముషిణివేరు, పరిగెవేరు, ముషిణిచిగుళ్లు, వీటిని సమభాగములుగ గ్రహించి మెత్తగానూరి ముద్దచేసి చిట్టాముదములో గలిపి లేహ్యపక్వముగ నుడికిం

చిఱుంక మిర్యాలు, వంగల్యకోష్టు, కాచు, పటిక మార్నమును 3 భాగములు, లింగిలమార్నమును 8 భాగములు కలిపి మర్దించి గాయముపై వేసి కట్టు కట్టిన పాముకాటువలన కలిగిన గాయము మానును. కల్మషమున్న కోత ముందు చేయవలెను.

విషము కక్కుటకు. ✕

కుంకుడుచెక్కలను కుంకుడుగింజలను సేవించిన విషము గక్కుదురు -

ప్రభావతీ వటుకములు.

శ్లో॥ హరిద్రానింబపత్రాణి పిప్పలీ మరిచానిచ
విడంగం భద్రముస్తాచ జీరకం విశ్వభేషజం
త్రికటుస్సైంధవం కృష్ణం విషంపాఠాహరీతకీ
ఏతాని సమభాగాన్యజమూత్రేణ పేషయేత్
చణకప్రమాణ వటికాశ్ఛాయా శుష్కాశ్చకారయేత్
ఏకాముష్ణోదకైః పీత్వా విషూచించవ్యపోహతి
లూతావిస్ఫోట భేదంచ గోమూత్రేణ విలేపయేత్
ఉష్ట్రమూత్రేణ సేవేతసర్పదష్ట విషంహరేత్
నాసారక్త ప్రవాహేతు శ్రీగంధేన సమం పిబేత్
అర్కక్షీరయుతాలేపాద్వృశ్చికాది విషంహరేత్
హంతి పుష్పంచ పటలం రంభాకందరసాన్వితా
కాకమాచీరసైః పీతాతి మిరాణి వినాశయేత్
నీలికాయారసైర్యుక్తా రక్తాంగత్వం వినాశయేత్
గుడేనమిశ్రితా భుక్త్వా వాతరోగం వినాశయేత్
భృంగరాజరసైః పీత్వా శిరసోదాహనుద్భ్రశం
తండులోదక సమ్మిశ్రా కాసశ్చచ్ఛర్దిం వినాశయేత్
గోమూత్రేణయుతా పీతాప్లీహారోగం వినాశయేత్

ఛాగక్షీర సమాయుక్తా వటికాంచాశ్వగంధికాం
పీతామండల పర్యంతం యత్నేనం పరంనాశయేత్

టీ. త్రాణిపసప్పు- వేపాకు- పిప్పళ్ళు- మిర్యాలు- వాయువిడంగాలు- భద్రముస్తలు, జీలకఱ్ఱ, శొంఠి, చిత్రమూలము, సైంధవలవణము, చంగల్వకోష్టు, తాభి, చిరుబొద్ది, కరక్కాయ, వీటిని సమభాగములుగ గ్రహించి మే॥ పంచితముతోనూరి, శనగగింజలంత మాత్రలు జేసి నీడ నెండించి యందొక దానిని ఉష్ణోదకముతో సేవించిన విషూచిని, ఆవుపంచితముతోనూరి లేపనచేసిన లూతవిస్ఫోటక వ్రణములను, 8 మాత్రలను చల్లతో సేవించిన సర్పవిషమును; మంచిగంధరసముతో సేవించిన అతిగరక్తము విడచుటయును- జిల్లేడుపాలతో చాది రాచిన తేలు మున్నగు వాని విషములను- ఆడొటిగస్వరసముతో చాది కన్నులయందుంచిన కంటి పువ్వులను పొరలను కామంచియాకురసముతో సేవించిన తిమిర రోగములను లొద్దుగరసముతో సేవించిన సర్వాంగములనుండి గర్భము కారుటయును, బెల్లముతో సేవించిన వాత రోగములను గుంటగలగరసముతో సేవించిన తలమంటను, చిత్రియాకురసముతో సేవించిన కష్టసాధ్యములగు దగ్గులను, ఆవుపంచితముతో సేవించిన ప్లీహరోగములను, పటికమూర్ణము, పన్నీరు చూర్ణము కలిపిన మేకపాలతో నలుబదిరోజులు సేవించిన క్షయరోగమును పోగొట్టును. ఇది అనేక ప్రభావములు గలది గనుక ప్రభావతి వటి యందురు.

పురాణసర్పి స్స్వరూపము.

శ్లో॥ దశవర్షాత్పరం సర్పిః పురాణమితి కథ్యతే
దేయం సర్పవిషార్తానాం సర్వస్థాన విషాపహం॥

టీ. పదిసంవత్సరములనుంచి నిలువయుంచియున్న నెయ్యిపురాణసర్పి (పాత నెయ్యి] యని చెప్పబడును. దొరకినంత ఆవునేతిని దృఢమైన కుండ యందుబోసి పిడుచీరమున్నలిచ్చి భూమిలో నాలుగుమూరలలోతున పాతిపెట్టి పూడ్చివేసి పదిసంవత్సరములు గడచినతర్వాత తీసి జాగ్ర

[illegible]
[illegible]
[illegible]

విషసమబలచికిత్స.

శ్లో॥ యదస్య తత్సమబలం ద్రవ్యం తద్వినాశయేత్
సమహీనబలం ద్రవ్యం వారయేన్నబలవత్తరం
ఆహుశ్చైవ మునయస్సర్వే భిషజశ్చ పురాతనాః
ప్రతియోగి సమాలక్ష్య ప్రతియోగీ నివర్తతే
హరిణాహన్యతే హస్తీ హరిణేన కదాపిన
జంబుకాః పరిభూయంతే శ్వభిస్సార్ధం స్వజైర్నహి
విషమేకవిధం హన్యాద్విషమన్యత్తథాగుణం
అతోభిషగ్భిస్సంప్రోక్తం విషస్య విషమౌషధం
యాన్యేకంజనయేద్ద్రవ్యం లక్షణానితతోపరం
కురుతేయదితాన్యేవద్వయం సమబలామతం
మంత్రౌషధప్రయోగేణ యది దష్టోన జీవతి
క్షీరక్షౌద్రఘృతైర్యుక్తం ద్విగుంజం పాయయేద్విషం
స్వేదయేత్తీక్ష్ణశస్త్రేణ దంశస్థానే భిషగ్వరః
విషేణలేపయేత్తత్ర కాలదష్టోపిజీవతి॥

టీ. ఏదైనను ఒక ద్రవ్యమువలన గలిగిన వికారముల నణచవలయునన్న దా
నితో సమానమగు బలముగల ద్రవ్యమే దానిని నణచునుగాని దాని
కంటె బలము తక్కువగల ద్రవ్యము దానిని తగ్గించలేదు. ఇట్లని ప్రాచీ
నులగు ఋషులందరు చెప్పియున్నారు. తనతో సమానబలముగల శత్రు
వునుజూచి తాను లొంగునుగాని తనకంటె తక్కువగు శత్రువునుజూచి
లొంగుట లోకమునందాచారములేదు. ఎట్లన్న, ఏనుగు సింహమునకు
లోబడునుగాని లేడికి లోబడదు. నక్కలు మంచికుక్కలకు లోబడు

గాని మేకలకుగాని పెట్టవలెను. అట్లే విషముకూడ తానే సమానమగు విషమునకు భోజనముగా ఇయ్యకూడదు. అందుచేతనే వైద్యులు విషమునకు విషమే ఔషధముగా చెప్పియున్నారు. ఒకద్రవ్యము చేయుపనులనే వేరొకద్రవ్యముకూడ చేయునెడల ఆరెండు ద్రవ్యములు సమబలములని చెప్పబడును. కనుక పాముకరచినవాడు మణిమంత్రౌషధాదులచే జీవించనియెడల పాలు తేనె నెయ్యి అనువానిలో రెండు గురిగింజల ప్రమాణము స్థావరవిషమును కలిపి త్రాగింపవలెను. కాటునందు కత్తితోకోసి మాంసము ముక్కను తీసివేసి స్థావరవిషమునునూరి లేపనము చేయవలెను. ఇట్లుచేసిన సర్పదష్టుడు జీవించును.

సర్పదష్టునకు సర్పదంశనవిధి.

శ్లో॥ సర్పదష్టో యదా నష్టస్తం సర్పో దంశతే స్వయం
మ్రియతే చ తదా సర్పః దష్టో నిర్విషతాం వ్రజేత్ ॥

టీ॥ పాముచే కరువబడినవాడు ఉపాయాంతరములచే జీవించక పనిపోయిన యెడల వెంటనే ఆపాముచే గాని వేరొకపాముచే గాని కరపించిన యెడల వాడు జీవించును. సర్పము చచ్చును.

సర్పదష్టునకు జలచికిత్స.

శ్లో॥ సర్పదష్టస్య నశ్యంతి ప్రాయో శ్యేషాం మతం త్వితి
అత స్తన్మతమాశ్రిత్య వక్ష్యే జలచికిత్సితం
సర్పదష్టస్య సంజాతే నిరుచ్ఛ్వాసేచ విస్మృతౌ
హృదయస్పంద నేత్రభ్రష్టే నాడీనాంగమనే గతే
నష్టేచ చరణాద్యంగ చాలనే నిశ్చితే మృతౌ
ఉపవేశ్య తతో మూర్ధ్ని జలధారాం ప్రపాతయేత్
ద్విశతం త్రిశతం వాపి చతుశ్శతమథాపివా
తథా పంచశతం వాపి ఘటానాం శీతలంబుభిః
సేకం కృతే తతస్సమ్యక్ దష్టో ప్రాణితి యత్నతః

అసంజాతేతతః ప్రాణి రోమాంచే నాపిదంశకే
సుధాశర్కరయాలిప్తకుడ్యావరణరక్షితే
జలేత్రిదివసం రక్షేత్ నావాఃపూర్ణే చ భాజనే
దష్టేష్వపి ప్రాణోయద్యస్తి బుద్బుదాస్సంభవంతిహి
బుద్బుదానసమాయాంతి యది తస్యమృతిర్ధ్రువా
బుద్బుదే దృష్టమాత్రేతు విలంబ్యఘటికాం బుధః
అపనీయజలాద్ధారాం పునశ్శిరసిపాతయేత్
ప్రాణస్తేనసమాయాతి దష్టోముచ్యేత మృత్యుతః
ఇతిధన్వంతరిమతం సిద్ధనాగార్జునఃపునః
దివసానవ ఇత్యాహజలే సంవేశనాయహై!

టీ. పాముకరచినయడలతరచుగా మృతికలుగదని కొందరి మతమైయున్నది. అందువలన ఆమతమునను సరించు వారాచరించుజలచికిత్సను జెప్పుచున్నాను. పాము కరచినవానికి స్మృతితప్పి నిశ్వాసోచ్ఛ్వాసము లాగిపోయి హృదయస్పందన మాగి నాడీగమన ముడిగి కరచరణాద్యంగ ప్రత్యంగ చలనము నశించి మృతుడైనట్లు నిశ్చయించిన తర్వాత చక్కగా కూర్చుండబెట్టి వానినెత్తిన ఇన్నూరు, లేక మున్నూరు లేక నన్నూరు లేక యేనూరుబిందెల శీతలోదకమును ధారగాపోసిన వానిశరీరమున ప్రాణము లేతెంచును. ఇటుల చేసినను ప్రాణమురాక శరీరమున గగుర్పాటు గలుగకయున్నయెడల నొకగచ్చుతొట్టికిగాని మఱియొకతొట్టికిగాని నిండనీరు నింపి ఆనీటియందు సర్పదష్టుని మూడహోరాత్రము లుంచవలెను. ఉదకధారాసేచనవలన గగుర్పాటు శరీరమున కలుగక పోయినను నీటియందు మూడు దినము లుంచుటవలన శరీరమున ప్రాణములున్నయెడల నీటిలో బుడగలు పుట్టును. అట్లు బుడగలు రాని యెడల వాడు నిశ్చయముగా చచ్చినవాడని తెలిసికొనవలెను. బుద్బుదములు నీటియందు కనుపించుట యారంభమయిన యెడల శరీరమున ప్రాణము లాసన్నమగుచున్నవని తెలియవలెను. బుద్బుదములు ప్రారంభించిన తర్వాత నీటియందొక గడి

[illegible] క్రమముగా ప్రాణములు [illegible] మాత్రము [illegible] చెప్పియున్నారు.

పథ్యాపథ్యములు

శ్లో॥ అన్నపాన విధాన్య ముఖధార్య శుభాశుభం
శుభం దేయం విషార్తాయ విరుద్ధేభ్యశ్చ వారయేత్
ఫాణితం శిగ్రుసౌవీరమజీర్ణాధ్యశనం తథా
వర్జయేచ్చసమాశీన నవధాన్యాదికం గణం
దివాస్వప్నం వ్యవాయంచ వ్యాయామం క్రోధమాతపం
సురాతిలకులత్థాంశ్చ వర్జయేద్విషాతురః ॥

టీ. అన్నపానవిధియందు [illegible] మంచి చెడ్డలు విచారించి విషార్తునికి మంచివాని నివ్వవలెను. చెడువాని నివ్వరాదు. చెరుకుపానకము- మునగ, పుల్లకలి, అజీర్ణాశనము, అధ్యశనము, నవధాన్యాదిగణము, పగటినిద్ర, స్త్రీసంగమము, వ్యాయామము, క్రోధము, ఎండ, కల్లు, నువ్వులు, ఉలవలు వీటిని విసర్జించవలెను.

శ్లో॥ ప్రలేపాద్యైశ్చ నిశ్శేషం దంశాదుద్ధరేద్విషం
భూయో వేగాయ జాయేత శేషం దూషీ విషాయ చ॥

టీ. ప్రలేపము మొదలగువానిచే కాటునుండి విషమును సంపూర్ణముగా తీసి వేయవలెను. కొంచెము మిగిలినను తిరిగి వేగములను జేయుటగాని దూషీ విషముగా పరిణమించుటగాని సంభవించును.

శ్లో॥ ఏవమాప్తైర్భిషగ్భిస్తైః క్రియాయోగైశ్చ యత్నతః
విషేహృతగుణే దేహాత్ యదా దోషః ప్రకుప్యతి
తదాపవనముద్వృత్తం స్నేహైర్వ్యస్యముపాచరేత్
తైలమత్స్యకులత్థామ్లవర్జ్యైర్వ్యవహారాయుతైః

పిత్తజ్వరహరైః పిత్తం కషాయస్నేహవస్తిభిః
కఫహారగ్వధాద్యేన సక్షౌద్రేణ గణేనతు
శ్లేష్మఘ్నైరగదైశ్చైవ తిక్తరూక్షైశ్చభోజనైః
సితా వైగంధికో ద్రాక్షా పయస్యామధుకంమధు
పానేనమూత్రపూతాంబుప్రోక్షణం నాంత్యహర్షణం
సర్వాంగాభిహతేయుంజ్యాత్తథాశంకావిషార్దితే
కర్కేతనం మరకతం వజ్రం వారణమౌక్తికం
వైడూర్య గర్దభమణిం పిచుకం విషమూషికాం
హిమవద్గిరి సంభూతాం సోమరాజీం పునర్నవాం
తథాద్రోణాం మహాద్రోణాం మానసీంసర్పజంమణిం
విషాణివిషశాంత్యర్థం వీర్యవంతిచ ధారయేత్
ఛత్రీఝర్ఝరపాణిశ్చ చరేద్రాత్రౌ విశేషతః
తచ్ఛాయాశబ్దవిత్రస్తాః ప్రణశ్యంతిభుజంగమాః

టీ- పూర్వము చెప్పినరీతి ఔషధములు మంత్రములు ఇతర క్రియలు మున్నగు గుణానిచే విషగుణము హరింపబడిన తర్వాత వాతము ప్రకోపించిన, మాంస, చేపలు, ఉలవలు, పులుసు, వీటికంటె భిన్నములైనవియు విషహరద్రవ్యములతో కూడినవియునగు స్నేహము, స్వేదము మున్నగు వానిచే దానిని హరించవలయును- పిత్తమును- పిత్తజ్వరహరములయిన కషాయము- స్నేహము, వస్తి వీటిచేహరించవలెను- కఫమును తేనెతో కూడిన ఆరగ్వధాదిగణద్రవ్యములచేతను శ్లేష్మహరాగదములచేతను, చేదు, రూక్షము గల భోజనములచేతను హరించవలెను. చక్కెర- చందనము- ద్రాక్ష- క్షీరకాకోలి- అతిమధురము- తేనె వీటిని కల్కము చేసి త్రాగించవలెను- మరియునీటియందు గోమూత్రమునుగల్పి శరీరమున చల్లుట- ఖతిమిలాడుట- సంతోషపెట్టుట అనునవి సర్వాంగాభిహతుని యందును, శంకావిషముచే పీడింపబడినవానియందును ఉపయోగించవలెను- మరియు కర్కేతనమను మణి, గరుడపచ్చ- వజ్రము, గజకుంభ

[illegible] విషమూషిక - హి [illegible] ప్రాణమను [illegible] విషము - [illegible] మాసియును [illegible] విషశాం తికై [illegible] ధరించియుండవలెను - రాత్రియందు గొడుగు [illegible] ధరించి [illegible] యుండవలెను - గొడుగు [illegible] జలపూర్ణ [illegible] మూలు [illegible] నగత్తును.

నిర్విషలక్షణము.

శ్లో॥ ప్రసన్నదోషం ప్రకృతిస్థధాతుం
అన్నాభికాంక్షం సమమూత్రజిహ్వం
ప్రసన్నవర్ణేంద్రియచిత్తచేష్టం
వైద్యోఽవగచ్ఛేదవిషం మనుష్యం

టీ॥ వాతాది దోషములు నిర్మలావస్థనుపొంది రసాది ధాతువులు స్వస్వభావ గుణములు గలవై యుండి నాలుక మూత్రము నిర్మలములై శరీరవర్ణము, ఇంద్రియములు మనస్సు శరీరవ్యాపారములు పరిశుద్ధిజెంది రోగి ఆహారము కోరుచున్న యెడల వానిని నిర్విషునిగా తెలిసికొనవలెను.

అష్టఫణినిదానము

ఆదివారమునాడు కరచినపాము అనంతుడనబడును. అది కరచినచోట వాపలు విషముండును గావున మోకాలుమీద అ ఆ ఆ యను యక్షరములను వ్రాసి "ఓం అనంత హ్రాం హ్రీం విజయావిజయా స్వాహా" అను మంత్రముతో నభిమంత్రించిన విషము దిగును. మరియు నీమంత్రముతోనే ఉప్పును నూనెను మంత్రించి త్రాగించిన ఆపామువిషము దిగును.

సోమవారమునాడు కరచినపాము వాసుకియనబడును. అది కరచినచోట వాపలు విషముండును. కావున మోకాళ్లమీద అ ఆ అ యను యక్షరములను వ్రాసి "ఓం వాసుకి వాసుకి వాసుకి హ్రాం హ్రీం విజయాయ స్వాహా" అను మంత్రముతో మోకాళ్లమీద దిగమంత్రించి ౫ కర

కొబ్బరియల మార్గములోనే పెయ్యగలిపి మంత్రించి త్రాగించిన సోమవారమునాడు కరచిన వాసుకియను పాము విషము దిగును.

మంగళవారమునాడు కరచినపాము తక్షకుడనబడును. అదికరచినచోట వెలుపల విషముండును. కావున కంఠస్థానమందు ని ఓ ఏ యను యక్షరములను వ్రాసి "తక్షక తక్షక తిక్ష్ణ హుం హ్రీం హ్రీం హ్రీం విజయాయ స్వాహా ఫట్ స్వాహా దిగు దిగు ఓం గురుప్రసాదం" అను మంత్రముతో నభిమంత్రించి వేపాకులు దానికి సరియగు నీరుపోసి మంత్రముతో మంత్రించి త్రాగించిన మంగళవారమునాడు కరచిన తక్షకుడనే పాము విషము దిగును.

బుధవారమునాడు కరచినపాము కర్కోటకుడనబడును. అది కరచిన చోట దాపల విషముండును. కావున నాభిస్థానమందు హుం యను యక్షరము వ్రాసి "కర్కోటక హిలిహిలి విజయా విజయాస్వాహా ఓంగురుప్రసాదం" అని నాభియందు నభిమంత్రించి ఉప్పు మిరియాలు పిడినిమాడు నీళ్లలో కలిపి మంత్రించి త్రాగించిన కర్కోటకుని విషము దిగును.

గురువారమునాడు కరచినపాము పద్మకుడనంబడు. అదికరచినచోట వెలుపల విషముండును. కావున ఆ యను యక్షరమును రొమ్మున వ్రాసి "పద్మాక్ష్యా హిలిహిలి విజయాయస్వాహా దిగుదిగు ఓం గురు ప్రసాదం" అని రొమ్మున దిగమంత్రించి పెన్నేరుగడ్డరసము నభిమంత్రించి త్రాగించిన పద్మకుడను పాము విషము దిగును.

శుక్రవారమునాడు కరచిన పాము మహాపద్మకుడనంబడు. అదికరచిన చోట దాపల విషముండును. కావున కంఠమున ఆ యనే బీజాక్షరమును వ్రాసి 'మహాపద్మకా హిలిహిలి విజయావిజయాస్వాహా' అను మంత్రముతో కంఠమున దిగమంత్రించి పాలచింతపండును నీళ్లలో కలిపి మంత్రించి త్రాగించిన మహాపద్మకుడనే పామువిషము దిగును.

శనివారమునాడు కరచినపాము శంఖపాలకుడనంబడు అది కరచిన చోట దాపల విషముండును. కావున నేత్రములమీద ఓం యనే బీజాక్షరమును వ్రాసి 'శంఖపాల శంఖపాల హిలిహిలి విజయావిజయా

స్వాహా' అను మంత్రముతో నేత్రములపై యభిమంత్రించి బెల్లమును నీళ్లలోగలిపి మంత్రించి త్రాగించిన శంఖపాలవిషము దిగును.

శనివారము ప్రొద్దుగూకగా కరచిన పాము సకలందనంబడు. అదికరచినచోట నాపల విషముంకును, కావున నడితలమీద 'ఓం' యను బీజాక్షరమును వ్రాసి "కురికురి హిరిహిరి విజయావిజయాస్వాహా" అను మంత్రముతో నడితలమీద మంత్రించి నెయ్యి. అనుములకట్టు. బెల్లము నీటి నేకముగ కేర్చి మంత్రించి త్రాగించిన శనివారమువాడు ప్రొద్దుగూకి కరచిన సకలందనుపాము విషము దిగును. ఇటుల బ్రహ్మ గారుడమనే శాస్త్రమందు అష్టఫణి నిదానంబులు తద్బీజాక్షరౌషధములు జెప్పబడినవి. బీజాక్షరములు వ్రాసినచోటనే మంత్రించవలెను.

సర్వపాముల కాటుకు మంత్రము.

అధోనాగో స్వోచి త్రిబారో బోడా తేరో జాతిజంటి
పిరికావో సర్పో కాటా లూరేనో జ్యానేతో జాతి
ఈశ్వర పార్వతిం కరో కోటికోటిఆజ్ఞ!

గరుడమంత్రము-

వా క్ష్యై వా = అనేనమంత్రేణ సర్పదష్టస్య శిఖాబంధనం కుర్యాత్ -

దా క్ష్యై దాం = అనేన మంత్రేణ దంష్ట్రిస్య నిర్విషం నిర్వాహయేత్ -

నా ధో నా = అనేన మంత్రేణ శీతలజలఘటమభిమంత్ర్య విషాతురస్య మస్తకే క్షిపేత్ విషం నశ్ర మత ఇతి స్తంభనమంత్రః

వ షో = అనేనమంత్రేణ విషాన్ బంధయేత్ -

[illegible] = అనేన మంత్రేణ [illegible]
విషాతురస్య సర్వాంగే సిక్త్వా పాయయేత్ -

హాం త్రీం హ్రీం = అనేనమంత్రేణ నిర్విషీకరణార్థం విషాతురే
దండేనాను మార్జయేత్ ఇతిగరుడమంత్రః-

అథమంగళవిద్యా.

ఓం నమో భగవతి, పరమశక్త్యై పరాణ్యాత్మ బ్రహ్మహా విద్యోత్కీలాకీలానిల ఘోరశ్మశాన పరిభ్రమణాని అట్టఅట్ట హాసినీ; ఉద్యానవనే నివాసిని, ఏహ్యేహి యోగపీఠ స్థితే, త్రిపురే, త్ర్యక్షరే, త్రిపథే, త్రికోణవాసిని, శీతా లాపస్మార యక్షరాక్షస ప్రేత భూతపిశాచ నివారిణి. స్థావరజంగమ కృత్రిమ విషవినాశిని, సర్వజ్వర నివారిణి. ఏహ్యేహి మమపుత్రపౌత్ర పశుభాంధవ దుహితృ కళత్ర పరిజనస్య భీతస్య రక్షాం రక్షాం ప్రజాపీడం కురుకురు, కుళేస్థితం రాజకులేస్థితం సుప్తస్థితం, జాగ్రత్ స్థితం చతుష్పథేస్థితం బాహ్యస్థితం రక్షరక్ష సర్వశంకాం వినాశయ. సర్వదుష్టాన్ భంజయభంజయ ఏకాక్షరవిద్యాక్షి త్రికోణముద్రాం నివారయనివారయ, బంధబంధ, ఆక్రామయ, ఓడ్యాణపీఠప్రసాదేన జాలంధరపీఠ ప్రసాదేన, పూర్ణగిరిపీఠ ప్రసాదేన, ఏవంచతుఃపీఠ ప్రసాదేన దేవీ మమప్రసాదం కురుకురు, ఏకాహికంద్వ్యాహికం విషమ జ్వరం సన్నిపాతజ్వరం సర్వజ్వరం నిర్ణాశయ సర్వబా ధాంనివారయ, సర్వవిషంభక్షభక్ష, ఏహ్యేహి ఇంద్ర

జాలం పంచదండేన గరుడపక్షప్రపాతేన మహాకాల రూపేణ సర్వాక్షపాన్ విధ్వంసయ విధ్వంసయ నిర్భయం కురుకురు, రక్షరక్ష మంత్రసిద్ధిం దదాతు ఓం హ్రీంహ్రీం క్రూం ఫట్.

శ్లో॥ ఏకాహి మంగలా విద్యావిషహాదృష్ట ప్రత్యయా
అనయాఽనుమంత్రితః తోయం దత్తం సర్వవిషాపహం॥

శ్లో॥ స్వచ్ఛంద భైరవీవిద్యా కథ్యతే విషనాశినీ॥

టీ॥ విషనాశకమగు స్వచ్ఛంద భైరవియనువిద్య చెప్పబడుచున్నది.

మంత్రము॥ ఓం నమో భగవతి స్వచ్ఛందభైరవి- మహా భైరవి, కాలకూటవిషం స్ఫోటయస్ఫోటయ విస్ఫురయ విస్ఫురయ, ఖాదయఖాదయ, అవతారయ అవతారయ, వాస్త్రివిష హాలాహలవిష సంయోగస్థావరవిష అత్యుగ్ర విష జంగమవిష, కాలచూర్ణమయాపరా ఇష్టమంత్రఃతట దష్ట్రాయణ ఇధయ ఇధయ ఓంకాలాయ మహాకాలాయ కాలమర్దదేవి- అమృతగర్భదేవి ఓం ఓం ఫట్ ఫట్ స్వాహా అనేనమంత్రేణ ఝాడయేత్ జలం పాచయేచ్చ- నిర్విష స్స్యాత్, ఇయం స్వచ్ఛందభైరవీ విద్యా ఓం క్రూం క్రూం స- స్వః హంసః అనేనాభిమంత్రిత పానీయపానే నాపిమార్జనేన వా నిర్విషస్స్యాత్.

అథమహాగారుడమంత్రః

ఓంనమశ్శివాయ గరుడాయ పక్షిరాజాయ దీర్ఘదేహాయ వినతాసుతాయ విష్ణువాహనాయ ఛందఃఛందః కుందః

పరాంపరాం ఆవేశయ ఆవేశయ విషం విషా వినాశయ వినాశయ దూరే విక్షిపాయ హుంఫట్‌స్వాహా.

పాము కరచినవాడు కాక, కాచినదని చెప్పినట్టి మనుజునకు వాడు ప్రాణముగలిగినంత పర్యంతము నోరు వారి తనలో తెప్పుకొమ్మని చెప్పి తెప్పించి నీటిలోనికి నీ మంత్రముచే మూడుమారులభిమంత్రించి ఆనీటిని వానిచేతికిచ్చి త్రాగించగా గటగట త్రాగమని చెప్పవలెను. ఎంతవేగముగా త్రాగితే అంత వేగముగ పాముకరచినవానికి విషము దిగిపోవును, పాము కరచినవాడు తానే రావలసినదిలేదు. వానివైద్యుడు చూడవలసిన అవసరములేదు.

మహాగారుడమంత్రము 2

ఓం నమోభగవతే మహాగరుడాయ త్రైలోక్య పరిపూజితాయ శ్రీకృష్ణ వాహనాయ వజ్రనఖాయ వజ్రతుండాయ వజ్రపక్షాలంకృత శరీరాయ సర్వశత్రు నిబర్హణాయ ఏహ్యేహి మహాగరుడ దుష్టాన్ నాగాన్ ఛింది ఛింది దుష్టాన్ రాక్షసాన్ భింది భింది ఆవేశయ ఆవేశయ బద్ధో హుంఫట్‌స్వాహా.

ఈమంత్రముకూడ పైమంత్రమువలెనే ఉపయోగించవలెను.

మహాగారుడమంత్రము 3

ఓం నమోభగవతే ఆదిప్రళయ కాలప్రచండగరుడాయ పక్షిరాజాయ మహాదంష్ట్రాయ వజ్రదండకరాయ, అభయకరాయ, హేమహేమగణాయ, సర్వసర్ప వృశ్చికమారవిషత్రయాయ మహాగరుడాయ కాశ్యప వినతానందనాయ భూనభోంతరితాయ, వజ్రదండాయ, వజ్రకంచుక అనంతవాసుకి ఐరావత కర్కోటక జయనాగానాం ధంసం ధున గంతగంత కష్టి కంపం శీఘ్రం ఆవేశయ

ఆవేశయ ఆవాతర గచ్ఛ గచ్ఛ హ్రీం హ్రీం హ్రాం హ్రాం
హరహర సర్వరాజ సంహారకాయ ఓం ఫట్ స్వాహా.
ఈమంత్రమునుగూడ వైద్యమునకే యుపయోగించవలెను.

గరుడమంత్రము.

ఓం నమో భగవతే గరుడాయ వినతాసుతాయ అమృత హారణాయ నాగాంతకాయ పక్షిరాజాయ పక్ష విక్షేపసంజాత వాతోద్ధూత సకులపర్వతాద్యలంకృత గగనమండలాయ వైకుంఠ వాహనాయ నఖవిదారిత రక్షో మండలాయ విషవేగ వినాశాయ ఆవేశయావేశయ ఆకర్షయాకర్షయ నాశయనాశయ ఛింది ఛింది భింది భింది హుం ఫట్ స్వాహా.

ఈమంత్రముచే పచ్చిజిల్లేడుమండనుగాని పచ్చివేపమండనుగాని ఏడు సార్లు అభిమంత్రించి సర్పదష్టుని శరీరమాద్యంతము తుడువవలెను. ఇట్లు ఏడుసార్లు మంత్రించిన విషము హరించును.

నాగమంత్రము.

ఓంనమశ్శివాయ మహాతక్షకాయ మహేశ్వర కుండలాయ రుద్రోపవీతాయ విషాధిదేవతాయ కామరూపాయ కామగమనాయ మహేంద్రహితాయ సుధర్మాధిష్ఠితాయ విషదంష్ట్రాయ విషకోలాహలాయ నిజదంష్ట్ర విషానల భస్మీపటల చరాచర భూతప్రపంచాయ కాలరూపాయ కాలకాలాయ గరళకంఠాయ గరళదంష్ట్రాయ గరళజిహ్వాయ గరళోష్ఠాయ గరళనేత్రాయ గరళనాసాయ గరళశ్వాసాయ గరళకళేబరాయ ప్రచండరోషాయ పాహి పాహి ఏహిఏహి రక్షరక్ష కురుకురు అముకస్యవిషం

నిర్వాపయ నిర్వాపయ ఆకర్షయ ఆకర్షయ స్ఫోటయస్ఫో
టయ రసాతలేంద్రాయ మహాతక్షకాయ వాసుకి కర్కో
టక దుర్యోధనాది సర్పకులమండనాయ నమస్తే నమస్తే
నమస్తే హుం హ్రాం ఫట్స్వాహా.

ఈమంత్రముచే నేడుమార్లభిమంత్రించి సర్పదష్టుని కంఠమునకు లింగము
కట్టవలెను. దష్టునకు విషముహరించి జాగ్రత్తవచ్చువరకు లింగ
ములు కట్టుచుండవలెను. పదునొకండు లింగములకన్న నెక్కువ లింగ
ములు కట్టకూడదు.

లింగము కట్టుటయనగా అంగుళము వెడల్పు, అరగజము నిడివిగల క్రొత్త
గుడ్డపేలికను పసుపులో తడిపి ఆపేలిక పదునొక రాగినిగాని సాం
బ్రాణి ముక్కనుగాని ఉంచి ముడివేసి సాంబ్రాణిధూపము దీప నైవే
ద్యము లిచ్చి పైమంత్రముచే మంత్రించి సర్పదష్టునియొక్క కంఠమునకు
గాని కుడిభుజమునకుగాని కట్టవలెను. దీనినే లింగము వేయుటయందురు.
ఇట్టిలింగములు పదునొకండుకన్న నెక్కువ కట్టకూడదు.

మహానాగమంత్రము

ఓం నమో భగవతే సర్పకులాధిపాయ ఆదిశేషాయ
అనంతాయ విష్ణుతల్పాయ భోగికుల మండనాయ సహ
స్రశీర్షాయ సహస్రపాదాయ విచ్ఛిన్నగమనాయ కామ
రూపాయ వాసుకితక్షకానంతకర్కోటకైరావతజయపాల
శంఖపాలపద్మమహాపద్మ కులిక దుర్యోధనాది ప్రచండ
సర్పమండలారాధిత పాదపద్మాయ శాంతశమదమాయ
వీరవైష్ణవాయ విశ్వంభరాయ వేదవేద్యాయ నమోన
నమస్తే అముకస్య విషం హరహర ఆకర్షయ ఆకర్షయ
ఆశ్వాసయఆశ్వాసయ భక్షయభక్షయ రక్షరక్ష గృహాణ
గృహాణ భోగవతీనాధాయ హాటకేశ్వర సేవకాయ హారి

హారాయ భువనత్రయోద్ధారకారాయ శుభ్రవపుషాయ ఫణీశ్వరాయ హాం హ్రీం క్షం ణం రం వంశూ్రం ఫట్ స్వాహా.

ఈమంత్రమును పైవిధముగనే ఉపయోగించవలెను.

మూషికములు. *

శ్లో॥ లాలనః పుత్రకః కృష్ణోహంసిరశ్చిక్కిరో౽జితః
చుఛుందరః కులింగశ్చ చపలః కపిలో౽లసః
కషాయదంతశ్చతథా కోకిలో౽రుణసంజ్ఞకః
మహాకృష్ణశ్చ శ్వేతశ్చ మహాకపిల ఏవచ
కపోతశ్చేతి విఖ్యాతాః దశాష్టౌచేతి మూషికాః.

టీ॥ లాలనము, పుత్రకము, కృష్ణము, హంసిరము, చిక్కిరము, అజితము, చుంఛుదరము, కులింగము, చపలము, కపిలము, అలసము, కషాయదంతము, కోకిలము, అరుణము, మహాకృష్ణము, మహాశ్వేతము, మహాకపిలము, కపోతము అని మూషికములు 18 విధములు.

మూషికవిషస్థానముచిహ్నపద్ధతి. *

శ్లో॥ శుక్రం పతతి యత్రైషాం శుక్రదిగ్ధైః స్పృశంతివా
నఖదంతాది భిస్తత్ర దుష్టే స్రేపాండుతాంగతే
గ్రంథయశ్వయథుః కోథో మండలానిభ్రమోరుచిః
శీతజ్వరో౽తి రుక్సాదో వేపథుః పర్వభేదనం
రోమహర్షస్స్రుతిర్మూర్ఛా దీర్ఘకాలానుబంధనం
శ్లేష్మానుబద్ధ బహ్వాఖుపోతక ఛర్దనం సతృట్
వ్యాపాతూర్యాఖువిషంకృచ్ఛ్రం భూయోభూయశ్చకుప్యతి

టీ॥ పై ఎలుకల శుక్రమెప్పుడుపడునో శుక్రముతోగూడిన గోళ్ళచేగాని దంతములచేగాని ఎప్పుడు చీల్చునో అప్పటినుండి రక్తము చెడి తెల్లబడి గ్రంధులు, వాపు, పొక్కులు- మండలములు- భ్రమ- అరుచి- చలిజ్వరము- శరీరమునబాధ- క్షీణత- వణుకు- కీళ్ళుపోటు- గగుర్పాటు- నీరుకారుట- మూర్ఛ- విషము చాలకాలము శరీరమున నుండుట- ఎలుకపిల్లలవంటి శ్లేష్మముపుగక్కుట- దప్పిక- ఇవికలుగును- మూషిక విషము వ్యావాయి గనుక మాటిమాటికి ప్రకోపమును జెందును- అందువలన కష్టసాధ్యము మరియు తంత్రాంతరమున "విషంరతిద శాఖానాం కృచ్ఛ్రం కుప్యతి వైముహుః" వైద్యునను చేయునట్టి ఎలుకలమూత్రము చొల్లు- రేతస్సు మున్నగునవి శరీరమున తగిలిన ఎక్కువ ప్రమాదమును గలుగజేయునని చెప్పబడినది. ఒక శుక్రమువలననే గాక తంత్రాంతరమున "శుక్రేణార్ధపురీషేణ మూత్రేణాపి నఖైస్తథా దంష్ట్రాభిర్వాపి హంతివా మూషికాః పంచధావిషం" ఎలుకలు శుక్రము- మలము- మూత్రము- గోళ్ళు- కోరలు- అను 5 టి నుండి విషము వదలునని చెప్పబడినది. మరియు "గర్భిణ్యాదష్టే ఆఖ్వాది దోషాః బహుమత్యా దష్టే రక్తమేహానం ఆధ్మానం శీతలతాచ" అనియు చెప్పబడినది-

ప్రత్యేకవిషలక్షణచికిత్సలు.

శ్లో॥ లాలాస్రావో లాలనేన హిక్కా ఛర్దిశ్చజాయతే
తండులీయకకల్కంతు లిహ్యాత్తత్రసమాక్షికం॥

టీ॥ లాలనమను ఎలుక కరచిన చొంగకారుట- ఎక్కిళ్ళు వాంతి గలుగును- చిర్రివేళ్ళకల్కమును తేనెతో తినవలెను-

శ్లో॥ పుత్రకేణాంగ సాదశ్చ పాండువర్ణశ్చ జాయతే
చీయతే గ్రంధిభిశ్చాంగమాఖుశాబక సన్నిభైః
శిరీషేంగుద కల్కంతు లిహ్యాత్తత్రసమాక్షికం॥

టీ॥ పుత్రకము కరచిన శరీర క్షీణత - పాండువర్ణము- శరీరమున ఎలుకపిల్లలవంటి గ్రంధులు గలుగును- దిరిశన- గార- వీటి పంచాంగము అను కల్కముజేసి తేనెగలిపి తినవలెను-

శ్లో॥ కృష్ణేనదంశేశోఫోన్మృక్ ఛర్దిః ప్రాయశ్చదుర్దినే
శిరీషఫలకుష్ఠంతు పిబేచ్చిం శుకభస్మనా॥

టీ॥ కృష్ణము గరచిన కాటునందు వాపు-రక్త వాంతి గలుగును-రక్త వాంతి తరచు మునురుపట్టినరోజున గలుగును. దిరిశనపుగింజ- చంగల్వకోష్ఠు- కల్కమును కాదుగపువ్వు బూడిద నీటిలోగలిపి త్రాగవలెను.

శ్లో॥ హంసిరేణాన్న విద్వేషో జృంభారోమ్ణాంచ హర్షణం
పిబేదారగ్వధాదింతు సువాంత స్త్రమానవః॥

టీ॥ హంసిరము గరచిన అన్నద్వేషము- ఆవలింతలు- గగుర్పాటు గలుగును. బాగుగ వాంతిచేసికొని ఆరగ్వధాదిగణ కషాయమును త్రాగవలెను.

శ్లో॥ చిక్కిరేణ శిరోదుఃఖం శోఫోహిక్కావమి స్తథా
జాలినీమదనాం కోశకసాద్యైర్వామయేత్తుతం
యవనాలక్ష్మ భీక్షారం బృహత్యోశ్చాత్రదాపయేత్॥

టీ॥ చిక్కిరము గరచిన శిరోరోగము- వాపు- ఎక్కిళ్ళు వాంతి గలుగును- చేదుబీర, మంగకాయ- ఊడుగు నీటికషాయముచే వాంతి చేయించి యవక్షారము సర్జక్షారము, వాకుడుములక నీటిక్షారములు నివ్వవలెను-

శ్లో॥ అజితేనాంగ కృష్ణత్వం ఛర్దిర్మూర్ఛాచహృద్గ్రహః
అత్రస్నుహీ క్షీరపిష్టాం పాలిందీం మధునాలిహేత్॥

టీ॥ అజితము గరచిన శరీము నల్లబడుట- వాంతి- మూర్ఛ- గుండెకొట్టుకొనుట గలుగును- తెగడను జెముడుపాలతో నూరి తేనె గలిపి తినవలెను-

శ్లో॥ చుంఛుందరేణ తృట్ చర్దిర్జ్వరో దౌర్బల్యమేవచ
గ్రీవాస్తంభః పృష్ఠశోఫో గంధాజ్ఞానం విషూచికా
చవ్యం హరీతకీ శుంఠీ విడంగం పిప్పలీమధు
అంకోలబీజంచతథాపి బేదత్ర విషాపహం॥

టీ॥ మఘుందరము కరచిన దప్పి- వాంతి- జ్వరము, శైత్యము- మెడ కదలకపోవుట- పీపునొప్పి- వాసన తెలిసికోలేకపోవుట- కలరా కలుగును- చవ్యము- కరక్కాయ, శొంఠి, వాయువిడంగాలు- పిప్పళ్ళు, ఈమగగంజము చూర్ణించి తేనె కలిపి తినవలెను.

శ్లో॥ కులింగేన రుజశ్శోఫో రాజ్యశ్చ దంశమండలే
సహేన సిందువారేచ లిహ్యాత్తత్రసమాక్షికే॥

టీ॥ కులింగము కరచిన కాటునందు బాధ, వాపు కలుగును- మాదీఫలము, మావపళ్ళు- తెల్లవావిలి- నల్లవావిలి- వీటిని తేనెతోకల్పి తినవలెను-

శ్లో॥ చపలేన భవేచ్ఛర్దిః మూర్ఛాచ సహతృష్ణయా
క్షౌద్రేణ త్రిఫలాం లిహ్యాత్ భద్రకాష్ఠజటాన్వితాం॥

టీ॥ చపలము కరచిన వాంతి- మూర్ఛ- దప్పి- కలుగును- త్రిఫలములు- దేవదారు- జటామాంసి వీటిచూర్ణమును తేనెతోగలిపి తినవలెను.

శ్లో॥ కపిలేన వ్రణేకోథో జ్వరో గ్రంథ్యుద్గమస్సత్వాత్
లిహ్యాన్మధుయుతాం శ్వేతాం శ్వేతాం చాపిపునర్నవాం॥

టీ॥ కపిలము కరచిన వ్రణము కుళ్ళుట- జ్వరము- గ్రంథులులేచుట- దప్పికలుగును- తెల్లదింతెన- తెల్లగలిజేరు వీటిని తేనెతో తినవలెను-

శ్లో॥ గ్రీవాస్తంభోలసేనోర్ధ్వ వాయుర్దంశేరుజాజ్వరః
మహాగదంససర్పిష్కం లిహ్యాత్తత్రసమాక్షికం॥

టీ॥ అలసము కరచిన గ్రీవాస్తంభము- త్రేనుపులు- కాటుయందుబాధ- జ్వరము గలుగును- మహాగదమందు తేనె నెయ్యి కలిపి తినవలెను.

శ్లో॥ నిద్రాకషాయ దంశేన హృచ్ఛోషః కార్శ్యమేవచ
క్షౌద్రోపేతాశ్శిరీషస్య లిహ్యాత్సారఫలత్వచః॥

టీ॥ కషాయదంతము కరచిన నిద్ర, గుండెఆరిపోవుట, కృశత్వము కలుగును. దిరిశనచేవ- కాయ- బెరడు వీటిచూర్ణమును తేనెగలిపి తినవలెను-

శ్లో॥ కోకిలేన భవేన్మూర్ఛా దాహోదంశే వమిస్తథా
యష్టిపాలిందికాచూర్ణం లిహ్యాన్మాక్షికసంయుతం॥

టీ॥ కోకిలము కరచిన మూర్ఛ- కాటునందు మంట- వాంతిగలుగును- అతి మధురము- తెగడచూర్ణము తేనెతోగలిపి తినవలెను-

శ్లో॥ అరుణాభానిలః కృష్ణో వాతజాన్ కురుతే గదాన్
మహాకృష్ణేన పిత్తంచ శ్వేతేన కఫ ఏవచ
మహాకపిలకేనాసృక్ కపోతేన చతుష్టయం
భవంతి చైషాం దంశే గ్రంధి మండలకర్ణికాః
పిడకోపచ యశ్చోగ్రః శోఫశ్చ భృశదారుణః॥

టీ॥ అరుణము కరచిన వాతము ప్రకోపించి వాతరోగములను గలుగజేయును అట్లే మహాకృష్ణమువలన పిత్తము శ్వేతమువలన కఫము మహాకపిలము వలన రక్తము, కపోతమువలన వాత పిత్తశ్లేష్మరక్తములు ప్రకోపించును- వీటికాట్లయందు గ్రంధులు- మండలములు- కర్ణికలు- పిటికలు దారుణమైన వాపు గలుగును-

అసాధ్యలక్షణము:

శ్లో॥ మూర్ఛాంగశోఫ వైవర్ణ్యక్లేదశబ్దాశ్రుతిజ్వరాః
శిరోగురుత్వం లాలాసృక్ ఛర్దిశ్చాసాధ్యలక్షణం
శూనవస్తిం వివర్ణోష్ఠ మాఖ్వాభైర్గ్రంధిభిశ్చితం
చుంచుందరసగంధంచ వర్జయేదాఖు దూషితం॥

టీ॥ మూర్ఛ- వాపు- వివర్ణత- క్లేదము- వినపడకుండుట- జ్వరము- తల బరువు- చొల్లు- రక్తముకక్కుట- ఈలక్షణములున్న యసాధ్యము, పొత్తికడుపువాచి- పెదవులు వివర్ణములై శరీరమున ఎలుకలవంటి దద్దులు లేచి- ఎలుకవాసన రోగిదగ్గర వచ్చుచుండిన వాడు జీవించడు-

మూషికవిష చికిత్సాక్రమము.

శ్లో॥ ఆఖునాదష్ట మాత్రస్య దంశం కాండేన దాహయేత్
దర్పణేనాథవా తీవ్రరుజాస్యాత్కర్ణికాన్యథా
దగ్ధంవిస్రావయేద్దంశం ప్రచ్ఛిద్య చ ప్రలేపయేత్
శిరీషరజనీకుష్ఠకుంకుమై రమృతా యుతైః
అగార ధూమమంజిష్ఠారజ నీలవణోత్తమైః
లేపోజయత్యాఖు విషం కర్ణికాయాశ్చ పాతనః
తతోమ్లైః క్షాలయిత్వానతోమ్రైరనుచ లేపయేత్
పాలింది శ్వేతకటభీ బిల్వమూలగుడూచిభిః
అన్యైశ్చ విషశోఫఘ్నైః శిరాంవామోక్షయేద్ద్రుతం॥

టీ॥ ఎలుక కరచిన వెంటనే కాటును ఫ్ణేగాని అగ్నితప్తపత్రముచే గాని కాచముచేగాని కాల్పవలయును, లేనిచో కాటునందు తీవ్రబాధ గాని కర్ణికగాని పుట్టును- కాల్చినమీదట స్రవింపజేసి కత్తివేసి దిరిసెన గింజ- పసపు- చెంగల్వకోష్టు- కుంకుమపువ్వు- తిప్పతీగ వీటినినూరిగాని కరదూపము, మంజిష్ఠ- పసపు- సైంధవలవణము వీటినినూరిగాని పూయవలెను- ఈపూత ఎలుకవిషమును హరించి గడ్డను తీసివేయును- తర్వాత నిమ్మకాయపులుసు మున్నగు అమ్లరసములచే కడిగి తెల్ల తెగడ- తెల్లదింతెన- మారేడువేరు- తిప్పతీగె వీటిని నీటితోనూరిగాని ఇతర విషశోఫహర ద్రవ్యములతోగాని పూయవలెను- తర్వాత శిరావ్యధ చేయవలెను-

మూషికవిషమునందు వమనము.

శ్లో॥ ఛర్దనంజాలినీ క్వాథైః శుకాఖ్యాం కోశయోరపి
శుకాఖ్యాకోశవత్యోశ్చమూలం మదనమేవచ
దేవదాలీఫలంచైవ దధ్నా పీత్వా విషంవమేత్

వచామదన జీమూతకుష్ఠం వామూత్రపేషితం
పూర్వకల్పేన పాతవ్యం సర్వోందురువిషాపహం॥

టీ॥ మూషికవిషముసు చేదుబీరకషాయముచేగాని- తెల్లమంగ ఊమగు వీటి కషాయముచేగాని వాంతిచేయించవలెను- మరియు దిరిశన-చేదుబీర వీటివేరు మంగకాయ దేవదాలిపండు వీటిని పెరుగుతోగలిపి త్రాగించిగాని వాంతిని జేయించవలెను- మరియు- వస- మంగకాయ, దేవదాలిపండు- చంగల్వకోష్ఠు- వీటిని గోమూత్రముతోనూరి పెరుగుతో త్రాగించిగాని వాంతి జేయించవలెను.

విరేచన శిరోవిరేచనములు:

శ్లో॥ విరేచనే త్రివృద్దంతీ త్రిఫలాకల్క ఇష్యతే
శిరోవిరేచనే సారః శిరీషస్య ఫలానిచ॥

టీ॥ తెగడ- నేపాలము త్రిఫలకల్కము వీటిచే విరేచనము చేయించవలెను- దిరిశనపుచేవ- గింజ వీటిచే శిరోవిరేచనముచు చేయించవలెను-

అంజనము.

శ్లో॥ అంజనం గోమయ రసోవ్యోష సూక్ష్మరజోన్వితః॥

టీ॥ మూషికవిషమునందు త్రికటు చూర్ణమును గోమయ రసమునందుచాది అంజనము వేయువలెను-

అవలేహము

శ్లో॥ కపిత్థగోమయరసో మధుమానవ లేహనం
రసాంజనం హరిద్రేంద్రయవకట్వీషు వాకృతం
ప్రాతస్సాతివిషం కల్కం లిహ్యాన్మాక్షిక సంయుతం॥

టీ॥ వెలగచక్కరసము గోమయరసము తేనెలోగల్పి అవలేహముగ నుపయోగించవలెను- రసాంజనము- పసపు- కొడిశగింజలు, కటుకరోహిణి- వీనిచే చేయబడిన అవలేహమునైనను తినవలెను- ఉదయము అతివసచూర్ణముతోగూడిన పై కల్కమును తేనెతోగల్పిగాని తినవలెను-

ఘృతము.

శ్లో॥ తండులీయక మూలైశ్చ సిద్ధం పానే హితం ఘృతం
ద్వినిశా కట భీరక్తాయష్ట్యా హ్వైర్వా ఘృతాన్వితైః
ఆస్ఫోత మూలసిద్ధం వా పంచ కాపిత్థ మేవవా॥

టీ॥ చిత్రమూలములచే తయారైన ఘృతముగాని పసపు- మానిపసపు- పద్ది- మంజిష్ఠ యష్టిమధుకము- తిప్పతీగ పిటిచే తయారైన ఘృతముగాని తెల్లజిల్లేడు వేళ్లచే తయారైన ఘృతముగాని కపిత్థపంచాంగములతో తయారైన ఘృతముగాని తినవలెను,

కషాయభోజనాదులు.

శ్లో॥ సిందువారనతంశిగ్రు బిల్వమూలంపునర్నవా
వచాశ్వదంష్ట్రా జీమూత మేషాంక్వాధం సమాక్షికం
పిబేచ్ఛాల్యోదనం దధ్నా భుంజానో మూషికార్దితః
తక్షీణ శరపుంఖాయా బీజం సంచూర్ణ్య వాపిబేత్
అంకోలమూలకల్కం వాబస్తమూత్రేణ పేషితః
పానాలేపన యోర్యుక్తః సర్వాఖువిషనాశనః
కపిత్థమధ్యతిలక తిలాంకోల్ల జటాఃపిబేత్
గవాంమూత్రేణ పయసా మంజరీ తిలకస్యవా
అథవాసైర్యకా న్మూలం సక్షౌద్రం తండులాంబునా
కటుకాలాబువిన్యస్తం పీతం వాంబునిశోషితం
సిందువారస్య మూలాని బిడాలాస్థి విషంనతం
జలపిష్టో గదోహంతి నస్యాద్యైరాఖుజంవిషం॥

టీ॥ ఎలుక గరచిన పెరుగుతో గలిపిన వరియన్నమును తినుటా వావిలి గ్రంథితగరము- మునగ మారేడువేళ్లు- గలిజేరు- వస- పల్లేరు- తుంగముస్త వీటికషాయమును త్రాగినను వెంపలి గింజలను చూర్ణించి మజ్జిగతో

త్రాగెనను మేకమూత్రముతో ఊడుగవేళ్ళను నూరి త్రాగినను పూసికొనినను గాని గోమూత్రముతో వెలగ తిలకపుచెట్టు, నువ్వుచెట్టు ఊడుగుచెట్టు వీటివేళ్ళను నూరి త్రాగినగాని నువ్వుపూలను పాలతో నూరి త్రాగినగాని నల్లములు గోరింటవేళ్ళను, తేనెతో కలిపి బియ్యపుకడుగుతో సేవించినగాని చెదఅనపకాయబుజ్జియందు ఉదకమున పోసి ఎండలో నుంచి సగముహరించిన తర్వాత త్రాగిన గాని చావిలివేరు పిల్లిపిముక, నాభి, గ్రంథితగరము వీటిని నీటితో నూరి నస్యకర్మాదులయం దుపయోగించినగాని, మూషికవిషమును హరించును.

దధ్యాదిఘృతము.

శ్లో॥ దధిక్షీర ఘృతప్రస్థాస్త్రయః ప్రత్యేకశో మతాః
కరంజారగ్వధవ్యోష బృహత్యంశుమతీస్థిరాః
ఏతాః క్వాథ్యాశ్చైషాం క్వాథస్య చతుర్థాంశః పునర్భవేత్
త్రివృద్గోజ్యమృతావక్ర సర్వగంధా స్సమృత్తికాః
కపిత్థదాడిమత్వక్ప్రశ్లక్ష్ణపిష్టాః ప్రదాపయేత్
తత్సర్వమేకతః కృత్వా శనైర్మృద్వగ్నినా పచేత్
పంచానామరుణాదీనాం విషమేతద్వ్యపోహతి
కాకాదనీకాకమాచీ స్వరసేష్వథవాకృతం॥

టీ॥ పెరుగు- పాలు - నెయ్యి ఇవి ప్రత్యేక మొక్కొక ప్రస్థము (64తు॥) గానుగ- రేల- త్రికటుకములు- వాకుడు- శాలిపర్ణి- పృశ్నిపర్ణి- ఇవి ప్రత్యేకము 8 తులములు వీటిని 256 తులముల నీటిలో బోసి 64 తులములు మిగులునట్లు కాచి ఆ కషాయమును పైజెప్పిన పెరుగు పాలు నెయ్యితో గలిపి తెగడ, జిబిలిక, తిప్పతీగె- గ్రంథితగరము- ఈశ్వరి- నల్లమట్టి- వెలగచెక్క- దానిమ్మబెరడు ఇవి ఒక్కొక్కటి రెండుతులముల వంతున మర్దించి కల్కముచేసి మృద్వగ్నిచే వండవలెను- ఇది అరుణాది ముఖ్యమగు 5 విధముల ఎలుకల విషమును పోగొట్టును॥

మరియు నల్లదోండ- కాయంచి వీటిచే తయారుచేయబడిన ఘృతమైనను పైవిషములు పోగొట్టును,

శ్లో॥ మార్జారపలలంవాచ్యం భక్షయేత్సప్తవాసరం
దీర్ఘదేహీగంధమూషీ మూషికాణాం విషాపహం॥

టీ॥ పిల్లిమాంసమునువండి 7 రోజులు రెండుపూటల దినిన పందికొక్కు- చుంచెలుక- మున్నగు వాని విషమును హరించును- ×

శ్లో॥ శిలాతాలక కుష్ఠంచ భావ్యం నిర్గుండికాద్రవైః
పీతం మూషికదష్టేస్తు సర్వతీవ్ర విషాపహం॥

టీ॥ మణిశిల, తాలకము, చెంగల్వకోష్ఠు, వీటి సమభాగములను వావిలాకు పసరుతో భావనచేసి ఎలుక కరచినవారు త్రాగిన తీవ్రములైన సర్వ మూషికవిషములను హరించును-

శ్లో॥ గృహగోక్షం సమాదాయ పిష్ట్వాతండుల వారిణా
లేపాదాఖు విషంహంతి పిబేద్వా క్షీరపాచితం॥

టీ॥ బల్లిని బియ్యపుకడుగుతోనూరి శరీరమునకు లేపనచేసినను ఆవుపాలలో వేసి కాచి పాలను త్రాగినను మూషికవిషము హరించును,

శ్లో॥ సర్షపకుంకుమం తక్రం పిష్టం సమఘృతంపిబేత్
విషం మూషిక దష్టానాంశమం యాతి హితత్క్షణాత్॥

టీ॥ ఆవాలు, కుంకుమపువ్వు- మజ్జిగ వీటినినూరి సమభాగము ఘృతముగల్పి త్రాగిన మూషికవిషమును హరించును-

శ్లో॥ చింతాఫలసమాయుక్తం గృహధూమం సమాక్షికం
పురాణాజ్యేన సప్తాహం లీఢమాఖువిషాపహం॥

టీ॥ చింతపండు- కరదూపము వీటిని తేనెతోనూరి ప్రాతనేతినిగల్పి 7 రోజులు త్రాగిన మూషిక విషమును హరించును- ×

శ్లో॥ పలమానాం ఖండసితాంశరపుంఖారసంపలం
యఃపిబేత్ప్రాతరుత్థాయమూషికస్యవిషాపహం॥

టీ॥ 4 తులముల వెంపలిరసములో 4 తులముల ఖండశర్కరను గలిపి త్రాగిన మూషికవిషమును హరించును-

శ్లో॥ వచాకోశాతకీ కుష్ఠం మదనం చూర్ణితం సమం
గోమూత్రపీతమేతద్ధి సర్వాఖు విషనాశనం
వికంకతవతీ సారమేవ మూషికదోషహృత్ ॥

టీ॥ వస- చేదుబీర- చంగల్వకోష్ఠు- మంగకాయ వీటిని సమభాగములు చూర్ణించి గోమూత్రముతోనూరి త్రాగిన మూషికవిషమును హరించును. చేదుబీరకషాయముగూడ మూషికవిషమును హరించును-

చుంచెలుక విషచికిత్స.

శ్లో॥ ఊర్ధ్వాత్తుపతితో మూషః శ్వేతవర్ణస్సుదారుణః
పాతస్థానే భవేద్గ్రంధిః సాగ్రంధిర్మృత్యుదాయినీ
గ్రంధింశస్త్రేణ విస్ఫాట్యఖరస్యశకృతం క్షిపేత్
వాలమూషవిషం తేన శాంతి మాప్నోతి సత్వరం ॥

టీ॥ చుంచెలుక పైనుంచి శరీరమునపడిన అచ్చట మృత్యుకారకమైన గ్రంధి పుట్టును. దానిని శస్త్రముచే చిమ్మి దానిమీద గాడిదలద్దిని వేసి కట్టిన చుంచెలుకవిషమును హరించును-

శ్లో॥ రసంగంధం నిశాంబంధూం గృహధూమం శిరీషజం
బీజమర్క క్షీరపిష్టం లేపాన్మూషవిషాపహం ॥

టీ॥ రసము- గంధకము- పసపు- దాసానిపువ్వు- కరదూపము- దిరిశనగింజలు వీటిని జిల్లేడుపాలతోనూరి లేపనముచేసిన మూషికవిషమును హరించును-

శ్లో॥ శిరీషకుసుమం శక్రైర్వత్సనాభయుతంపిబేత్
విషం మూషిక దష్టానాం శమమాయాతి తక్షణాత్ ॥

టీ॥ దిరిశనపువ్వు- వసనాభి- వీటి మజ్జిగతోనూరి త్రాగిన మూషికవిషమును హరించును-

శ్లో॥ రవిక్షీరైః కేసూత్రం సప్తవారం విభావయేత్
తేనదగ్ధ్వా దంశమర్కచూర్ణం క్షేపాద్విషం హరేత్॥

టీ॥ వెంట్రుకల త్రాటిని 7 సార్లు జిల్లేడుపాలతో భావనజేసి కాటును దానితో కాల్చి జిల్లేడుపట్ట చూర్ణము కాటునందు చల్లిన మూషిక విషమును హరించును-

సశేషమూషిక విషప్రకోపకాలము.

శ్లో॥ మూషికాణాం విషంప్రాయః కుప్యత్యభ్రేష్వనిత్యశః
యథాయథంవా కాలేషుదోషాణాం వృద్ధిహేతుషు
తత్రాప్యేషవిధిః కార్యోయశ్చదూషీ విషాపహః ॥

టీ॥ మూషికవిషము శరీరమునందు మిగిలియున్నయడల తరచుగా వర్షాకాలమునందును దోషవృద్ధిహేతువులైన నితరకాలములయందును ప్రకోపించును- అపుడుగూడ పైజెప్పిన వమనాదులను జేయించవలెను- దూషీవిషచికిత్సనుగూడ చేయవలెను-

మూషికదూషీవిషలక్షణము.

శ్లో॥ ఆదంశాచ్ఛోణితం పాండు మండలానిజ్వరోరుచిః
లోమహర్షో దాహశ్చాపిదూషీవిషార్దితే ॥

టీ॥ మూషికవిషము శరీరమున చాలకాలము నిలవయుండిన కాటునుండి రక్తము స్రవించుట- దేహము పాండువర్ణమగుట- మచ్చలు, జ్వరము- అరుచి- గగుర్పాటు- మంటలు- వాపు గలుగును-

వ్రణకర్ణిక చికిత్స.

శ్లో॥ స్థిరాణాం రుజతాం వాపి వ్రణానాం కర్ణికాంభిషక్
పాటయిత్వాయథాదోషం వ్రణవచ్చాపిశోధయేత్ :

టీ॥ స్థిరములై బాధతోగూడిన మూషికవిష వ్రణములయొక్క కర్ణికను చీల్చి దోషోద్రేకము ననుసరించి వ్రణమునకువలె చికిత్సజేయవలెను-

చతుష్పాదజంతువుల పిచ్చికి సంప్రాప్తి లక్షణములు.

శ్లో॥ శునః శ్లేష్మోల్బణా దోషాస్సంజ్ఞాం సంజ్ఞావహాశ్రితాః
ముష్ణంతః కుర్వతే క్షోభం ధాతూనా మతిదారుణం
లాలావానంధ బధిరస్సర్వతస్సోభిధావతి
స్రస్తపుచ్ఛహనుస్కంధశిరోదుఃఖీనతాననః
అనేనాన్యేపిబోద్ధవ్యా వ్యాలా దంష్ట్రాప్రహారిణః
అలర్కా ఇతి విఖ్యాతాస్సాపస్మారా ఇమే మృగాః.

టీ॥ కోరలచే గఱచేకుక్క - నక్క - పులి - మున్నగువానికి శ్లేష్మప్రధానమ్ముగా దోషములు ప్రకోపించి సంజ్ఞావహనాడులను ప్రవేశించిసంజ్ఞను హరించినవై ధాతువులకు దారుణమైన క్షోభనుగలుగజేయును- అంతట నది సొల్లుకార్చుచు గ్రుడ్డిదై చెవిటిదై, వ్రేలాడుచున్నతోక, దవడలు భుజములు- తల కలదై దుఃఖముతో తలవంచి నిలుకడలేక నంతట పరుగెత్తుచుండును- పిచ్చితోకూడిన యీజంతువులను అలర్కములందురు. ఇచ్చట తంత్రాంతరమున "శ్వానస్సృగాలో మార్జారో గహనోతుర్వ్యాఘ్రో హరిః, వ్యాఘ్రఘోద్వీపీ మృగాదశ్చ భల్లూకశ్చ మహామృగః, ఏతేచాన్యేపి యుక్తాశ్చేదలర్కా ఇతి కీర్తితాః" కుక్క - నక్క - పిల్లి అడవి పిల్లి- తోడేలు- సింహము- పెద్దపులి- చిరుతపులి- సివంగి- ఎలుగు బంటి- కొర్నగండు అను వీటికి పిచ్చియెత్తినయడల అలర్కములని చెప బడును- మఱియు "సాపస్మా" చతుర్గాం ష్ట్రాశ్చతుష్పాత్ర్యార్కరజంతవః ఆలర్కా ఇతి విఖ్యాతాశ్శృగాలజంబుకాదయః- తేషాం విషంమహాఘోరం సర్వప్రాణిహరంభువి" పూర్వోక్తమైన నాలుగుకోరలు నాలుగు కాళ్ళుగల జంతువులకు పిచ్చియెత్తిన అలర్కములని చెప్పబడు ననియు వాటివిషము మహాఘోరమును సర్వప్రాణిహరమునునియు చెప్పబడినది.

అలర్కదంశలక్షణము

శ్లో॥ దంశస్తేన విదష్టస్య సుప్తః కృష్ణం క్షరత్యసృక్
హృచ్ఛిరోరుగ్జ్వరస్తంభః తృష్ణా మూర్ఛోద్భవోనుచ.

టీ॥ వెఱ్ఱికుక్క మున్నగుజంతువులు కరచిన కాటు మొద్దుబారి నల్లనిరక్తము నుగార్చుచుండును- మరియు గుండెనొప్పి- తలనొప్పి- జ్వరము- కదలలేకుండుట- దప్పిక- మూర్ఛ గలుగను ఇవి కరచినప్పుడు తాత్కాలికముగా గలుగు లక్షణములు- ఇప్పటి చికిత్సకుల "అధికవిష స్రావంగేన ప్రాయశశ్చేపలక్షితః" వెఱ్ఱికుక్క కరచినవెంటనే విపరీతమైన బాణముచేకొట్టబడినవానికి గలుగులక్షణములు పుట్టునని చెప్పబడినది.

అలర్కవిషోద్రేకకాలపరిమితి

శ్లో॥ అలర్కదంశమారభ్య త్రిషష్ట్యహస్సు విషంత్యతే
తదాదిమాసిమాసాన్తే హిత్వాదా సాదమున్నకం
పథ్యైభుక్తేతు నభయ సస్యషష్టిదినావధ
ఏకషష్టి దినే చిత్రం విషోద్రేకాద్వినాశయేత్,

టీ॥ పిచ్చికుక్కగాని పిచ్చినక్కగాని కరచినదిమొదలు పదునైదు దినముల వరకు విషము కాటునందేయుండునుగాని శరీరమున వ్యాపించదు- తర్వాత నెలరోజులలోగాని ఒకటిన్నర మాసములలోగాని శరీరమంతట వ్యాపించును- దష్టుడు పథ్యము చేయుచున్నయెడల అఱువది దినముల వరకు విషము శరీరమున వ్యాపించదు- అఱువది యొకటవదినమున చిత్రముగా విషము ప్రకోపించి రోగిని చంపివేయును- దినముల 61వ దినమున తప్పక విషమెక్కి పిచ్చికుక్కకరచినవాడు చచ్చుట ప్రసిద్ధమైయున్నది.

అలర్కవిషనిదానము,

శ్లో॥ ఉపేక్షితేలర్కవిషే స్వయం యావత్ప్రకుప్యతి
తదాదాశీతభీశ్చాపి జ్వరఃకంపోభ్రమశ్శం వ్యథా

వమత్యతీవశ్లేష్మాణం పేశీ రూపం ముహుర్ముహుః
సర్వత్ర జలభీశ్చ ప్రలాపో రోదనంతథా
శీతభీశ్చ నిదాఘేపి శ్వానచేష్టాయుతానిచ
అత్యంత క్షుత్పిపాసాచ మధ్యేమధ్యేమతిభ్రమః
పూర్వం సురూఢేదంశేతుతదాశోఫో భృశంవ్యథా
తత్కస్యాస్యకస్మాద్వారిణాం శబ్దసంస్పర్శ దర్శనైః
క్షుత్పిపాసాశక స్మాత్ర నిరోగే జలభీతికః
తదహ్నా వాద్వితీయేవా తృతీయేవామృతిర్భవేత్
పూర్వం ప్రకోపా త్తత్సాధ్యమసాధ్యం తదనంతరం
వారిణాపిహాక్షణాపి శక్యం జీవయతుంనహి॥

టీ॥ అలర్కవిషమునకు దానిగడుపుదినములలో చికిత్సజేయక యుపేక్షించిన యడల దానంతట యది రెండు మాసములకు ప్రకోపించును. అపుడు మొదట శరీరమున శీతలస్పర్శము కలిగినట్లుండుట,- అమితమైనచలి పెట్టుట, తీవ్రమైనజ్వరము, వణుకు, మిక్కిలిబాధ, మాటిమాటికి తెల్లని కండలవంటి శ్లేష్మము వమనమగుట, దేనిని జూచినను జలమని భయపడుచుండుట, సన్నిపాతరోగివలె ప్రేలుచుండుట, ఏడ్చుట, ఎండాకాలమునందుగూడ చలితో బాధపడుట, కుక్కవలె నరచుట, చేష్టలుచేయుట, ఆకలి దప్పికలు ఎక్కువగాగలుగుట, అప్పుడప్పుడు మైకము గలుగుచుండుట, ఆదివరకు శుభ్రముగ మానిపోయి బాధారహితముగ నున్న గాయమునందు అకాత్తుగ వాపు నొప్పి యేర్పడుట నీటియొక్క ప్రస్తాపనను వినినను, ముట్టుకొనినను చూచినను విలవిల తన్నుకొనిపరుగిడుట, తననోటితో జలప్రస్తాపన చేయకుండుట, అకలి దప్పికలుగలిగినను మలమూత్రములు విసర్జించ వలసియున్నను నీటిచే పండబడినదని అన్నమును- నీటిని చూడవలసివచ్చుననియు ముట్టుకో వలసి వచ్చుననియు- పానమును మలమూత్రవిసర్జనమును వర్జించుట అను నీలక్షణములు గలిగి ఆరోజున గాని మరుసటి రోజుగాని మూడ

కోజానగాని మరణము గలుగును. విషము దానంతట నది ప్రకోపించు టకు పూర్వమే చికిత్సనసాధ్యమగుగాని ప్రకోపించిన తర్వాతసాధ్యము గాదు- ప్రకోపించినతర్వాత అలర్కవిషార్తుని బ్రహ్మదులైనను జీవింప జేయలేరు. వీటి విషమునకు ఆంగ్లేయభాషయందు హైడ్రోఫోబ్యా యని యందురు.

శ్లో॥ కాలేత్వలర్కదష్టస్య వాతపిత్తే ప్రదూషితే ×
బుద్ధిస్థానమపాక్రమ్య మోహయంతి భృశం తతః
అలర్కం పశ్యతి సదా చాత్మానం మన్యతే తథా
అతః కరోతి దష్టస్తు తేషాం చేష్టాం రుతం నరః.

టీ॥ పిచ్చికుక్క కరచినవానికి దాని విషమువలన సకాలమునందు వాత పిత్తములు బాగా దూషింపజేయబడి ప్రకోపించి స్వస్థానమునుండి బయలుదేరిబుద్ధిస్థానమును ప్రవేశించి బుద్ధిని మోహింపజేయును- అందు వలన దష్టుడెల్లపుడు తనకు కరచిన కుక్కనే చూచుచుండుచు- అట్లు చూచుటవలనను దానినే ధ్యానించుటవలనను తననుగూడ కుక్కనుగా భావించును- అట్లు భావించినవెంటనే దానివలె చేష్టలు అరచుట మున్నగు పనులను చేయుచుండును-

అరిష్టలక్షణము. ×

శ్లో॥ దష్టోయేనతుతచ్చేష్టారుతం కుర్వన్ వినశ్యతి
పశ్యం స్తమేవచాకస్మాదాదర్శ సలిలాదిషు.

టీ॥ ఏజంతువుకరచిన ఆజంతువువలె అరచుచు దానిచేష్టలను చేయుచుండిన వాడు జీవించడు- మరియు సద్దము- నీరు మున్నగువానియందు తనను కరచిన దాని రూపమునే జూచుచుండినను వాడు జీవించడు-

జలత్రాసలక్షణము. ✓

శ్లో॥ యోద్భ్యస్త్రస్యేదదష్టోపి శబ్దసంస్పర్శదర్శనైః
జలసంత్రాసనామానం దష్టంతమపివర్జయేత్
ప్రసుప్తో ధోత్థితో వాపి స్వస్థస్త్రస్తోనసిధ్యతి.

టీ॥ విషజుష్టవు కలవస్త్రపట్టికి జలముకు శబ్దమును విన్నను, తగిలినను, చూచినను ఎవడు భయపడునో వానికి జలత్రాసుడని పేరు వాడు జీవించడు. విషజుష్టవు కాటులేకున్నను ఆ లక్షణములున్నను జీవించడు. స్వప్నమందు పురుషుడు నిద్రలోగాని మెలకువగలిగిన తర్వాతగాని జలమును చూచి భయపడిన జీవించడు

రెండవజలత్రాసుని లక్షణము.

శ్లో॥ అథాన్యో వా జలత్రాసీ తస్యారిష్టం న చింతయేత్
బుద్ధిస్థానం యదా శ్లేష్మా కేవలః పరిరుధ్యతే
తదా బుద్ధ్యా నిరుద్ధాయాం శ్లేష్మణాధిష్ఠితో నరః
జాగ్రత్సుప్తోథవాత్మానం మజ్జంతమివమన్యతే
సలిలేఽస్మిన్నితి తథా జలత్రాసంతు తం విదుః
శ్లేష్మఘ్నం తత్ర కర్తవ్యం శోధనం శమనాని చ
ఆహారస్య విధానేన యథావత్ప్రకృతిం వ్రజేత్ ॥

టీ॥ ఈచెప్పబోవు లక్షణములుగల జలత్రాసికి అరిష్టము లేదు. ఒక శ్లేష్మము మాత్రమే ప్రకోపించి బుద్ధిస్థానమును పొందినపుడు శ్లేష్మముచే బుద్ధి నిరోధింపబడగా శ్లేష్మముచే ప్రాపింపబడినవాడై మనుజుడు మేల్కొనినప్పుడు, నిద్రలోను, నీటిలో మునిగిపోవుచున్నట్లు తలచి నీటి వలన భయమును పొందును. వానిని జలత్రాసియందురు. అప్పుడు శ్లేష్మహరములైన శోధన శమన చికిత్సలను జేసి సామ్యప్రకృతిని పొందువరకు శ్లేష్మహరాహారమునే ఇవ్వవలెను.

వెఱ్ఱిజంతువుల కాటుకు చికిత్స.

శ్లో॥ విస్రావ్య దంశం తైర్దష్టే దగ్ధముష్ణేన సర్పిషా
ప్రదిహ్యాదగదైస్తైస్తైః పురాణం చ ఘృతం పిబేత్
అర్కక్షీరయుతం చాస్య యోజ్యమాశు విశోధనం

అంకోల్లోత్తరమూలాంబు త్రిఫలం సహవిః పలం
పిబేత్సధత్తూరఫలాం శ్వేతాంవా పిపునర్నవాం ॥

టీ॥ పెఱ్ఱిజంతువులగు నక్క మున్నగునవి కఱచినపుడు కాటును పిండి రక్తము స్రవింపజేసి తప్తఘృతముచేగాల్చి అగదములచే పూయవలెను ప్రాతనేతిని త్రాగించవలెను. మరియు కఫాధిక్యమునందు వమనద్రవ్యములను జేర్చి పిత్తాధిక్యమందు విరేచనద్రవ్యములను జేర్చి జిల్లేడుపాలతో శోధనౌషధమును ఇవ్వవలెను. ఇచ్చట తంత్రాంతరమున "వింశద్వసపర్యంతం నదాతవ్యంతు భేషజం దత్వాచేదౌషధం పశ్చాత్పునర్దద్యాత్తదౌషధం విషార్తస్యౌషధాత్పూర్వం దేయంవమనముత్రవై ఏరండపత్రస్వరసైన్షట్కృంవా సప్తవాసరం" పిచ్చికుక్క కఱచినది మొదలు ఇరువదిదినములవరకు విషము శరీరమునవ్యాపింపక గాయమునందే యుండునుగాన ఇరువదిదినములలోపల ఔషధమిచ్చుటవలన యుపయోగములేదు. అట్లిచ్చినయడల తిరిగి పదునైదు దినములతర్వాత రెండవసారి యౌషధము నివ్వవలెను. ఔషధమిచ్చుటకు పూర్వము దినముమార్చిదినము ఆముదపాకు పసరు త్రాగించి వమనము చేయించవలెను. ఇట్లు ఆరుపర్యాయములుగాని ఏడుపర్యాయములుగాని వమనము చేయించి ఔషధ మివ్వవలెను. ఆముదపాకుపసరు పంన్రెండేండ్లకు లోబడినవారికి అరగిద్దెడు వంతునను అంతకు మైబడినవారికి క్రమముగా ఆరసోలెడువరకు త్రాగించి వమనము చేయించుచుండవలెను. త్రాగించిన పసరంతయు వమనము చేయించవలెను. వమనము చేయించినదివసమున లఘ్వాహారమును తీసికొనవలెను (చారుమున్నగునవి) అని చెప్పబడినది. ఈతంత్రకారుడు యిరువది రోజులవరకు ఔషధగ్రహణమును నిషేధించి విషము శరీరమున వ్యాపించుకాలమందే ఔషధగ్రహణమును విధించుచున్నాడు. ఈవిషయమున శ్రుతము:- "కుక్కల్వ్యాయంవిషంయస్యనసజీవతిమానవః తస్మాత్ప్రకోపయేదాశు స్వయం యావన్నకుప్యతి" విషము తనంతట తాను ప్రకోపించిన యడల మనుజుడు జీవించడు గనుక దానిని ముందుగనే ప్రకోపింపజేయవలయునని జెప్పి ప్రకోపనకు తగిన ఔషధమునుగూడ నిరూపించియున్నాడు

అందువలన యిరువదిదినములవరకు ఊరకుండుటకంటె గాయమునం దున్న దానినే ప్రకోపింపజేయు నస్త్రశుతపద్ధతియే అనుసరణీయముగ నున్నది- ఆచారముగూడ నిట్లే కనుపించుచున్నది.

అలర్కదష్టునకు ఔషధము పుచ్చుకొను వరకు పథ్యము

శ్లో॥ శ్వానదంశనమారభ్య భేషజగ్రహణావధి
సుఖోష్ణ వారిణాస్నానం కాదాచిత్కం సమాచరేత్
మరీచచూర్ణం లశునం మాద్గమాషకసూపకం
కుణంబంబాలవార్తాకం కటుతక్రం ఘృతందధి
శాల్యన్నం యావనాలాన్నం గోధూమాం బష్టిష్టకం
జంబీరామలకం జీరం లవణం పథ్యమాచరేత్॥

టీ॥ పిచ్చికుక్క కరచిన రోజు మొదలుకొని ఔషధము పుచ్చుకొనువరకు అప్పుడప్పుడు సాత్త్ర్యమగు నుష్ణోదకస్నానము- మిర్యాలపొడి- తెల్ల ఉల్లిగడ్డ- పెసరపప్పు- కందిపప్పు- కొయ్యతోటకూర- లేతవంకాయ- కారముపొడి- మజ్జిగ- నెయ్యి- పెరుగు- వరియన్నము- పెద్దజొన్నల అన్నము- గోధుమరొట్టె- రాగిరొట్టె- నిమ్మకాయ- ఉశిరికకాయ- జీలకఱ్ఱ- ఉప్పు వీటిని యుపయోగించవలెను.

అలర్కదష్టునకు రెండుమాసములవరకు పథ్యము.

శ్లో॥ అలర్కదంశమారభ్య తతో మాసద్వయావధి
పూర్వం చౌషధపానాద్వామద్యమాంసాండమత్స్యకాః
కులుత్థ మాషనిష్పావకంబుకం గ్వశ్చకోద్రవాః
నిష్పారావరకాశ్చైవశ్యామాకతిలసర్షపాః
అతసీశాకతైలేచ కర్కటీ బీజగృంజనే
స్నేహా సంస్కృతి రామ్లంచ వపనాభ్యంజనం రతిః
భేరికాహాళకానద్ధ మృదంగాకర్ణనంతథా
విమాన.ధూమశకట తథాశ్వ గజరోహణం

నిమ్నోన్నతాటనాలోకం భూజాశ్వేలాజలేక్షణం
శింబీసస్యేషు కృష్టేషు నందనేష్వటనం తథా
ధూమనౌకాప్రయాణంచ మార్గాయాసోబ్ధిదర్శనం
వర్జయేద్యత్నతశ్శ్వేతానలర్క విషదూషితః॥

టీ॥ పిచ్చికుక్క కరచినదిమొదలు రెండుమాసములవరకుగాని ఔషధసేవ చేయువరకుగాని మద్యము- మాంసము- గ్రుడ్లు- చేపలు, ఉలవలు- మినుములు- అనుములు- సజ్జలు- కొఱ్ఱలు- ఆరికెలు, గడ్డిగింజలు- వరిగెలు- చామలు- నువ్వులు- ఆవాలు- అవిసెకూర- నూనె- దోసగింజలు- నీరుల్లి- తిరుగమాత (పోపు) మామిడికండు- దానిపిందెకాదు ఆవగాయ మున్నునవి- క్షౌరము- అభ్యంజనము- మైథునము- నగారా- ఢంక- రుంజ- మద్దెల- మొదలైనవాని ధ్వనులనువినుట- విమానము- రైలుబండి- బండి- గుఱ్ఱము- ఏనుగు మున్నగువానినెక్కుట ఆగాధస్థలములయందు- ఎత్తైనస్థలములయందు తిరుగుట- వాటిని చూచుట- పెద్దమంటలను చూచుట- సముద్రములు- నదులు- కుంటలు చెరువులు మున్నగు నీటితోనిండిన ప్రదేశములను చూచుట- కాయధాన్యము పైరులుండు పొలములలోను దున్నిన పొలములలోను ఉద్యానవనములయందును సంచరించుట- పొగరోడ ప్రయాణము చేయుట- మార్గాయాసము- సముద్రమును చూచుట- క్రొత్తనీటిని స్పృశించుట మున్నగువానిని విసర్జించవలెను-

అలర్కదష్టునకు మూడుమాసములవరకుపథ్యములు.

శ్లో॥ భేషజగ్రహణారంభాత్తథా మాసత్రియావధి
జుహ్వాలీవర కశ్యామా నీవారాః పృథుజాహ్వలాః
రక్తశూకః కంబుమేథీ మాషానిష్పావకాస్తిలాః
ద్రాక్షౌచ తైల సంస్కారా హింగు ఖర్జూరమేవచ
ఫలాంబుమూలకం చామ్రం నారికేలంగుడంతథా

పిండాలుశ్చతథా కందః వార్తాకంకారవేల్లకం
అలాబులఘునిష్పావా మాంసం మత్స్యానిసర్వశః
కర్కటీబీజ శాకానిక్షార మభ్యంజనంతథా
భారవాహం పథాయాసం నూత్నశాల్యోదనంతథా
నవీనం దధితక్రంచ స్నానం శీతోదకేతథా
ఏతాని వర్జయేత్సమ్య గలర్క విషదూషితః

టీ॥ ఔషధము పుచ్చుకొనినది మొదలు మూడుమాసములవరకు పాలాపు జొన్నలు(పూచబియ్యము) వరిగెలు, చామలు- సెవరిధాన్యము- మొక్కజొన్నలు- తెలవదపువద్లు- సజ్జలు, మెంతులు- మినుములు- అనుములు నువ్వులు- ద్రాక్ష- నూనె- పోపు- ఇంగువ- ఖర్జూరము- నీరుల్లి- ముల్లంగి, మామిడిపండు కాయ మున్నగునవి, కొబ్బరికాయ- బెల్లము- పెండలము- కంద- వంకాయ- కాకరకాయ- అనపకాయ- చిక్కుడు కాయ- మాంసము- అన్నివిధములగు చేపలు- దోసకాయ- దోస గింజలు- అపకూరలు- క్షారము- అభ్యంజనము- బరువుమోయుట- మార్గమున నడుచుట- కొత్తబియ్యపుఅన్నము- లేగటిపెరుగు- లేగటి మజ్జిగ- శీతోదకస్నానము అనువానిని పిచ్చికుక్క కరచినవాడు వర్జించవలెను.

√ నాలుగుమాసములవరకు పథ్యములు.

శ్లో॥ భేషజగ్రహణారంభాత్ దగ్దుష్టాః కంగుకోద్రవాః
కులుత్థశ్చామృతఫలస్తినిశః కరమర్దకః
తాలమూలం శిలింధ్రంచ మదిరాకదలీఫలం
కలహంచోపవాసంచ జాగరం జాంగలామిషం
వృష్టిఘాతం మద్యపానం చతుర్మాసాన్ పరిత్యజేత్ ॥

టీ॥ ఔషధము సేవించినది మొదలు నాలుగుమాసములవరకు జీడిపప్పు- కొర్రలు- అరికెలు- ఉలవలు- జామపండు- పాలపండు- కలేపండ్లు,

తేగలు- పుట్టకొక్కు- కల్లు- అరటిపండు- పోట్లాడుట, ఉపవాసముండుట, శాత్రులయందు మెలకువతోనుండుట- జాంగలజంతు మాంసము- వర్షములో తిరుగుట- సారాయి- మున్నగువానిని పిచ్చికుక్క కరచినవాడు విసర్జించవలెను-

శ్వానదష్టుల కైదుమాసములవరకు పథ్యము.

శ్లో॥ భేషజగ్రహణారంభాద్వర్జయే న్మాసపంచకం
వాల్మీకానూన్నకరపలం తైలభ్రష్టానపూపకాన్॥

టీ॥ పిచ్చికుక్క కరచినవాడు ఔషధము తీసికొనినతర్వాత ఐదుమాసముల వరకు ఉసిళ్లు, పందిమాంసము- నూనెతోవండిన పిండివంటలు, అరవ మాసమువరకు నిషేధించబడినవి విసర్జించవలెను,

ఆరుమాసములవరకు పథ్యము.

శ్లో॥ భేషజగ్రహణారంభా త్పక్షిమాంసా నిసర్వశః
కూష్మాండం కుక్కుటపలం శశకోకారవేల్లకం
వృకాది దంశితం మాంసం షాణ్మాసం పరివర్జయేత్॥

టీ॥ పిచ్చికుక్క కరచినవాడు ఔషధము సేవించినతర్వాత ఆరుమాసముల వరకు సర్వపక్షుల మాంసము- గుమ్మడికాయ, కోడిమాంసము- కుందేలు మాంసము- పొట్టికాకరకాయ- తోడేలు మున్నగునవి పట్టిన మేక మున్నగువాని మాంసము అనువానిని విసర్జించవలెను-

సంవత్సరమువరకు పథ్యములు.

శ్లో॥ ఔషధగ్రహణారంభా ద్రసాలఫలసర్షపః
వ్యాయామంచ వ్యవాయంచ వర్జయే ద్వత్సరావధి॥

టీ॥ పిచ్చికుక్క కరచినవాడు ఔషధము సేవించినది మొదలుకొని ఒక్క సంవత్సరమువరకు మామిడిపండు- ఆవాలు- వ్యాయామము- మైథునము అనువానిని విసర్జించవలెను.

శ్లో॥ అలర్క దంశంత్వరయాదహేత్లాహశలాకయా
విదారిమూలం మరిచం కర్షమాత్రం పిబేన్నరః
అలర్కస్య విషంహన్యాత్తత్క్షణాద్భన సంశయః॥

టీ॥ పిచ్చికుక్క కరచిన వెంటనే బాగాకాల్చిన ఇనుపముక్కతో వ్రణమును కాల్చి నేలగుమ్మడుగడ్డ మిర్యాలు నూరి త్రాగవలెను. అలర్క విషమును వెంటనే శాంతింపజేయును.

అలర్కవిషమునందు లేపములు.

శ్లో॥ తైలంగుడంభానుక్షీరం సమంసమ్మర్ద్య లేపయేత్
శ్వానదంశ విషం హంతి తద్వత్ఫేరు బిడాలకం॥

టీ॥ నువ్వులనూనె, బెల్లము, జిల్లేడుపాలు వీటిని సమముగా మర్దనచేసి కాటుపైరాచిన పిచ్చికుక్క, నక్క, పిల్లి అనువాని విషమును హరించును.

శ్లో॥ శ్వానస్యాపి విషంహంతి లేపః కుక్కుట విష్ఠయా॥

టీ॥ పిచ్చికుక్క కరచినచోట కోడిమలమును పట్టించినయెడల విషమును హరించును.

శ్లో॥ అలర్కేనచ దష్టానాం కుమారీదల సైంధవం
బధ్వాసుఖోష్ణం పేయాచ త్రిదినాంతే సుఖావహం.

టీ॥ కలబందమట్టలో సైంధవలవణమును పొదిగి కుమ్ములో నుడికించి సుఖోష్ణముగ నుండునప్పుడు గాయముపైవేసి కట్టుగట్టి కొంతభాగమును తినవలెను. మూడుదినములలో పిచ్చికుక్కవిషమును హరించును.

శ్లో॥ పిష్ట్వాయుగఫలీమూలం సతోయం జంబుకక్షతే
లేపనాత్తత్క్షణం హంతి పరం తీక్ష్ణతరం విషం॥

టీ॥ దుష్టపువేరును ఉదకముతోచాది వెఱ్ఱినక్క కరచిన గాయమునకు వేసిన విషమును వెంటనే హరించును.

శ్లో॥ పిష్ట్వాపామార్గమూలంచ కర్షైకం మధునాపిబేత్
ఆరణ్యజీరకం వాథప్రాతస్స్నాయంతనం పిబేత్
దినత్రయం మహాఘోర మలర్కస్య విషంహరేత్ ॥

టీ॥ ఉత్తరేణు వేరును తులమంప్రమాణము నూరి తేనెతోగలిపి రెండు వేళలను మూడురోజులు సేవించినను, అదేవిధముగా అడవి జీలకఱ్ఱను తినినను అలర్కవిషమును హరించును.

శ్లో॥ లశునోషణ వైదేహీ వరాగో ఘృతకల్కితం
పానన్యాంజనాలే పైర్చ్య విషస్యామధంపరం॥

టీ॥ వెల్లుల్లి, మిర్యాలు, పిప్పళ్ళు, త్రిఫలములు వీటిని సమానముగా చూర్ణించి ఆవునేయిలోగల్పి పాన నస్యాంజనాలేపనములయం దుప యోగించిన అలర్కవిషమును హరించును.

శ్లో॥ బ్రహ్మణ్యా భూజప్రాజ్యాల గంధం జంబీరవారిణా
పిబేచ్ఛ్వాన విషంహంతి దినైకం నాత్రసంశయః
విష్ణుక్రాంతాం సమూలంచ నరమూత్రేణ పేషయేత్
పీత్వాలర్కవిషంహంతి సూర్యక్రాంతాంచ తద్విధాం॥

టీ॥ తూర్పువైపుపారిన గంగరావిచేరును నిమ్మపండురసముతో నఱుగదీసి పుచ్చుకొనిన పిచ్చికుక్కవిషమును హరించును. విష్ణుక్రాంత సమూల మునుగాని సూర్యక్రాంత సమూలమునుగాని నరమూత్రముతో నూరి త్రాగిన పిచ్చికుక్కవిషమును హరించును.

శ్లో॥ తైలం శోణఫలీపక్వం చతుర్గుణచ వార్యుతం
ఘృతదర్వీ ప్రమాణేన ప్రాతస్స్నాయంతనం పిబేత్
సృగాలాతుశ్వానవిషం దశరాత్రేషుహంతివై॥

టీ॥ ఊటివిత్తనము ఆదళముచే నూరి కల్కమునకు నాలుగురెట్లు నువ్వుల నూనె నూనెకు నాలుగురెట్లు నీరుబోసి నూనెమిగులునట్లుగాచి

ఆనాకైను నేతిగరిటె ప్రమాణము నాలుగు నిమ్మపండ్లరసములో గలిపి పుచ్చుకొనవలెను. ఇట్లు 10 రోజులు తీసికొనిన శ్వానవిషమును హరించును.

శ్లో॥ గోమూత్రేణైకశ్వేతకామూలం పిష్ట్వా రిష్టప్రమాణతః
పిబేద్ద్వ్యహ్నాంబునాదం శైలేష్యం త్ద్దిన సప్తకం
శ్వాశసృగాల మార్జాలవిషం హరతి వైభృశం॥

టీ॥ నాగసారత్రవేళ్లను గోమూత్రముతో నూరి కుంకుడుగింజ ప్రమాణము గోమూత్రముతో గల్పి ద్వికాలములయందు వారమురోజులు పుచ్చుకొనుచు దానినే కాటునందుగూడ లేపనజేసిన కుక్క, పిల్లి, నక్క మున్నగువాని విషమును హరించును.

శ్లో॥ దుత్తూరకరసే విశ్వక్షీరాజ్య గుడయోగతః
శునో విషం వినశ్యేత పీత్వా వైసప్తవాసరాన్॥

టీ॥ ఒకతులము నల్లయుమ్మెత్తాకు పసరులో శొంఠిచూర్ణము- పాలు- నెయ్యి- బెల్లము గల్పి వారమురోజులు త్రాగిన కుక్కవిషమును హరించును-

శ్లో॥ నింబంకోట జబీజంచ చందనం పద్మకేసరం
క్షీరపిష్టంనిహంత్యా శుశ్వాన మార్జాలజంవిషం॥

టీ॥ వేపవిత్తులు, కొడిశపాలవిత్తులు- మంచిగంధము- తామరకేసరములు వీటిని ఆవుపాలతో నూరి త్రాగిన కుక్క పిల్లి కాటువిషమును హరించును.

శ్లో॥ శుష్కద్వీపిక్రవ్య చూర్ణం విపచేద్ధేను దుగ్ధకే
ప్రాంతస్నాయంతనం గ్రాహ్యం త్రిదినేశ్వ విషాపహం॥

టీ॥ చిరుతపులి మాంసము నెండించి చూర్ణముచేసి ఆచూర్ణము నావుపాలలో వేసి కాచి ఉదయాస్తమయములయందు మూడురోజులు పుచ్చుకొనిన పిచ్చికుక్క విషమును హరించును.

శ్లో॥ శిరోరుహాన్ మషీంకృత్వా తిలతైలేన భక్షయేత్
కారవేల్లరసం దేహే లిప్త్వాచ స్నానమాచరేత్
శ్వాన సృగాల మార్జార విషం హరతి తత్క్షణాత్॥

టీ॥ తలవెంట్రుకలను మసిచేసి దానిలో నొకతులము ప్రమాణము నువ్వుల నూనెగల్పి త్రాగి కాకరాకుపసరును శరీరమున బూసికొని కొంతకాల ముండి స్నానము జేసిన వెట్టికుక్క నక్క పిల్లి మున్నగువాని విషమును హరించును.

శ్లో॥ తుంబీమూలంచ బీజంవా పత్రం వావల్కలం తతః,
కర్షంపిష్ట్వా జలైః పీత్వా త్రిదినేశ్వ విషంజయేత్॥

టీ॥ చేదానపవేరునుగాని- గింజలనుగాని- ఆకునుగాని- పట్టనుగాని తులము ప్రమాణమును నీటితోనూరి మూడురోజులు త్రాగిన కుక్కవిషమును హరించును.

శ్లో॥ హరిన్మంజరి పత్రాణి పిష్ట్వాచ లశునం తథా
పక్త్వా చైరండతైలేన పిబేచ్ఛ్వాన విషాపహం॥

టీ॥ కుప్పింటాకు, వెల్లుల్లి వీటిని మెత్తగనూరి ఆముదముతో నుడికించి మూడురోజులు రెండుపూటలు పుచ్చుకొనిన కుక్కవిషమును హరించును.

శ్లో॥ అలర్కస్య విషంహంతి తక్రపిష్టా సుగంధికా
కరంజమూలస్వరసం పీత్వాలర్క విషం జయేత్॥

టీ॥ సుగంధిపాలవేళ్ళను మజ్జిగతోనూరి త్రాగినను- కానుగవేరు స్వరసమును త్రాగినను పిచ్చికుక్క మున్నగువాని విషమును హరించును.

శ్లో॥ కుష్ఠం హారిద్రాం గోమూత్రే క్వాథయిత్వా పిబేత్సుఖం
గుంజామూలం వచాచూర్ణం శీతతోయేన ఖాదయేత్
శ్వానసృగాల మార్జారవిషం హరతి తత్క్షణాత్।

టీ॥ చెంగల్వకోష్టు- పసపు- వీటిని గోమూత్రముతో కషాయముగాచి కొంచెము వెచ్చగానుండగా పుచ్చుకొనినను, తెల్లగురివెంద వేరు వస

Ch. Lakshmana Charyulu

వీటిని చల్లని నీటితో నూరి పుచ్చుకొనినను కుక్క - నక్క - పిల్లి మున్నగు వాని విషమును హరించును.

శ్లో॥ దుత్తూరపత్రస్వరసం జంబీరామ్లేన సంయుతం
దినైకంచ పిబేత్సమ్యక్ శ్వానదంష్ట్రా విషంహరేత్ ॥

టీ॥ నల్లయుమ్మెత్త స్వరసములో నిమ్మపండ్లరసమును సమానముగా కల్పికొని రెండుపూటల త్రాగిన పిచ్చికుక్క విషమును హరించును.

శ్లో॥ దుత్తూరస్య శిఫాపేయాక్షీరేణ పరిపేషితా
అంకోలమూలజా చాపిశ్వవిషఘ్నీ ప్రకీర్తితా॥

టీ॥ నల్లయుమ్మెత్తవేరును పాలతో నూరి త్రాగినను ఊడుగవేరును పాలతో నూరి త్రాగినను పిచ్చికుక్కవిషమును హరించును.

సూర్యోదయరసము.

శ్లో॥ నరమూత్రయుతం లేప్యం గోపిత్తం మధుపాదయోః
శ్వానసృగాల మార్జార మండూకైశ్చ భుజంగమైః
దష్టం సంజీవయత్యేష సూర్యోదయ మహారసః ॥

టీ॥ గోపిత్తము, తేనె వీటిని నరమూత్రముతో నూరి పాదములకు లేపనచేసిన, వెర్రికుక్క - నక్క - పిల్లి, కప్ప - పాము మున్నగువాని విషములను హరించును. దీనిని సూర్యోదయరసమందురు.

భీమరుద్రరసము.

శ్లో॥ శిరీషపుష్పకుష్ఠైలాశిలాసవ్యోష రేణుకాః
యష్ట్యర్క హింగు చిత్రాణి సింధువారణపంచకం
రసోగంధశ్చ గగనం కాంతలోహం సమంసమం
విశాలాబృహతీ బ్రాహ్మీ సౌగంధిక సదాడిమైః
మర్కటాశ్చాత్మగుప్తా యాస్స్వరసేన పృథక్ పృథక్
భావయిత్వారక్తి మానాం వటికాం కారయేద్భిషక్

ఏకాంపటీం భక్షయిత్వా పిబేచ్ఛీతజలం తతః
భీమరుద్రరసోనామహంత్యలర్క విషం భృశం॥

టీ॥ దిరిశనపుష్పాలు- చంగల్వకోష్ఠు- ఏలకులు- మణిశిల- శొంఠి- పిప్పలి- మిర్యాలు- రేణుకలు- అతిమధురము- తెల్లజీలకు- ఇంగువ- చిత్రమూలము- చావిలిపంచకము- పాదరసము- గంధకము- అభ్రకము- కాంతము- వీటిని సమభాగములు గ్రహించి కల్వమునందువేసి పెద్దపాపర- వాకుడు- సరస్వతిఆకు- చెంగలువకంప- దానిమ్మపండు- తీటకోవెల- దురదగొండి వీటియొక్క స్వరసముచే వేరువేరుగా యొక్కొక్కదినము మర్దనచేసి గురిగింజప్రమాణము మాత్రలు చేసి వారమురోజులు ద్వికాలములయందు ఒక్కొక్క మాత్రవంతున సేవించి చల్లని నీటినిత్రాగుచుండిన అలర్కవిషమును హరించును- దీనిని భీమరుద్రరసమందురు-

శ్లో॥ పలలం తిలతైలంచ రూపికాయాః పయోగుడః
నిహంతి విషమాలర్కం మేఘబృందమివానిలః॥

టీ॥ మాంసము- నువ్వులనూనె- తెల్లజిల్లేడుపాలు- బెల్లము- ఇవిపిచ్చికుక్క విషమును మేఘమును వాయువువలెనే హరించును-

శ్లో॥ మూలస్య శరపుంఖాయాః కర్షం దుత్తూరకాగ్ధకం
తండులోదక మాదాయపేషయే త్తండులైస్సహ
ఉన్మత్తకస్యపత్రైస్తు సంవేష్ట్య పూపకంపచేత్
ఖాదేదామధ కాలేత దలర్క విషదూషితః
కరోత్యన్యాన్వికారాంస్తుతస్మిన్జీర్యతిచామధే
వికారాశ్శిశిరేయాప్య గృహేవారి విపర్జితే
తతశ్శాంతవికారస్తు స్నాత్వాచైవాపరేహని
శాలిషష్టికయోర్భక్తం క్షీరేణోష్ణేన భోజయేత్
దినత్రయే పంచమేవావిధిరేషోర్ధమాత్రియా

కర్తవ్యోభిషజావశ్య మలర్కవిషనాశనః
కుప్యేత్స్వయం విషం యస్యనస జీవతిమానవః
తస్మాత్ప్రకోపయేదాశు స్వయం యావన్న కుప్యతి॥

టీ॥ వెంపలివేరు 1 తు- ఉమ్మెత్తవేరు ½ తు- వీటిని కొంచెము బియ్యముతో గలిపి కడుగుతో నూరి ఉమ్మెత్తాకులు గప్పి అట్టువలె కాల్పవలెను- పిచ్చికుక్క కరచినవాడు ఔషధమును సేవించునపుడు దీనిని తినవలెను- ఔషధము జీర్ణించునపుడు కుక్కవలెనే చేష్టలుచేయును. అప్పుడు నీటిసంబంధములేకుండ చల్లగనుండు ప్రదేశమునందు వానినుంచవలెను- వికారములు తగ్గినతర్వాత మరుసటిరోజు స్నానము జేయించి శాలిధాన్య షష్టికధాన్యముల యన్నమును వెచ్చనిపాలచే భుజింపజేయవలెను- తిరిగి 3 వ రోజుగాని 5 వరోజునగాని పైయౌషధమును పూర్వమిచ్చినదానిలో సగమివ్వవలెను. ఈవిధముగా పిచ్చికుక్క విషముపోగొట్టవలెను- ఇట్లు ఔషధమువలన గాక స్వయముగనే విషము ప్రకోపించిన మనుజుడు జీవించడు, అందువలన దానంతటది ప్రకోపించకముందే ప్రకోపింపచేయవలెను, మరియు ననుభవమునందు సాయంకాలమున 4 తులముల ఉమ్మెత్తాకును నూరి చింతపండుపులుసులోగల్పి త్రాగించి రాత్రియంతయు దీపములేనియింటిలో నుంచిన పిచ్చికుక్క కరచినవాడు వెఱ్ఱిచేష్టలుచేయును. మరునాడు స్నానముచేయించి మామూలు ఆహారవిహారములను సేవింపజేయుచున్నారు.

స్నానము.

శ్లో॥ బీజరత్నౌషధీగర్భైః కుంభైశ్శీతాంబు పూరితైః
స్నాపయేత్తం నదీతీరే సమంత్రైర్వాచ తుష్పథే
బలింనివేద్యతత్రాపి పిణ్యాకః పలలందధి
మాల్యానిచ విచిత్రాణి మాంసం పక్వామకంతథా
అలకాధిపతేయక్షసారమేయ గణాధిప
అలర్కజాష్టమే తన్మేనిర్విషం కురుమాచిరాత్।

టీ॥ మరియు వానిని, శ్రేష్ఠములైన రత్నములు ఓషధులు కుండలయందు వేసి వాటిని చల్లని నీటిచే నింపి నదీతీరమునందుగాని నాలుగుమార్గములు గలిసినచోటగాని స్నానముజేయించి అలకాధిపతేయను మంత్రముచే తిలకపిండి- మాంసము- పెరుగు- చిత్రములైన పుష్పమాలికలు- పక్వమాంసము- అపక్వమాంసము వీటిని బలిద్రవ్యముగా సమర్పించవలెను.

శ్లో॥ దద్యాత్సం శోధనం తీక్ష్ణమేవం స్నాతస్యదేహినః
అశుద్ధస్య సురూఢేపి వ్రణే కుప్యతి తద్విషం॥

టీ॥ పరిశుద్ధుడుకానివానికి వ్రణముమానినను విషము ప్రకోపించునుగాన స్నానానంతరము తీవ్రమగు సంశోధనము చేయవలెను.

అలర్కవిషహరద్రవ్యములు.

శ్లో॥ అర్కక్షీరం గుడంతైలం తథాశైరీషపత్రికం
నాగవల్లీదలంచూర్ణం గృహధూమంచ చిత్రకం
అంకోలంకనకంచాశ్వ గంధాదత్తుగరుత్తథా
అలర్కస్య విషంహంతి తుంబీక్రాంతాకరంజకం॥

టీ॥ జిల్లేడుపాలు- బెల్లము, నూనె- దిరిశనపాకు- తమలపాకు- సున్నము- కరదూపము- చిత్రమూలము, ఊడుగు- ఉమ్మెత్త, పెన్నేరు, కోడిశాకలు- చేదానప- నూర్యక్రాంత- విష్ణుక్రాంత- కానుగ అనునివి అలర్కవిషమును హరించును.

అలర్కవిషమునందు కూనీసిద్ధాంతము.

శ్లో॥ బాష్పస్నానాత్కటిస్నానాల్లింగస్నానా దలర్కజం
సర్పజంచ శమం యాతి విషం నైవాత్రసంశయః
ఇతిశర్మణ్యదేశీయో లీప్సిగ్పత్తన సంశ్రియః
లూయాసూకనీ బుధస్తస్య స్నానవైద్యే వదత్ఖలు॥

టీ॥ జర్మనీదేశీయులును లీప్సిగ్ అను పట్టణవాసులును అయిన లూయసూకనీ యను మహాపండితుడు తన అభినవ వైద్యమను స్నానచికిత్స

శాస్త్రమునందు బాహ్వస్థానమువలనను- కటిస్థానమువలనను- లింగస్థానమువలనను అలర్కవిషము- సర్పవిషము హరించునని చెప్పియున్నాడు. ఈవిషయము కూనీశాస్త్రమునందు యథావిధిగా జూచి ఆచరించవలెను.

అలర్కవిషమునందు వర్ణవైద్యము.

శ్లో॥ ప్రతియామం ద్వితోలార్ధం లఘునీలజలం పిబేత్
తజ్జలార్ద్రం వస్త్రఖండం క్షతేష్వాచ్ఛాద్య సేచయేత్ ।
ముహుర్ముహుస్సజ్జలేన యథాచార్ద్రం భవేత్సదా
ఛాయాం దివా దర్పణస్య లఘునీలస్య చక్షతే
పాతయేన్నిశితద్వచ్చ నీలదీపప్రభాం బుధః
ఏవంకృతేఽలర్క విషం నిహంతి దివసస్తకే
పాయయేత్తన్నీలజలం సోన్మత్త శునకాదిభిః
తేవిసర్జంతిచోన్మాదం మరణం నాత్రసంశయః
ఇదంకాశీఘురుస్థాన సంస్థానాధ్యాయాధికారిణా
విద్వజ్జ్వాలా ప్రసాదేన ఫణితం వర్ణవైద్యకే॥

టీ॥ పిచ్చికుక్క కరచినవానికి జామున కొకసారి ఔన్సు వంతున (రెండు తులములన్నర) లఘునీలజలమును త్రాగించుచు ఆనీటియందు తడిపిన గుడ్డను కుక్క కాట్లయందువేసి ఆరకుండ ఆనీటిచేతనే తడుపుచుండవలెను. మరియు పగటిపూట లఘునీలపురంగుగల అద్దములఛాయను రాత్రియందు లఘునీలవర్ణముగల అద్దములచే కప్పబడిన దీపముల ఛాయను అలర్కదుష్టుని శరీరమునందును కాటునందును ప్రసరింప చేయుచుండవలెను. ఈవిధముగ నొక వారము రోజులు చేసిన అలర్క విషము శాంతించును. మరియు ఆలఘునీలజలమును ప్రత్యేకముగాని ఆవుపాలలో గలిపిగాని పిచ్చికుక్కలచే త్రాగించినయడల వాటికి పట్టిన పిచ్చి మరణము మున్నగునవి పోవునని బంగాళారాజధానియొక్క పశ్చి

మోత్తర పరగణాలలోని కాశీపుర్ డిస్ట్రిక్టు మునిసిఫ్‌గారగు పండిత జ్వాలాప్రసాద్ ఝూయనువారిచే వర్ణవైద్యశాస్త్రమను గ్రంథమునందు వ్రాయబడినది. లఘునీలజలమును తయారుచేయుపద్ధతి ఆశాస్త్రము నందే చూడవలెను.

అలర్కాదివిషమునందు హోమియోవైద్యవిధానము.

పిచ్చికుక్కలు, ఎలుకలు మున్నగుజంతువులు కరచినవెంటనే కాటుకు ఒక అంగులము పైన గట్టిగా త్రాటిచేకట్టి కాటునందు నైట్రిక్ ఆసిడ్ (Nitric Acid)ను ఒకబొట్టును వేయవలెను- (Drop) లేక కాటును కోసి దానిలో పొటాసియం పెర్మాంగనేట్‌ను (Permanganus of Pottash)ను వేసి నొక్కి దానిమీద కొద్దిగా నిమ్మఉప్పునువేసి రెండు నీటిచుక్కలను వేయవలెను. ఇట్లుచేసిన బుసబుస పొంగును. కాటుచిన్నదిగా యున్నపుడు కోయకుండనే పైవిధానము నాచరించ వచ్చును. అప్పుడు పెద్దపుండు పడకుండుటకుగాను పొంగినవెంటనే నీటితో కడిగివేయవలెను. తర్వాత పైకట్టు నూడదీసి, హైడ్రోఫోబినం 30 ను (Hydrophobinum 30) రోజుకు 3 మోతాదుల చొప్పునవారముదినములివ్వవలెను. తర్వాతబెల్లడోన30 (Belladona30) రోజుకు 3మో॥ చొప్పున 3, 4 మాసములు సేవించవలెను.

మరియు పైజంతువులు కరచుటవలన బలహీనత కోపము గలిగియున్న యెడల స్ట్రామోనియం 3, 12 (Stramonium 3, 12) ను వాడ వలెను. పిచ్చిపుట్టినను దీనిని రోజుకు 6 మోతాదుల చొప్పున నివ్వ వలెను. పిచ్చి తగ్గిపోతూ తిరిగి కనుపించుచూ యున్నయెడల లాచెసిస్ 6, 30 (Lachesis 6, 30) ను రోజుకు 6 మో॥ ల నీయ వలెను. మరియు హైయోసామస్ 6, 30 (Hyos 6, 30) బెల్లడోన 3 (Blladona 3) ఆర్సెనిక్ ఆల్బ 3, 6 (Ars. Alb 3, 6) లను పరిస్థితులననుసరించి వాడుచుండవలయునని చెప్పియున్నారు-

అలోపతి వైద్యవిధానము.

అల్లోపతి వైద్యవిధానమందు పిచ్చికుక్క కరచినప్పుడు ప్రతికాటు నందు ఒక్కొకబొట్టు నైట్రిక్ ఆసిడ్‌ను వేసి తర్వాత కురుపుమానుటకు

కట్లను కట్టుదురు. దీనికై ప్రత్యేకముగా తయారుచేయబడుచుండు Anti rabic seerum అను దానిని ఇంజంక్షను చేయుచున్నారు. మరియు ఎలుకకరచినప్పుడుగూడ పైవిధముగనే నైట్రిక్ ఆసిడ్‌తో కాల్చి ఐడిన్ ఇంజంక్షనును ఇంట్రావీనస్‌గా ఇచ్చుచున్నారు.

నఖదంతక్షతచికిత్స.

శ్లో॥ చతుష్పాద్భిర్ద్విపాద్భిర్వా నఖదంతపరిక్షతం
శూయతే పచ్యతే రాగ జ్వరస్రావరుజాన్వితం
తత్రపిష్ట్వాచతద్దంశం దహేత్తప్తశలాకయా
సోమవల్కశ్చకర్ణశ్చగో జిహ్వాహంసపాదికా
రజన్యౌగైరికం లేపో నఖదంత విషాపహః॥

టీ॥ చతుష్పాద జంతువులుగాని ద్విపాదజంతువులుగాని కరచినను గోళ్ళచే చీరినను కాటువాచి పాకమును పొంది రంగు- జ్వరము, స్రావము- పోటు మున్నగునవి గలిగియుండును- అప్పుడు ఆకాటును పిండివేసి బాగా కాల్చిన లోహశలాకచే కాల్చవలెను- తర్వాత కానుగచక్క- పెచక్క- ఎద్దునాలుకఆకు- హంసపాదియాకు- పసపు- మ్రానిపసపు గైరికము అను వానిని నీటితో నూరి కాటునందు పూయవలెను-

శ్లో॥ శ్వేతపౌనర్నవా మూలం లేపాత్సర్వ విషాపహం
గోజిహ్వామూలికాం పిష్ట్వా జలేన మధునాసహ
లేపోపిసర్వ జంతూనాం నఖతుండవిషాపహః॥

టీ॥ పెద్దపులి- తోడేలు మున్నగునవి (పిచ్చిలేనివి) కరచినను గీకినను కాల్చిన తర్వాత తెల్లగలిజేరువేరు గంధమును పూసినయడల విషమును హరించును- మరియు కాల్చినతర్వాత ఎద్దునాలుకచెట్టును నీటితో నూరి తేనె గలిపి పూసినను విషము హరించును-

శ్లో॥ తథానింబత్వచం పిష్ట్వా శమీవృక్షత్వచం తథా
ఉష్ణోదకేన లేపాచ్చ నఖదంత విషాపహాం
తదా దారుహరిద్రాయా లేపోదంత విషాపహః ॥

టీ॥ కాటును కాల్చినతర్వాత వేపపట్టనగాని జమ్మిపట్టనుగాని ఉష్ణోదకముతో నూరి పూసినను మ్రానిపసపును నూరి పూసినను నఖదంతవిషములను హరించును.

శ్లో॥ కరంజతైల లేపేన వ్యాలాం వ్యాఘ్రి నఖోద్భవాం
నిహంతి తత్క్షణం సమ్యక్ తథాయష్టి మధుద్రవః ॥

టీ॥ పులివలన గలిగిన నఖక్షతములయందు కానుగతైలమును రాచినను అతిమధురచూర్ణమును తేనెలోగలిపి రాచినను మంటను వెంటనే పోగొట్టును.

శ్లో॥ ధుత్తూర పత్రతోయేన చూర్ణం త్రికటు సంభవం
ఉదరస్థం విషం హంతి వ్యాఘ్రవ్యాళసముద్భవం ॥

టీ॥ త్రికటుకచూర్ణము ఉమ్మెత్తాకు పసరులోగల్పి పుచ్చుకొనిన గర్భస్థమగు పెద్దపులి- పెనుపాముల నఖదంష్ట్రావిషములను హరించును.

అలర్కాది విషమునందు సవిష నిర్విష లక్షణము.

శ్లో॥ కండూనిస్తోద వైవర్ణ్య సుప్తిక్లేద జ్వరభ్రమాః
విదాహరాగరుక్పాకశోథ గ్రంధి వికుంచనం
దంశావదరణం స్ఫోటాః కర్ణికా మండలానిచ
సర్వత్ర సవిషే లింగం విపరీతంతు నిర్విషే॥

టీ॥ పిచ్చికుక్క- ఎలుక మున్నగునవి కరచినప్పుడు కాటునందు దురద- పోటు- రంగుమారుట- మొద్దుబారుట- తడి- జ్వరము- భ్రమ- మంట, చిగురుటాకురంగు- బాధ- పాకము జెందుట- వాపు- గ్రంధులు, ముడుచుకొనిపోవుట- కాటునందు కోయుచున్నట్లుండుట- పొక్కులు- కర్ణికలు- మండలములు ఈలక్షణములు గలిగియున్న శరీరమునందు విషము కలదనియు లేకున్న నిర్విషమనియు తెలియవలెను.

కీ ట ము లు.

శ్లో॥ సర్పాణాం శుక్రవిణ్మూత్రశవపూత్యండ సంభవాః
వాయ్వగ్న్యంబు ప్రకృతయః కీటాస్తు వివిధాస్స్మృతాః
సర్వదోషప్రకృతిభిర్యుక్తాస్తే పరిణామతః
కీటత్వేపి సుఘోరాస్స్యుస్సర్వ ఏవచతుర్విధాః ॥

టీ॥ సర్పములయొక్క శుక్రము- మలము- మూత్రము, కుళ్ళినశవము- గ్రుడ్లు వీటివలన పుట్టి- వాయువు- ఉబ్బు- ఉదకము ప్రకృతిగాగలవై చిన్నయాకారముగలిగియుండు కందిరీగలు, ఉడుములు, జెఱ్ఱులు, కప్పలు, జలగలు, తేళ్ళు మున్నగువానిని కీటములందురు. ఇవి జాతిభేదము చేతను, సర్పములవలె అనేకసంకరములుగ పుట్టుటచేతను అనేకవిధములుగా నున్నప్పటికి సర్పసంబంధమువలన పుట్టుటవలన పరిణామిధర్మము పరిణామమును జెందునను న్యాయముచే జంతువు చిన్నదైనను వాత- పిత్త శ్లేష్మ, సన్నిపాతములను ప్రకోపింపజేయుటవలన వీనివిషము దుశ్చికిత్స్యమై యుండును. వాతాది ప్రకృతులు గలిగియుండుటచే నాలుగు విధములుగా విభజింపబడినవి. ఇచ్చట సుశ్రుతమున పైవిధముగ సాధారణముగా కీటములు సర్పములయొక్క శుక్రాదులవలన పుట్టినవని చెప్పబడియుండగా వాగ్భటమున "సర్పాణామేవ విణ్మూత్ర శుక్రాండ శవకోథజాః" అని సర్పములనుండి మాత్రమే పుట్టినట్లు చెప్పబడినది. ప్రవాదమాత్రము కుళ్ళినసర్పములనుండి పుట్టుట తేళ్ళకే గలదుగాని కందిరీగ మున్నగువానికిలేదు- మరియు వాటియుత్పత్తికి ప్రత్యేక హేతువులుగూడ చూపింపబడినవి. సుశ్రుతమున తేళ్ళ విషయమున మాత్రము గోమయము- ఇటుకలయొక్క మున్నగు ప్రత్యేకహేతువులు చెప్పబడినవిగాని కందిరీగ మున్నగువానికి చెప్పబడియుండలేదు- అందువలన సర్పములయొక్క శుక్రాదిసంబంధ మేవిధముగానైన గలిగి పుట్టినవిమాత్రమే సవిషములనియు- అవియే నాలుగు విధములనియు- తేళ్ళకు హేత్వంతరోత్పత్తి చూపించుటవలన తేళ్ళకంటె భిన్నములై సర్పములయొక్క సంబంధ మేవిధమునగను లేక పుట్టిన నితర కీటము

లన్నియు నిర్విషములనిగాని స్వల్పవిషములనిగాని రెండవ గ్రంథకారుని మతమైనట్లు తెలియుచున్నది. ఇచ్చట ఈవిషయము సమర్థించుటకు కొందరు ఈచెప్పబడిన కీటములు వృశ్చిక కణభాదులకంటె భిన్నము లనియు. కనుకనే సుశ్రుతమున ముందు కీటములనుజెప్పి తర్వాత కందిరీగలు మున్నగువానిని జెప్పి తర్వాత వృశ్చికములను గురించి చెప్పి యున్నాడనియు ఇవన్నియు కీటపదముచే వ్యవహరింపబడేయెడల అట్లు వేరుగా చెప్పవలసిన యవసరము లేదనియు, "మరియు నస్వేదయేత్ చాదంశంధూమం వక్ష్యామి వృశ్చికే" కీటకములకు చెప్పబడినట్లు తేళ్ళ కు స్వేదము చేయకూడదు. వాటికి ప్రత్యేకముగా ధూపమును చెప్పు చున్నాను అని సుశ్రుతమునను "సాధయేత్సర్ప వద్దష్టాన్ విషోగ్రైః కీటవృశ్చికైః" తీక్ష్ణవిషముగల కీటదష్టులకును వృశ్చికదష్టులకును సర్ప మునకువలెనే చికిత్స చేయవలెను అని వాగ్భటమునను కీటకములకు వృశ్చికములకు భేదము చెప్పబడినదనియు అందువలన పైదోషములేద నియు చెప్పుచున్నారు. కాని ఇదిసరిగానున్నట్లు కనుపించుటలేదు. సుశ్రుతమున ముందు సర్వవిధకీటములను దోషభేదముచే విభజించి తర్వాత జాతిభేదములచే విభజించవలయుననే యుద్దేశ్యముతో "ఏక జాతీసతస్త్వూర్ధ్వం కీటాన్ వక్ష్యామి భేదతః। సామాన్యతో దష్టలింగై స్సాధ్యాసాధ్య క్రమేణచ" అని ప్రత్యేకముగా కణభాదిజాతులను గూడ విభజించి వాటియందు సాధ్యాసాధ్యములను నిరూపించి యున్నాడు. అట్లు చెప్పుటలో సామాన్యభేదములను దానినిబట్టి చికిత్సా సౌలభ్యమును గలవానిని ముందుగాజెప్పి ఎక్కువ భేదములును విశేష చికిత్సలునుగల వృశ్చికములను కొంతవ్యవధిగా చెప్పియున్నాడు కాని. అంతమాత్రమున కీటపదముచే వృశ్చికాదులు గ్రహింపబడకపోవుట గ్రంధకర్త యుద్దేశ్యముగాదు మరియు సామాన్య కీటములన్నిటికి స్వేదకర్మ నిరూపించి వృశ్చికముగూడ కీటములలో జేరిన దగుటవలన అట్టిస్వేదమునే చేయుదురని తలచి అట్టిస్వేదములను చేయ గాదనియు అందుసగాను ప్రత్యేకముగా ధూమమును జెప్పుచున్నా ననియు చెప్పినాడు. కీటవృశ్చికములు వేరైనయెడల కీటములనుచెప్పిన

స్వేదము వృశ్చికములకు ప్రాప్తించకనేయుండగా నిషేధించుట అసమంజసమై యుండును. మరియు వాగ్భటమున కీటములన్నిటికి దోషభేదమూచే చికిత్సాభేదమును జెప్పచు ముందు ప్రత్యేకముగ వృశ్చికములకు చికిత్స జెప్పబోవుచుండుటచే ఇప్పుడు చెప్పినది వృశ్చికభిన్న కీటములకని తలంచి ఉగ్రవిషముగల వృశ్చికములకు సర్పములకువలె చికిత్సజేయ కేమోనని తలచి కీటపదముల వెంట వృశ్చికపదమునుకూడ చేర్చియున్నాడు అంతియేగాని భేదమును తెలుపుటకుగాదు. మరియు "ఏకజాతీనత నూర్ధ్వం కటాన్ వక్ష్యామి భేదతః" యని గ్రంథకర్తయే చెప్పచుండగా కీటములు వేరనియు కణభాదులు వేరనియు జెప్పి పైపూర్వపక్షమును సమర్థించుట సమంజసముగలేదు. మరియు వాతాదిభేదముచే కీటములను వాటి నామములను విభజించుచు కణభాది సర్వవిధ కీటములనుండి గ్రహించియున్నాడు. అందువలన కీటపదముచే కణభవృశ్చికాదులను గ్రహింప వలయుననియు వాటి యుత్పత్తి విషయమైగూడ పూర్వము చెప్పినట్లు సమర్థించుటే గ్రంథకారుని మతమనియు తోచుచున్నది.

ఇచ్చట సుశ్రుతమున కీటములన్నిటికి సామాన్యముగా నామభేదము వాతాదిదోషభేదము ఈగా విధముగా నిరూపించియున్నాడు "కుంభీనస స్తుండికేరీ శృంగీశతకులీరకః ఉచ్చిటింగోగ్ని నామాచ చిచ్చిటిం గోమయూరికా ॥ ఆవర్తకస్తథోర భ్రిస్సారికా ముఖవైదలా । శరావకుర్దీరాజీ పరుషశ్చిత్రశీర్షకః । శతబాహుశ్చయశ్చాపి రక్తరాజిః ప్రకీర్తితః । అష్టాదశేతి వాయవ్యాః కీటాః పవనకోపనాః ॥ తైర్భవంతీహదష్టానాం రోగా వాతనిమిత్తజాః" ఈ చెప్పబడిన 18 కీటములు వాయవ్యములు గనుక వాతమును ప్రకోపింపజేయును. ఇవి కరచిన వాతవికారములు గలుగును.

* కౌండిన్యకశ్శకణభకో వరటీ పత్ర వృశ్చికః వినాసి
గా బ్రాహ్మణికా బిందులో భ్రమర స్తథా – బాహ్యకీపిచ్చి
టః కుంభీ వర్చః కీటోరి మేదకః – పద్మకీటో దుందుభికో

మకరశ్శ్వేతపాదకః - పంచాలకః పాకమత్స్యః కృష్ణతుండో ధగర్దభీ - క్లీతః కృమి సరారీచ యశ్చాప్యుత్క్లేశకస్స్మృతః - ఏతేహ్యగ్ని ప్రకృతయశ్చతుర్వింశతిరేవచ - త్రైర్భవంతీ హాదష్టానాం రోగాః పిత్తనిమిత్తజాః " పైనజెప్పిన 24 కీటములు అగ్నిప్రకృతిగలవిగనుక పిత్తమును ప్రకోపింపజేసి దష్టులకు పిత్తవికారములను గలిగించును. "విశ్వంభరః పంచశుక్లః పంచకృష్ణోధకోకిలః. సైరేయకః ప్రచలకః వలభః కిటిమస్తథా సూచీముఖః కృష్ణగోధాయశ్చకాషాయవాసికః- కీటగర్దభక శ్చైవ తథాత్రోటక ఏవచ। త్రయోదశైతే సౌమ్యాస్స్యుః కీటాశ్శ్లేష్మ ప్రకోపనాః - త్రైర్భవంతీహాదష్టానాం రోగాః కఫనిమిత్తజాః" పైనజెప్పిన 13 కీటములు ఉదక ప్రకృతిగలవి గనుకశ్లేష్మమును ప్రకోపింపజేసి దష్టులకు కఫరోగములను గలిగించును. " తుంగనాసోవిచిలకస్తాలకో వాహక స్తథా కోష్ఠాగారీక్రిమికరోయశ్చ మండలపుచ్ఛకః తుండనాభస్సర్షపికో-వల్గులిశ్శంబుక స్తథా - అగ్నికీటకశ్చ విజ్ఞేయాద్వాదశప్రాణనాశనాః- త్రైర్భవంతీహాదష్టానాం వేగజ్ఞానాని సర్వవత్ - తాస్తాశ్చ వేదనాస్తీవ్రారోగావైసాన్నిపాతికాః - క్షారాగ్నిదగ్ధవద్దంశో రక్తపీతసితారుణః " పైన జెప్పిన 12 కీటకములు ప్రాణములను హరించును. ఇవి కరచిన సర్పమువలెనే వేగములు గలుగును. మరియు సన్నిపాత జన్యములయిన అయాదోషములు గలుగును. కాటుకారదగ్ధము, అగ్నిదగ్ధమువలె ఎరుపు, పసుపు, తెలుపు, గులాబీ రంగులు గలిగియుండును.

వాతాది ప్రకృతిక కీటదష్ట లక్షణములు.

శ్లో॥ దష్టస్య కీటైర్వాయవ్యైర్దంశస్తోదరుజోల్బణః
ఆగ్నేయైరల్పసంస్రావో దాహరాగవిసర్పవాన్
పక్వపీలు ఫలప్రఖ్యః ఖర్జూరసదృశోథవా
కఫాధికైర్మందరుజః పక్వోదుంబరసన్నిభః
స్రావాఢ్యస్సర్వలింగస్తు వివర్జ్యస్సాన్నిపాతికైః
వేగాశ్చసర్పవచ్ఛోఫో వరిష్ఠుర్విస్రరక్తతా
శిరోక్షి గౌరవం మూర్ఛా భ్రమశ్శ్వాసోతి వేదనా
సర్వేషాం కర్ణికాశోఫో జ్వరః కండూరరోచకః ॥

టీ॥ వాతప్రకృతిగల కీటము కుట్టిన శరీరస్తంభనము, కంపము మున్నగు వాత వికారములు గలిగి కాటునందు సూదులతో పొడిచినటుల బాధ గలుగును- పిత్తప్రకృతిగల కీటము కుట్టిన కాటునందు చెమ్మఊరుట- కాల్చినట్లు మండుట- ఎఱ్ఱబడుట- పొక్కుట- గురుగుకాయవలెగాని ఖర్జూరపు కాయవలెగాని బొబ్బపొక్కుట అను నీలక్షణములు గలుగును- కఫప్రకృతిగల కీటముకుట్టిన కాటునందు మందమైన వేదన నోటచొల్లు- నురుగుస్రవించుట- కాటునందు మేడిపండువంటి గ్రంథి గలుగుట- అను నీలక్షణములు గలుగును- త్రిదోష ప్రకృతిగల కీటము కుట్టిన పై లక్షణములన్నియు గలిగియుండును- అట్టివాడు జీవించడు- మరియు వానికి పాముకరచినట్లు వేగములు వచ్చుట- కాటునందు వాపు- దుర్గంధముతో కూడిన రక్తస్రావము, అమితబాధ- తలయందు కన్నులయందు బరువు- మూర్ఛ- భ్రమ- శ్వాస- మిక్కిలిబాధ గలుగును· అన్నికీటములకును కాటునందు కదుము- వాపు- జ్వరము- దురద అరుచి కలుగును-

తీక్ష్ణమందవిషకీటదష్ట లక్షణములు.

శ్లో॥ జ్వరాంగమర్దరోమాంచ వేదనాభిస్సమన్వితః
ఛర్ద్యతీసారతృష్ణాశ్చ దాహో మూర్ఛావిజృంభికా
వేపథుశ్శ్వాసహిక్కేశ్చ దాహశ్శీతంచ దారుణం
పిడకోపచయశ్శోఫో గ్రంథయో మండలానిచ
దద్రవః కర్ణికాశ్చైవ విసర్పాః కిటిభానిచ
తైర్భవంతీ హిదష్టానాంయథాస్వంచాప్యుపద్రవాః
యేన్యే తేషాం విశేషాస్తు కీర్ణం తేషాం సమాదిశేత్
దూషీవిషప్రకోపాచ్చ తథైవవిషలేపనాత్
లింగంతీక్ష్ణవిషేష్వేతత్ప్రాణుమంద విషేష్వతః
ప్రసేకారోచకచ్ఛర్దిశిరోగౌరవశీతకాః
పిటికాకోఠకండూనాం జన్మదోష విభాగతః ॥

టీ॥ పైనజెప్పబడిన నాల్గువిధములైన కీటములు తీక్ష్ణమైన విషములుగలవి కరచినయెడల వాటివాటి దోషోద్రేకము ననుసరించి జ్వరము, ఒడలు నొప్పి- గగుర్పాటు- వేదన- వాంతి- అతిసారము- దప్పి- మంట, మూర్ఛ- ఆవలింతలు- వణుకు- శ్వాస- ఎక్కిళ్ళు- తాపము- దారుణమగుచలి- పిటికలు- వాపు- గ్రంథులు- మండలములు- దద్దుర్లు- కర్ణికలు- విసర్పము- కిటిభములు- గలుగును. మరియు దూషీవిష ప్రకోపజన్య లక్షణములును విషలేపన జన్యలక్షణములును గలుగును- కీటములయందలి విషము మందమైనదైనయెడల చొల్లు, అరుచి- వాంతి తలబరువు- చలి- పిటికలు- కోఠము- దురద మున్నగునవి దోషభేదము ననుసరించి కలుగును-

శ్లో॥ ఏకజాతీవతస్తూర్ధ్వం కీటాన్ వక్ష్యామి భేదతః
సామాన్యతోదష్ట లింగైస్సాధ్యాసాధ్యక్రమేణచ।

టీ॥ పూర్వము కీటములన్నిటియొక్క సామాన్యవిజ్ఞానము, దోషవిభజనము. సామాన్య దష్టలక్షణము లు తీక్ష్ణ మందవిషలక్షణములు మున్నగునవి చెప్పబడినవి, ఇప్పుడు ఆకీటముల విశేషజ్ఞానము కొరకై జాతివిభాగము దష్టలక్షణములు సాధ్యాసాధ్యములు మున్నగునవి చెప్పుచున్నాను.

వృశ్చికములు.

శ్లో॥ త్రివిధావృశ్చికాః ప్రోక్తా మంద మధ్య మహావిషాః
గోశకృత్కోథజామందా మధ్యాః కాష్ఠేష్టికోద్భవాః
సర్పకోథోద్భవా స్తీక్ష్ణాయేచాన్యే విషసంభవాః॥

టీ॥ తేళ్ళు మందవిషములు- మధ్యవిషములు మహావిషములు అని 3 విష ములు- అందు కుళ్ళిన పేడయందు బుట్టినవి మందవిషములు- కఱ్ఱల యందు ఇటుకలయందు పుట్టినవి మధ్యవిషములు, కుళ్ళినపాము శరీరము- ఇతరవిషపదార్థముల సంబంధముగలిగి చచ్చినజంతువుల శరీరములనుండి పుట్టినవి మహావిషములు అని చెప్పబడును-

మందవిషవృశ్చిక లక్షణ - విషకార్యములు.

శ్లో॥ మందాః పీతాఽసితాశ్శ్యామా రూక్షకర్బురమేచకాః
రోమశాలోహితా ధూమ్రా గోమూత్రా భాహరిద్రుచః
సితాశ్చ ద్వాదశైతేతు బహుపర్వాయుతా స్స్మృతాః
త్రైర్దష్టే వేపథు స్తంభః కృష్ణరక్తస్రుతిర్జ్వరః
దాహస్స్వేదా దంశశోఫో వేదనాచ భవంతిహి॥

టీ॥ పసుపురంగు- నలుపు- శ్యామవర్ణము- కర్కశము- కర్బురవర్ణము- మెరుపురంగు- రోమములు- ఎఱుపు- ధూమ్రవర్ణము- గోమూత్ర వర్ణము- ఆకుపచ్చరంగు- తెలుపు అను నీ విలక్షణవర్ణములు పొట్ట క్రింద గణుపులు గలిగియుండు తేళ్ళు మందవిషములని చెప్పబడును, ఇవి ఈ వర్ణభేదముచే 12 విధములు ఈ తేళ్ళు తోకయందు యెక్కువ కణుపులు

గలిగియుండును. ఇవి కట్టిన - వణుకు - శరీరస్తంభనము, కాటునుండి నల్లని రక్తమువచ్చుట - జ్వరము - మంటలు - చెమట - కాటునందువాపు - పోటు కలుగును.

మధ్యవిషవృశ్చిక లక్షణ - విషకార్యములు.

మధ్యాః పీతాశ్చ కపిలా లోహితా ఇతి తే త్రయః
సర్వే ధూమ్రాస్త్రిపర్వాణో హేతుదోషప్రకోపినః
జిహ్వాశోఫశ్చోగ్రమూర్ఛా మందవృశ్చికదంశితే॥

టీ॥ పీతము, కపిలము - లోహితము అని మధ్యవిష వృశ్చికములు - 3 విధములు - ఇవన్నియు పొట్టక్రింద ధూమ్రవర్ణముగల 3 కణుపులుకలిగి యుండును. ఇవి ఏజాతిపామునుండి పుట్టునో అట్టి దోషోద్రేకమును కలుగజేయును. ఇచ్చట చరకమున "ఏతేమూత్రోచ్చార పూత్యండజాతా మధ్యాజ్ఞేయాస్త్రిప్రకారోరగాణాం" త్రివిధసర్పములయొక్క మలమూత్రశవాండములనుండి పుట్టినవి మధ్యవిషములని చెప్పబడెను. "మధ్యాః కాష్ఠేష్టికోద్భవాః" అని పూర్వము చెప్పబడినదానికి దీనికి భేదము కనుపించుచున్నందువలనను వాగ్భటమున మందవిషములు చాల కణుపులుగలవనియు, మధ్యవిషములు మూడుకణుపులు గలవనియు మహావిషములు 1, 2 కణుపులు గలవనియు చెప్పబడియుండుట వలనను మందాది భేదము కణుపులనుబట్టి నిర్ధారణ చేయవలసినదిగా వాగ్భట మతము ననుసరించి తెలుపుచున్నది. కాని సుశ్రుతమున తీక్ష్ణ విషవృశ్చికములకన్నిటికి పర్వనిర్ధారణ చేయక మూడింటికి మాత్రమే చేయుటవలన ప్రాణహరణ శక్తిలేని సర్పజన్యములు మధ్యమములనియు తీక్ష్ణవిషములనుగురించి "జ్ఞేయాశ్చతే వృశ్చికాః ప్రాణచోరాః" అని చెప్పియుండుటవలన ప్రాణహర సర్పజన్యములు తీక్ష్ణవిషములనియు సుశ్రుతమతమున నిర్ధారణ చేయవలసివచ్చుచున్నది.

ఉగ్రవిషవృశ్చిక లక్షణ విషకార్యములు.

శ్లో॥ రక్తశ్శ్వేతశ్చ చిత్రశ్చ రక్తనీలశ్చ శ్యామలః
రక్తశ్వేతో నీలపీతో పీతరక్తోఽరుణస్తథా

నీలశుక్లో రక్తబభ్రుఃకృష్ణలోఽపశ్యాదివ్యపర్వకః
ఏకపర్వేత్యుగ్రవిషా వృశ్చికాదశ పంచచ॥

టీ॥ ఎర్రనిది- తెల్లనిది- చిత్రవర్ణముగలది- ఎరుపు నలుపుకలసిన వర్ణము గలది- శ్యామలవర్ణముగలది- ఎరుపు తెలుపు రంగుగలది- నలుపుపసుపు పచ్చరంగుగలది- పసుపుపచ్చ ఎరుపురంగుగలది- కొంచెమెరుపురంగు గలది- నలుపు తెలుపురంగుగలది- ఎరుపు మేఘవర్ణముగలది- నీలవర్ణము గలది, కణుపులు లేక కొండిమాత్రముగలది- రెండుకణుపులుగలది, ఒక కణుపుగలది- అని ఉగ్రవిషవృశ్చికములు పదునైదు విధములుగా, జెప్పఁబడినవి.

శ్లో॥ త్రైరష్టే సర్పవద్వేగా స్ఫోటా నృణాం భవంతిహి
స్తబ్ధగాత్రశ్యానజిహ్వో భ్రాన్తిదాహజ్వరార్దితః
ఖైర్వమన్ శోణితం కృష్ణమిన్ద్రియార్థాన సంవిదన్
స్విద్యన్ మూర్ఛన్ విశుష్కాస్యో విహ్వాలో వేదనాతురః
విశీర్యమాణ మాంసశ్చ ప్రాయశో విజహాత్యసూన్॥

టీ॥ ఉగ్రవిషవృశ్చికములు కరచిన పామునకువలె (మంపులు) శరీరమున బొబ్బలు పుట్టును, శరీరము బిఱ్ఱబారి నాలుకవాచి భ్రాన్తి, మంటలు జ్వరము- నవరంధ్రములనుండి రక్తమువచ్చుట- స్పర్శాదిజ్ఞానములేకుం డుట- చెమటపట్టుట- మూర్ఛవచ్చుట- నాలుకఆరుట- బాధ- నిస్పృహా కండరములు సళ్ళుబారుట అను నీలక్షణములు కలిగి రోగి తరచుగా ప్రాణములను వదలును.

వృశ్చికవిషము వ్యాపించు పద్ధతి.

శ్లో॥ వృశ్చికస్య విషం తీక్ష్ణమాదౌదహతి వహ్నివత్
ఊర్ధ్వమారోహతిక్షిప్రం దంశే పశ్చాత్తుతిష్ఠతి
దంశస్సద్యోఽతిరుక్ శ్యావస్తుద్యతే స్ఫుటతీవచ।

టీ॥ తేలు కుట్టినవెంటనే అచ్చట నిప్పుబెట్టి కాల్చినట్లు మండును, కాలు చేతులయందు కుట్టినయెడల బాధ పైకెక్కి కొన్నిగడియలలో తిరిగి కాటునందు జేరును. కాటు సూదులతో గ్రుచ్చినట్లును, పట్టుకార్లతో లాగినట్లును పంటాచుండును-

వాతాదివిషలక్షణములు.

శ్లో॥ హృత్పీడోర్ధ్వానిలస్తంభః శిరాయామోస్థి పర్వరుక్
ఘూర్ణనోద్వేష్టనం గాత్రశ్యావతా వాతికే విషే
సంజ్ఞానాశోష్ణనిశ్వాసౌ హృద్దాహః కటుకాస్యతా
మాంసావదరణం శోఫోరక్తపీతశ్చ పైత్తికే
చర్ద్యరోచక హృల్లాసప్రసేకోత్క్లేశపీనసైః
సశైత్యముఖ మాధుర్యైర్విద్యాచ్ఛ్లేష్మాధికంవిషమ్॥

టీ॥ వాతికవిషముగల తేలు గుట్టినప్పుడు గుండెలోనొప్పి- శ్వాసబంధించుట- నరములులాగుట- ఎముకలు కీళ్ళు నొచ్చుట- వగర్పు- మెలిదుబెట్టినటుల శరీరమున నొప్పి- దేహమునల్లబడుట- అనులక్షణములు కలుగును- పైత్తికవిషముగలతేలు గుట్టినప్పుడు స్మృతితప్పి నిశ్చేష్టుడగుట- శ్వాస- గుండెలోమంట- నోరు కారముగనుండుట, శరీరము చీల్చుచున్నట్లు బాధకల్గుట- కాటు ఎర్రగగాని- పచ్చగగాని రంగు గలిగి ఉబ్బియుండుట- అను నీలక్షణములు కలుగును. కఫప్రకృతిగల వృశ్చికము గుట్టినప్పుడు వాంతి- రుచి తెలియకుండుట- గుండెలలో వికారము- డోకు, నోటనీరూరుట- ముక్కుతో మాట్లాడుట- శరీరము చల్లగనుండుట- నోరు తియ్యగనుండుట అను నీలక్షణములు గలుగును.

మండ్రిగబ్బ-

శ్లో॥ ఉచ్చిటింగస్తు భక్తేరిణ దశత్యభ్యధికవ్యథః
సాధ్వతో వృశ్చికాత్ స్తంభం శేఫసో హృష్టరోమతాం

కరోతి సేకమంగానాం దంశశ్శీతాంబు సేవచ
ఉష్ట్రధూమస్స ఏవోక్తో రాత్రిచారాచ్చరాత్రికః ॥

టీ॥ మంద్రగబ్బ నోటితో కరచును. అప్పుడు మిగుల బాధగలుగును. తేలు కుట్టినప్పటికంటె లింగము స్తబ్ధమగును. గగుర్పాటుగలుగును. శరీరము చల్లని నీటితో తడిపినట్లు చల్లగనుండును. దీనికే ఉష్ట్రధూమమనియు - రాత్రియందు సంచరించుటవలన రాత్రికమనియు పేరుగలదు. మరియు దీనికి బృహత్కీటము రోమాంగి కృష్ణవర్ణిని అనియు పేర్లుగలవు.

వృశ్చిక చికిత్స.

శ్లో॥ సద్యోవృశ్చికజందంశం చక్ర తైలేన సేచయేత్
విదారిగంధాసిద్ధేన కవోష్ణే నేతరేణవా
లవణోత్తమయుక్తేన సర్పిషా వాపునఃపునః
సించేత్కోష్ణారనాళేన సక్షీరలవణేనవా
కుర్యాచ్చోత్కారికా స్వేదం విషఘ్నైరుపనాహయేత్
ఉపనాహేఘృతే భ్రష్టః కల్కోజాజ్యాస్ససైంధవః
ఆదంశంస్వేదితం చూర్ణైః ప్రచ్ఛాయ ప్రతిసారయేత్
రజనీ సైంధవవ్యోషశిరీష ఫలపుష్పజైః
మాతులుంగ గామ్లగోమూత్ర పిష్టంచ సురసాగ్రజం
సుఖోష్ణం లేపేచ హితం పిణ్యాకోగోమయోపివా
పానేక్షౌద్రయుతం సర్పిః క్షీరంవా బహుశర్కరం
గుడోదకంవాసుహిమంచాతుర్జాతక సంయుతం ॥

టీ॥ తేలు కుట్టినవెంటనే సుఖోష్ణముగనుండు చక్రతైలముచేగాని, విదారిగణ కషాయముచేగాని - విదారిగణద్రవ్యసిద్ధమైన తైలముచేగాని - సైంధవలవణము బాగాకలిపిన నేతితోగాని - ఆరనాళముతోగాని - పాలలో ఉప్పుగలిపిగాని - సుఖోష్ణముగ నుండునట్లుగా కాటుపైన

సేచన చేయవలెను- తర్వాత విషహార ద్రవ్యములను నూరి పిడచజేసి దానిని వెచ్చబెట్టి కాచవలెను. మరియు సైంధవలవణము- వాము వీటిని నూరి నేతితోగలిపి వెచ్చజేసి కాచవలెను- ఇట్లు స్వేదనచేసిన తర్వాత- పసుపు- సైంధవలవణము, శొంఠి- పిప్పళ్లు- మిరియాలు- దిరిశనపుగింజ- పువ్వులు వీటి చూర్ణములచే కాటును రుద్దవలెను. మాదీఫలరసము- గోమూత్రములతో నూరిన తులసియాకునుగాని- తెలక పిండినిగాని- గోమయమునుగాని వెచ్చజేసి సుఖోష్ణముగ నుండునప్పుడు కాచినను రాచినను సుఖముగ నుండును- వాతాధిక విషమునందు తేనె గలిపిన నేతిని, పిత్తాధిక విషమునందెక్కువ శర్కరగలిపిన పాలను, శ్లేష్మాధిక విషమునందు చాతుర్జాతక చూర్ణముగలిపిన బెల్లపు పానకమును త్రాగించవలెను.

శ్లో॥ పారావతశకృత్పథ్యాతగరం విశ్వభేషజం
బీజపూరరసోన్మిశ్రః పరమోవృశ్చికాగదః ॥

టీ॥ పావురాయిమలము- కరక్కాయ- గ్రంథితగరము, శొంఠి- వీటిని మాదీఫల రసముతో నూరి కాటునందు రాచిన వృశ్చికవిషమును హరించును.

శ్లో॥ హింగునా హరితాళేన మాతులుంగరసేనచ
లేపాం జనాభ్యాం గుటికా పరమం వృశ్చికాపహా ॥

టీ॥ ఇంగువ- తాళకము- వీటిని మాదీఫలరసముతో నూరి లేపనజేసి కన్నుల యందు కలికము పెట్టిన వృశ్చికవిషమును హరించును.

శ్లో॥ శిఖి కుక్కుటబర్హాణి సైంధవంతైలసర్పిషీ
ధూపోహంత్రిప్రయుక్తస్తుకీట వృశ్చికజం విషం ॥

టీ॥ నెమలిఈకలు- కోడిఈకలు- సైంధవలవణము- నూనె- నెయ్యి వీటిని ధూపమువేసిన కీట వృశ్చికముల విషమును హరించును.

శ్లో॥ కుసుంభపుష్పం రజనీ నిశావాకోద్రవంత్ఫణాం
వభిర్ఘృతాక్తైర్ధూపస్తుపాయుదేశేప్రయోజితః
నాశయేదాశుకీటోత్థం వృశ్చికస్యచయద్విషం

టీ॥ జాజికాపువ్వు- పసపు- ప్రానిపప్పు- కొఱ్ఱలు- కామంచిపూరి- వీటిని నేతితోఁ గలపి గుదప్రదేశమునకు ధూపము వేసిన వెంటనే కీటవిషమును వృశ్చికవిషమునుగూడ హరించును.

శ్లో॥ వచాహింగువిడంగాని సైంధవం గజపిప్పలీ
పాఠాప్రతివిషావ్యోషం కాశ్యపేన వినిర్మితం
దశాంగమగదం పీత్వా సర్వకీట విషం జయేత్ ॥

టీ॥ వస, ఇంగువ- వాయువిడంగాలు- సైంధవలవణము, గజపిప్పలి- చిరుబొద్ది- అతివస- శొంఠి- పిప్పళ్ళు- మిర్యాలు- వీటిని సమానభాగములు గలిపి నీటితో సేవించిన సర్వకీటవిషములను హరించును. దీనిని దశాంగాగదమందురు.

శ్లో॥ శిరీషబీజం గోమేదం దాడిమస్యచమూలకం
అర్కక్షీరయుతం హంతి ధూపోవృశ్చికజం విషం ॥

టీ॥ దిరిశనపుగింజ- ఆవుకొమ్ము- దానిమ్మవేరు- వీటిని జిల్లేడుపాలతో నూరి ధూపము వేసిన వృశ్చికవిషమును హరించును.

శ్లో॥ క్షీరివృక్షత్వగాలేపః శుద్ధే కీట విషాపహః ॥

టీ॥ పిన్నఇప్పపట్టనునూరి పట్టించిన లేపము ఎండిపోవునప్పటికి విషమును హరించును.

శ్లో॥ తండులీయకతుల్యాం శంత్రివృతం సర్పిషాపిబేత్
యాతికీటవిషైః కంపం నకైలాసఇవానిలైః ॥

టీ॥ చిఱ్ఱివెల్లి- తెల్లతెగడ- వీటినినూరి నేతితోఁగలిపి త్రాగిన వృశ్చికవిషమును హరించును.

శ్లో॥ నృకేశాః సర్షపాః పీతాః గుడోజీర్ణశ్చ ధూపనం
విషదంశస్య సర్వస్య కాశ్యపః పరమబ్రవీత్ ॥

టీ॥ మనుష్యుని వెంట్రుకలు- పచ్చావాలు- పాతబెల్లము వీటినినూరి ధూపము వేసిన వృశ్చికవిషమును హరించును.

ధూపనవిధి.

శ్లో॥ వస్త్రేణాచ్ఛాద్యగాత్రాణిధూపధూమంచపాయయేత్
దంశంచ ధూపయేచ్ఛశ్వత్ సర్వధూపేష్వయంవిధిః॥

టీ॥ శరీరము నంతను బట్టచేకప్పి ధూపధూమమును త్రాగించవలెను. అట్లే కుట్టినచోటకూడ పొగ వేయవలెను. సర్వధూపములయందును ఇదియే పద్ధతి.

శ్లో॥ రజనీచూర్ణధూపేన విషం వృశ్చికజంహరేత్ ॥ X

టీ॥ పసుపుచూర్ణమును ధూపము వేసిన తేలువిషమును హరించును.

శ్లో॥ స్నుహిక్షీరలోష్ట్రదంష్ట్రాచ హంతి వృశ్చికజం విషం.

టీ॥ నీళ్ళమీదిపాచి ఒంటెపల్లు వీటిని నూరి కాటునందు పట్టించిన విషము హరించును.

శ్లో॥ కరంజార్జునశైలూనాం కటభ్యాః కుటజస్యచ
శిరీషస్యచ పుష్పాణి మస్తునాదంశలేపనం
యోమహ్యతి పరిశ్వసితి ప్రలపత్యుగ్రవేదనః
తస్యపథ్యానిశాకృష్ణా మంజిష్ఠాతి విషాపణం
సాలాంబువృంతం వార్తా కరసపిష్టం ప్రలేపనం॥

టీ॥ కానుగచక్క- మద్దిచక్క- మారేడుచక్క- మాల్కంగినిచక్క- కొండశపాలచక్క- దిరిశనపూలు- వీటిని పెరుగుమీద తేటతోనూరి లేపన జేసిన వృశ్చికవిషము హరించును- కరక్కాయ- పసుపు- పిప్పళ్ళు- మంజిష్ఠ- అతివస- మిర్యాలు- చేదానపత్రాడిమ- వీటిని వంగరస ముతోనూరి కాటునందు లేపనజేసిన తేలుకుట్టుటవలన గలిగినమోహము ఆయాసము- ప్రలాపము- మిక్కుటమగు బాధ వీటిని పోగొట్టును-

శ్లో॥ కాకజంఘీయమూలంచాప్యారనాలేనపేషయేత్
పానాద్వాలేపనాచ్చైవ విషం వృశ్చికజంజయేత్॥

టీ॥ వెలమసంధిశేరును కలితోనూరి త్రాగినను కాటునందు పూసినను వృశ్చికవిషమును హరించును.

శ్లో॥ తలపోట జటాం చారనాళేన సహాభక్షయేత్
శమయే్ద్రక్త వమనం కీటదష్ట సముద్భవం ॥

టీ॥ తంగేడువేరు రసమును కడుగుతోనూరి త్రాగిన తేలుకుట్టుటవలన గలిగి నరక్తవాంతిని హరించును.

శ్లో॥ నవసార సమాయుక్తం చూర్ణం లిప్తంతువారిణా
వ్యథాం వృశ్చికదంశోత్థాం నాశయేన విలంబితం

టీ॥ నవాసాగరమును నీరు సున్నమును గలిపి తేలుకుట్టినచోట రాచిన విషమును హరించును.

శ్లో॥ బాణపుంఖరసః పీతో మేఘనాదరసస్తథా
శర్కరాసహితస్సమ్యక్ విషం వృశ్చికజం హరేత్ ॥

టీ॥ వెంపలివేరు రసములోగాని చిల్లవేరు రసములోగాని శర్కరగలిపి త్రాగిన వృశ్చికవిషమును హరించును.

శ్లో॥ సంధ్యాకర్కోటకీకందం జలైః పిష్ట్వాపిబేల్లిపేత్
సర్పమూషక మార్జార వృశ్చికాది విషాపహం॥

టీ॥ గొడ్డుకాకరగడ్డను నీటితోనూరి త్రాగినను కాటునందు లేపనజేసినను పాము- ఎలుక- పిల్లి- తేలు వీటి విషములను హరించును.

శ్లో॥ తోయైర్వానాగరం నస్యం పిబేద్వాఘృత సైంధవం
అర్క దత్తూరమూలంవా జలేపీతం విషాపహం॥

టీ॥ నీటితో శొంఠిచాది నస్యముచేసినను- గోఘృతమునందు సైంధవలవణమును గలిపి త్రాగినను- జిల్లేడువేరును ఉమ్మెత్తవేరును నీటితోనూరి త్రాగినను వృశ్చికవిషమును హరించును.

శ్లో॥ హింగువాజలలేపేన వృశ్చికోత్థవిషం హరేత్
దుత్తూరార్కజలాలేపోహన్యాద్వృశ్చికజంవిషం ॥

టీ॥ ఇంగువను నీటితోఁచాది పట్టించినను ఉమ్మెత్త వేరునుగాని జిల్లేడు వేరును గాని నూరి పట్టించినను వృశ్చికవిషమును హరించును.

శ్లో॥ సిక్థకం సప్తధాభావ్యం స్నుహ్యర్క పయసాతపే
దంశేగ్నినాముక్త బిందుః వృశ్చికస్య విషం హరేత్॥

టీ॥ మైనమును 7 సార్లు జముడుపాలతోను జిల్లేడుపాలతోను భావనచేసి ఎండించి కుట్టినచోట కరగించి ఒకబొట్టును వేసిన వృశ్చికవిషమును హరించును.

శ్లో॥ శ్వేతపౌనర్నవామూలం రవివారే సముద్ధరేత్
కార్పాసమూలం వాలేపాద్వృశ్చికస్య విషంహరేత్॥

టీ॥ ఆదివారమునాడు ధూపదీపాదులిచ్చిసంగ్రహించిన తెల్లగలిజేరు వేరును గాని ప్రత్తివేరునుగాని నీటితోనూరి కాటునందు పట్టించిన వృశ్చిక విషమును హరించును.

శ్లో॥ పుత్రజీవఫలాన్మజ్జాం పలాశోత్థాం కరంజజాం
మజ్జాంతోయైః ప్రలేపాచ్చహంతి వృశ్చికజం విషం॥

టీ॥ పుత్రజీవి ఫలముల పప్పును- మోదుగవిత్తను కానుగకాయల గింజలను నీటితోనూరి పట్టించిన వృశ్చికవిషమును హరించును.

శ్లో॥ ఘృతార్క దుగ్ధలేపేన యష్ట్యా వాఘూపితేనవా
బీజపూరక మూలేన లేపనాచ్చ హరీతకీం
లేపాజ్జాతీగుడాభ్యాంవా హరిద్రాలేపనేనవా
వృశ్చికస్య విషంహంతి ప్రత్యేకంచ నసంశయః॥

టీ॥ ప్రాతఆవునెయ్యి, జిల్లేడుపాలు కలిపి కాటునందు లేపన చేసినను- అతిమధుర చూర్ణమును ధూపమువేసినను- మాదీఫలమువేరు కరక్కాయ నూరి రాచినను జాజీవేరు బెల్లమునూరి పట్టించినను పసుపుకొమ్ము చాది పట్టించినను వృశ్చికవిషమును హరించును-

శ్లో॥ సాముద్రం రవిదుగ్ధేన సప్తవారాణి భావయేత్
దంశంతే నప్రలింపేత విషం వృశ్చికజంహరేత్॥

టీ॥ ఉప్పును 7 సార్లు జిల్లేడుపాలతో భావనజేసి కుట్టినచోట నీటితో రాచిన విషమును హరించును-

శ్లో॥ జీరకస్యకృతః కల్కో ఘృత సైంధవసంయుతః
సుఖోష్ణో మధునాలిప్తో వృశ్చికస్య విషంహరేత్॥

టీ॥ జీలకఱ్ఱనునూరి నెయ్యి సైంధవలవణము గలిపి వెచ్చజేసి తేనెతోగలిపి పట్టించిన వృశ్చికవిషమును హరించును-

శ్లో॥ ముక్తవర్చారసంపీతం లవణేన సమన్వితం
శాంతిం కృత్వా హరేచ్ఛీఘ్రం సర్వవృశ్చికజంవిషం॥

టీ॥ మూర్కొండాకు పసరులో ఉప్పునుగలిపి త్రాగించిన వమనమై విషము హరించును-

శ్లో॥ భ్రష్టమాయూరతుత్థస్య చూర్ణం క్షిప్త్వాథదంశకే
జలే నార్ద్రీకృతం సద్యః వృశ్చికస్య విషంహరేత్॥

టీ॥ వేల్చిన మైలతుత్థమును కాటునందువేసి ఒక నీటిబిందువును దానిపై వేసిన వృశ్చికవిషమును హరించును-

శ్లో॥ జలేన పేషయేత్సమ్యక్ వకులస్యత్వచంభిషక్
లిప్త్వాదంశే ధూపనేవ విషం వృశ్చికజం హరేత్॥

టీ॥ పొగడచెక్కను నీటితోనూరి పట్టినచోట పట్టువేసి ధూపమువేసిన వృశ్చికవిషమును హరించును-

శ్లో॥ సమ్యగ్వి మర్దితం సద్యః మాక్షికే నాపలాసుధా
తల్లిప్తం శాంతిమాయాతి వృశ్చికస్య విషంపరం॥

టీ॥ నీరుబాగాపిండిన రాసున్నమును తేనెతోనూరి కాటునందు పట్టించిన తేలువిషమును హరించును-

శ్లో॥ గంధమాఘ్రాయ మృదితం సూర్యావర్త దలస్యతు
వృశ్చికేననరోవిద్ధః క్షణాద్భవతి నిర్విషః॥

టీ॥ ప్రాద్దుతిర్గుడు ఆకులను నలిపి వాసన చూపించిన వృశ్చికవిషమును హరించును.

శ్లో॥ ధారయే ద్దక్షిణే కర్ణే వృశ్చికానాం భయంనహి
గృహీత్వా పుష్యనక్షత్రేచాపా మార్గస్య మూలకం॥

టీ॥ పుష్యమి నక్షత్రమందు ఉత్తరేణివేరును గ్రహించి కుడిచెవియందు ధరించిన వృశ్చికభయముండదు.

శ్లో॥ కార్పాసమూలం చర్విత్వా విషజిత్కర్ణ ఫూత్కృతే
గ్రాహ్యం హంసపదీమూలం ప్రాతరాదిత్య వాసరే
ముఖస్థం ఫూత్కృతే కర్ణే విషం వృశ్చికజం హరేత్॥

టీ॥ ప్రత్తివేరును నమలి చెవియందూదినను. ఆదివారమునా డుదయమున సంగ్రహించిన హంసపాదివేరును నమలి చెవిలో నూదినను వృశ్చిక విషమును హరించును.

శ్లో॥ మయూరపారావత కుక్కుటానాం
గ్రాహ్యం పురీషం సహభానుమూలైః
ధూపోనిహంత్యా శువిషం సమస్తం
చతుర్విధం వృశ్చిక సర్పజాతం॥

టీ॥ నెమలి- పావురము- కోడి వీటిమలముతో జిల్లేడువేరును కలిపి నూరి ధూపమువేసిన చతుర్విధ వృశ్చిక సర్పవిషములను హరించును.

శ్లో॥ అంకోలబీజై రాలాబుబీజై
శ్శిరీషజైర్మాషకకర్ణబీజైః
ఏరండబీజైస్స కరంజబీజైః
విషం హరేద్ద్వాదశ వృశ్చికానాం॥

టీ॥ ఊడుగగింజలు- చేదానపగింజలు- దిరిశనపుగింజలు- ఎలుకచెవికూరగింజలు- ఆముదపుగింజలు- కానుగగింజలు- వీటిని నూరి పట్టువేసిన 12 విధముల తేళ్ళవిషమును హరించును.

శ్లో॥ మాతులుంగస్యమూలంతు రవివారే సముద్ధరేత్
ఉత్తరాభిముఖో వైప్రక్రూం మంత్రోచ్చారణాత్స్పృశేత్
వామాంగే దక్షిణే దష్టే వామదష్టేచ దక్షిణే
మార్జనేన విషం హన్యాత్ సదంశం దృష్టప్రత్యయం
సప్తధా మార్జనేనైవ విషం వృశ్చికజం హరేత్॥

టీ॥ ఆదివారమునాడుత్తరాభిముఖుడై క్రూం అను మంత్రము నుచ్చరించుచు మాదీఫలపు వేరును గ్రహించి యుంచుకొని తేలుకుట్టినవారికి ఎడమ వైపుకుట్టిన కుడిపార్శ్వమునను- కుడివైపుకుట్టిన ఎడమపార్శ్వమునను ఏడేనిమార్లు పైనుండి క్రిందికి నీళ్ళలోముంచి దిగదుడిచిన వృశ్చిక విషము హరించును,

శ్లో॥ ఉగ్రమధ్యవిషైర్దష్టం చికిత్సేత్సర్పదష్టవత్
విషఘ్నంచ విధిం సర్వం కుర్యాత్సంశోధనానిచ
యస్యయస్యైవ దోషస్య లింగాధిక్యం ప్రతర్కయేత్
తస్యతస్యౌషధైః కుర్యాద్విపరీత గుణైఃక్రియాం॥

టీ॥ ఉగ్రవిషములు- మధ్యవిషములు నైన తేళ్ళుకుట్టినప్పుడు సర్పదష్టునకువలె చికిత్స చేయవలెను. సంశోధనము మున్నగు సర్వవిధులను విషహరములైన వాటినే చేయవలెను, విషమువలన గలుగు బాధయందు ఏయేదోషములయొక్క లక్షణములు విశేషముగా కనుపించునో ఆయా దోషములకు విపరీతగుణముగల ద్రవ్యములచే చికిత్సచేయవలెను.

* అసాధ్యలక్షణము,

శ్లో॥ దష్టోఽసాధ్యస్తు దృగ్ఘ్రాణరసనోపహతేన్ద్రియః
విసర్పశ్శ్వయథుశ్శూలో జ్వరచ్ఛర్దిరథాపివా
మాంసైః పతద్భిరత్యర్థం వేదనార్తో జహాత్యసూన్॥

టీ॥ తేలుకుట్టినవానియొక్క కన్నులకు- ముక్కునకు- నాలుకకు వానిసహజ గుణములుపోయి విపరీతగుణములుగలిగి శరీరమున బొబ్బలు- వాపు-

శూల- జ్వరము- వాంతి- శరీరమందలి మాంసము సడలి యూడిపోవుచున్నట్లుండుట ఈలక్షణములుగలిగినవాడు జీవించడు-

× వృశ్చికదష్ట దూషీవిష లక్షణము.

శ్లో॥ కీటైరదష్టే ప్రాణహరం లింగం దూషీవిషంశ్శృణు
గాత్రం రక్తం సితం కృష్ణం శ్యావం వాపిటికాన్వితం
సకండూదాహాపి సర్వపాకీస్యాత్తోదఘనంతథా
సర్పదష్టే యథా శోఫో వర్ధతేసాగ్రగంధ్యసృక్
శిరోక్షి గౌరవం మూర్ఛా సరుగార్తిశ్శ్వసిత్యపి
దంశస్యమధ్యేయత్కృష్ణం శ్యావం వాజాలకావృతం
దగ్ధాకృతిభృశం పాకీక్లేదశోఫజ్వరాన్వితం
తృష్ణాగురు పరీతశ్చ భవేద్దూషీ విషార్దితః॥

టీ॥ దూషీవిషమనగా విషజంతువులవలన దష్టమైన శరీరము కుళ్ళుబట్టి చికిత్సల కనర్హమై మరణము గలుగ జేయుట కాయత్తమైనయెడల ఆవిషమును దూషీవిషమందురు తేలుకుట్టినవానికి శరీరము రక్తవర్ణముగగాని తెల్లగగాని నల్లగగాని నీలవర్ణముగగాని మారి గ్రంధులుపుట్టి దురద మంట పొక్కులులేచుట- మాంసముపండుట- కుళ్ళుట- మాంసమూడిపడినట్లుండుట- సర్పదష్టునకువలె గాయముపలమువాచి- దుర్గంధయుక్తమగు నెత్తురు కారుచుండుట- తల- కన్నులు మొద్దుబారి బరువెక్కుట- మూర్ఛ- దీర్ఘనిశ్వాసము- కాటుమధ్య నల్లగగాని- నీలవర్ణముగగాని పగుళ్లేర్పడుట- కాల్చినట్లుండి బాగా పాకము జెంది నీరు- వాపు- జ్వరము గలిగియుండుట- దప్పిక- అరుచికలుగుట ఈలక్షణములున్న వాడు జీవించడు.

శ్లో॥ పిణ్యాకేనవ్రణా లేపస్తైలాభ్యంగశ్చవాతకే
నాడీస్వేదః పులాకాద్యైః బృంహణైశ్చవిధిర్హితః
పైత్తికం స్తంభయేత్సేకైః ప్రదేహైర్బహుశశ్శీతలైః

లేఖనచ్ఛేదన స్వేద వమనైః శ్లైష్మికం జయేత్
కీటానాంత్రి ప్రకారాణాం త్రైవిధ్యేన ప్రతిక్రియా
స్వేదాలేపన సేకాంస్తు కోష్ణాన్ ప్రాయోవచారయేత్
అన్యత్ర మూర్ఛితాద్దంశపాకతః కోథతోఽథవా॥

టీ॥ వాతికవృశ్చికము కుట్టినప్పుడు కాటునందు నువ్వులపిండి- (తెలక గానుగపిండి) ని నూరి పట్టించుట- తైలమర్దన- నాడీస్వేదము- బృంహణకర్మ చేయవలెను- పైత్తికవిషమునందు మిక్కిలి శీతలములైన మంచు గడ్డ మున్నగువానిచే సేకము- లేపనము చేయవలెను- శ్లైష్మికవిషమునందు లేఖనము, స్వేదము, ఛేదనము, వమనము అను కర్మలను చేయవలెను. ఇట్లు త్రివిధములైన కీటములకు త్రివిధములైన చికిత్సలు చెప్పబడినవి. పైత్తికవిషమునందు దప్ప ఇతరవాటియందు స్వేదము, ఆలేపము, సేకము అనువానిని తరచు కొంచెము వెచ్చనగువానిని చేయవలెను. రోగి మూర్ఛజెందినను, కాటు పాకము జెందినను, కుళ్ళినను, స్వేదాదులను వెచ్చనివాటిని చేయరాదు.

శ్లో॥ సర్వత్రచోగ్రాలివిషే పాయయేద్దధిసర్పిషీ
విధ్యేచ్ఛిరాం విదధ్యాచ్చ వమనాం జననావనం
ఉష్ణస్నిగ్ధామ్ల మధురంభోజనంచా నిలాపహం॥

టీ॥ తీక్ష్ణవిషముగల తేళ్ళు కుట్టినవెంటనే పెరుగు నెయ్యి గలిపి త్రాగింపవలెను. మరియు నెచ్చటనైనను శిరావ్యధచేసి విషరక్తమును కార్చవలెను. వాంతిని, అంజనమును, నస్యకర్మను విషహరములైన వానిని చేయించవలెను. తర్వాత ఉష్ణము, స్నిగ్ధము, ఆమ్లము, మధురములైన భోజనము నిచ్చినయడల వాతమును హరించి శాంతిని గలుగజేయును.

శ్లో॥ నాగరం గృహకపోతపురీషం బీజపూరక రసోహరితాలం
సైంధవంచవినిహంత్యగదోయం లేపతోఽళికులజంవిషమాశు॥

టీ॥ శొంఠి, పెంపుడుపావురాయి మలము, తాళకము, సైంధవలవణము, వీటిని మాదీఫలరసముతో నూరి లేపనజేసిన వృశ్చికవిషమునుహరించును.

శ్లో॥ నాగపురీషచ్ఛత్రం రోహిషమూలంచ శేలుతోయేన
కుర్యాద్గుటికాం లేపాది యమలి విషనాశినీ శ్రేష్ఠా॥

టీ॥ పుట్టకొక్కు, కామంచిపూరివేరు వీటిని విరిగిచెట్టు పట్టరసముతో నూరి కణికలుచేసి ఆరబెట్టి దీనిని నీటిలో నరగదీసి తేలుకుట్టినచోట పూసి పొగవేసిన విషమును హరించును.

శ్లో॥ శిరీషపిప్పలీచూర్ణ మర్కదుగ్ధేన భావయేత్
త్రివారం హంతి లూతాహి వృశ్చికోందురు జంవిషం॥

టీ॥ దిరిశనపుగింజలు, పిప్పలి వీటిచూర్ణమును సమానముగా గ్రహించి జిల్లేడుపాలతో 3 సార్లు భావనజేసి సేవించిన లూత, పాము, తేలు, ఎలుక వీటివిషమును హరించును.

శ్లో॥ చందనం తగరం కుష్ఠం హరిద్రేద్వేత్వగేవచ
మనశ్శిలాత మాలస్యరసః కేసర ఏవచ
శార్దూలస్య నఖశ్చైవ సుపిష్టం తండులాంబునా
హంతి సర్వవిషాణ్యేత త్త్వైజ వజ్రమివాసురాన్॥

టీ॥ చందనము, గ్రంథితగరము, చంగల్వకోష్ఠు, పసపు, మ్రానిపసపు, లవంగచక్క, మణిశిల, నాగకేసరాలు, పులిగోరు వీటిని బియ్యపు కడుగుతో నూరి తానుగచక్క రసముగలిపి గ్రాగించిన సర్వవిషము లను హరించును.

సర్వకీటవిషములయందు ప్రతిసారణము.

శ్లో॥ సర్వేషుచ బలేద్వేతు మధూకం మధుకం నతం
పిప్పలీనాగరం క్షారం నవనీతేన మూర్ఛితం
కఫేభిషగుదీర్ణేతు విదధ్యాత్ప్రతిసారణం॥

టీ॥ సర్వవిషములయందు కఫము ప్రకోపించినపుడు చిరుముత్తవపులగము, పెనముత్తవపులగము, ఇప్పపువ్వు, అతిమధురము, గ్రంధితగరము, పిప్పళ్ళు, శొంఠి, యవక్షారము, వీటినినూరి వెన్నతో గలిపి రుద్దవలెను.

అక్ష్యాదిస్థానగత వృశ్చిక విష చికిత్స.

శ్లో॥ పిప్పలీ మరిచ క్షార వచా సైంధవ శిగ్రుకాః
పిష్ట్వా రోహిత పిత్తేన ఘ్నంత్యక్షి గతమంజనాత్
విషేకంఠగతే మాంసం కాపిత్థం ససితామధు
ఆమాశయగతే లిహ్యాత్త్రాభ్యాం చూర్ణపలం నరః
విషేపక్వాశయప్రాప్తే పిప్పలీ రజనీద్వయం
మంజిష్ఠాచ సమం పిష్ట్వా గోపిత్తేన నరః పిబేత్
మాంసరక్తంచగోధాయాః శుష్కం చూర్ణీకృతంహితః
విషేరసగతేపానం కాపిత్థరససంయుతం
శేలుమూలత్వగగ్రాణి బాదరౌదుంబరాణిచ
కటభ్యాశ్చ పిబేద్రక్తగతే మాంసగతే పిబేత్
సక్షౌద్రంఖదిరారిష్టం కోలజం మూలమంభసా॥

టీ॥ విషము నేత్రగతమైనప్పుడు పిప్పళ్ళు, మిర్యాలు, యవక్షారము, వస, సైంధవలవణము, మునగచెక్క వీటిని రోహితమనుచేప (ఎఱ్ఱగొరక చేప) పిత్తముతో నూరి అంజనము వేసిన నేత్రగతవిషమును హరించును. కంఠగతమైనపుడు వెలగపండుగుజ్జులో చక్కెర, తేనె, గలిపితినినను ఆమాశయగతమైనపుడు 4 తు॥ పైవాటి చూర్ణమునే తేనె, నెయ్యి గలిపి త్రాగినను పక్వాశయగతమైనపుడు పిప్పళ్ళు, పసపు, మంజిష్ఠ, వీటిని నూరి గోరోచనముతో గలిపి తినినను, విషము రసగతమైనపుడు ఉడుముమాంసము రక్తము ఎండించి చూర్ణించి దానిని వెలగపండు గుజ్జులోగలిపితినినను, విషమురక్తగతమైనపుడు విరిగి, రేగు, అత్తి, కానుగు వీటి వేళ్ళు పట్ట, చిగుళ్ళను నూరి తేనెలోగలిపి సేవించినను, విషము

మాంసాదిగతమైనఘము చంద్ర, వేప, రేగు ఫలిచెట్ల వేళ్ళను నూరి తేనెతో కలిపి సేవించినను విషమును హరించును.

శ్లో॥ కాలంతే వృశ్చిక దష్టానాం సముదీర్ణే భృశం విషే
విషేణాల్పీకృతేద్దంశ ముచ్చిటింగేష్వయం విధిః

టీ॥ తేలుకుట్టినప్పుడు విషమంతయు వ్యాపించి తగ్గినప్పుడు ఉపరసభాగిని ఆరుగదీసి కాటునందు పట్టించవలయును ఈచికిత్సను మండ్రగబ్బకును చేయవలెను.

శ్లో॥ తద్వదేవోచ్చిటింగేపి ప్రతిలోమంచ పాంశుభిః
ఉద్వర్తనం సుఖాంబూష్ణైః తథాచాచ్ఛాదనం ఘనైః

టీ॥ మండ్రగబ్బ విషమునందును తేలువిషమునందువలెనే ఘృతలవణాదులచే కాటును అభ్యంజనము చేసి ప్రతిలోమముగ మట్టిమున్నగు వానిచే మర్దించి కొంచెముష్ణముగ నుండు నీరు ధారగపోసి కాటుపైన ముతుకగుడ్డనుగాని ఘానలు గుడ్డనుగాని కప్పవలెను.

శ్లో॥ శిరీషస్యచమూలేన స్వరసేనాథవాపునః
దంశేచాలేపనం కుర్యాదుచ్చిటింగ విషంహరేత్

టీ॥ దిరిశనపు వేరు గంధమునుగాని, స్వరసమునుగాని కాటుకు పట్టించిన మండ్రగబ్బవిషమును హరించును.

శ్లో॥ శ్వేతంపునర్నవామూలం పారిభద్రస్యమూలకం
తండులీయక మూలంచ గోధికావసయాసహ
అర్కక్షీరేణ సమ్మర్ద్య వటికాం కారయేద్భిషక్
వారిణా లేపనం కుర్యాదుచ్చిటింగ విషహారేత్

టీ॥ తెల్లగలిజేరు వేరు వేపవేరు చిత్తివేరు ఉడుముకొవ్వు సమభాగములు గ్రహించి జిల్లేడుపాలతో నూరి కణికలుజేసి నీటితో నూరి కాటునందు లేపనజేసిన మండ్రగబ్బ విషమును హరించును.

శ్లో॥ సర్పాక్షి మూలస్వరసం తిసిశస్వరసం తథా
ఉచ్చిటి గ విషం హంతి పానాచ్ఛ్రి చందనోద్భవం.

టీ॥ సర్పాక్షివేళ్ల స్వరసము, వెమ్మిచెక్క స్వరసము త్రాగినను మంచిగంధ రసము త్రాగినను మండ్రగబ్బ విషమును హరించును.

శ్లో॥ పుత్రజీవిఫలాసాంచ విషతిందు ఫలోద్భవాం
మజ్జాం సమ్మేలయేల్లేపా దుచ్చిటింగ విషంహరేత్॥

టీ॥ పుత్రజీవిపండ్లపప్పు విషముష్టిగింజలు వీటిని నూరి కాటునందు రాచిన మండ్రగబ్బవిషమును హరించును.

శ్లో॥ శ్వేతార్క మూలం సంగృహ్యాతద్దుగ్ధేన విమర్దయేత్
తోయైస్సులేపితం తత్పురో హూంగ్యా విషజిత్ పరం॥

టీ॥ తెల్లజిల్లేడువేరును దాని పాలతోనూరి కణికలుజేసి అవసరమున్నపుడు నీటితోచాది కాటునందు పట్టించిన మండ్రగబ్బ విషమునుహరించును.

శ్లో॥ శిరీషపుష్పం సకరంజబీజం కాశ్మీరజం కుష్ఠ మనశ్శిలేచ
ఏషోగదోరాత్రిక వృశ్చికానాం సంక్రాంతకారీ కథితోంజనేన॥

టీ॥ దిరిశనపూలు, కానుగగింజలు, కుంకుమపువ్వు, చెంగల్వకోష్ఠు, మణిశిల వీటిని నూరి కాటునందు రాచినను అంజనము వేసినను మండ్రగబ్బ విషమును హరించును.

ఆకుతేలు విషచికిత్స.

శ్లో॥ నింబపత్ర రసాలేపాల్లే పాత్కుక్కుటవిష్ఠయా
హారీతిశ్యాను లేపేన పత్రాళేర్విషనాశనం
ప్రత్యంగి రాభవం బీజమ పామార్గస్య బీజకం
జలేనా లేపనం కుర్యాత్పత్రాళేర్విష నాశనం॥

టీ॥ వేపాకురసమునైనను, కోడిమలమునైనను- కరక్కాయ గంధమునైనను- దిరిశనపుగింజల గంధమునైనను, ఉత్తరేణి విత్తుల గంధమునైనను

కాటునందు రాచిన అకు తేలువిషమును హరించును,

శ్లో॥ సురసాస్వరసా లేపా త్పత్రా శ్లేర్విష నాశనం॥

టీ॥ తులసియాకు రసమును రాచినయడల ఆకు తేలువిషమును హరించును.

మరియు సాముద్రలవణమును కొద్దినీళ్ళలోకలిపి దూదిలో దూదితడిపి కుడివైపుకుట్టిన ఎడమకంటిలోను. ఎడమవైపుకుట్టిన కుడికంటిలోను పిండిన విషమును హరించును.

మరియు కుంకుడుగాయనరుగదీసి పైవిధముగనే యుపయోగింపవచ్చును.

మరియు మైనమును కరిగి అందులో మైలతుత్తముర్ణమునువేసి బాగా కలిపి కణికలుచేసి కుట్టినచోట కణికను కొద్దిగ వెచ్చజేసి యంటించిన బాధను హరించును.

మరియు పొటాసియంపెర్మాంగనేటును చూర్ణించి తేలుకుట్టినచోటనే వేసి దానిపై కొంచెము నిమ్మఉప్పును వేసి ఒకనీటిబొట్టును వేసిన బురబురపొంగి బాధను హరించును.

మరియు కాటునందు సున్నపుపొడిని కొంచెమువేసి దానిపైన నైట్రిక్ ఆసిడ్ను ఒకబొట్టును వేసిన విషముదిగును.

మరియు కుట్టినచోట ఉమ్మెత్తాకునూరి కట్టిన కొంతమందికి తగ్గును.

అనుభూతయోగము.

ఒకడ్రాము మంచినీటిలో రెండుబొట్లు కార్బాలిక్ ఆసిడ్ను వేసి ఇంజక్షను శిరంజితో బాగా కలిపి సిరంజిలోనికి తీసికొని తేలుకుట్టిన చోటనే ఆనీటిని ఎక్కించవలెను. నీటిని ఎక్కించునపుడు మొదట నాలుగు మినుములు మాత్రమేఎక్కించి తగ్గినది లేనిది తెలిసికొని తిరిగి కొంచె మెక్కించవలెను. మొత్తమర డ్రాముకంటె నెక్కువ యెక్కించ రాదు. విశేషమెక్కించిన కురుపగును. ఇంజక్షనుచేయుట పూర్తియగు వరకు శిరంజిని తీయరాదు.

మంత్రములు.

హాం. హీం. మం. చం. ఓం. అనేన మంత్రేణ శిరీషవృంత మభిమంత్ర్య మార్జనాత్ వృశ్చికవిషనాశో భవతి. ఈమంత్రముచే దిరిశనపుతొడి

మను మంత్రించి దానితో తేలుకుట్టినచోట తుడిచిన తేలువిషము హరించును,

ఓం క్షః ఫట్ స్వాహా అనేన మంత్రేణ సప్తవారం జలమభిమంత్ర్య సేచనాద్విషనాశో భవతి. ఈమంత్రముచే ఆఉదకము నేడుసార్లు మంత్రించి తేలుకుట్టినచోట చల్లిన వృశ్చికవిషమును హరించును,

శాంఖాం, మాంఖాం, మాంహీం, ఖాంహీం, అనేన మంత్రేణ కరవీరదండ మభిమంత్ర్య ఉదకప్రోక్షణాత్ వృశ్చికవిషనాశో భవతి. ఈమంత్రముచే గన్నేరుకఱ్ఱను మంత్రించి నీళ్ళలోముంచి కుట్టినచోట ప్రోక్షించిన విషమును హరించును ఇట్లు 7 సార్లు చేయవలెను.

కందిరీగలు.

శ్లో॥ త్రికంటకః కుణీచాపి హస్తికక్షాపరాజితః
చత్వార ఏతే కణభా వ్యాఖ్యాతా స్తీవ్రవేదనాః
తైర్దష్టస్య శ్వయథురంగ మర్దో గురుగాత్రతాదంశే
కృష్ణత్వం భవతి.

టీ॥ త్రికంటకము, కణి, హస్తికక్షము, అపరాజితము అను నీనాలుగు కందిరీగలు కుట్టిన తీవ్రవేదన గలుగును. కుట్టినచోట వాపు, ఒడలు నొప్పి, అవయవములు బరువెక్కుట, కాటునందు నలుపు గలుగును.

త్రికంటకవిషహరాగదము.

శ్లో॥ కుష్ఠం పత్రం వచా పాఠా బిల్వమూలం సువర్చికా
గృహధూమం హరిద్రేద్వే త్రికంటక విషేహితాః॥

టీ॥ చంగల్వకోష్టు, గ్రంథితగరము, వస, చిరుబొద్ది, మారేడువేరు, సజ్జక్షారము కరదూపము, పసపు, మ్రానిపసపు- వీటిని సమానభాగములు చూర్ణించి తినిన కందిరీగలవిషమును హరించును.

శ్లో॥ కర్దమం వాపటీరం వాతిల్యంచాపి విలేపయేత్
తత్క్షణేన వినశ్యంతి కండో లీక్షతి వేదనాః॥

టీ॥ బురదమట్టినిగాని- చందనమునుగాని- నువ్వులనూనెనుగాని పట్టించిన కందిరీగల విషమును పోగొట్టును.

ఉడుములు.

ప్రతిసూర్యకః, పింగభాసో, బహువర్ణో, నిరుపమో గాధేరక ఇతి పంచగాధేరకాః తైర్దష్టస్యశోఫో దాహరుజౌచ భవతః గోధేరకేన ఏతదేవగ్రంథి ప్రాదుర్భావో జ్వరశ్చ.

టీ॥ ప్రతిసూర్యకము పింగభాసము బహువర్ణము నిరుపమము గాధేరకము అని ఉడుములు 5 విధములు ఇవి కరచిన వాపు- మంట- బాధ కలుగును. గోధేరకమును దానివలన పైలక్షణములు గ్రంధులు జ్వరము గూడ గలుగును- ఈవిషయమునసే మఱియొకచోట "ప్రతిసూర్యః పింగభాసో బహులోమామహాశిరాః తథానిరుపమశ్చేతి పంచగాధేరకాస్తత్రతాః" యనియు "కృష్ణసర్పేణ గోధాయాం భవేద్యస్తుచతుష్పదః- సర్పోగాధేరకోనామ తేన దష్టో నజీవతి" యనియు చెప్పఁబడినది- వీటికి సర్పములకువలె చికిత్స చేయవలెను-

శా॥ గలగోల్యః, శ్వేతా, కృష్ణా, రక్తరాజీ, రక్తమండలా, సర్వశ్వేతా, సర్షపికేత్యేవం షట్, తాభిర్దష్టే సర్షపికావర్జం దాహశోఫక్లేదాభవంతి, సర్షపికయా హృదయపీడా, అతీసారశ్చ- తాసుమధ్యే సర్షపికా ప్రాణహారీ.

టీ॥ పులికోనల ఆరింటిలో సర్షపిక గాక నితరములైనవి కరచిన మంట- వాపు- కాటునందు తడి కలుగును- సర్షపికగరచిన గుండెపీకు- అతిసారము గలుగును- వీటిలో సర్షపిక ప్రాణములను హరించును-

గలగోలి విషహరాగదము.

శ్లో॥ రజన్యగార ధూమశ్చవక్రం కుష్ఠం పలాశజం
గలగోల్యాది దష్టానాం అగదో విషనాశనః॥

టీ॥ పసపు- కరదూపము- గ్రంధితగరము- చంగల్వకోష్టు- పోగుగమాడ వీటిని నీటితోనూరి యుపయోగించిన గలగోలిక విషమును హరించును.

శ్లో॥ నవనీతం మాహిషంచటంకణేన విమర్దయేత్
తథాహి ఫేనం పయసా భ్రమరాదివిషం హరేత్॥

టీ॥ బఱ్ఱెవెన్నలో వెలిగారమును కలిపి పూసినను- నల్లమందు నీటితోనూరి పూసినను తెమ్మెద తేనెటీగ మున్నగువాని విషమును హరించును.

జెఱ్ఱులు.

వా॥ శతపద్యస్తు, పరుషా, కృష్ణా, చిత్రా, కపిలా, పీతికా,, రక్తా: శ్వేతా, అగ్నిప్రభా, ఇత్యష్టౌ, తాభిరష్టౌ శోఫో, వేదనా, దాహశ్చహృదయే, శ్వేతాగ్నిప్రభాభ్యాం ఏతదేవ దాహో- మూర్ఛా- చాతిమాత్రం శ్వేతపిడకోత్పత్తిశ్చ॥

టీ॥ పైనజెప్పిన 8 విధములగు జెఱ్ఱులు కరచిన వాపు- వేదన- గుండెమంట- గలుగును- శ్వేతఅగ్నిప్రభయనునవి కరచిన తాపము- ఎక్కువగా మూర్ఛ- కరచినచోట తెల్లని పిటికలు గలుగును- తంత్రాంతరమున మహాశతపదీచైవ- శతపాదీచమాసతీ- శతపాదాదికాః ప్రోక్తాస్స క్రూరా విషజంతవః" తాటిజెఱ్ఱి- జెఱ్ఱి- రోకటిబండపురుగు- అని శతపాదములు 3 విధములు- "దంశేస్వేదం రుజందాహం దద్రూతం రోమహర్షణం జిహ్వావక్త్రేచ కండూంచ- కర్యాచ్ఛతపదాదికః" జెఱ్ఱులు కరచిన కాటునందు చెమట- నొప్పి మంట- దద్దురులులేచుట- గగుర్పొడుచుట నోరు నాలుక దురద కలుగును- అనిచెప్పబడినది-

జెఱ్ఱులకు చికిత్స.

శ్లో॥ కుంకుమం తగరం శిగ్రుపద్మకం రజనీద్వయం
అగదో జలపిష్టోయం శతపాద్విషనాశనః॥

టీ॥ కుంకుమపువ్వు- గ్రంధితగరము- మునగబంక- పద్మకాష్ఠము- పసపు- మ్రానిపసపు- వీటిని నీటితోనూరి తినిపించిన జెఱ్ఱివిషమును హరించును.

శ్లో॥ సర్జికాజశ కృత్తారసున్దర సోధాక్ష పీడకం
మదిరామండ సంయుక్తో హితశ్చత పదీవి షే॥

టీ॥ సర్జక్షారము- మేకపెంటికల బూడిద- తులసి- తామరవిత్తులు-
రుద్రాక్ష- ఇవి మద్యముతో గాని- మీగడతో గాని- కల్పి పుచ్చుకొనిన
జెఱ్ఱివిషమును హరించును-

శ్లో॥ శ్వేతోమరం పచేత్తోయే పీత్వా తన్మస్తు తత్ర ణే
తత్తోయే సేచనం కుర్యాత్ మహాశత పదీక్ష తే॥

టీ॥ తెల్లనిచవిటిని ఉదకములో గలిపి యుడకబెట్టి యుందలి తేటనీటిని
గ్రహించి పానముచేసి యానీటినే గాయమందును శరీరమునందును
సేచనచేసిన తాటిజెఱ్ఱి కాటువలన గలిగిన మంట శిల దద్దుర్లు హరించును

శ్లో॥ శాద్వలం టంకణం తుత్థం కట్ఫలం రజనీంవచాం
కల్కం పిబేదారనాళే మహాశత పదీవిషే॥

టీ॥ తెల్లగరికె- వెలిగారము- మైలతుత్తము- కాయఫలము- పసపు- వస"
వీటిని తరవాణితో నూరి పుచ్చుకొనిన జెఱ్ఱి మున్నగువాని విషమును.
హరించును-

శ్లో॥ శిరీషమూషంచతథా తండులీయక మూలకం
నవనీతేన సమ్మర్ద్యలే పాదాపాదమస్తకం
తత్ర ణేన నిహంత్యేతత్ మహాశతపదీ విషం

టీ॥ దిరిశనపుగింజలు చిఱ్ఱివేళ్లు వీటిని ఆవువెన్నతో నూరి ఆపాదమస్తకము
లేపనజేసిన జెఱ్ఱి తాటిజెఱ్ఱి మున్నగువాని విషమునుహరించును-

శ్లో॥ సత్వంగుడూచ్యాస్సంగ్రాహ్యాం నవనీతసమన్వితం
లేపయేద్దేహమాద్యంతం శమయేచ్ఛతపదీవిషం

టీ॥ తిప్పసత్తును ఆవువెన్నతో కలిపి శరీరము నంతను కాచిన జెఱ్ఱివిషమును
హరించును-

శ్లో॥ గురుశాద్వలమూలా నిభక్షయే త్త్ర్యహమశోనరః
సత్యమేవనిహంత్యేతత్ విషంశతపదీభవం

టీ॥ కొండురనట్టువేళ్లను నోటిలోనుంచినమరి యూపసమును మ్రింగుచుండిన జెర్రి విషమును హరించును.

రోకటిబండ కాటు చికిత్స.

శ్లో॥ విషతిం దుభవంబీజం గోమూత్రేణ విమర్దయేత్
తత్ర్శేనవిషంహంతి లేపనాన్మాసలీ విషం
సర్పాక్షిమూలమాదాయజలేన క్వథితంపిబేత్
బాలమూత్రానులేపేన శమయేన్మాసలీవిషం

టీ॥ ముషిణివిత్తులను గోమూత్రములో చాదికాటుపైన రాచినను సర్పాక్షి వేరు కషాయమును పుచ్చుకొనినను దానినే పిల్లలమూత్రములో చాది కాటుపైనరాచినను విషమునుహరించును.

కప్పలు

వా॥, మండూకాః, కృష్ణః, సారః, కుహకః, హరితః, రక్తః,
యవవర్ణాభః-భృకుటీ- కోటిశ్చేత్యష్టౌ-తైర్దష్టస్య దంశే
కండూర్భవతి పీతఫేనాగమశ్చవక్త్రాత్ - భ్రుకుటీ కోటి
కాభ్యాం ఏతదేవదాహచ్ఛర్దిర్మూర్ఛాచాతిమాత్రం,

టీ॥ పైనజెప్పిన 8 విధములకప్పలుకరచిన చోట దురద నోటినుంచి పచ్చని నురుగు కలుగును భృకుటికోటిక- అనునవికరచిన ఎక్కువగా తాపము వాంతిమూర్ఛ కలుగును-

శ్లో॥ మేషశృంగీ వచాపాఠానిచులోరోహిణీజలం
సర్వమండూకదష్టానాం అగదోయం విషాపహః॥

టీ॥ ఒద్దివేరు- వస- చిరుబొద్ది- నీటిప్రబ్బలి- కటుకరోహిణి- వరుణ్వేరు వీటిని చూర్ణించి యుపయోగించిన సర్వమండూక విషములనుహరించును

వా॥ విశ్వంభరాభిదష్టే దంశః సర్షపాకారాభిః పిడకాభి శ్చీయతే శీతజరార్తశ్చ పురుషోభవతి॥

టీ॥ విశ్వంభరము కరచిన కాటునందు ఆవాలవంటి పిటికలు పొక్కును- చలిజ్వరము వచ్చును-

వా॥ అహితుండికాభిర్దష్టేతోద దాహ కండూశ్వయథవో భవంతి- మోహశ్చ- కండూమకాభిర్దష్టే పీతాంగచ్ఛర్ద్యతీసార జ్వరాదిభిరభిహన్యతే- శూకవృంతాదిభిర్దష్టే కండూకోఠాః ప్రవర్థంతే శూకం చాత్రలక్ష్యతే॥

టీ॥ ముంగిస కరచిన సలుపు- మంట- దురద- వాపు- మోహము గలుగును-కండూమకము గరచిన శరీరము పచ్చబడి- వాంతి-అతిసారము జ్వరము- కలుగును- శూకవృంతము (తుమ్మెద) కరచిన దురద-కోరపు కలుగును- కాటునందు ముల్లు కనుపించును-

వచాశ్వగంధాతిబలా బలాసాతి గుహాగుహాః
విశ్వంభరాభిర్దష్టానాం అగదోయం విషాపహః॥

టీ॥ వస-పెన్నేరు- అతిబల- బల- శాలిపర్ణి- పృశ్నిపర్ణి- వీనినిమూర్ణించి తినిన విశ్వంభరవిషమును హరించును-

శ్లో॥ శిరీషం తగరంకుష్ఠం శాలిపర్ణీ సహానిశే
అహిండుకాభిర్దష్టానాం అగదోయం విషాపహః॥

టీ॥ దిరిశనగింజ- గ్రంథితగరము- చంగల్వకోష్ఠు- శాలిపర్ణి- ముద్గపర్ణి- పసపు- మానిపసపు- వీటిని చూర్ణించి ముంగిస విషమునందుపయోగించవలెను-

కండూమకాభిర్దష్టానాం రాత్రౌశీతాః క్రియాహితాః
దివా తేనైవసిధ్యంతి సూర్యరశ్మి బలార్దితాః॥

టీ॥ కండూమకము గరచిన రాత్రియందు శీతక్రియలు చేయవలెను- పగలు సూర్యరశ్మివలన వాటివిషము వృద్ధియగును గనుక జీవించడు-

శ్లో॥ ఏకం కుష్ఠమపామార్గః శూకవృంతవిషాగదః
భృంగస్వరసపిష్టా వా కృష్ణవల్మీకమృత్తికా

టీ॥ గ్రంధితగరము- చంగల్వకోష్ఠు- ఉత్తరేణివేరు- వీటిచేతయైనను ఆగదము గాని గుంటగలగరాకు స్వరసముచే నూరిన నల్లని పుట్టమట్టిని గాని శూకవృంత విషమును హరించును-

చీమలు.

వా॥ పిపీలికాః స్థూలశీర్షా- సంవాహికా- బ్రాహ్మణికా- అంగులికా- కపిలికా: చిత్రవర్ణేతిషట్- తాభిర్దష్టే దంశే శ్వయథుః అగ్నిస్పర్శవద్దాహశోఫౌ భవంతి॥

టీ॥ పై ౬ రు విధములగు చీమలు కరచిన కాటునందు నిప్పుతగిలినట్లుమంట వాపు కలుగును-

ఈగలు.

వా॥ మక్షికాః కాంతారికా- కృష్ణా- పింగలా- మధూలికా- కాషాయీ- స్థాలికేత్యేవంషట్ తాభిర్దష్టస్య కండూశోఫదాహరుజః భవంతి స్థాలికాకాషాయవాసీభ్యాం ఏతదేవశ్యావపిటకోత్పత్తిరుపద్రవాశ్చజ్వరాదయో భవంతి కాషాయవాసీ స్థాలికాచప్రాణహరే॥

టీ॥ పై ఆరువిధముల ఈగలు కరచిన దురద- వాపు- మంట- బాధ గలుగును- స్థాలిక కాషాయవాసి కరచిన పైలక్షణములే గాక కాటునందు నల్లనిపొక్కులు- జ్వరము మొదలగు నుపద్రవములు గలుగును- కాషాయవాసి- స్థాలికము అనునివి ప్రాణములను హరించును-

దోమలు.

వా॥ మశకాః- సాముద్రః- పరిమండలః- హస్తిమశకః- కృష్ణః- పార్వతీయ ఇతి పంచ తైర్దష్టస్య తీవ్రాకండూ

దంశ శోఫక్త్వ- పార్శ్వతోయస్తు ప్రాణహరైః కీటస్తుల్య లక్షణః- నఖావకృష్టేత్వర్ధా పిటికాః సదాహపాకా భవంతి॥

టీ॥ పైరి విషముల దోమలు కరచిన తీవ్రమైన నంజు, కాటునందు వాపు కలుగును, పర్వతప్రాంతపుదోమ ప్రాణహరములైన కీటములతో సమానలక్షణములను కలిగించును. కాటునందు గోటితో గీకిన ఎక్కువ దద్దుర్లు, మంట పాకను గలుగును. ఈమశకమక్షికములను గురించి మరియొకచోట "కండూమాన్ మశకై రేతచ్ఛోఫ పర్వతస్య తీవ్రవేదనః, అసాధ్యకీటసదృశమసాధ్య మశకార్దితం సద్యః ప్రసావిణీశ్యావా దాహమూర్చ్ఛా జ్వరాన్వితా పిటికా మక్షికా దంశే, సాంతర్ధాని కానుహృత" అని మక్షికమశకముల విషమునకు లక్షణము మందిరచి చెప్పబడినది.

పిపీలిక-మక్షిక మశదష్ట చికిత్స.

శ్లో॥ పిపీలికాభిర్దష్టానాం మక్షికా మశకైస్తథా
గోమూత్రేణ యుతా లేప్యాకృష్ణ వల్మీక మృత్తికా
నఖావకృష్టే సంజాతే శోఫే భృంగ నాశకః॥

టీ॥ చీమలు, ఈగలు, దోమలు కరచిన నల్లని పుట్టమట్టిని గోమూత్రముతో నూరి లేపనజేయువలెను. గోటితో గీరగా లేచిన దద్దుర్లకు గుంటగలగర రసముకు పూయవలెను.

శ్లో॥ మక్షికాణాం విషం హంతి లాలాతక్షణరోమ జాతా
అఫేనబీజం పాటీరం లేపయేత్సంఘాక్షతే
రక్తచందన లేపస్తు భ్రమాన్ హరతి తక్షణాత్॥

టీ॥ ఆడవిఈగలు, జోరీగలు మున్నగునవి కుట్టినచోట చేసిన చొల్లుచే పట్టించిన విషమును హరించును జోరీగలు కుట్టినపుడు గసగసాలుగాని, చందనముగాని రక్తచందనమునుగాని నూరి రాచిన బాధను హరించును

శ్లో॥ సుఖోష్ణేనాంబునా స్నానం చందనస్యానులేపనం
పాశకానాం క్షతాన్ హంతి క్షిప్రమేవ నసంశయః॥

టీ॥ రోకలిబండ కుట్టినప్పుడు సుఖోష్ణమైన నీటితో స్నానముచేసి చందన లేపనము చేసికొనిన బాధ తగ్గును.

శ్లో॥ మూత్రం సుఖోష్ణం తైలం వా గోమయస్వరసోపివా
కర్ణేకర్ణ ప్రవిష్టేతు హితం కర్ణవిషాపహం॥

టీ॥ జోరీగ చెవిలో ప్రవేశించినప్పుడు సుఖోష్ణముగనుండు గోమూత్రమును గాని, నువ్వులనూనెనుగాని, గోమయరసమునుగాని పోసి జోరీగను వెడలగొట్టిన బాధను పోగొట్టును.

అసాధ్యకీటములు ౧౫. +

శ్లో॥ గాంధేరకః పాలికాచ వేదేచ శ్వేతాగ్నిసంప్రభే
భృకుటీకోటికశ్చైవ నసిద్ధ్యంత్యేకజాతిషు॥

టీ॥ ఉడుములలో గాంధేరకము, ఈగలలో పాలికము, కషాయి, జెఱ్ఱులలో శ్వేతా, అగ్నిప్రభా, ఉడుములలో సర్పకీటము. కప్పలలో భృకుటి. కోటికము, జలగలలో ఇంద్రాయుధము అనువానివిషము అసాధ్యము. జలగలవిషయమై ప్రత్యేకముగా జెప్పుచున్నాముగాన ఇచ్చటచెప్పలేదు.

కృచ్ఛ్రసాధ్యత్వము,

శ్లో॥ నాతిసన్నం నచోత్సన్నం అతిసంరంభవేగినం
దంశాద్దా విపరీతాద్రి కీటదష్టం సుబాధకం॥

టీ॥ కరచినచోట ఎక్కువ భిన్నముగాక, ఎక్కువ ఎత్తులేక గొప్పదగు [illegible] గలిగి కాటునందు ఉగ్రవిషదష్టమైనపుడు మందవేదన అనుగ్ర విషదష్టమైనపుడు తీవ్రవేదనగలిగియున్న అట్టికీటదష్టము కృచ్ఛ్రసాధ్య మని తెలియవలెను.

సర్వకీటసామాన్య చికిత్స.

శ్లో॥ స్వేదమాలేపనం సేకంచోష్ణం మత్రావచారయేత్
అన్యత్ర మూర్ఛితాద్దం శాత్పాకకోథప్రపీడితాత్

విషఘ్నాంశ్చ విధీం సర్వాం కుర్యాత్సంశోధనానిచ॥

టీ॥ కీటవిషమునందు స్వేదము (చెమటపట్టించుట) ఆలేపనము (పూత) సేకము (ద్రవపదార్థముచే మాటిమాటికి తడపుట) అను నివి వెచ్చగా నుండుపదార్థములతోనే చేయవలెను. మరియు శోధనము మున్నగు సర్వక్రియలు విషఘ్నములైనవే చేయవలెను. కీటకరోగి మూర్ఛ జెందినను కాటు పాకము జెందినను, కుళ్ళినను చేయరాదు.

శ్లో॥ శిరీషః కటుకా కుష్ఠం వచారజని సైంధవే
క్షీరమజ్జావసాసర్పిః శుంఠీః పిప్పలిదారుచ
ఉత్కారికాసిద్ధరాగావాసు కీటా స్వేదనేహితా॥

టీ॥ దిరిశనచెక్క, కటుకరోహిణి, కోష్ఠు, వస, పసపు, సైంధవలవణము, పాలు, మజ్జ, వస, నెయ్యి, శొంఠి పిప్పళ్ళు, దేవదారు, శాలిపసి వీటిని తగినట్లు నూరి అట్టువలె కాల్చి, దానిచే వెచ్చగా స్వేదనకర్మ చేయవలెను.

అవమార్జనవిషలక్షణ చికిత్స.

శ్లో॥ శవమూత్ర పురీషైస్తు సవిషైరవ మర్దనాత్
స్యుః కండూదాహ కోథారుః పిటికాతోద వేదనాః
ప్రక్లేదవాంస్తథా స్రావో భృశం సంపాచయేత్త్వచం
దిగ్ధవిద్ధక్రియాస్తత్ర యథావదవచారయేత్॥

టీ॥ విషజంతువులయొక్క శవము, మూత్రము, పురీషము, వీటిని చూర్ణము చేసి శరీరమునందు లేపనము చేసిన అది తగిలినచోట దురద, మంట, కోథము, దద్దుర్లు, పిటికలు, పోటు, వేదన, తడిగానుండుట, నీరుకారుట, చర్మము పాకమును జెందుట కలుగును. అప్పుడు దిగ్ధవిద్ధచికిత్సల జేయవలెను.

శ్లో॥ ప్రతిసూర్యకదష్టానాం సర్పదష్టవదాచరేత్॥

టీ॥ ప్రతిసూర్యకమను కీటము గరచిన సర్పదష్టునకువలె చికిత్స చేయవలెను.

లూతలు.

శ్లో॥ కీటేభ్యో౽ దారుణతరా లూతాష్షోడశ తా జగుః
అష్టావింశతిరిత్యేకే తతో౽ప్యన్యేతు భూయసీః
సహస్రశస్త్వనుచరా వద త్యన్యే సహస్రశః
బహూపద్రవరూపాతు లూతైకైవ విషాత్మికా
రూపాణి నామత స్తస్యా దుర్జ్ఞేయాన్యతి సంకరాత్
నాస్తిస్థానవ్యవస్థాచ దోషతో౽తః ప్రచక్షతే
కృచ్ఛ్రసాధ్యా ప్యపృథగ్దోషైర సాధ్యా నిచయోంసా।

టీ॥ లూతలు (పిపిలి నాలెపురుగందురు. కాని అదిగాదు. క్రూరవిషముగల యొక కీటకము) విషకీటకము లన్నిటికన్నను క్రూరములు. ఇవి పదునారని కొందఱు, 28 అని కొందఱు, ఇంకను ఎక్కువయని కొందఱు, యాన్యకొంతములవలె అసంఖ్యాకములని కొందరు చెప్పుచున్నారు. ఇది అనేకోపద్రవములు గలదగుటచే విషస్వరూపమైయున్నది. వీటి సంకరము లనేకవిధములుగ నుండుటచే రూపభేదముగాని నామభేదముగాని నిర్ధారణ చేయుట కశక్యము. దీనికి స్థాననిశ్చయము లేదు. అందువలన దోషభేదము ననుసరించి భేదము నిర్ధారణ చేయబడుచున్నది. ప్రత్యేక దోషలక్షణములుండిన కష్టసాధ్యము, సన్నిపాత లక్షణములుండిన యసాధ్యముగ నైయున్నది. ఇచ్చట నుశ్రుతమున లూతల యుత్పత్తియు '16 అను పక్షము ననుసరించి నామభేదాదికము ఈవిధముగా జెప్పబడినది. "విశ్వామిత్రో నృపవరః కదాచిదృషిసత్తమం। వశిష్ఠంకోపయామాస గత్వాశ్రమపదంకిల। కుపితస్య మునేస్తస్య లలాటాత్స్వేద బిందవః అపతద్దర్శనా దేవ రవేస్తత్సమ తేజసః। తృణేమహర్షిణా లూనే ధేన్వర్థం సంభృతేపిచ। తతోజాతా స్త్విమేఘోరా నానారూపా మహావిషాః। అపకారాయవర్తంతే నృపసాధన వాహనే। యస్మాల్లూనం తృణం ప్రాప్తామునేః ప్రస్వేదబిందవః। తస్మాల్లూతేతి భాష్యంతే సంఖ్యయాతాశ్చషోడశ" ఒకానొకప్పుడు విశ్వామిత్రుడను రాజు వశిష్ఠుని యాశ్రమమునకు వెడలి ఆయనకు కోపమునుగల్గించెను

ఆకోపవు వేడివలన చెమటపట్టిన ముఖమునుండి చెమటబిందువులు ఆవుకొరకు కోసియుంచిన తృణములమీద పడగా అనేకరూపములు గలవియు ఘోరములు నగు లూతలుపుట్టి రాజును పరివారమును బాధించెను. ముని చెమటబిందువులు, కోసినగడ్డిమీద పడగా పుట్టినవిగావున లూతలని చెప్పబడినవి ఇవి 16 విధములు. "కృచ్ఛ్రసాధ్యాస్తథా సాధ్యా లూతాస్తు ద్వివిధాస్మృతాః । తాసామష్టౌ కృచ్ఛ్రసాధ్యాః వర్జ్యాస్తావత్య ఏవతు । త్రిమండలా తథాశ్వేతా, కపిలా పీతికా తథా । ఆలమూత్రవిషారక్తా కసనాచాష్టమీస్మృతా । తాభిర్దష్టే శిరోదుఃఖం కండూర్దంశేచ వేదనా । భవంతిచ విశేషేణ గదాశ్లేష్మికవాతికాః । సౌవర్ణకాలాజవర్ణా జాలినీణ్యేణపదీతథా ॥ కృష్ణాగ్నివర్ణా కాకాండా మాలాగుణాష్టమీస్మృతా । తాభిదష్టే దంశశోథః ప్రవృత్తిః క్షతజస్యచ । జ్వరోదాహోతిసారశ్చగదాస్స్యుశ్చత్రిదోషజాః పిటికా వివిధాకారా మండలా నిమహాంతిచ । శోఫామహాంతో మృదవః రక్తాశ్శ్యావాశ్చలా స్తథా । సామాన్యం సర్వలూతానాం ఏతద్దాదంశలక్షణం, లూతలు కృచ్ఛ్రసాధ్యములు అసాధ్యములు అని 2 విధములు అందు త్రిమండలము శ్వేత కపిల పీతిక ఆలవిషము మూత్రవిషము రక్తము కసనము అను నీ 8 కృచ్ఛ్రసాధ్యములు ఇవికరచిన తలబాధ, కాటునందుదురద బాధ విశేషముగా శ్లేష్మవాతరోగములు గలుగును. సౌవర్ణికము, లాజవర్ణము, జాలిని, ఏణీపది, కృష్ణ, అగ్నివర్ణము, కాకాండము, మాలాగుణము, అను నీ 8 అసాధ్యములు. ఇవికరచిన కాటుకుళ్లుట, రక్తముకారుట, జ్వరము, దాహము, అతిసారము, త్రిదోషజన్యరోగములు గలుగును. మరియు అనేకవిధములైన పిటికలు- పెద్ద మండలములు పెద్దవై మెత్తనై ఎఱుపు- శ్యామవర్ణము కదలికగల వాపులు ఇవి సామాన్యముగా సర్వలూతాదష్టులకు గలుగులక్షణములు.

లూతావిష విసర్జనము.

శ్వాసదంష్ట్రాశకృన్మూత్రశుక్రలాలానఖార్తవైః
అష్టాభిరుద్వమత్యేషావిషం వక్త్రైర్విశేషతః

టీ॥ లూతలు - శ్వాస - కోరలు - మలము - మూత్రము - శుక్రము - చొల్లు - గోళ్ళు - ఆర్తవము అను 8 నుంచి విషమును వదలును. అందు ముఖము నుండి విశేషముగా వదలును. ఇచ్చట సుశ్రుతమున "విషంతులాలానఖ మూత్ర దంష్ట్రారజః పురీషైరథ చేంద్రియేణ । సప్తప్రకారం విసృజంతి లూతా స్తదుగ్రమధ్యావర వీర్యముక్తం సకండుకోఠస్థిర మల్పమూలం లాలాకృతం మందరుజం వదంతి । శోఫశ్చ కండూశ్చ పులాని కాచ ధూమాయనం చైవ నఖాగ్రదంశే । దంశంతు మూత్రేణ సకృష్ణమధ్యం సరక్తపర్యంత మవేహి వీర్ణం । దంష్ట్రాభిరుగ్రం కఠినం వివర్ణం జానీహి దంశం స్థిరమండలంచ । రజః పురీషేంద్రియ జంహి విది స్ఫోటం విప క్వామలపీలు పాండుం" అని లూతలు చొంగ - గోళ్ళు - మూత్రము - కోరలు ఆర్తవము - మలము - శుక్రము - అను 7 టి నుండి విషమును విడచును. అది ఉగ్ర మధ్య మంద భేదములచే 3 విధములు; అందు చొల్లు కారిన చోట దురద గలిగి స్థిరత్వము - అల్పమూలము - మందవేదనగల దద్దురు గలుగును. గోటితో గోకినచోట వాపు, దురద - గగుర్పాటు - ఆవిరి వచ్చుచున్నట్లుండుట - కలుగును - మూత్రము పడినచోట మధ్యనలుపుగను చుట్టు ఎరుపుగనుండి పగులును. కరచినచోట ఉగ్రమై కఠినమై వివర్ణమై, స్థిరమగు పదురు గలుగును. ఆర్తవము - మలము - శుక్రము పడినచోట పండిన ఉశిరికకాయ - వరగోగుపండువలె తెల్లని పొక్కు - పొక్కును. అని భేదముగా చెప్పబడినది.

సర్వలూతాదంశ సామాన్య లక్షణములు.

శ్లో॥ లూతాదంశశ్చ సర్వోపి దద్రూమండలసన్నిభః
సితాసితోరుణః పీతశ్శ్యావో వామృదురున్నతః
మధ్యే కృష్ణోథవా శ్యావః పర్యన్తే జాలకావృతః
విసర్పవాన్ శోఫయుతః తప్యతే బహువేదనః
జ్వరాశుపాకవిక్లేదకోథావ దరణాన్వితః
క్లేదేన యత్స్పృశత్యంగం తత్రాపి కురుతేవ్రణం

॥ సర్వవిధ లూతాదంశములును దద్దులవంటి మచ్చలు కలిగి అందు తెలుపు, నలుపు, ఎరుపు, పసుపు. ఈ లమువర్ణములలోనే దేనివర్ణము గలిగి ఎత్తుగను

మృదువుగను ఉండి మధ్యప్రదేశమున కృష్ణవర్ణము లేక శ్యావవర్ణము గలిగి అంచుచుట్టును వల వలె రంధ్రములు గలిగి విసర్పమువలె పొక్కులులేచి వాపుతోకూడిన తీవ్రవేదనగలిగి జ్వరము తొందరగ పండి పుండగుట చీముపట్టి స్రుక్కుట వ్రణము పగులుట ఈలక్షణములు గలిగియుండును మరియు ఈవ్రణముయొక్క చోన ఎచ్చట తగిలిన అచ్చట నల్లవణ మగుచుండును.

వాతాధిక లూతాదంశ లక్షణము.

శ్లో॥ వాతికః పరుషశ్శ్యావః పర్వభేదజ్వరప్రదః
తద్దంశః పైత్తికో దాహతృట్ శోఫజ్వర మోహవాన్
భృశోష్మార క్తపీతాభః క్లేదీ ద్రాక్షాఫలోపమః
శ్లైష్మికః కఠినః పాండుః పరూషకఫలాకృతిః
నిద్రాం శీతజ్వరం కాసం కండూంచ కురుతేభృశం
తద్విభాగం యథాస్వంచ దోషలింగైర్విభావయేత్॥

టీ॥ వాతిక లూతాదంశము ఖరస్పర్శము- శ్యావవర్ణము గలిగి కీళ్ళునొప్పి జ్వరము కలిగించును. పైత్తిక లూతాదంశము మంట, ఎక్కువ వెచ్చదనము- ఎరుపు- పచ్చనిరంగు- స్రుక్కుట- ద్రాక్షపండు ఆకారముగలిగియుండి దప్పిక- వాపు- జ్వరము- మోహము గలిగించును- శ్లైష్మిక లూతాదంశము కాఠిన్యము- పాండుత్వము- చిట్రీతపండు ఆకారము గలిగియుండి నిద్రను- చలిజ్వరమును- దగ్గును- దురదను- కలిగించును. ఇంకను వాటి విశేషములు దోషభేదములనుబట్టి తెలియవలెను.

అసాధ్య లూతాదంశ లక్షణము.

శ్లో॥ అసాధ్యాయాంతు శోఫోన్మోహశ్వాసహిక్కాశిరోరుజః
శ్వేతాః పీతాశితారక్తాః పిటికాశ్వయథూద్భవాః
వేపథుర్వమథుర్దాహ స్తృడాంధ్యం వక్రనాసతా
శ్యావోష్ఠదంత వక్త్రిత్వం పృష్ఠగ్రీవావభంజనం
పక్వజంబూసవర్ణం చదంశాత్స్రవతి శోణితం

సర్వాపిసర్వజా ప్రాయోవ్యపదేశస్తు భూయసా
తీక్ష్ణమధ్యావరత్వేన సాత్రిధాహంత్యుపేక్షితా
సప్తాహేన దశాహేన పక్షేణచ పరం క్రమాత్ ॥

టీ॥ అసాధ్యవిషముగల లూతకరచినప్పుడు దప్పి మోహము శ్వాస ఎక్కిళ్లు తలపోటు- వాపుపైన తెలుపు- పసపు-నలుపు, ఎరుపురంగుగల పొక్కులు వణుకు- వాంతి- మంట, దప్పి- కన్నులంచీకట్లు కమ్మినట్లుండుట- ముక్కువంకరపోవుట- పెదవులు- దంతములు- నోరు; నల్లబడుట- వీపు మెడ- పగులగొట్టినట్లుండుట- కాటునుండి నేరేడుపండువంటి రక్తము కారుచుండుట- అను నీ లక్షణములు గలుగును- సర్వలూతల విషము సన్నిపాత ప్రకోపకమైనప్పటికిలక్షణాధిక్యమునుబట్టి దోషభేదమునిర్ధారణ చేయబడుచున్నది లూతల విషముతీక్ష్ణమనియు మధ్యమ మనియు అవరమనియు మూడువిధములు ఈమూడువిధములను చికిత్సచేయకయుపేక్షించిన ప్రాణములనుహరించును అందు తీక్ష్ణవిషము 7 రోజులలోను మధ్యమవిషము 10 రోజులలోను అవరవిషము 15 రోజులలోను చంపును ఇచ్చట తంత్రాంతరమున "లూతా స్తీక్ష్ణవిషాహన్యుఃసప్తాష్టనవభిర్దినైః ఏకాదశాహాత్పరతః విషంయాసాంతుమధ్యమం, తీక్ష్ణ విషముగల లూతల విషము 7- 8- 9- రోజులలోచంపును మధ్యమవిషము 11రోజులకుపైన చంపును అని చెప్పబడినది ఈమతమునఅవరవిషయము లేనేలేదు -

లూతాకీటదంశవిజ్ఞానము.

శ్లో॥ లూతానాభేర్దశత్యూర్ధ్వమూర్ధ్వం వాథశ్చకీటకాః
తద్దూషితంచవస్త్రాదిదేహస్పృక్తంవికారకృత్

టీ॥ లూతలుబొడ్డునకు పైభాగమున కరచును తేళ్లువున్నగు కీటములు బొడ్డునకు పైనను క్రిందను గూడకరచును లూతావిష దూషితమైన వస్త్రాదుల నుపయోగించినను వికారమును గలుగ జేయును,

లూతావిష వ్యాపన పద్ధతి.

శ్లో॥ దినార్ధం లక్ష్యతేనైవ దంశో లూతా విషోద్భవః
సూచీవ్యధవదాభాతి తతోసౌ ప్రథమేహని

అవ్యక్తవర్ణః ప్రచలః కించిత్కండూరుజాన్వితః
ద్వితీయోభ్యున్నతోంతేషు పిటకైరివచాచితః
వ్యక్తవర్ణోనతో మధ్యే కండూమాన్ గ్రంధిసన్నిభః
తృతీయే సజ్వరోరోమహర్ష కృద్రక్తమండలః
శరావరూపస్తో దాఢ్యో రోమకూపేషు సస్రవః
మహాన్ చతుర్థేశ్వయథుస్తాపశ్వాసభ్రమప్రదః
వికారాన్ కురుతే తాంస్తాన్ పంచమే విషకోపజాన్
వ్యాప్నోతి మర్మాణి సప్తమేహంతి జీవితం
ఇతి తీక్ష్ణం విషం మధ్యం హీనంచ విభజేదతః
ఏకవింశతి రాత్రేణ విషం శామ్యతి సర్వదా॥

టీ॥ లూతకరచిన నాలుగుజాములవరకు కరచినట్లేయుండదు తర్వాత నొక రోజంతయునూదితోపొడచినట్లుండిఏవిధమగురంగును లేకదురదయొకప్పుడుండి యొకపుడు లేకుండును రెండవరోజున కాటుచుట్టు సన్నని పొక్కులు పొక్కి మధ్య పల్లమేర్పడి రంగుకలిగి దురదతో గూడి గ్రంధవలెనుండును మూడవ రోజున కాటు మూకుడువలె వాచి ఎఱ్ఱనిమండలములు పోటుకలిగిజ్వరము గగుర్పాటు రోమకూపములనుండి స్రావముగలుగును 4 వరోజున విపరీతమైనవాపు తాపము శ్వాసభ్రమగలుగును 5 వ రోజున విషప్రకోపము వలన కలుగవలసిన ఉపద్రవములన్నియు గలుగును 6 వ రోజున మర్మస్థానములయందు విషమువ్యాపించును 7 వ రోజున మనుజుని చంపును ఇట్లుతీక్ష్ణమధ్య హీన భేదములచే దివసభేదమును నిర్ణయింప వలెను రోగిచావకుండిన యడల 21 వ రోజున విషము శాంతించును.

లూతావిష పరిజ్ఞానము.

శ్లో॥ లూతావిషం ఘోరతమం దుర్విజ్ఞేయతమం హితత్
దుశ్చికిత్స్యతమంచాపి భిషగ్భిర్మందబుద్ధిభిః
సవిషం నిర్విషంచైతదిత్యేవం పరిశంకితే

విషఘ్నమేవ కర్తవ్యమ విరోధియదౌషధం
అగదానాంహి సంయోగో విషజుష్టస్య యుజ్యతే
నిర్విషే మానవే యుక్తోఽగదస్సంపద్యతేఽసుఖం
తస్మాత్సర్వ ప్రయత్నేన జ్ఞాతవ్యో విషనిశ్చయః
అజ్ఞాత్వా విషసద్భావం భిషక్ వ్యాపాదయేన్నరం
ప్రోద్భిద్య మానస్తు యథాంకురేణ నవ్యక్తజాతిః ప్రవిభాతివృక్షః
తద్వచ్చరాలక్ష్యతమంహిలూతా సం విషం శరీరేప్రవికీర్ణమాణం॥

టీ॥ లూతల విషము ఘోరమైనదియు తెలిసికొనుటకు చికిత్స చేయుటకు గూడ కష్టమైనదియునైయున్నది విషమున్నదా లేదా యనుసందేహముకలిగినప్పుడు విషహరచికిత్సనే శరీరమునకు బాధకలుగజేయని దానిని చేయవలెను అగదములు విషముగలవానికిచ్చిననే యుపయోగించును గాని నిర్విషునికిచ్చిన రోగమును గలుగజేయును అందువలన ప్రయత్నపూర్వకముగ విషమున్నది లేనిది నిశ్చయింపవలెను విషమున్నను లేదనకొని యుపేక్షించిన వైద్యుడు రోగిని జంపును మొలకగానుండి అప్పుడేపుట్టుచున్న వృక్షముయొక్క జాతి ఎట్లు స్పష్టము గాదో అట్లే శరీరమందు ప్రవేశించిన లూతల విషము గూడ ఇదియని తెలిసికొనుటకు వీలులేదు.

లూతాదంశ చికిత్స-

శ్లో॥ అథాశులూతా దష్టస్య శస్త్రేణా దంశముద్ధరేత్
దహేచ్ఛజాంబవౌష్ఠాద్యైర్నతు పిత్తోత్తరం దహేత్
కర్కశంభిన్నరోమాణం మర్మసంధ్యాదిసంశ్రితం
ప్రసృతం సర్వతోదంశం నఛిందేత దహేన్నచ
లేపయేద్దగ్ధమగదైర్మధు సైంధవసంయుతైః
ప్రియంగు రజనీ కుష్ఠ సమంగా మధుకైస్తథా

శ్లో॥ సేకాలేపాస్త తళ్శీతాబోధిశ్లేష్మాతకాత్వక్తైః
సారిబాం మధుకం ద్రాక్షాం పయస్యాం క్షీరమోరటిం
విదారీ గోక్షురక్షౌద్ర మధుకం పాయయేతవా
ఉపద్రవాన్ యథాదోషం విషఘ్నైశ్చ ప్రసాధయేత్॥

టీ॥ తర్వాత రావిపట్ట, విరిగిపట్ట, నెమ్మిపట్ట వీటి కషాయముచేతడిపి వాటి పట్టులనేనూరి పూయవలెను. మరియు సుగంధి, అతిమధురము, ద్రాక్ష, క్షీరకాకోలి, చేగొణితి, నేలగుమ్ముడు, పల్లేరు, నీటిఅతిమధురము వీటిచూర్ణములను తేనెతోగలిపి నాకించవలెను. మరియు నితరములగు నుపద్రవములను దోషభేదముననుసరించి విషహరద్రవ్యములచే చికిత్స చేయవలెను.

లూతలకు దశవిధోపక్రమములు.

శ్లో॥నస్యాంజనాభ్యంజనధూమపానంతథావపీడంకవలగ్రహంచ

విషమును హరించును. దీనిని చంపకాగదమందురు. మరియు నిచ్చట "శీతాంబుపిష్టైరాలేపస్సద్యో లూతా విషం హరేత్" పైవాటిని చల్లని నీటితో నూరి కాటునందు రాచిన వెంటనే లూతల విషమును హరించును. ఇది పూర్వముదానికంటె శ్రేష్ఠమైనది.

శ్లో॥ తద్వద్గోమయ నిష్పీడా శర్కరాఘృత మాక్షికైః
అపామార్గమనోహ్వాల దార్వీధ్యామక గైరికైః
నత్రైలాకుష్ఠమరిచ యష్ట్యాహ్వా ఘృతమాక్షికైః
అగదో మందరో నామ తథాన్యో గంధమాధనః
నతరోధ్ర వచాకట్వీ పాఠేలా పత్రకుంకుమైః ॥

టీ॥ ఉత్తరేణి వేరుపట్ట, మణిశిల, తాళకము, మానిపసపు, మ్రగడ్డి గైరికము, గంధతగరము, ఏలకులు, ఛంగల్వకోష్ఠు- మిర్యాలు, అతి మధురము వీటిని సమభాగములు మార్గించి అందు గోమయరసము

1 భాగము, కర్పూర 1 భాగము, నెయ్యి తేనె రెండు రెండుభాగములు గలిపి యుపయోగించిన లూతలవిషమును హరించును. దీనిని మందరాగదమందురు. గ్రంథితగరము, లొద్దుగ, వస, కటుకరోహిణి చిరుబొద్ది, ఏలకులు, ఆకుపత్రి, కుంకుమపువ్వు వీటిని చూర్ణించి పైవిధముగనే యుపయోగించిన లూతలవిషమును హరించును. దీనిని గంధమదనాగదమందురు.

శ్లో॥ విషఘ్నం బహుదోషేషు ప్రయుంజీతవిశోధనం
యష్ట్యాహ్వమదనాం కోశాతకీ జాలినీ సింధువారకాః
కషాయ శ్లేష్మాంబునా పీత్వా విషమాశు సముద్వమేత్
శిరీషపత్రత్వఙ్మూల ఫలంవా కోశాతకీ మూలవత్
విరేచయేచ్ఛ త్రిఫలానీలినీ త్రివృతాదిభిః ॥

టీ॥ లూతలవిషమునందు, రోగులయందు దోషము విశేషముగా నున్న శోధనము చేయవలెను. కఫోద్రేకమునందు అతిమధురము, మంగకాయ ఊడుగు- వేదబీర- వావిలివేరు వీటినినూరి కరక్కాయకషాయములో గల్పి త్రాగిన వమనరూపముగ విషమును హరించును. మరియు దిరిశనపు ఆకు- పట్ట- వేరు వీటినిగాని యుపయోగించి విషమును వమనము చేయించవలెను. తర్వాత త్రిఫలములు- నీలివేరు- తెగడ వీటితో విరేచనమును చేయించవలెను.

శ్లో॥ నివృత్తేదాహశోఫాదా కర్ణికాం పాతయేద్వ్రణాత్
కుసుంభ పుష్పం గోదంతః స్వర్ణక్షీరీకపోతవిట్
త్రివృతా సైంధవం దంతీ కర్ణికా పాతనంతథా
మూలముత్తరవారుణ్యా వంశనిర్లేఖ సంయుతం
తద్వచ్ఛసైంధవం కుష్టం దంతీకటుకదార్వికం
రాజకోశాతకీ మూలం కిణ్వోవా మధితోద్భవః
నింబపత్రం త్రివృద్దంతీ కుసుంభం రజనీమధు

గుగ్గులుస్సైంధవం కిణ్వం వర్చః పారావతస్యచ
కర్ణికా పాత సమయే బృంహయేచ్చ విషాపహైః
స్నేహకార్య మశేషంచ సర్పిషైవ సమాచరేత్
విషస్యవృద్ధయే తైల మగ్నేరివతృణోలుపం॥

టీ॥ పైక్రియలవలన మంట- వాపు తగ్గినతర్వాత విషమువలన గలిగిన గ్రంధిని పోవునట్లు చేయవలెను. కుసుంబాపువ్వు- తాళకము- పిచ్చికనుమ- పావురపుమలము- తెల్లతెగడ- సైంధవలవణము- దంతి వీటినినూరి నేతితోగల్పి కాటునందు రాచినను- చేదుపుచ్చవేరు- తవాక్షీరి- వీటిని నూరి పూసినను- సైంధవలవణము చంగల్వకోష్టు దంతి కటుకరోహిణి పిన్నపాల నేతి బీరవేరు వెన్న వీటినినూరి పూసినను వేపాకు తెగడ- దంతి- కుసుంబాపువ్వు- పసపు- తేనె- గుగ్గిలము- సైంధవలవణము- కల్లుమడ్డి- పావురాయిమలము వీటిని బాగుగానూరి లూతాదంశమునందు రాచినను గ్రంధులు నిశ్శేషముగ నశించిపోవును, గ్రంధులు పోవుటకు ఔషధము నుపయోగించునపుడు విషహారద్రవ్యములచే బృంహణ చికిత్స చేయవలెను. బృంహణ విధానమునందుగాని ఇతరకార్యములయందు గాని స్నేహము నుపయోగించునపుడు నేతినే వాడవలయును గాని తైలము నుపయోగింపరాదు. తైలము నుపయోగించినయడల మంటు చున్న యగ్నియందు గడ్డిని వైచినట్లు విషమును ప్రకోపింపజేయును.

శ్లో॥ హ్రీబేర వైకంకత గోపకన్యామంస్తాకమీచందనటుంటు కాని

శైవాలనీలోత్పలవక్రయష్టీత్వజ్నాకులీపద్మకరాటమధ్యం
రజనీఘన సర్పలోచనా కణశుంఠీ కణమూలచిత్రకాః
వరుణాగురుబిల్వపాటలీ పిచుమందా భయశేలు కేసరం
బిల్వచందననతోత్పల శుంఠీ పిప్పలీనిచులవేతసకుష్ఠం
కుక్తిశాకవరపాటలికాజీజ సిందువారకరఘాటవరాంగం

పిత్తకఫానిఃలూతా పానాంజననస్యలేపసేకేన
అగదవరావృత్తస్థాః కుమతిరివవారయంత్యతే॥

టీ॥ కురువేరు, అడవిరేగు, సుగంధిపాల, తుంగముస్త- జమ్మిగేరు, మంచి గంధము- దుందిలము- వాచు- నల్లకలువదుంప- గ్రంథితగరము- అతి మధురము బాల్చనచక్క- సర్పాక్షి- పద్మకాష్ఠము- మంగకాయ- వీటిని కషాయ- స్వరస- అంజననస్యలేపసేకములయం దుపయోగించిన పిత్తాధికలూతావిషమును హరించును. పసపు- తుంగముస్త- సర్పాక్షి పిప్పళ్ళు- శొంఠి- మోడి- చిత్రమూలము- ఉలిమిడి- అగరు- మారేడు కలిగొట్టు- వేప- కరక్కాయ- విరిగి- నాగకేసరాలు- వీటిని పైవిధ ముగనే యుపయోగించిన కఫాదికలూతావిషమును హరించును, మారేడు మంచిగంధము- గ్రంథితగరము- కలువదుంప- శొంఠి- పిప్పళ్ళు, ప్రబ్బలి- నీటిప్రబ్బలి- చంగల్వకోష్టు- ముత్యపుచిప్ప- చక్రవర్తికూర- కసిగొట్టు- గంటుభారంగి, వావిలి, మంగ- లవంగములు వీటిని పైవిధము గనే యుపయోగించినబుద్ధిమంతులగుస్త్రీలు దురబుద్ధులగుస్త్రీలనువలెనే లూతావిషము నుహరించును.

శ్లో॥ లోధ్రం సేవ్యం పద్మకంపద్మరేణుః కాలీయాఖ్యం చందనం యచ్చరక్తం
కాంతాపుష్పం దుగ్ధినీకా మృణాలం లూతాస్సర్వా ఘ్నంతి సర్వక్రియాభిః॥

టీ॥ లొద్దుగ- కురువేరు- పద్మకాష్టము- తామరపుప్పొడి, అగరు, రక్తచందనం- ప్రేంకణము- పిన్నపాల (రెడ్డివారినానబాల) తామరతూడు వీటిని పాననస్యలేపసేకాదులయం దుపయోగించిన సర్వలూతల విషము ను హరించును.

శ్లో॥ మాక్షికస్యానుపానేన తప్తస్వర్ణరజఃపిబేత్
సప్తవాసర పర్యంతం సర్వలూతా విషాపహం॥

టీ. బంగారుపాడిని బాగా కాల్చి తేనెలో గల్పి వారము రోజులు పుచ్చు
కొనిన లూతా విషమును హరించును.

లూతలవిషయమున సుశ్రుతమున. "విశేషలక్షణం తా
సాం వక్ష్యామి స చికిత్సితం - త్రిమండలాయా దంశేసృక్ కృ
ష్ణం స్రవతి దీర్యతే ॥ బాధిర్యం కలుషా దృష్టిః తథా దాహశ్చ
నేత్రయోః । తత్రార్కమూలం రజనీ నాకులీ పృశ్నిపర్ణికా -
పానకర్మణి నస్యం తే నస్యాలేపాంజనేషు చ - శ్వేతాయాః
పిటికా దంశే శ్వేతా కండూమతీ భవేత్. దాహమూర్ఛా
జ్వరవతీ విసర్పక్లేదశూలకృత్ తత్ర చందన రాస్నైలా హరేణు
నలదంజులాః - కుష్ఠం లామజ్జకం వక్రం నలదం చాగదో హితః
ఆదంశే పిటికా తామ్రా కపిలాయాః స్థిరా భవేత్ - శిరసో
గౌరవం దాహం తిమిరం భ్రమమేవచ - తత్ర పద్మక కుష్ఠైలా కరం
జ కకుభత్వచః - స్థిరా రక్తా పర్ణ్యపామార్గ దూర్వా బ్రా
హ్మోస్త్వగదా విషాపహాః "

లూతలయొక్క ప్రత్యేక దష్టలక్షణ చికిత్సలను జెప్పుచున్నాను.--
త్రిమండలము కరచిన కాటునుండి నల్లని రక్తము కారుట- పోటు- చెము
డు- దృష్టి నేత్రములయందు లేకుండుట- కండ్లు మంటలు కలుగును- జిల్లేడువేరు-
పసపు- నన్నారిక్షీ- పృశ్నిపర్ణి- వీటిని నస్యము- పానము- అంజనము- లేప
నములయందుపయోగించవలెను. శ్వేత కరచిన కాటునందు దురదగల తె
ల్లని పిటికలేచి దాహము- మూర్ఛ- జ్వరము- విసర్పము కాటునందు తప
బాధ కలుగజేయును- చందనము- సన్నరాష్ట్రము- ఏలకులు- రేణుకలు-
కసగడి- అశోకము- చంగల్వకోష్టు- తెల్లవట్టివేరు- గ్రంథితగరము- వట్టి
వేరు వీటిచే చేయబడిన అగదము నివ్వవలెను- కపిల కరచిన దంశస్థానం
కియందు రాగివర్ణని పిటిక కలుగును- శిరస్సు బరువుమంట- కండ్లు
చీకట్లు గమ్ముట భ్రమ కలుగును- పద్మకాష్ఠము- చంగల్వకోష్టు- ఏల

కుంకుమ- గానుగచెక్క- మద్దిచెక్క- పృశ్నిపర్ణి- జిల్లేడు- ఉత్తరేణు- గరిక- సరస్వతిఆకు- వీటిని అగదముచేసి యివ్వవలెను-

" ఆదంశేపీతికా యాస్తు పిటికాజాయతేస్థిరా- తథా ఛర్దిర్జ్వరశ్శూలం మూర్ధ్ని రక్తే తథా క్షిణీ - తత్రేష్టాః కుటజోశీర తుంగపద్మక వంజులాః .. శిరీషకిణిహీ శేలు కదంబ కకుభత్వచః కర్తమండ నిభేదంశే పిటికాస్సర్షపాఇవ. జాయంతేతాలుశోషశ్చ దాహశ్శూల విషాన్వితే తత్రత్రిప్రియంగుహ్రీబేర కుష్ఠలా మజ్జపంజులాః॥ అగదశ్శత పుష్పాచ సపిప్పల వటాంకురాః - పూతిమూత్ర విషాదంశో విసర్పీ కృష్ణశోణితః - కాసశ్వాస వమీమూర్ఛా జ్వరదాహసమన్వితః - మనశ్శిలాల మధుకకుష్ట చందనపద్మకైః - మధుమిశ్రైస్సలామజెరగదస్సత్ర కీర్తితః- ఆపాండు పిటికోదంశో దాహక్లేద సమన్వితః - రక్తాయారక్త పర్యంతో విజ్ఞేయో రక్తసంయుతః కార్య స్తత్రాగదస్తోయచందనోశీర పద్మకైః - తద్ధివాజుఞాన శేలుభ్యాం త్వగ్భిరామ్రాతకస్యచ - పిచ్ఛిలంకసనాదంశా ద్రధిరం శీతలంస్రవేత్. కాసశ్వాసాచ తత్రోక్తం రక్తలూతా చికిత్సితం "

పీతిక కరచిన గట్టి పిటికగట్టి, వాంతి, జ్వరము, శిరశ్శూల, కండ్లెర్రబడుట, గలుగును. కొడిశచెక్క, వట్టివేళ్ళు, పద్మకేసరములు- పద్మకాష్ఠము- నీటిప్రబ్బలి- దిరిశనచెక్క- జ్యోతిష్మతి- విరిగి, కడిమిచెక్క, మద్దిచెక్క వీటిని అగదముచేసి యివ్వవలయును. అలవిషముకాటుయెర్రగనుండి ఆవాలవంటి పొక్కులు పొక్కును. చెలిచెలెండుట- దాహము కలుగును. ప్రేంకణము- కురువేరు- చంగల్వకోష్ఠు- వట్టివేళ్ళు, నీటిప్రబ్బలి, సదాప- పిప్పళ్ళు- మర్రివూడలు వీటిని అగదము నివ్వవలెను- మూత్రవిషముకాటు దుర్వాసన విసర్పమునల్లనిరక్తము గలిగియుండి కాస- శ్వాస- వమనము

మూర్ఛ- జ్వరము- దాహము వీటిని గలుగజేయును. మణిశిల- తాళకము- యష్టిమధుకము- చంగల్వకోష్ఠు- చందనము- పద్మకాష్ఠము- వట్టివేరు. వీటిని తేనెలో గలిపి యివ్వవలెను. రక్తకాటువలన కాటునందు తెల్లని పొక్కులుపొక్కి చుట్టు ఎరుపు- రక్తస్రావము- క్లేదము- తాపము గలిగి యుండును- కురువేరు- చందనము- వట్టివేరు- పద్మకాష్టము- మద్దిచక్క- విరిగిచక్క- ఆవడమామిడిచక్క- వీటిని అగదముచేసి యివ్వవలయును. కషనకాటునుండి జిగురుగల చల్లని రక్తముకారుట- కాసశ్వాసలు గలుగును- అప్పుడు రక్తలూతకు చెప్పినచికిత్సనే చేయవలెను.

“ పురీషగంధి రల్పాసృక్ కృష్ణాయాదంశవవతు - జ్వరమూర్ఛావమీదాహ కాసశ్వాస సమన్వితః-త్రైలావక్రసృక్త్రి గంధనాకులి చందనైః - మహాసుగంధిసహితైః ప్రత్యాఖ్యాయాగదస్స్మృతః - దంశే దాహోగ్ని వర్ణాయాః స్రావోత్యర్థం జ్వర స్తథా - చోష కండూరోమహర్షా విదాహ స్ఫోటజన్మచ - కృష్ణాప్రశమనం చాత్ర ప్రత్యాఖ్యాయ ప్రయోజయేత్ - సారిబోశీరయష్ట్యాహ్వా చందనోత్పల పద్మకం - కృచ్ఛ్ర సాధ్య విషాహ్యష్టౌ, ప్రోక్తాద్వేచ యుద్భచయాః ”

కృష్ణకాటునందు మలవాసనగలిగి కొంచెము రక్తమువచ్చును. జ్వరము- మూర్ఛ వాంతిదాహము- కాసశ్వాసలు గలుగును- ఏలకలు- గ్రంధితగరము - సర్పాక్షిరాస్నా చందనము వీటిని మహాసుగంధ్యగదముతో కలిపి యివ్వవలెను- అగ్నివర్ణకాటునుండి ఎక్కువగా స్రావమువచ్చుచు ఆవిరి వచ్చుట- దురద- గగుర్పాటు- మంట- పొక్కు గలుగును- జ్వరము వచ్చును- దీనియందు విషహారచికిత్సను చేయవలెను- సుగంధి- వట్టివేరు- అతిమధురము- చందనము- కలువపద్మకాష్టము- వీటిని అగదముచేసి యివ్వవలెను- అసాధ్యములయిన 8 లూతలలో పైరెండు ఒక్కొక్కసారి కృచ్ఛ్ర సాధ్యము లగుటచే ఈ రెంటికి జీవించుట కష్టమని చెప్పియే చికిత్స జేయవలెను.

" సర్వాసామేవయుంజీత విషేశ్లేష్మాతకత్వచం - శీమశ్న ర్వ్యప్రకారేషు తథాచ క్షీర పిప్పలం ॥ "

సర్వవిధలూతల విషమునందు విరిగిచెక్కను, రావిచెక్కను సర్వవిధముల యుపయోగించవలెను.

మరియు అసాధ్యలూతలను గురించి

" అవార్య విషవీర్యాణాం లక్షణాని నిబోధమే - ధ్మాత సౌవర్ణికాదంశః సఫేనో మత్స్య గంధకః - కాసశ్వాసౌ జ్వర స్తృష్ణా మూర్ఛా చాత్రసుదారుణా - ఆదంశే లాజవరాయోఽధ్యాయమం పూతిస్రవేదసృక్ దాహోమూర్ఛాతిసారశ్చ శిరోదుఃఖంచ జాయతే- ఘోరోదంశస్తు జాలిన్యారాజిమానవదీర్యతే - స్తంభశ్శ్వాసస మోవృద్ధిస్తాలు శోషశ్చ జాయతే - ఏణీపద్యాస్తథాదంశో భవేత్కృష్ణతిలాకృతిః - తృష్ణామూర్ఛాజ్వరచ్ఛర్ది కాసశ్వాసమన్వితః - దంశః కాకాండకాదష్టే పాండురక్తోతి వేదనః - తృణ్మూర్ఛాశ్వాస హృద్రోగ హిక్కాకా సాస్యురుచ్ఛ్రితాః -రక్తోమాలాగుణాదంశో ధూమగంధోతివేదనః - విదీర్యతేచ బహుధాదాహ మూర్ఛా జ్వరాన్వితః "

అసాధ్యలూతవిషలక్షణములు చెప్పుచున్నాను. సౌవర్ణిక కరచినచోట ఉబ్బి, నురుగులు గ్రమ్మి చేపవాసన గలుగును- దీనియందు శ్వాస, కాస జ్వరము, దప్పి, మూర్ఛ కలుగును, లాజవర్ణకరచినచోట కాలిన యిటుక రంగు గలిగి దుర్వాసనగల రక్తము స్రవించును. మరియుదాహము, మూర్ఛ అతిసారము- తలనొప్పి కలుగును, జాలిని కరచినచోట చారలుగా బాగా పగులును, శరీరస్తంభనము, శ్వాస, కండ్లు చీకట్లుగ్రమ్ముట, తాలువులు రొండుట ఈలక్షణములు గలుగును. ఏణీపదము కరచిన కాటునల్లనువ్వు ఆకారముగలిగి దప్పి, మూర్ఛ, జ్వరము, వాంతి, కాస, శ్వాస, గలిగి

యుండును. కాకాండము కరచిన కాటు తెలుపు, యెరుపు. రంగు గలిగి యెక్కువబాధ దప్పి, మూర్ఛ, శ్వాస, హృద్రోగము. యెక్కిళ్ళు, కాస గలిగించును. మాలాగుణము గరచిన కాటు రొఖ్ఖనై పొగవాసన గలిగి మిక్కిలి బాధతో అనేక విధములుగా పగులును. దాహము, మూర్ఛ, జ్వరము కలిగించును.

" అసాధ్యాస్వప్యభిహితం ప్రత్యాఖ్యా యాశురోజయోత్ - దోషోచ్ఛ్రాయ విశేషేణ దాహచ్ఛేద వివర్జితం "

అసాధ్య విషముగల లూతలు కరచినపుడు జీవించరని చెప్పి పూర్వోక్త చికిత్సలను దోషోద్రేకము ననుసరించి చేయవలెను. దాహకర్మ ఛేదన కర్మలను చేయరాదు.

మరియు నిచ్చట తంత్రాంతరమున బిలేశయము, అగ్నిమండలి, జలమండలి యను లూతలు చెప్పబడి వాటి దష్టలక్షణములు చికిత్సలు ఈవిధముగా చెప్పబడినవి.

"శోషశ్శ్వేతా సితారక్తా పీతాచ పిటికాజ్వరః - ప్రాణాంతకోభవేద్దాహః శ్వాసోహిక్కా శిరోగ్రహః - రక్తస్రావః క్షతాన్మంత్వ్యగ్బిలేశయ ముఖాద్భవేత్ "

బొరియపరికె మన్నగు లూతలు కరచిన శోష, కాటునందు తెలుపు, నలుపు, యెరుపు, పసుపు రంగుగల పిటిక- జ్వరము- అధికమగు మంటలు- శ్వాస- యెక్కిళ్ళు- తలపోటు- కాటునందు రక్తముగారుట- ప్రాణహాని అనునవి ప్రాణహారములయిన బొరియ పరికె మన్నగు లూతలవలనగలుగును.

"బిలేశయోబిలే భూమేః స్థిత్వాదశతి మానవాన్ - తస్మాచ్ఛోఫశ్చ పీతాభోజాయతే విస్ఫోటిర్మలైః "

బొరియపరికె యనులూత భూమిలోని బొరియలోనుండి కరచును. కరచునపుడుగాని అంతకుముందుగాని తర్వాతగాని మనుజులకు కనుపించదు. కరచిన వెంటనే కాటునుండిరక్తము గారును, ఏదియో కరచినదని అలో

చించుమండగనే శరీరమువాచి పసపురంగుగామారి విస్మృతి గలిగి మరణము సంభవించును,

" అగ్నిమండలసందంశాద్గాత్రం కుంకుమసన్నిభం తాప
శ్లో॥ భవిదాహైశ్చరియా మూర్ఛేమరణం భవేత్ "

అగ్నిమండల మనులూతగరచిన శరీరమంతయు రక్తవర్ణముగమారి తాపము, బాధ, మంటలుగలిగి ఆరఘాములలో మరణము గలుగును. "జలమండలసందంశా ద్గాత్రం శీతం హిమోపమం విస్మృతిశ్చాంగశైథిల్యం యామార్ధే మరణంభవేత్" జలమండలమనులూత కరచిన శరీరమంతయు మంచుగడ్డవలె చల్లనై పైకము ఆవయవ వికలత్వము గలిగి అరఘామిల్లోమరణము గలుగును. "తేషాంత్రయాణాం దంశస్య ప్రతీకారోనవిద్యతే" పై జెప్పబడిన చొరియపరిటె. అగ్నిమండలము, జలమండలము అనుమూడు లూతల కాటుకు మరణమేగాని వేరుచికిత్సలులేవు!

శ్లో॥ కీటదష్ట వ్రణాన్ సర్వానహిదష్ట వ్రణానిచ
ఆదాహపాకాత్తాన్ సర్వాన్ చికిత్సేద్దుష్ట వద్విషక్॥

టీ॥ కీటదష్ట వ్రణములను సర్పదష్టవ్రణములను గూడ వ్రణములయందు మంట, పాకముగలుగు పర్యంతము దుష్టవ్రణమునకువలె ఊర్ధ్వాధశ్శోధనాది చికిత్సలను విషహారద్రవ్యములచే జేయవలెను.

శ్లో॥ విషేభ్యః ఖలునశ్వేభ్యః కర్ణికామరుజాంస్థిరాం
ప్రచ్ఛయిత్వా మధూన్మిశ్రైః శోధనీయైరుపాచరేత్.

టీ॥ కర్ణికవ్రణమునందు ప్రవిషమువలన గలిగినను బాధలేక స్థిరముగనుండిన శోధనములైన వేపాకు మున్నగువానిని తేనెలోగలిపి పూయవలెను.

మృతసంజీవనీకల్పము

శ్లో॥ స్పృక్కాప్లవస్థౌణేయకా క్షౌశ్శైలేయ రోచనాస్తగరం
ధ్యామకకుంకుమ మాంసీసురసాగ్రైలాలకుష్ఠఘ్నైః
బృహతీ శిరీషపుష్పం శ్రీవేష్టక పద్మచారటివిశాలాః

సురదారు పద్మకే సరసావరక మనశ్శిలాకౌంత్యః
జాత్యర్కపుష్కరసరజనీద్వయ హింగుపిప్పలీ లాక్షాః
జలముద్గపర్ణి చందనమధుక మదనసింధువారాశ్చ
లోధ్రమయూరక గంధఫలీ నాకులీ విడంగంచ
పుష్యేసంభృత్య సమం పిష్ట్వా గులికా విధేయాస్స్యుః
సర్వవిషఘ్నో జయకృద్విషమృతసంజీవనోజ్వరనిహంతా
ఘ్రేయవిలేపన ధారణ ధూమగ్రహణైః గృహస్థశ్చ .
భూతవిషజంత్వ లక్ష్మీకార్మణ మంత్రాగ్న్యశన్యరీన్
హన్యాత్
దుస్స్వప్న స్త్రీదోషాన కాలమరణాంబుచౌరభయం
ధనధాన్యకార్యసిద్ధిః శ్రీపుష్ట్యాయుర్వివర్ధనోధన్యః
మృతసంజీవన ఏషః ప్రాగమృతాద్బ్రహ్మణావిహితః.

టీ॥ స్పృక్కయను సుగంధద్రవ్యము. కలుజువ్వి, స్థౌణేయకమను సుగంధ ద్రవ్యము, కాకజంఘ, రాతిపువ్వు, గోరోచనము- గ్రంథితగరము, కామంచిగడ్డి- కుంకుమపువ్వు, జటామాంసీ- తులసీవెన్ను- ఏలకులు తాళకము- చంద్ర- బాకుడు- దిరిశనపువ్వు- శ్రీవేష్టకమను ధూపద్రవ్యము- మెట్టతామర- చేదుపుచ్చవేరు- దేవదారు- తామరకేసరములు లోధ్ర- మణిశిల- రేణుకలు- జాజిపూలు- జిల్లేడుపూలు- వాటిరసము పసపు- మ్రానిపసపు- ఇంగువ- పిప్పళ్ళు- లక్క- కురువేరు- అడవి పెసర- మంచిగంధము- అతిమధురము- మంగకాయ, వావిలి- రేల- ఎఱ్ఱలొద్దుగ- నెమలిఅడుగాకు- ప్రేంకణము- సర్పాక్షీ- వాయువిడంగాలు- వీటిని సమభాగములుగ, పుష్యమినక్షత్రమందుగ్రహించి బాగుగా నూరి గులికలుజేసి యుంచుకొనవలెను. జ్వరమును పోగొట్టును. దీనిని నస్య- లేపన- ముఖధారణ- ధూమపానములయందుపయోగించిన సర్వ విషములను పోగొట్టి ఆరోగ్యమును గలిగించును- దీనిని యింటిలో నుంచిన భూతములు- విషజంతువులు- దారిద్ర్యము- ప్రయోగములు-

అగ్నిభయము- పిడుగు- భయము, శత్రుభయము- దుస్స్వప్నము- స్త్రీ దోషము- అకాలమరణము- నీటిభయము- చోరభయము- అంగవానిని పోగొట్టును. ధనధాన్యవృద్ధి- కార్యసిద్ధి కలుగును. సంపత్తును- బలము ఆయువులను వృద్ధిజేయును- ఇది బ్రహ్మచే నిర్మింపబడినది అమృత సమానమైనది, దీనిని మృతసంజీవనాగదమందురు-

అగదగంధహస్తి.

శ్లో॥ శ్వేతావచాశ్వగంధాహింగ్వమృతాకుష్ఠసైంధవేలశునం। సర్షప కపిత్థమధ్యం టుంటుకకరంజబీజాని । వ్యోషం శిరీష పుష్పం ద్వేరజనీవంశరోచనంచసమం, పిష్ట్వాహ్యజస్యమూత్రేణ గోఽశ్వపిత్తేన సప్తకృత్వః । వ్యక్తాన సభాకతోయం నిహంతిశిరసిసిద్ధం విషం క్షిప్రం । సర్వ జ్వరభూతగ్రహావిషూచికా జీర్ణమూర్ఛాద్రిం । ఉన్మాదాపస్మారాకాచపటలనీలికా శిరోదోషాన్ ।శుష్కాక్షిపాకపిల్లార్బుదార్మకండూతమోదోషాన్ । క్షయదౌర్బల్య మదాత్యయపాండుగదాంశ్చాంజనాత్తథామో హాన్ । లేపాద్ధిగ్ధ కుతలీఢ దష్టవిషపీత విషఘాతి । అర్శఃస్వ్వరుద్దేషుచ ఽదలేపో యోనిలేపనం స్త్రీణాం। మూఢే గర్భే దుష్టే లలాట లేపః ప్రతి శ్యాయే'ద్రుమా కండూకిటిభే కుష్ఠే శ్విత్రేషుచ విచర్చికాదిషు లేపః గజఇవతరూన్ నిగదాన్ నిహంత్యగదగంధహ స్త్యేషః॥

టీ॥ తెల్లవిష్ణుక్రాంత- వస- పెన్నేరు- ఇంగువ- తిప్పతీగె- చంగల్వకోష్టు- సైంధవలవణము- వెల్లుల్లి- ఆవాలు- వెలగగుజ్జు- దుందిలము- కానుగగింజలు, శొంఠి,పిప్పలి,మిర్యాలు, దిరిశనపుష్పాలు, పసపు, మ్రానిపసపు, తవాక్షీరి వీటినిసమభాగములుగ్రహించి మేకమూత్రముతోనూరిగోపిత్తము- అశ్వపిత్తముతో ప్రత్యేక మేడుసార్లు ఒకభావనతర్వాత మరి

యొక భావనచొప్పున తయారుజేసి యుంచవలెను. ఇది తలకెక్కిన విషమును వెంటనే పోగొట్టును. మరియు సర్వజ్వరములను భూతములు గ్రహములు, కలశా, అజీర్ణము, మూర్ఛ, బాధ, ఉన్మాదము, అపస్మారము - కాచరోగము - పటలరోగము - నీలికారోగములు శిరోదోషము కుష్ఠాక్షిపాకము - పిల్లరోగము - అర్బుదము, అర్మరోగము. నేత్రకండూ - తమోదోషము - క్షయ - దౌర్బల్యము - మదాత్యయము - పాండువు - మోహము అను నీవ్యాధులను అంజనముగా నుపయోగించిన పోగొట్టును - లేపము చేయుటవలన దిగ్ధక్షతవిషము - లీఢవిషము - దష్టవిషము - పీతవిషమును పోగొట్టును. మొలలు ఉబ్బి గుదమార్గము నడ్డగించినప్పుడు దీనిని లేపనచేయవలెను - మూఢగర్భమునందును - దుష్టగర్భమునందును దీనిని యోనియందు లేపన చేయవలెను. రోంపియందు లలాటమునందు లేపన చేయవలెను - దద్రుగ్న - దురద - కిటిభకుష్ఠము - శ్విత్రకుష్ఠము, విచర్చిక మున్నగువానియందు లేపన చేయవలెను. మదించిన ఏనుగ వృక్షములను నశింపజేయుభంగి ఈయౌషధము పై రోగములను నశింప చేయును.

మహాగంధ హస్త్యగదః.

శ్లో॥ పత్రాగురుముస్తైలానిర్యాసః పంచచందనం తథాప్లవ్రా త్వక్జలదోత్పలబాలకహరేణుకో శీరవ్యాఘ్రనఖాః సురదారు కనక కుంకుమధ్యామక కుష్ఠప్రియంగ వస్తగరం। పంచాంగాని శిరీషాద్వ్యోషైలా మనశ్శిలాజ్యాః శ్వేతకటభీకరం జారశ్లోఘ్నసింధువార కారజనీ। సురసరసాంజన గైరికమంజిష్ఠా నింబనిర్యాసాః। వంశత్వగశ్వగంధాహింగు దధిత్థామ్లవేతసంలాతః। మధుమధూక సోమరాజీవచా మహారోచనా తగరాన్ । అగదోయం వైశ్రవణాఖ్యాతస్త్ర్యం బకేణవష్యంగః అప్రతిహతప్రభావః ఖ్యాతో మహాగంధహస్తీతి పిత్తేన గవాంపేష్యాగు

లికాః కార్యాస్తు పుష్యయోగేణ । పానాంజన ప్రలేపైః ప్రసాధయేత్సర్వ కర్మాణి పైల్యంకంఢూంతిమిరం రాత్ర్యంధ్యం కాచమర్బుదంపటలం హంతిసతతం ప్రయోగాద్ధిత మితపథ్యాశినాంపుసాం । విషమజ్వరాన జీర్ణాన్ దద్రూంశ్చ విషూచికాంచ హంతినృణాం। విషంమూషిక లూతాహం సర్వేషాంపన్నగానాంచ । ఆశువిషంనాశయతి సమూలజమథ కందజంసర్వం , ఏతేనలిప్తగాత్రః సర్పాన్ గృహ్ణాతి భక్షయేచ్చ విషం । కాలపరీతో౽పి నరో జీవతి నిత్యం నిరాతంకః । అనద్ధే గుడలేపో యోనిలేపశ్చ మూఢగర్భాణాం । మూర్ఛార్తిషుచ లలాటే ప్రలేకమాహుః ప్రధానతమం । భేరీమృదంగ పటహాశ్చత్రాణ్య మునాతథాధ్వజపతాకాః । లిప్తాహి విషనిరస్తే ప్రధ్వనయేత్ దర్శయేన్మతిమాన్, యత్రచ సన్నిహితో౽యం నతత్రబాలగ్రహానరక్షాంసి । నచకార్మణ భేతాళావహంతి నాథర్వణా మంత్రాః । నసర్వగ్రహానతత్ర ప్రభవంతి నచాగ్ని శస్త్రనృపచోరాః । లక్ష్మీశ్చతత్రభజతేయత్ర మహాగంధహస్త్యస్తి । పిష్యమాణ ఇమంచాత్రసిద్ధం మంత్రముదీరయేత్ । మమ మాతాజయానామా విజయోనామమేపితా । సో౽హం జయోజయాపుత్రో విజయోథ జయామిచ । నమః పురుషసింహాయ విష్ణవే విశ్వకర్మణే । సనాతనాయ కృష్ణాయ భవాయ విభవాయచ । తేజో౽వృషాకపేః సాక్షాత్ తేజోబ్రహ్మేంద్రయోర్యమే, యథాహం

నాభిజానామి వాసుదేవ పరాజయం, మాతుశ్చపాణి గ్రహణం సముద్రస్యచ శోషణం అనేన సత్యవాక్యేన సిధ్యతా మగదోహ్యయం, హిలిమిలి సంస్పృష్టే రక్ష సర్వభేష జేతు మే॥

టీ॥ తమాలపత్రము, (పచ్చాకు) తుంగముస్త- ఏలకుల్కు- పంచనిర్యాసములు (సర్జరసము గుగ్గిలము- నల్లమందు| శిలాజతు- లోహబానము.) చందనము-స్పృక్క-యనుసుగంధద్రవ్యము- దాల్చనచక్క- జటామాంసి- కలంప- షరువేరు- రేణుకలు- వట్టివేరు- నఖంచిప్ప- దేవదారు- ఉమ్మెత్త- కుంకుమపువ్వు- కామంచిగడ్డి- చంగల్వకోష్ఠు- శ్రీవేష్టకము- గ్రంధితగరము- దిరిశనపువేరు- పువ్వు- కాయ- ఆకు- పట్టలు- త్రికటుకములు- ఏలకులు- మణిశిల- జాజిపూవులు- తెల్లవిష్ణుక్రాంత- కానుగ- తీగెకానుగ- వావిలి- పసపు- తులసి- రసాంజనము- గైరికము- మంజిష్ఠ- వేపబంక- వెదురుపెచ్చు- పెన్నేరు- ఇంగువ- వెలగ- పుల్లిప్రబ్బలి- లక్క- తేనె- ఇప్ప- బావంచాలు- వస- తిప్పతీగె- గోరోచనము- గ్రంధితగరము- ఈ 60 వస్తువులచేకూడిన యీయోగము- ఈశ్వరునిచేత కుబేరునికి చెప్పబడినది- అధికగుణముకలది. దీనిని గోపిత్తముతో మర్ధనచేసి పుష్యమినక్షత్రమందు గుళికలుచేయవలెను. దీనిని పానాంజనలేపనశ్యాదుల యందుపయోగించిన-పిల్లరోగము దురద-తిమిరము రేజీకటి- కాచము- అర్బుదము- పటలము- ఈరోగములను హితాహారవిహారులకు పోగొట్టును. మరియు విషమజ్వరము- అజీర్ణము- దద్రుర్ధు- కలరా- ఎలుక- సాలీడు- సర్వసర్పవిషములు- కందవిషములు వీటిని పోగొట్టును- దీనిని శరీరమునకు పూసికొనిన యడల సర్పములను- పట్టికొనినను అవిషమును సేవించినను హానిలేదు- (అనిగ్రంధకర్త యభిప్రాయము) మరియుచాలకాలము జీవించును- గుదరోగమునందును మూఢగర్భమునందును పైవిధముగనే లేపనముచేయవలెను. మూర్ఛ- బాధ- వీటియందు లలాటమున లేపనచేయవలెను. భేరి- మద్దెల డప్పు- గొడుగు ధ్వజము- జండాలు వీటికిపూసివాయించినను చూపించినను సర్వవిషములను

హరించును. దీనిని ఇంటిలో నుంచిన బాలగ్రహములను, రాక్షసులను ప్రయోగములను, భూతములను సర్వగ్రహబాధలను, అగ్నిశస్త్రనృపచోర బాధలను పోగొట్టును. లక్ష్మీస్థిరముగానుండును ఈయౌషధమును మర్దించునపుడు మమమాతాయని మొదలు క్షేమజేతుమె అను నంత వరకు గల మంత్రములు పఠించుచుండవలెను.

ఉడుము చికిత్స.

శ్లో॥ ఆరక్త తండులీమూలం సురసామూలకంతథా
తండులోదకపానేన గోధాయావిషజిత్వరం
కట్తుతుంబీ దేవదారు హరిద్రాలాంగలీభవం
మూలం బీజం కాంజికేన లేపాద్గోధావిషం హరేత్
కరంజబీజం కుష్ఠంచ సర్షపం తిలమేవచ
జలేన పిష్ట్వా లేపాచ్చ గోధాయా విషజిత్వరం

టీ॥ ఎఱ్ఱచిఱ్ఱివేరు, తులసివేరు వీటిని బియ్యపు కడుగుతో నూరిసేవించిన ఉడుము విషమును హరించును. చేదానప, దేవదారు పసపు, బొక్కెవాను, వీటివేళ్లనుగాని, గింజలనుగాని కాంజికముతో నూరి కాటునందు పూసినను. కానుగవిత్తులు, చెంగల్వకోష్ఠు, ఆవాలు, నువ్వులు. వీటిని నీటితో నూరి లేపనము చేసినను ఉడుము విషమును హరించును.

ఉడుతకాటు చికిత్స.

శ్లో॥ ద్వేహరిద్రేచ మంజిష్ఠాతథావై నాగకేసరం
జలేన పిష్ట్వా లేపాచ్చ స్థూలదంత విషంహరేత్
కరంజబీజ సిద్ధార్థతైలై రైరండజేనవా
తైలేన లేపాద్దంశేతు చిక్రోడక విషం హరేత్॥

టీ॥ పసపు- మానిపసపు- మంజిష్ఠ- నాగకేసరాలు - వీటిని నీటితో నూరి కాటునందు రాచినను- కానుగగింజ- ఆవాలు- నువ్వులు వీటిని నీటితో

నూరి కాటునందు రాచినను- అముదమును గాచినను ఉడుత విషమును హరించును.

ముంగిస కాటు చికిత్స.

శ్లో॥ సమూలపత్రాం సర్పాక్షీం జలేన క్వథితాం పిబేత్
నరమూత్రేణ వాపిష్టాం నకులస్య విషం హరేత్
నకులానాం భుజంగానాం కలహేన కృతైన్సదా
భుజంగవిషనాశాయ భక్ష్యతే వటపత్రికం
తన్మర్దయిత్వా తోయేన కర్షమాత్రం పిబేన్నరః
నకులస్య విషం హంతి సర్వోరగ విషంతథా॥

టీ॥ సర్పాక్షి సమూలమును కషాయము బెట్టి త్రాగినను - లేక నరమూత్రముతో నూరి త్రాగినను ముంగిసవిషమును హరించును- మరియు ముంగిస సర్పములతో పోట్లాడుటకుద్దేశించినపుడు గాని పోట్లాడినతర్వాతగాని సర్పవిషశాంతికై కుక్కపాలాకును నమలితినును అందు వలన కుక్కపాలాకును తులముప్రమాణము నీటితో నూరి త్రాగినను ముంగిస విషమును సర్పవిషమునుగూడ హరించును.

తొండ కాటు చికిత్స.

శ్లో॥ పలప్రమాణం క్షౌద్రంతు పిబేద్వింశతి వాసరాన్
కృకలాసవిషంహంతి సర్వకీటవిషాపహం
కృకలాసారిపిత్తేన భావితంచోషణారజః
మధునా త్రిదినం భక్షేత్ కృకలాసవిషం హరేత్
కర్షద్వయంచ గోమూత్రం పిబేద్వింశతి వాసరాన్
కృకలాస విషంహంతి సత్యమేవన సంశయః॥

పూటకు నాలుగుతులములవంతున ఇరువదిరోజులు తేనెను త్రాగినను- తొండలను కొట్టితిను తొండలడేగయను పక్షియొక్క పిత్తముతో భావన జేసిన మిర్యాలచూర్ణమును తులమువంతున 3 రోజులు తినినను- రోజుకు

రింతుతులముల వంతున గోమూత్రమును ఇరువదిగోజాలం త్రాగినచో
తొండవిషమును హరించును.

నల్లికండ్లపాము.

శ్లో॥ పృష్ఠం రౌప్యసమాకారం పుచ్ఛం విద్రుమసన్నిభం
శీర్షం దర్వీకరాకారం సరటేతి ప్రకథ్యతే॥

టీ॥ వీపు వెండివలె తెల్లగ నిగనిగలాడుచు తోకపగడమువలె ఎఱ్ఱగనుండి
తలపాముపడగవలె నుండిన దానిని నల్లికండ్లపామందురు దీనికి రక్తపుచ్ఛ
యనియు పేరుగలదు.

చికిత్స.

శ్లో॥ భూనమూలం వచాచూర్ణం పీతం శీతేన వారిణా
రక్తపుచ్ఛా విషంహంతితథా కారంజమూలజం॥

టీ॥ జిల్లేడువేరు, వస, వీటిచూర్ణమునుగాని కానుగవేరు చూర్ణమునుగాని
చల్లని నీటితో త్రాగిన నల్లికండ్లపాము విషమును హరించును.

బల్లికాటు చికిత్స.

శ్లో॥ కటుత్రయం సింధుకరంజబీజం ద్వయం నిశాయాః
కపికచ్ఛుబీజం
నిహంతిపానేనవిలేపనేనవిషంసుతీక్ష్ణం గృహగోధికానాం
గృహగోధావిషం హన్యాత్ కాశ్మరీఫలనస్యతః॥

టీ॥ శొంఠి, పిప్పలి, మిర్యాలు. సైంధవలవణము- కానుగవిత్తులు- పసపు-
మ్రానిపసపు- దూలగొండగింజలు- వీటినినూరి చల్లనినీటితో త్రాగినను
కాటుపైన రాచినను బల్లివిషమును హరించును. మరియు పెగ్గుమ్మడు
కాయల రసమును నస్యముచేసిన బల్లివిషమును హరించును.

సవిషమండూకదష్టలక్షణ చికిత్సలు.

శ్లో॥ ఏకదంష్ట్రార్దితశ్శూనః సరుజః పీతకస్సతృట్
సనిద్రచ్ఛర్దిమాన్ దష్టో మండూకైస్సవిషైర్భవేత్

శిరీషఫలమూలంచ స్నుహీక్షీరేణ భావితం
కర్షంతోయేన త్రిదినం పిబేద్భేకవిషాపహం
త్ర్యూషణం మేఘనాదంచ భేకమత్స్య విషాపహం॥

టీ॥ సవిషములైన కప్పలుకరచినయడల శరీరమునవాపు- పోటు- పచ్చబడుట దప్పిక- నిద్ర- వాంతి కలుగును. అప్పుడు దిరిశనపుగింజలను- వేళ్ళను జెముడుపాలతో భావనచేసి ౩ రోజులు తులమువంతున నీటితో త్రాగినను- శొంఠి- పిప్పలి- మిర్యాలు- చిఱ్ఱివేరు వీటిని చల్లనినీటితో త్రాగినను కప్పలవిషమును హరించును'

సవిష మత్స్యదష్టలక్షణ చికిత్సలు.

శ్లో॥ మత్స్యాస్తు సవిషాః కుర్యుర్దాహంశోధంరుజం తథా
మూర్ఛాంచ పూతిమాంసంచ రక్తందంశాత్స్రవేద్భృశం
శృంగీమత్స్యేన దష్టస్య కదాచిన్మరణం భవేత్
శిలాజతుఘృతే పాచ్యం లేపయేత్తద్ఘృతంక్షతే
పానేసదాప్రదాతవ్యం గుంజామాత్రం శిలాజతు
క్షీరేణ లేపితం నిత్యం సర్వమత్స్య విషాపహం
శృంగీమత్స్యవిషం హంతి స్వేదాత్తద్ఘృత సంయుతం॥

టీ॥ విషయుతములైన చేపలుకరచిన మంట, వాపు, బాధ- మూర్ఛ కాటునందలి మాంసముకుళ్ళుట- అమితముగా రక్తము గారుట సంభవించును. శృంగిచేప (కొమ్ముచేప దీనిముక్కుపైన శలాకవంటి నిడుపైనకొమ్ముండును. ఆచేప కరచి దానితో పొట్టును. అప్పుడు ఎట్టివాడైనను పడిపోవును.) కరచిన పైలక్షణములేగాక యొకప్పుడు మరణముగూడ గలుగును. పావుతులము గోమూత్ర శిలాజితును ఆవునేతితో యుడికించి కాటునందు పూయవలెను. గుంజాప్రమాణముగు దానినే నేతియందువేసి త్రాగవలెను. దీనినే పాలతో రాచినను చేపవిషమును హరించును. దానినే ఘృతముతోగల్పి చెమటవచ్చునట్లు కాటునందును శరీరమునను రుద్దిన బేడిసచేపవిషమును హరించును.

కృత్రిమవిషము.

శ్లో॥ రజశ్శుక్రంచ మూత్రంచ పంచేంద్రియమలం తథా
స్వేదంచ నఖకేశాశ్చ కీటచూర్ణంతు కృత్రిమం॥

టీ॥ స్త్రీ పురుషులు పరస్పర వశీకరణమునకై మర్మములను అనిచెప్పబడు ఆర్తవము, శుక్రము, మూత్రము, నాలుకయందలి పాచి, దంతముల మలము, కంటిపుసి, చెవిగుమిలి, ముక్కులోని పశులు, శరీరమునందలి చమట- గోళ్ళు- వెంట్రుకలు- కొన్ని విషకీటములను చంపి చేయబడిన చూర్ణము మున్నగువానిని గలిపి తాంబూలాదులలో మిశ్రమముజేసి ఇచ్చుచుందురు దీనినే కృత్రిమవిషమందురు. ఇచ్చట తంత్రాంతరమున "స్త్రీయం పుమాన్ వశీకర్తుంపు మాంసంబానితంబినీ । కీటైరుపమలై శ్శుక్రశోణితాభ్యాం నఖైరపి । కేశాదిభిశ్చయుక్తశ్యాత్తత్కృత్రిమ విషం మతం" అని చెప్పబడినది,

శ్లో॥ వటపత్రీయమూలత్వగజాక్షీరేణ పాయయేత్
వమనం రేచనం కృత్వా నాశయేత్కృత్రిమం విషం
శరీపుష్కరమూలస్య క్వాథం పీతం గరాపహం
త్ర్యూషణం జీరకంచైలాతాలీసంచ సమాసితా
భక్షితంచ గరంహంతి మాసేకర్షప్రమాణతః
గృహధూమం నిశాకుష్ఠం తండులీయకమూలకం
పయోమథ్యా జ్యసంయుక్తం కర్షం గరహరంపిబేత్
టంకణం నవనీతేన భుక్తం కర్షం గరాపహం
రసం వారుణపత్రస్య పలమానం పిబేత్ర్త్యహం
నాశయేద్గరయోగోత్థం విషంవైనాత్రసంశయః॥

టీ॥ కర్షప్రమాణమగు కుక్కపాలవేరుపట్టను నూరి మేకపాలతోగల్పి త్రాగిన వమన విరేచనములనుజేసి కృత్రిమవిషమును హరించును కచోరాలు పుష్కరమూలము కషాయము త్రాగినను త్రికటుకము- జీల

కట్ర, ఏలకులు, తాళిసపత్రి చూర్ణించి వాటికి సమభాగము చక్కెర గలిపి తులమువంతున నెలరోజులు సేవించినను, కరదూపము, పసపు, చెంగల్వకోష్ఠు, చిట్టివేరు వీటిని చూర్ణించి పాలు నేయి తేనె గల్పి కర్షమువంతున సేవించినను, తులము ప్రమాణము వెలిగారిభస్మమును వెన్నతో గల్పి సేవించినను, ఉలిమిడిఆకుల స్వరసమును పూటకు 4 తులముల వంతున ౩ రోజులు సేవించినను గరవిషమును హరించును.

శ్లో॥ కర్షంకతకచూర్ణంతు నారికేళాంబునాప్లుతం
చతుష్పలప్రమాణేన పీతం గరహరంమతం
నాగార్జునం సమూలంచ పిష్టం వైపలమానతః
చతుర్గుణేనతక్రేణపీతం గరహరంమతం
కర్షమంకోల మూలత్వగ్గజాక్షీరేణ పేషితం
చతుష్పల ప్రమాణేనపీతం గరహరంమతం
విమతిందుకబీజానాం తైలం భూపుటసాధితం
లిప్త్వాఘర్మే సుఖాసీనః పాదాంగుళినఖేషుచ
చిత్రమేతద్విముక్తస్యాద్గరాన్నైవాత్రసంశయః
జంబూత్వగ్బీజ భూధాత్రీస్వరసం గరనాశనం
చందనధ్యామకవటీతథా గరహరామతా
శివాస్థి పంచకం భ్రష్టం తిలతైలేన సంయుతం
చతుష్పలప్రమాణేనపీతం గరహరంమతం
తథావాపంచదళచర్చనీ దృశ్యతేగరం
ఫలంతుమూలం బీజంవావజ్రవల్లీభవం పిబేత్
తక్రేణద్వ్యష్టకర్షేణ విషంహన్యాత్కృత్రిమం
జంబూకపిత్థ జంబీరభవమస్థిసమం సమం
సితేనాపి ఘృతేనాపి లిహ్యాత్ గరహరంమతం

ప్రాఙ్మూలం కరవీరస్య రక్తస్య లకుచాంభసా
పిష్ట్వా శిశ్నభగే లిప్త్వా పుష్పపత్రైశ్చ బంధయేత్
యామమాత్రం గరం హన్యాన్నాన్యథా శంకరోదితం॥

టీ॥ ఒకతులము చిల్లగింజలచూర్ణమును 16 తులముల కొబ్బరికాయనీటిలో గల్పి త్రాగినను, రెడ్డివారినానబాలను సమూలమును 4 తులములు నూరి 16 తులముల మజ్జిగలో గల్పి త్రాగినను, 1 తులము ఊడుగవేరుపట్టను నూరి 16 తులముల మేకపాలలో గల్పి త్రాగినను. భూపుటముచే తీయబడిన ముష్టివిత్తుల తైలమును తాలిగోళ్ళకు రాచి ఎండలో కూర్చొనినను, నేరేడుపట్ట, గింజలు, నేలఊశిరిక వీటి స్వరసమును త్రాగినను, చందనము, కామంచిపూరి వీటిని నూరి మాత్రలు చేసి సేవించినను. 5 కరక్కాయల గింజలను వేయించి మసిజేసి దానిని 16 తులముల నూనెలో గల్పి త్రాగినను, అట్లే 15 గింజలను మసిజేసి పూర్వమువలె త్రాగినను, నల్లేరు వేళ్ళను గాని గింజలను గాని 4 తులములు గ్రహించి నూరి 16 తులముల మజ్జిగలో గల్పి త్రాగినను, నేరేడు, వెలగ, నిమ్మ వీటి గింజలను సమానముగా చూర్ణించి చక్కెరతో గాని నేతితో గాని గల్పి తినినను, తూర్పుగా బారిన ఎఱ్ఱగన్నేరు వేరును నిమ్మరసముతో నూరి గరపీడితుల శిశ్న భగములకు రాచి దానిమీద గుమ్మడియాకులు వేసి కట్టుగట్టి ఒక జాము సేపు ఉంచినను గరవిషమును హరించును.

శ్లో॥ గృహధూమం మేఘనాదమూలం నీరేణ పేషయేత్
తస్మాచ్చతుర్గుణం చాజ్యం ఘృతాత్క్షీరం చతుర్గుణం
ఘృతశేషం పిబేత్సర్వం శమయేత్కృత్రిమం విషం॥

టీ॥ కరదూపము, చిఱ్ఱివేరు వీటిని నీటితో నూరి ఆకల్కమునకు నాల్గురెట్లు ఆవునెయ్యి నేతికి నాలుగురెట్లు ఆవుపాలుపోసి ఘృతము మిగులునట్లు కాచి సేవించిన సర్వకృత్రిమ విషములను హరించును.

మరియు మొదట రెండురోజులు ప్రాత స్సాయంకాలములయందు పూటకు 16 తులముల వంతున ఉలవకట్టును త్రాగించవలెను. రెండవ రోజు రాత్రి రెండుజాములకు 4 తులముల పలచని గంజిలో 4 తుల

ముల నువ్వులనూనెనుగల్పి త్రాగించవలెను. మరునాటి యుదయము తెల్లతుమ్మచెక్క, వక్కలు, కరక్కాయల వలుపు వీటిని ప్రస్థము రెండుతులముల వంతున గ్రహించి నలియగొట్టి 96 తులముల నీటిని బోసి 8 వ వంతు మిగులునట్లుకాచి ఆకషాయములో నిర్వికారమైన విరేచనౌషధమునుగల్పి త్రాగించిన నాలుగైదుసార్లు విరేచనమై కృత్రిమ విషములు పడి పోవును. తర్వాత లఘ్వాహారమును భుజించవలెను.

పంచపాషాణములు.

శ్లో॥ గౌరీశంఖం గ్ర్యంజనంచ దొడ్డిపాషాణమేవచ
మహాకాలాఖ్య పాషాణమేతత్పాషాణపంచకం
గౌరీశంఖం గ్ర్యంజనంచ ఖనిజాతామహీతలే
దొడ్డితామ్రమలేనోత్థం మహాకాలం ప్రకీర్తితం
విషతిందుకబీజోత్థం సద్యః ప్రాణహరం మతం
పీతాభం గౌరిపాషాణం శంఖం శంఖసమప్రభం
గ్ర్యంజనం గ్ర్యంజనాభంచ నీలం దొడ్డిప్రకీర్తితం
మహాకాలాఖ్యపాషాణం ఘనసారసమప్రభం॥

టీ॥ పాషాణములు, గౌరి, శంఖము, ఉల్లి, దొడ్డి, మహాకాలము అని 5 విధములు. అందు గౌరి, శంఖము, ఉల్లి అనునవి గనియందును, దొడ్డి తామ్రపుచిలుమునుండియు, మహాకాలము విషముష్టిగింజల నుండియు పుట్టునని చెప్పుచున్నారు. గౌరి, పసుపుపచ్చగను, శంఖము, శంఖమువలెను, గ్ర్యంజనము ఉల్లిగడ్డవలెను, దొడ్డి, నల్లగను మహాకాలము పచ్చకర్పూరమువలెను ఉండును.

శ్లో॥ పాషాణానాంగుణాస్సర్వే సౌవీరేపిభవంతిహి.

టీ॥ పాషాణములను తినుటవలన గలుగు గుణములు సౌవీరమను విషమును దినినపుడుగూడ గలుగును.

వత్సనాభవిష చికిత్స.

శ్లో॥ మేఘనాద జటాక్వాథం గోమూత్రమథవాపునః
పటూశనరసంవాపి ద్విపలంతు సశర్కరం
శీతోదకంవామహిషదధియుక్తం తుపాయయేత్
వత్సనాభవిషార్తస్య సుఖంభవతి నిశ్చయః॥

టీ॥ చిత్తివేళ్ళకషాయమునుగాని, గోమూత్రమునుగాని- పటూశన వృక్షపు పట్టరసమును శర్కరగలిపిగాని 8 తులముల వంతున సేవించినను, చద్ది యన్నమును బఱ్ఱె పెరుగులోగల్పి త్రాగినను వత్సనాభ విషమును హరించును.

అజీర్ణవిషచికిత్స.

శ్లో॥ మాతులుంగరసేనైవ జంబీరజరసేనవా
శ్లేష్మాంతకరసేనైవ దాడిమీరజసేనవా
కాంజికస్వరసేన జయేదంజన జంవిషం॥

టీ॥ మాదీఫలరసమునుగాని- నిమ్మపండ్లరసమునుగాని- పులిచెంచలియాకు రసమునుగాని- పుల్లనిమ్మపండ్ల రసమునుగాని- పెద్దజొన్నకలినిగాని త్రాగిన నానావిధములైన అంజనములు తినటవలన గలిగిన వికార ములను పోగొట్టును.

తుత్థవికారచికిత్స

శ్లో॥ జంబీరఫలనీరంతుపిబేత్తు త్రిదినం నరః
యూనితుత్థవికారాణాం తద్వద్వాలాజవారిణా॥

టీ॥ నిమ్మపండ్ల రసమునుగాని, వరిపేలాల నదకమునవేసి కాచి వడియ కట్టిన నీటినిగాని మూడుదినములు త్రాగిన తుత్థద్రవ్యమును తినుటవలన గలిగిన వికారముల నణచును.

స్నుహ్యార్క విషచికిత్స.

మంచుగడ్డ కరగించిననీటిని త్రాగినను, ముదిచింతాకునుగాని, తిరుమణిని గాని. తంగేడుపువ్వులనుగాని, మోదుగమాడలు, బురదమట్టి, చందనము నీటినిగాని నీటితో మెత్తగానూరి లేపనజేసిన జముడుపాలు జిల్లేడుపాలు నీటి వికారములు శాంతించును.

మరియు పంపదారను చల్లని నీటిలోగాని పెరుగుమీది తేటలోగాని కల్పిత్రాగినను. చల్లని నీడయందు కూర్చుండినను, గుడ్డచే విసరినను, కాచిన ఆవుపాలలో తేనెగల్పి త్రాగినను, తాటికల్లు త్రాగినను, బొంతజముడు పాల వికారములు శాంతించును.

దత్తూరవిష చికిత్స

వాకుడువిత్తులనుగాని, మంగవిత్తులనుగాని నీటిచేనూరి రసముతీసి త్రాగినను. పమిడిపత్తిపూలు చక్కెర నీటిని నీటిచేనూరి త్రాగినను, నీటిలో ఉప్పుగల్పి త్రాగినను, వెఱ్ఱిచెఱుకురసము చింతపండు పులుసు గాని, నిమ్మరసమునుగాని, పులిచెంచలి లేక పులిచింతాకు రసమునుగాని 64 తులముల ఆవుపాలలో 8 తులముల చక్కెరగల్పి గాని త్రాగినను, పెరుగన్నము తినినను ఉమ్మెత్త తినుటవలన గలిగిన వికారములు శాంతించును,

లాంగలివిష చికిత్స.

వేయించిన ఆవాల కషాయమును 4 తులములు పుచ్చుకొనిన పొత్తిదుంప వికారమును పోగొట్టును.

కరవీరవిష చికిత్స.

కరక పెచ్చులనుగాని కుంకుడుకాయలనుగాని నీటితోనూరి రసముతీసి 4 తులములు త్రాగినను, బఱ్ఱెపాలలోగాని పెరుగులోగాని చక్కెర గల్పి త్రాగినను, వాటిలోనే జిల్లేడువేరు చూర్ణముగల్పి త్రాగినను గన్నేరుగింజ విషమును హరించును.

అహిఫేనవిష చికిత్స.

ములకకాయలరసమును ఆవుపాలలోగల్పి త్రాగినను వెలిగారము పైల తుద్ధము వీటినిసమముగమార్దించి నేతితో తినినను వస, సైంధవలవణము పిప్పళ్ళు, మంగకాయ వీటిని సమముగ నుష్ణోదకముతోనూరి త్రాగినను నల్లమందువికారముల నణచును.

దంతీతింత్రుక విష చికిత్స.

ధనియాలు- కలకండ వీటినినూరి పెరుగులోగల్పి త్రాగిన నేపాలగింజ విషము నణచును.

ఆవుతుప్పము నెయ్యి, తులము తేనె, రెండుతులముల చక్కెర వీటినిగల్పి పుచ్చుకొనిన విషముష్టి వికారముల నణచును.

గుంజావిష చికిత్స.

తేనె, ఖర్జూరపుపండ్లు- చింతపండు- ద్రాక్ష- దానిమ్మపండు- పుల్లప్రబ్బలి- నేరేడుపండ్లు- ఉశిరికపండ్లు వీటిరసములను కలిపి త్రాగినను, చిత్రమూలపు రసములో పంచదారను గల్పి త్రాగినను గురిగింజల వికారములను పోగొట్టును-

భల్లాత విష చికిత్స.

జీడిగింజలనూనె తగులుటవలన గలిగిన వాపునందు నువ్వులునూరి గేదె వెన్నతోగల్పి రాచినను, దొండాకుపసరు రాచినను, జీడిచెట్టు పేరునందుండు మట్టిని నీటితోగల్పి రాచినను, దిరిశనపుచెక్క, చిట్టియాకు వెన్నతోనూరి రాచినను, ఆవుపాలలో కలకండనుగల్పి రాచినను, దేవదారు, ఆబాలు, తుంగముస్తెలనూరి గేదెవెన్నలోగల్పి రాచినను, ఆవాలు చిట్టియాకు నూరి వెన్నలోగల్పి రాచినను. కొబ్బరినూనెనుగాని నీటినిగాని రాచినను, ఆవుపాలలో కాచు చక్కెరగల్పి త్రాగినను చిట్టియాకురసములో చక్కెరగల్పి త్రాగినను విషమును పోగొట్టును.

తాలక శిలామాక్షిక విష చికిత్స.


జీలకర్ర, శర్కరగల్పి వారముగోజులు సేవించినను, సత్యాక్షిరసములో శర్కరగల్పి వారముగోజులు త్రాగినను- రాజహంసపు రసమును

త్రాగినను, నల్లయుమ్మెత్త పుష్పం- నేలవేము పీటికషాయము త్రాగినను- బూడిదగుమ్మడికాయరసము- దుదగొండియాకు స్వరసము త్రాగినను తాళకవిష వికారములను హరించును. అవుపాలు నేతితో కల్పి వారము రోజులు సేవించిన మణిశిల వికారముల నణంచును.

దానిమ్మకాయ బెరడు రసమును త్రాగినను ఉప్పు వకట్టు త్రాగినను మాక్షికవికారములను పోగొట్టును.

శ్లో॥ ఇతి వేంకటీ వంశీయ కోటీశ్వర మనీషిణా
బుధ వెంకట నర్సాఖ్య పుత్రేణామిత ధీమతా
శ్రీపుష్పగిరి సంస్థాన పండితేన కళావిదా
సర్వతంత్ర స్వతంత్రేణ బహుగ్రంథ ప్రణేతృణా
ఆయుర్వేద మహాంభోధి పారీణే నాహంగోవిదా
రచితేఽగదతంత్రేస్మిన్ జాంగమం విషమీరితమ్ ॥

టీ॥ పండితుడగు వేంకటి వెంకటనర్సాఖ్యుని పుత్రుడును- అమిత ప్రజ్ఞగలవాడును- పుష్పగిరి సంస్థాన పండితుడును- సర్వకళావేత్తయు- సర్వతంత్రస్వతంత్రుడును- అనేక గ్రంథనిర్మాతయు- ఆయుర్వేదమను మహాసముద్రమునొక్క చివరను తెలిసికొనినవాడును వ్యాకరణశాస్త్ర పండితుడును అగు కోటీశ్వరశాస్త్రిచే రచింపబడిన అగదతంత్రమను గ్రంథమునందు జంగమవిష ప్రకరణము సమాప్తి జెందినది.



గలపాశ చికిత్స.

ఎవనైన ఉరిపెట్టుకొనినతర్వాత దైవవశమువలన వాడు రక్షింపబడి నపుడు అతనుచెప్పునదేమనగా? ఉరిత్రాడు కంఠమునకు తగిలించుకొన్న తర్వాత మృత్యువు కలుగులోపల వానినేత్రములకు ముందు విచిత్రమైన జ్యోతిస్సు కనుపించును. చెవులకు విచిత్రమైనధ్వని వినిపించును. ఈరెండువిషయములు వానికపుడు దుఃఖమయములుగాక ఆనందమయ ములుగ నుండును. ఉరివలన గ్రీవాకశేరుక విరిగినయెడల వానిని రక్షించుట కుపాయములేదు. కాని బాగా ఉరి తగులుకొనక గ్రీవాకశేరుక పెరుగుటకుపూర్వమే తెలిసికొనినపుడు ఈక్రిందివిధముగా ఉపచారము చేసినయెడల వానిని రక్షింపవచ్చును. ఉరిత్రాటియందు వ్రేలాడుచున్నపుడు చూచినవెంటనే త్రాటినికోసి క్రింద పరుండబెట్టి కంఠపుత్రాటిని విప్పి కృత్రిమశ్వాసక్రియాద్వారా శ్వాసను కలుగజేయవలెను. కృత్రిమ శ్వాసను కలుగజేయుటకై చికిత్సకుడు రోగితలవైపుకూర్చొని రోగితలను తన తొడదగ్గరగా నుంచుకొనవలెను. రోగియొక్క రెండుమణికట్లను రెండుచేతులతో పట్టుకొని మోచేతులు లోపలికివంచి ముఖసమీపము నుండి శిరస్సువరకు లాగవలెను. తిరిగి పైనుంచి చేతులను క్రిందికి వంచునపుడు గడ్డముక్రింద రొమ్ముమీద తగులునట్లు మెల్లగకొట్టి చేతులను ప్రాట్టవైపు లాగుకొనవలెను. ఇట్లువేగముగా క్రిందినుంచి పైకి పైనుంచి క్రిందికి చేయుచుండవలెను. క్రిందినుంచి చేతులను పైకితీసి కొనిపోవునపుడు రొమ్ముమీద కొట్టకూడదు. పైనుంచి క్రిందికి తీసికొని వచ్చునపుడు మాత్రమే రొమ్ముమీద కొట్టవలెను. ఈక్రియవలన శ్వాస యంత్రములయందు ఏవిధముగానైన అడ్డియున్న వాయువు కదలి శ్వాస కలుగును ఈపని ఒక మినిటుకు 12 మొదలు 16 సార్లు వరకు చేయవలెను. మరియు రోగియొక్క నాలుక వెలుపలకులాగి పెదవులకు వెలుపలనుండునట్లుచేసి నోరు తెరచియుంచవలెను. దీనివలన వెలుపలి వాయువు లోపల ప్రవేశించుటకు వీలుగలుగును. దీనినికూడ మాటిమాటికి చేయవలెను. ఇదిగాకమస్తిష్కమునందు రక్తము ఆవేశించినట్లు సందేహముగలిగిన సిరావేధచేసి రక్తస్రావము చేయించవలెను తల

మీద ముఖము కన్నులమీద చల్లని నీటిబిందువులను చల్లవలెను. గుండె, పొట్టమీద కొంచెము కాచవలెను. ఎక్కువ దౌర్బల్యముగలిగి తినుటకు త్రాగుటకు శక్తి లేనియెడల గుదద్వారమునుండి బ్రాందీ మున్నగు ఉత్తేజకపదార్థములను పిచికారీ చేయవలెను మరియు కార్బనేట్ ఆమోనియా మున్నగు వానిని ముక్కునకు దూరముగగాని దగ్గరగాని ఉంచి నస్యము చేయవలెను. విద్యుద్యంత్రముద్వారా ఉత్తేజకత్వము కలుగజేయుటకూడా ఒక్కొక్కప్పుడు ఉపయోగించుచున్నది.

వడగాలి దెబ్బచికిత్స.

వడగాలి తగులుట వలన జ్వరమువచ్చి స్వాభావికమైన శరీరోష్ణము ఎక్కువగును అందువలన వడగాలి తగిలినవానిని కొంచెము వెచ్చనినీరు నింపిన తొట్టియందు కూర్చుండబెట్టి ఆనీటియందు చల్లని నీటిని పోయవలెను తొట్టినుంచి వెచ్చనినీరు పోవుటకు ఏర్పాటు చేసి చల్లనినీటిచే చాలసేపు తొట్టిని నింపుచునే యుండవలెను చల్లచల్లని నీటిని నింపుచూ క్రమముగా మంచుగడ్డచే చల్లనైన నీటిని నింపి వానిశరీరోష్ణము 101 డిగ్రీవరకు వచ్చేవరకే ఆనీటియందు వానిని ఉంచవలెను తర్వాత పొడి గుడ్డలచే తుడిచి మంచి గాలిమీద గాని పరిశుభ్రమైన గాలిచే (పంఖాగాలిచే గాని) శాంతిపరచవలెను. రోగి శరీరతాపము ఎక్కువైన పూర్వోక్తక్రియలనే చేయవలెను ఒక్కొక్కప్పుడు రోగి తలమీద మంచుగడ్డచే నింపిన సంచిని (Icebag) ఉంచుట- మెడమీద ఆవాలపట్టు వేయుటకూడ సంభవించుచున్నది. ఎండిన మెంతి పిండితో గాని శనగపిండితో గాని కలపు చేయించి రోగిని త్రాగింపవలెను దానినే శరీరమున తటముగ పూయవలెను. సగ్గుపాలు త్రాగించవలెను. సంజ్ఞాహీనత బలహీనత అంగశైథిల్యముగలిగిన అభ్రకభస్మము సురాకారము గలిపి యివ్వవలెను- స్మెల్లింగ్‌సాల్ట్సు ఆమోనియమును వాసన జూపించవలెను.

అగ్నిదగ్ధచికిత్స.

కాలినపుడు చర్మము మాడిపోక బొబ్బపొక్కకపోయిన యెడల సోడా బైకార్బనేటుగాని ఉప్పుగాని మెత్తగానూరి నీటితోతడిపి మందముగా

పూయవలెను. మరియు గుడ్డతడిపి పట్టీగా వేయవలెను. దీనివలన మంట తగ్గిపోవును. కొంచెముసేపు దానిని తడిగానే ఉంచవలెను. దీనిమీద దూదివేసి కట్టుకట్టవచ్చును, లేక పొంగించిన వెలిగారమును 25 కట్లు మైదాపిండితోగాని ఆరారోటుతోగాని కలిపి నీటితోమదముగా పూయుట లేక పట్టీవేసి కట్టుకట్టుటగాని చేయవచ్చును.

మండే బొబ్బ పొక్కినయెడల బొబ్బలను చిదిపి నీటినిపోగొట్టవలెను. చిదుపునప్పుడు చర్మ వేరగునట్లుగాని గాయమగునట్లుగాని చేయరాదు. సులువుగా సూదిని బొబ్బకుగుచ్చి నీటిని కార్చవలెను. కాలినస్థలమందు రాపిడిగాని, మట్టి మున్నగునవిగాని పడకుండను ఈగలు వాలకుండను ఉండుటకై స్వచ్ఛమైన సన్నని గుడ్డను మెత్తగా వేయవలెను. సున్నపుతేట అవిసెనూనె కలిపి మధించి దానిలో గుడ్డతడిపి బొబ్బలులేచిన చోట వేయవలెను. స్వచ్ఛమైన అవిసెనూనె దొరకనియెడల కొబ్బరినూనెనుగాని నువ్వులనూనెనుగాని యుపయోగింపవచ్చును. ఈపట్టీని 4 లేక 6 గంటలకొకసారి మార్చుచుండవలెను. గాయము చిన్నదైనయెడల బోరిక్ ఆసిడ్‌తో వేసలైనును గలిపి మలాముచేసి దూదిమీద రాచి వేయవలెను.

ఒక పైంటు (20 ఔన్సులు) బాష్పజలమందు (Distildwater) 60 మొదలు 70 గ్రైనులవరకు పిక్రిక్ (Picric Acid) ను గలిపి దానియందు బాష్పముచే శుద్ధిచేసిన (Sterlized gas) ను తడిపి కాలిన స్థలమునందుంచవలెను. బొబ్బమీద వేసినదూది ఎండి అంటుకొనిపోయిన దానిమీద బోరిక్ అయింటుమెంటువేసి కట్టుగట్టవలెను. ఆకట్టువలన బాధలేనియెడల రెండురోజులవరకు కట్టువిప్పకుండ అట్లే ఉంచవలెను. ఈపనిని సావధానముగాచేసినయెడల చాలవరకు బొబ్బలు పగులకుండనే ఉండును. పట్టీ అంటుకొనిపోయినయెడల యెడల 15 లేక 20 నిముషములవరకు కొంచెము వేడినీటితో తడిపి పట్టీని మెల్లదిగా గాయమును తెలిసికొని లాగవలెను. దీనివలన మంట, పోటు తగ్గిపోవును. కొందరు పైలోషనుకు బదులు ఎండినచూర్ణమునుచల్లి బోరిక్ అయింటుమెంటునువేసి కట్టుగట్టుచున్నారు. బాధలేనియెడల

వ రోజులవరకు కట్టును ఊడదీయుటలేదు. కాలినస్థలమును ఎండకుండను గాపిడి, గాలి తగులకుండను చూడవలెను. ఇందుకుగాను కట్టు గట్టవలెను. కాలినచోట గాయమగుట కుళ్లుట, చీమువచ్చుట, అన్నివి తొందరగా ప్రారంభించును. గాయము అయిన లోపనువస్తువులనే మలాముచేసి వేయవలెను. గాయమును కడుగవలసివచ్చిన 100 గ్రైనుల బోరిక్ ఆసిడ్ను 20 ఔన్సుల డిస్టిల్డ్‌వాటరులో గలిపి ఆనీటితో కడుగవలెను. గాయమందు వాసనపుట్టిన 5 గ్రైనుల పొటాసియం పెర్మాంగనేటును 20 ఔన్సుల డిస్టిల్డువాటరులో గలిపి ఆవెచ్చని నీటితో కడగవలెను.

అగ్నిదగ్ధవ్రణములయందు ఒక్కొక్కప్పుడు దూది లేక బట్టచుట్టుకొని ఊడిరాకున్న హైడ్రోజన్ పెరాక్సైడును ఒక్కొక్క బొట్టును గాయముమీద వేయుచుండవలెను. దీనివలన వ్రణమునందలి చీము వలన అంటుకొనిపోయిన దూది నురుగుతో గప్పబడి జారి పడిపోవును. మరియు చీముపోయి వ్రణము పరిశుద్ధమగును.

వ్రణమునందు వాసన ఎక్కువగానున్న ఐడోఫారమును యూకలిప్టస్ ఆయిలుతో మలాముచేసి వ్రణముమీద వేయవలెను. దీనివలన గాయమునందలి వాసనపోయి గాయముమానును. గాయము ఎక్కువ వెడల్పుగ లోతుగనున్న కార్బాలిక్ లోషనుగాని పెర్క్లోరిలోషను గాని వేయరాదు ఎందువలననగా బాగా కాలినపుడు చర్మముయొక్క వినుసారము శూన్యముగా నుండిపోవును అవలము కైశికలతో మాత్రము నిండియుండును అట్టిసమయమున ఈలోషను రక్తముతో గలిసి విషక్రియను గలిగించును. వ్రణములు పెద్దవై భయంకరముగనున్న నిదానముగా నాలోచించి చికిత్సచేయవలెను. ఈవ్రణములవలన కొందరికి కాలినచోట మొద్దుబారుట వికలాంగత్వము సంభవించుట గలదు. అప్పుడు వ్రణము నయమగుచున్నప్పుడుగాని నయమైన పిమ్మటగాని చర్మమును చీల్చి బాగుచేయుటకు ప్రయత్నము చేయవలెను. కాని పెద్దగాయమై అలాగే ఎండిపోయినచో ఆవికలాంగత్వదోషము బ్రతికినంతవరకు అనుభవింపవలసినదైయున్నది. దీనియందు జ్వరము తాపము

మున్నగు నుపద్రవములకుగూడ తగుచికిత్స జేయవలెను. చంకలు మున్నగు మడతస్థలములయందు బాగా కాలినపుడు మడత విడదీయక అట్లేయుంచి చికిత్సజేసిన రెండుచర్మములు అతుకుకొనిపోయి తర్వాత చేయిపైకెత్తుటకు వీలుగాకుండునుగాన విడదీసి చికిత్సజేయవలెను. విశేషముగా నగ్నిదగ్ధులు బలహీనతగలిగి గుండెయందు బాధగలుగుట వలన మూర్ఛగలిగి చచ్చుచుందురు. అందువలన ఈరోగులకు బలహీనత కలుగకుండ చూడవలెను. బలమును గలుగజేయునదియు సులువుగా జీర్ణమగునదియునైన యాహారమును ఔషధమును ఇవ్వవలెను. ఎక్కువబాధగలిగిన నల్లమందుగలిసిన ఔషధము ఇచ్చిగాని మార్ఫియా ఇంజక్షను ఇచ్చిగాని బాధను తగ్గించవలెను. శరీరమనస్సుల దుర్బలత్వము తొలగించుటకు ఎల్లపుడు ప్రయత్నించవలెను.

శీతాహానచికిత్స.

ఎక్కువ శీతబాధవలన అప్పుడప్పుడు కొందరు మరణాసన్నులగుదురు. అట్టివారికి ఉష్ణము గలుగజేయు కంబళ్ళనుగప్పి తేలికైనమంటలువేసి శరీరమునకు వెచ్చదనమును గలుగజేయవలెను. మరియు ఉత్తేజకము ఉష్ణమునగు ఔషధమును తేలికగాజీర్ణమగు ఆహారమును ఇవ్వవలెను. శరీరమునందలి శీతమునుపోగొట్టి ఉష్ణమును గలుగజేయుటయే ఇచ్చట ప్రధానమైనవిషయము.

అనాహారచికిత్స.

ఆహారము దొరకకపోవుటవలనగాని మరియే యితర కారణములవలనగాని ఆహారమును చాలాకాలమువరకు భుజింపకుండిన మనుష్యుడు జీర్ణించి దుర్బలుడై వికలుడగును. వానికి ఇంద్రియములు పనిచేయవు. ఆమాశయము మున్నగునవి కొంచెముగూడ జీర్ణము చేసికొనలేనంత దుర్బలస్థితి గలుగును. ఇట్టివానియందు ప్రాణములున్నట్లు తెలిసికొనుట గూడ చాలకష్టము. అట్టిరోగికి మొదట బాగాధైర్యముజెప్పి ఒక గంటవరకు ఒక్కొక చెంచా గోరువెచ్చని నీటిని త్రాగించవలెను. తర్వాత కొంచెముసేపు షర్బతు నివ్వవలెను. తర్వాత ఫలరసము నివ్వవలెను. తర్వాత పాలుఇవ్వవలెను. లోనికి ఇవ్వబడినపదార్థములు

పక్వమగుచున్నది లేనిది బాగా చూచుచుండవలెను. ఇవన్ని పక్వమైన పిమ్మట వడపోసిన గంజిని ఇవ్వవలెను. వీటినన్నిటిని మాత్రననుసరించి నియమిత కాలములయందిచ్చుచుండవలెను. త్రాగిన వాటిని జీర్ణించు కొనుశక్తి లేనియెడల వాటివలన వానికి బాధయేగలుగునుగాన పరిమాణ మునుసరించి యివ్వవలెను. ఇట్లు బలముగలుగువరకు ఇచ్చి తర్వాత యథేష్టముగా వదలవచ్చును.

విద్యుదాఘాత చికిత్స.

విద్యుత్తంతులను తగులుటవలన ఒకేసారి శక్తినశించును. శరీరము ఊచిన మైపోవును. విద్యుత్తుతగిలిన స్థలము మండినయడల నల్లబడును. రక్తసంచలనము తగ్గును. దృష్టి మందగించి మెదడునందు ఒదగ గోళము గలుగును. రబ్బరునందు విద్యుచ్ఛక్తి పనిచేయనేరదు. అందు వలన రబ్బరును చేతులకు తొడుగుకొని విద్యుత్తు వలన దెబ్బతిన్న మనుష్యుని ఆతీగెనుండి దూరముచేయవలెను. ఎక్కువసేపు తీగె శరీర మును తాకియున్నయడల మరణము గలుగును. వానిని ఏవిధముగను రక్షించుటకు వీలులేదు. అందువలన తీగెనుండి వెంటనే వానిని తప్పిం చుట యావశ్యకము. శ్వాసనిరోధముగలిగిన పూర్వముజెప్పినరీతి కృ త్రిమశ్వాసను గలిగించవలెను. బలముకొరకై ద్రాక్షారిష్ట బ్రాంది మున్నగు నుత్తేజకపదార్థముల నివ్వవలెను. దెబ్బతగిలిన స్థలము కుళ్ళ కుండ సంరక్షించవలెను. ఏదైన యొక యవయవము చచ్చుపడినయడల వాతరోగమునకువలె చికిత్సచేయవలెను. విద్యుత్తంత్రి తగిలిన వానిని వేరుగా తీయునపుడు తీయువాడుగూడ తనకు ఆతీగె తగులకుండు నట్లు జాగ్రతగా ప్రవర్తించవలెను. అట్లు తగిలిన తనుకూడవానివలె నచేతనుడగును.

అస్త్రాఘాతచికిత్స.

అస్త్రాఘాతమువలన గాయముపడి రక్తముగారును. మర్మస్థానమునుండి విశేషముగా రక్తముగారిన హృదయమునకు మంచి దెబ్బతగిలి మరణము గలుగును. అందువలన రక్తము నాపుటకు గుండెకు బలముగలుగుటకు వెంటనే ప్రయత్నము చేయవలెను. శరీరముయొక్క పైచర్మభాగము

నుండి రక్తము గారుచున్న కట్టుగట్టిగాని (వేలితో లేక (వెషరీ ఫార్సెప్స్ తోగాని నొక్కి రక్తము నాపవలెను కట్టుబాగా బిగియకున్న కట్టు దూర్చి మెలిబెట్టవలెను కట్టుగట్టి దానిమీద చల్లనినీళ్ళు, మంచుగడ్డ మున్నగు చల్లనివస్తువులనుంచిన చల్లదనము దగులుటవలన రక్తవహనాడుల ముఖములు ముడుచుకొనిపోయి రక్తమాగును దీనివలన సాఫల్యములేకపోయిన అచ్చట వెచ్చదనముచేసిన అనగా వెచ్చని బూడిద మున్నగువానిచే గాచినను, 110 డిగ్రీలు వెచ్చదనముగల నీటిచే గాచనను వైద్యముగనే రక్తవహనాడులు ముగిలించి రక్తమాగిపోవును మిక్కిలి వెచ్చనినీటి నుపయోగింపకూడదు ఎక్కువవత్తిడి కలుగజేయకూడదు ముక్కు చెవి కన్ను మున్నగువానియందు బోరిక్ ఊలునుగాని పరిశుభ్రవస్త్రమునుగాని వేసి ఒకమోస్తరుగా బిగించవలెను. ముక్కు మున్నగు రంధ్రములనుండి రక్తము కారుచున్న బోరిక్ ఊలు మున్నగు వానిని వలిపి భిన్నములగు నాడీముఖములమీద ఒత్తిడిగలిగి రక్తము కారకుండునట్లు రంధ్రములయందుంచవలెను రక్తమెక్కువగ గారిన హృదయమునకు కంపము మున్నగునవి గలుగును గావున హృదయము యొక్క రక్తసంచాలనక్రియ సరిగా యుండునట్లు చూచుచుండవలెను. అందువలన ప్రాణభయముండదు. అప్పుడు రోగిని బాగా వెల్లికిల పండబెట్టి తలభాగము కొంచెము పల్లముగను కాళ్ళభాగము కొంచె మెత్తుగను ఉండునట్లు చేయవలెను, కాలము చల్లగనున్న ముఖముదప్ప మిగిలిన శరీరభాగమంతయు కంబళిచే గప్పివేయవలెను. మరియు వెచ్చని నీటిచేనింపిన పాత్రను ప్రక్కలయందుంచవలెను. నాడి క్షీణించిన కస్తూరినిగాని బ్రాందినిగాని తగినట్లు యివ్వవలెను. ఔషధము(తాగుటకు శక్తిలేనియెడల హృదయరక్షణముచేయు ఔషధములను (musk compher. dyjitalis) ఇంజక్షను చేయవలెను. లేక గుదద్వారమునందు ఉత్తేజకద్రవ్యములను పిచికారి చేయవలెను. వీటివలన ఉపకారము కలుగనియెడల కాలుచేతులను కట్టివేసి పైకిఎత్తియుంచవలెను. శిరస్సున శాలైన్ సొల్యూషన్ పిచికారి చేయవలెను. లోపలను వెలు

వలను గలుగు రక్తస్రావము తగ్గిపోనియెడల ఉత్తేజకద్రవ్యములను ఏవిధముగను యివ్వగూడదు. అట్లు ఇచ్చిన హృదయక్రియ ఎక్కువై రక్తమంతయు వెలుపలికివచ్చి ప్రాణాపాయము గలుగును రక్తమాగిన తర్వాత వ్రణమునకువలెనే చికిత్సజేయవలెను.

✠ జలమజ్జన చికిత్స.

నీటియందు మునిగిన మనుష్యుని తీసిన వెంటనే మ్రింగిన నీటిని పైకి వెడలునట్లు చేయుట మొదటిపని అందుకుగాను వాని శరీరమునందున్న గుడ్డలను వెంటనే తీసివేసి కాళ్లుపట్టుకొని తల క్రిందగునట్లుగా ఎత్తి పొట్టనొక్కి నోటినుండి నీళ్లువచ్చునట్లుచేయవలెను. ఇట్లు, పొట్టను, ఛాతీని నొక్కుటవలన కడుపులోను ఊపిరితిత్తులలోనున్న నీరు బైటికి వచ్చును. కొందరు ఈవిధముగా 10 లేక 5 సెకనులవరకు ఉంచుచున్నారు, తిరిగి సరిగా పరుండబెట్టి తలక్రింద దిండు పెట్టవలెను. తర్వాత పూర్వముచెప్పినట్లు కృత్రిమశ్వాసను గలిగించవలెను. ఈపనులను చేయునపుడు వెచ్చనిగుడ్డలు, వెచ్చనినీరు నింపిన పాత్రలు. వెచ్చనిబూడిద, ఊలు మున్నగువానిచే అరికాళ్ళు, అరిచేతులు కాచవలెను. చాల తేలికయైన వేగముగల బ్యాటరియొక్క తీగెను ఛాతీయందు తగిలించవచ్చును.

✠ తినినవిషములకు సామాన్యచికిత్స.

ఒకవ్యక్తి స్వయముగా విషముతినినట్లుగాని తినిపింపబడినట్లుగాని తెలిసిన వెంటనే వైద్యుడు మూడుపనులను చేయవలెను, 1 వీలయినంత తొందరగా పొట్టనుండి విషమును పైకి తీయుట 2 పైకిరాని ఆవిషము మరణమును కలుగజేయకుండునట్లు విషప్రతిషేధక వస్తువులనుపయోగించుట. 3 పొట్టలోనున్న విషము కలుగజేయుచుండు వికారముల పోగొట్టుట. విషము అనేకవిధములుగా శరీరమున ప్రవేశించును గనుక దానిని పోగొట్టు పద్ధతులను అనేకవిధములుగానున్నవి. కొన్ని కొన్ని విషవస్తువుల పొగ ఆవిరి మున్నగునవి శ్వాసమార్గములను ఊపిరితిత్తులను పాడుచేయును. అప్పుడు పరిశుద్ధవాయువు వీచు స్థలము

సంయుంచి లేక ప్రాణవాయువును పంపించి ఊపిరితిత్తులను పరిశుద్ధ చేయవలెను. కాని తినేవిషములన్నియు ఒకేసారి కంఠద్వారము నుండి ఆమాశయమును ప్రవేశించును. అందువలన విషమును తిన్న తర్వాత ఆమాశయమును విషరహితమునుగా జేయుట, అన్నిటికంటె ముందుగా చేయవలసిన ఆవశ్యక కార్యమై యున్నది. వెనుక ఈపనికై స్టమక్ పంపు నుపయోగించుచుండెడివారు. ఇప్పుడు దానిస్థానమున సైఫన్ ట్యూబును ప్రయోగించుచున్నారు. దీనివలన నీరు ఆమాశయమున ప్రవేశించి తిరిగి బైటికి వచ్చుటవలన పొట్ట పరిశుభ్రమగుచున్నది ఈనీటితో విషముకూడ బైటికి వచ్చుచున్నది కానిమంటను కలుగజేయు సల్ఫ్యూరిక్ ఆసిడ్ మున్నగువిషములయందు దీనిని ప్రయోగించరాదు. ఈదాహకవిషమువలన కంఠము మొదలుకొని ఆమాశయమువరకు మార్గమంతయు మండి పొక్కి పోవును. దానిమీద సైఫన్ ట్యూబును వేసిన ఎక్కువ వ్రణమై బాధకలిగి మరణము గూడ సంభవించును అందువలన అట్టివిషములయందును సైఫన్ ట్యూబును నుపయోగింప గూడని ఇతర సమయములందును వమనమును చేయించుటయే ఉత్తమము

విషమును వెడలించుటకై తీవ్ర వమనమును చేయించవలసియున్నది. వమన ప్రారంభమునకై నెపఈనెనుగాని, పక్షిరెక్కనుగాని, వ్రేలిని గాని యుపయోగింపరాదు. మంగకాయ, కుంకుడుకాయ మున్నగు వానిని నీటియందు కలిపి త్రాగించిన వాంతియగును.

మరియు కొంచెము వేడినీటియం దుప్పుగల్పిగాని, పావుశేరు వేడి నీటిలో 1 చంచా ఆవాలచూర్ణమునుగాని, 15 మొదలు 20 గ్రేనుల వరకు ఇపికాక్ నుగాని, 20 మొదను 30 గ్రేనులవరకు జింక్ సల్ఫేటునుగాని, 5 మొదలు 10 గ్రేనులవరకు మైలతుత్థమునుగాని, 20 మొదలు 30 గ్రేనులవరకు అమోనియమ్ కార్బొనేటునుగాని, కల్పి త్రాగించిన వాంతియగును. ఇందువలన ఆమాశయము పరిశుభ్రమగును. రోగికి అపస్మృతికలిగి వమనద్రవ్యమును త్రాగుటకుకూడా శక్తిలేని యెడల ఒక గురిగింజలో 20వ వంతు ఎపోమార్ఫిన్ హైడ్రోక్లోరైడ్ సొల్యూషన్ హైపోడెర్మిక్ సిరంజ్ ద్వారా ఇంజక్షను చేయవలయు

నని చెప్పుచున్నారు. దీనివలన వమనమగును. తర్వాత విషప్రతిక్రియను ప్రయోగించవలెను. ప్రతిక్రియయందు ప్రతిషేధకములయుని [Cauntraction] విషనాశకములనియు [Antidotes] ద్వివిధక్రియలుగలవు. ఇవితిరిగి రాసాయనికములు, ఇంద్రియాత్మికములు ధాత్వాత్మకములు అని 3 విధములు. రాసాయనికములు రెండువిధములు.
1 విషముయొక్క స్వాభావిక గుణముకంటె విపరీతగుణము గలది. ఉదాహరణము జంగమవిషమునకు స్థావరవిషము, స్థావరవిషమునకు జంగమవిషము మరియు అమ్లవిషమునకు లవణక్షారప్రయోగము.
2 విషమున్ను విషప్రతిషేధకవస్తువున్ను కలసి ఒక క్రొత్తవస్తువును మంచిగుణముగలదానిని సృష్టించుట. ఉదాహరణము, విషమునందు ఘృతపానము, రెండవదగు ఇంద్రియవిజ్ఞానాత్మక చికిత్సయందు ప్రతిషేధకవస్తువు, రక్తమునందు కలిసి విషమునకు విపరీతగుణములను గలుగజేయును ఇందువలన విషము బలముతగ్గి శరీరమున రోగములను స్వల్పముగా గలుగజేయుచుండును. ఈచికిత్సవలన ప్రస్తుతము విశేషముఫలము కనుపించుచున్నది. ఉదాహరణము, అనేకవిధాగదములు.
మూడవదగు ధాత్వాత్మక చికిత్స విషప్రతిషేధకమైయున్నది. ఉదాహరణము బంగారుచిన్నము బంగారు రసము
కొన్నిచోట్ల విష మిదియనియని తెలియక బాధగలుగుచున్నపుడు కఱ్ఱబొగ్గు 2 భాగములు, టానిక్ అసిడ్ 1 భాగము, మెగ్నిషియా 1 భాగము బాగానూరి జీన్సూన్నుప్రమాణము నీటియందుగలిపి సేవింపజేయుచున్నారు. పైప్రయోగములను రెంటిని చేసినతర్వాత విషోత్పన్న వికారప్రతిషేధమునకై చికిత్సతక్కువగా జేయవలెను, ఎక్కువ బాధగలిగిన మార్ఫియా ఇంజంక్షను ఇవ్వవలెను, కాలుచేతులు చల్లబడుచున్న మకరధ్వజరసము, హేమగర్భరసము, బంగారురసము బ్రాందీ కస్తూరి మున్నగువాని నివ్వవలెను. తర్వాతగూడ బాధతగ్గనియెడల హైపోడెర్మిల్ గాగాని ఇంట్రావీనస్ గాగాని శాలైన్ ఇంజక్షను ఇవ్వవలెను. దాహకము క్షోభకము అయిన ఉగ్రవిషము వలన మవిత్యువు గలుగక మంటలుమాత్రము కలుగుచున్న కంత

మార్గము ఆమాశయమునందలి మంటలు శాంతించుటకై సగ్గుబియ్యము
బార్లీ అక్రోటు ఇసబుగోలగింజలు మున్నగువానికట్టు జావ నెయ్యి
అనుపానిని ఇవ్వవలెను. ఇవి పథ్యమును అయినవిగనుక విషవికార
ములను శాంతింపజేయును.

సల్ఫ్యూరిక్ ఆసిడ్ చికిత్స. (Sulfuric Acid)

గంధకద్రావకమును త్రాగినపుడు స్టమక్పంపునుపయోగించక చల్లని
నీటినిమాత్రము త్రాగించవలెను. ఆనీటిలో సబ్బు, మాక్నేషియా, సైంధ
వలవణము సీమసున్నము సున్నపునీళ్ళు అనువాటిలో దేనినైనను కల
పవలెను. ఇందువలన ద్రావకమునందున్న అమ్లత్వదోషము పోవును
ఈదోషనివారణకై సోడాబైకార్బనునుగాని పొటాసియముగాని కలుప
గూడదు ఒక్కొక్కప్పుడు వాటిని కలుపుటవలన ఆమాశయమునంద
ఆసిడ్ గ్యాస్ పుట్టి ఆమాశయమును చెడగొట్టి మరణమునుగూడ కలిగిం
చును. బాధనుతగ్గించుటకై మార్ఫియా ఇంజక్షనును, కడుపులో మంట
నుతగ్గించుటకై భార్లీ, సగ్గుబియ్యము, అవిసెగింజలు ఇసప్గోలుగింజ
లు మున్నగుదాని జావను ఇవ్వవలెను కంఠము మండిపోయి శ్వాసకష్ట
ముగానున్న ట్రకియాటమీయను శస్త్రచికిత్సను చేయుచున్నారు. శరీ
రముమీద గంధకద్రావకము పడిన పొటాసియమునుగాని సోడాబై
కార్బనుగాని నీటియందుకలిపి కడుగవలెను కన్నులయందు శుభ్ర
మగు నీటితో కడిగి తర్వాత పై క్షారజలముతో కడిగి కన్నులమీద ఆము
దములోగాని నేతిలోగాని తడిపిన దూదివత్తినివేసి కట్టుకట్టవలెను

నైట్రిక్ ఆసిడ్ చికిత్స. (Nitric Acid)

నైట్రిక్ ఆసిడ్ను త్రాగుటవలనగాని శరీరముమీద తగులుటవలన
గాని కలిగిన వికారములయందు సల్ఫ్యూరిక్ ఆసిడునకువలెనే చికిత్సల
చేయవలెను.

ఎక్జాలిక్ ఆసిడ్ చికిత్స.

ఎక్జాలిక్ ఆసిడ్ త్రాగినపుడు స్టమక్పంపు నుపయోగింపగూడదు
దీనియందు స్వయముగా వమనములగును గావున వమనమునకై జా

ధము నివ్వనవసరములేదు. సున్నమునుగాని, సీమసున్నమునుగాని నీటి లోగలిపి త్రాగించిన విషవికారములు తగ్గును. మెగ్నిషియా, కార్బొనేట్ ఆప్ మెగ్నిషియా, సోడాబైకార్బ. పొటాసియం అనువానినుపయోగించిన వికారము లెక్కువగును. విషప్రతిషేధకౌషధమును కలుపకుండా నీటినిగూడ త్రాగించగూడదు. అట్లుత్రాగించిన ఎక్జాలిక్ ఆసిడ్ విషము తొందరగా రక్తములో వ్యాపించిపోవును పైచికిత్స వలన వికారముతగ్గిన సల్ఫ్యూరిక్ ఆసిడ్కువలెనే పథ్యపానాదుల నివ్వవలెను.

కార్బాలిక్ ఆసిడ్ విషచికిత్స. (Carbalic Acid) —

కార్బాలిక్ ఆసిడ్ త్రాగిన రోగికి తిని త్రాగుటకు శక్తియుండి కంఠద్వారము మామూలుగా తెరచియున్న స్టమక్ట్యూబుతో మెగ్నిషియా సల్ఫేట్ కలిపిననీటిని ఎక్కించి ఆమాశయమును శుభ్రము చేయవలెను. లేక జింక్సల్ఫేటునుఇచ్చి వాంతినిచేయించవలెను రోగికి జౌషధముత్రాగుటకు శక్తిలేకున్న ఎపోమార్ఫిన్ హైడ్రోక్లోరైడ్ (1/10 th grain) ఇంజంక్షనుఇచ్చి వమనముచేయించవలెననిచెప్పుచున్నారు. ఏవిధముగానైనను కొంచెము వేడినీటిని త్రాగించి వమనము చేయించుట మంచిది, గ్లిజరిన్ గాని ,ఆలీవ్ ఆయిల్ గాని యుపయోగించవచ్చును. రోగికి వికారములుతగ్గిన పూర్వమువలెనే జావలనుగాని కట్లునుగాని త్రాగించవలెను. దౌర్బల్యమెక్కువగానున్న ఉత్తేజక పదార్థముల నివ్వవలెను.

— క్షారవిషచికిత్స. —

ద్రావకములయందువలెనే క్షారవిషములగు కాస్టిక్ సోడా తినినపుడు స్టమక్పంపునుగాని వమనౌషధములనుగాని యుపయోగింపగూడదు. వాటినుపయోగించిన హానికలుగును. నిమ్మకాయరసమును నీటియందు గలిపి త్రాగించినమంచిది. మరియు టార్ట్రిక్ సైట్రిక్ కాస్టిక్ పొటాష్ అమోనియాకార్బొనేట్ మున్నగువానిని ఆసెటిక్ ఆసిడ్. లేక సారాయినైనను నీటియందుకల్పి త్రాగించవచ్చును. విషదోషము

శాంతిజెందువరకు నీటినిత్రాగించుచునే యుండవలెను, శాంతించిన తర్వాత సగ్గుబియ్యము బార్లీ మున్నగువాటి గంజినివ్వవలెను.

—। ఫాస్ఫరస్ విష చికిత్స. ।—

ఫాస్ఫరస్ నుతినినట్లు నిశ్చయింపబడినవెంటనే రోగికి 5 నిమిషములకొకసారి కొంచెము కొంచెము పైలతుత్థమును నీటిలోగల్పి త్రాగించుచుండవలెను. వమనవూరంభమైనతర్వాత చాలించవలెను. తుత్థము ఫాస్ఫరస్ విషమును బాగాపోగొట్టును, తుత్థము తగిలినవెంటనే ఫాస్ఫరస్ యొక్క రంగురూపములుమారి దానివికారములుపోయి అది మరియొకవస్తువుగానగును. వమనములు శాంతించినతర్వాత టర్పెంటైనును (ఫ్రాంసుకాబునాపురానాతార్ పీణ కాతేల్ 40బొట్లు,మ్యూసిలెజ్ (ఒకవిధమైనబంకయందుకలిపిప్రతిపావుగంటకునాలుగుసార్లుత్రాగించవలెను ఏవిధమైననూనె, కొవ్వు నెయ్యి మున్నగునవి ఇవ్వరాదు టర్పెంటైను దొరకనియడల హైడ్రోజ్ పెరాక్సైడునైనను పైవిధముగా యుపయోగింపవచ్చును విషము శాంతించినతర్వాత సగ్గుబియ్యము పాలు ఇసపుగోలుగింజలు మున్నగువాని జావలను ఇవ్వవలెను.

అయోడిన్ విషచికిత్స. (Iodine.)

ఐడిజ్ఞ తినినపుడు స్టమక్ ట్యూబుతో ఆమాశయమును కడుగవలెను. తర్వాత శ్వేతసారము (Starch) గల బియ్యపుగంజి మైదాపాకము బార్లీ సబ్బుబియ్యము మున్నగువానిని ఇవ్వవలెను. శ్వేతసారము (Starch food) ఈవిషమును శాంతింపచేయుటకు చాలమంచిది.

బేరియం విషచికిత్స. (Barium)

బేరియంవిషమునందు సోడియమునుగాని మెగ్నిషియ సల్ఫేటునుగాని నీటియందుగల్పి త్రాగించవలెను. లేక ఆనీటితో స్టమక్ట్యూబుద్వారా ఆమాశయమును కడుగవలెను. ఈవిషముపోవుటకు ఇదిమంచియుపాయమైయున్నది. తర్వాత ఉగ్రవిషములకు వలెఆహార విహారములను ఏర్పాటుచేయవలెను.

—॥ కెంథరిడిస్ విషచికిత్స. ॥—

ఈవిషమునందు స్టమక్టూ్యబుతో మామూలునీటినిఎక్కించి ఆమాశయమును కడుగవలెను. తర్వాత ఇసబుగోలుగింజలగంజి కోడిగుడ్డు తెల్లసొన, సగ్గుబియ్యపుగంజి మున్నగువానిని త్రాగించవలెను. నూనె నెయ్యి, కొవ్వు ఇవ్వగూడదు. బాధఎక్కువగాయున్న మార్ఫియా ఇంజక్షను ఇవ్వవచ్చునని చెప్పుచున్నారు.

కొకెన్ విషచికిత్స. (Cocainc)

కొకెన్ విషమునందు స్టమక్టూ్యబుతో ఆమాశయమును పరిశుభ్రముగాకడిగివేయవలెను. దౌర్బల్యముగానున్న ఉత్తేజకపదార్థముల నివ్వవలెను. అవశ్యకమైన కృత్రిమశ్వాసనుకూడ కలిగించవలెను.

ఫూ్రజిక్ ఆసిడ్ విషచికిత్స.

ఈవిషము తీవ్రమైనదిగనుక సమయముగానున్న స్టమక్ట్యూబుతో ఆమాశయమును కడిగివేయవలెను. ఎట్రపిన్ సల్ఫ ఇంజక్షను ఇవ్వవలెను. ఉత్తేజకపదార్థములను త్రాగించవలెను. త్రాగుటకు శక్తిలేనియెడల గుదద్వారముగుండ పిచికారిచేయవలెను. చల్లనినీటిని ముఖముమీద చల్లవలెను. అమోనియముఛ వాసనజూపించి కృత్రిమశ్వాసను కలిగించవలెను. విషమునకు విరుగుడుగా సోడియమ్ హైపోసల్ఫేట్ను పొటాసియం కార్బొనేట్తోగలిపి యుపయోగించవలెను.

క్లోరోఫారమ్ విషచికిత్స. (Chloroform.)

క్లోరోఫారముత్రాగిన స్టమక్ట్యూబుతో ఆమాశయమును కడిగివేయవలెను. ఎక్కువగా వాసనచూచుటవలన మరణలక్షణములు కనుపించినరోగిని పరిశుభ్రమగు గాలియందు వెల్లికిల పరుండపెట్టవలెను. ముఖము కన్నులమీద చల్లనినీటిబిందువులను వేయవలెను. శ్వాసకష్టముగానున్న కృత్రిమశ్వాసను కలిగింపవలెను. అపస్మృతి పూర్తిగానున్న గుదద్వారమునందు కాఫీని పిచికారీ చేయువలెను. స్ట్రిక్నైన్ లేక ఏట్రపిన్ ఇంజక్షను ఇవ్వవలెను.

క్లోరల్ హైడ్రేట్ విషచికిత్స. (Chloral Hydrate)

ఈవిషమునందు స్టమక్ ట్యూబుద్వారా ఆమాశయమును కడుగవలెను. తర్వాత టీ లేక కాఫీ త్రాగించవలెను. రోగికి త్రాగుటకు శక్తిలేనియెడల గుదద్వారముగుండా పిచికారీ చేయవలెను. అరగంటకొకసారి రెండుమూడుబొట్లు లైకర్ స్ట్రిక్నైన్ ఇంజక్షను ఇవ్వవలెను. అవసరమున్న కృత్రిమశ్వాసను కలిగించవలెను.

కాష్టిక్ విషచికిత్స. (Nitrate of Silver.)

దీనియందు స్టమక్పంపు నుపయోగించవలెదు. ఉప్పును నీటియందు గలిపి త్రాగించిన ఈవిషము తొందరగాపోగొట్టును. తర్వాత ఉగ్రవిషములకువలె పథ్యపానాదుల నుపయోగించవలెను.

వెంపటి కోటీశ్వరశాస్త్రిచే రచించబడిన అగదతంత్రము నందు పరిశిష్టప్రకరణము

సంపూర్ణము.

తప్పొప్పుల పట్టిక.

పేజి	పంక్తి	తప్పు	ఒప్పు
296	18	భస్మము	భస్మము:
,,	20	మెద్నిషియా	మెగ్నిషియా
,,	21	జీస్పూను	టీస్పూను
,,	24	మార్చియా	మార్ఫియా
,,	27	డెలిరల్	డెరిక్



లలిత ముద్రాక్షరశాల, తెనాలి.